శక్తిపురాణము

(వ్యవచ)

8037

1234|UDL
R&P

ప్రథమ ముద్రణము
1967 అక్టోబరు

సర్వస్వామ్యములు గ్రంథక

Acc. No. 8031

★

ప్రతులకు

1. సందూరు లక్ష్మీనరసింహారాయకవి
సందూరు (P. O.)
బాపట్లతాలూకా

2. మాతృశ్రీ పబ్లికేషన్స్
బాపట్ల

★

కాపీలు 500

వెల : 5-00

ముద్రణ
మాతృశ్రీ ప్రింట
బాపట్ల

గ్రంథకర్త

వంగూరి లక్ష్మీనరసింహారాయ కవి

విజ్ఞాపన

వేదములకైనను నశక్యమగు శక్తి స్వరూపమునకు జాతిమతకులగో త్రియాదులను సమకట్టి వర్ణింప బ్రహ్మకేనియు దుస్సాధ్యము. అట్టి శక్తి నామ స్మరణ మాత్రముచేతనే సర్వపాపములకు మోక్షమబ్బునని వాల్మీకి మహర్షి ఆదికా "సీతాయాశ్చరితం మహత్! సీతాసందర్శనం పవిత్రా పతిలోకా [illegible]" అని శక్తి పక్షములో వాక్రుచ్చెను. సకలలోకాధి కారిణియు. లోకమున నేవస్తువుతోను పోల్చి యిట్టి దట్టిదని వచింపరానిదియు; స్వరూప స్వభావ మహిమాతిశయములు గలదియు. చేతనాచేతనముల యందన్నిటను వ్యాపృతమై యుండునదియు, ఉత్పత్తి స్థితి నాశములకు తానే కారణమైనదియు విద్య అవిద్యలు రెండును తనయందే గలదియు; వాక్పుష్టి జ్ఞానపుష్టి ఇంద్రియ పుష్టి క్షేత్రపుష్టి భాగ్యపుష్టి ధనపుష్టి పుత్ర పుష్టి భాగ్యపుష్టి యోగపుష్టి అను దశవిధ పుష్టులు తానే యైనదియు తానే కర్తయైన దియు జీవకోట్లకు ప్రాణరూపమైనదియు బుద్ధిమంతులకు సేవ్యానుకూలమైనదియు అణిమాద్యష్టైశ్వర్య వంతురాలైనదియు అగు శక్తిమహిమను వర్ణింప బ్రహ్మాదు లకేనియు నశక్యమన నిరంతరము సంసారా గాధ కూపములో మునకలు వేయు అల్పజీవులకెట్లు సాధ్యమగును? ఇట్టి యల్పజీవులు సంసార చక్రములో బడి కొని తమపుణ్య పాపకర్మలచే బుట్టుచు చచ్చుచు విశ్రాంతములులేక దుఃఖించుటను గని దయామయియైన భగవతి వారి యజ్ఞానమును దొలగించి జ్ఞానవంతులనుగా నొనర్చి తన సాన్నిధ్యమును చేర్చికొనుటకు "విచిత్రదేహ సంపత్తి రీశ్వరాయ నివేద యిత్ పూర్వమేవ కృతా బ్రహ్మణా హస్తపాదాది సంయుతాః." వారివారి కర్మాం తరుపుల ననుసరించి దేవ మనుష్య తిర్యక్స్థావరాదులుగా ననేక రూపములగల్పించి తనసేవా సమర్పణ మొనర్చి కొనుటకు సమిష్టి వ్యష్టి రూపముల ననేక లోకము లను సృష్టించి తగినవారి నందందు పరిపాలకులుగా నియమించి వారియందు తన శక్తి నుత్పాదించి నదిని దాటగోరు వారికి పడవ నిచ్చినట్లు వారికి కళేబరమును కరచరణాద్యుక్తముగా నిచ్చెను. ఈ దుఃఖములే సుఖములుగా భావించి మెలగుట గాంచి స్వాజ్ఞారూపమైన వేదశాస్త్రములనిచ్చెను. అట్లిచ్చినను కొందరు జ్ఞానముచే వానినిగూడ నుల్లంఘించుటను గమనించి తనయాజ్ఞలనింకను సుకరముగా నమలుపర చుటకు యుగయుగంబునను తన యనుయాయులగు బోధకుల నంపుచుండెను.

పి వేదములకు భాష్యములు మొదలగు వానిని వ్రాసి ఆ సూక్ష్మరహస్యములను వెల్లడించినను తెలిసికొనజాలని మందబుద్ధులకొఱకు పురాణములుగూడ వ్రాసిరి. అవి (18) మత్స్య, మార్కండేయ, భవిష్య భాగవత, బ్రహ్మ, బ్రహ్మాండ, బ్రహ్మకైవర్త, కూర్మ స్కాంద; నారద, పద్మ, అగ్ని, వామన, వాయు, విష్ణు, వరాహ, లింగ, గారుడములు, శాక్తేయమును, నారాయణ స్వరూపుడునునైన కృష్ణద్వైపాయనుడు ద్వాపరయుగాంతమున ఈ పురాణముల రచించెను. కడచినద్వాపరము సృష్ట్యాదిగా యిరువదెనిమిదవదిగా తెలియుచున్నది. ఇట్లే ప్రతిద్వాపరమునకు వ్యాసు లుండిరి. వారు—స్వయంభువు, ప్రజాపతి, అశిరుడు, బృహస్పతి, సవితృడు, యముడు, ఇంద్రుడు, వసిష్ఠ, సారస్వతుడు, త్రిధాముడు, త్రివృషుడు, భరద్వాజుడు, అంతరిక్షుడు, ధర్ముడు, త్రయ్యారుణి, ధనంజయుడు, మేధాతిథి, వ్రతి, అత్రి, గౌతముడు, ఉత్తముడు, హర్యవనుడు, సోముడు, తృణబిందు, భార్గవుడు, శక్తి, జాతుకర్ణుడు, కృష్ణద్వైపాయనుడు. కాని అల్పబుద్ధులు అల్పాయుష్కులగు కలియుగ వాసులు వీనిని తెలిసికొనజాలరని భక్తికే ప్రాధాన్యమిచ్చి ధర్మములపొందుపఱచి భగవద్గీతాయుక్తముగా శ్రీమహాభారతమును (పంచమవేదము) రచించి దానిని ప్రకాశింపజేయ తనశిష్యులైన సుమంతాదులకు అప్పగించెను. భగవతి ధర్మము ననుష్ఠించుటకిన్నియేర్పాట్లు చేసినను ఇంకను మూఢులై అహంకారముతో సాధుజన బాధలొనర్చు దుష్టుల హతమార్చుటకు తగువారల కధికారమునిచ్చి (తనశక్తి వారియందునిచ్చి) పంప వారట్టి కృత్యములొనర్చి సాధుజనులను రక్షింపుచుందురు. వారికిగూడ అందనివారిని తానవతరించి సంహరించును. అట్టి గాథలలో కొన్నిటిని పొందుపఱచి వ్రాసినదే ఈ శక్తి పురాణము.

అట్టి పురాణేతిహాసములనుండి కొందరు కవులు కొన్నికొన్ని భాగముల నన్వేషించి కావ్యనాటకాదులుగావ్రాసిరి. అందు రంగనాథుడు సోముడు, శ్రీనాథుడు ద్విపద కావ్యములనువ్రాసి పాఠకలోకమును ఆనందాబ్ధినోల లాడించిన దెల్లరకు తెల్లమేకదా! ఇక స్వకీయము—

శా॥ శ్రీనాథుండు రచించె మున్ను జగతిన్ జిత్ర ప్రవాళీలలన్
ఆనీతంబుగ రాను రానవియు పంకాది ప్రకాశంబులై
పూనెన్ సుద్దులరూపు వీక భర వస్త్వార్వంబు లుత్తించగా
నేనా సత్కవి పాయబట్టి ద్విపదన్ నిర్మించగా కోర్కెమై
గానం జేసితి శక్తి గాథలను తత్కావ్యపణ్య వంతంబుగాన్

నా బాల్యమునందు మాగ్రామములో కొలుపులు (శక్తి జాతరలు) జరిగెడివి. ఆ కాలమున గ్రామవాసులందరకును గ్రామశక్తులపై పూర్తి విశ్వాసముండెడిది. జాతరలు చేయకపోతే ఆశక్తులవల్ల గ్రామములోని ప్రజలకో పశువులకో జబ్బులు రావడంకాని కొంపలు దహనమై పోవుటగాని జరుగునని అప్పటివారినమ్మిక. వాటికి పంబల వైనేడు యాజకులు. వారా జాతరలలోని ప్రతి విరామకాలములందును శక్తులకథలను ద్విపదలోచెప్పి ప్రజలకు వినిపించుచుందురు. అందు రెండుప్రక్కల నిద్దరు జంటగా పాడుచుండ మధ్యనొకడు శక్తిగాథలను చెప్పును, వారు ముప్పురును శృతిలయ బద్ధముగా రాగాలాపనచేయుచు మధ్యమధ్య ఎగురుచూ ఆడుచూ చెప్పుదురు మధ్యముడు తాను పాడుద్విపదకు అర్థమును జెప్పుచుండగా ప్రతివారు ఆనందములో లీనించెదరనుటకు సందేహములేదు. అప్పుడు నేనుగూడ మాతండ్రిగారితోపోయి కూర్చొని వినెడివాడను. కథవిని ఆనందించుటయేగాని అందలి తప్పొప్పులతో ఎవరికిని పనిలేదు. కొంత గ్రహ్యాతనెఱిగి వాట్లనుగూర్చి విచారించగా తొల్లి శ్రీనాథుడిట్లు వ్రాసెననియు అముద్రితమైనందున ఆయన వ్రాతలో కొంతలోపించి యాలుప్త భాగమితర్లచే పూర్తిగావింప బడెననియు తెలిసినది. కాని నేనాద్విపదను విన్నప్పుడు అనంతమైనశక్తి లీలలలో ఏకథాభాగమునేనట్లు ఎప్పుడు వ్రాయుదునాయని తలచుచూ అందుకై యుత్సాహపడుచూ ఆగాథల నన్వేషించుటకై మొదలిడితిని. తుదకెట్లో మొండిధైర్యముతో కొన్నికథలను చిత్తుగావ్రాసితిని. అపుడపుడా చిత్తుపాఠమును నాలోనేను చదువుకొనుచూ నా మిత్రులకు పెద్దలకు చదివి వినిపించుచూ ఆనందించువాడను. దానిని విన్నవారిలో శ్రీ ఆనందాశ్రమ కర్తలు పూజ్యులునైన శ్రీ శ్రీలక్ష్మీకాంతానందయోగిగారు కూడ నొకరు. ఈ ప్లవనామసంవత్సర కార్తీక శుద్ధములో ఆయాశ్రమములో జరిగిన నవరాత్రుల పూజలకు ఒక్కనాడు నేనును అచటికేగితిని. (15–11–19 1) అప్పుడు శ్రీయోగిగారు నన్నుజూచి "నమకమంత్ర పాఠమును తెనుగు పద్యములుగా ననువదించి శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారికి కృతినిచ్చినట్లే శ్రీ గాయత్రి అమ్మవారికిగూడ నొక గ్రంథమును కృతినిచ్చిన భార్యాభర్తల కిరువురకు సమాన ప్రేమాస్పదుడవౌదువుకదాయని నవ్వుచూ సూచించిరి. వెంటనే యుత్సాహమొదవినది. అమ్మవారి మూర్తినుండియు అట్టి శుభకాంక్షా పూరితమైన చిరునవ్వొలసినట్లు నాకు గోచరించినది, ఇంతలో నాకు ముఖ్యబంధువున్ను అత్యంత ప్రేమాస్పదుడునైన చి॥ కొమ్మరాజు జ్వాలా లక్ష్మీ నరసింహారావుకూడ అట్లే ప్రోత్సహించెను:—

శ క్తి పు రా ణ ము

శక్తి పురాణము

శ్రీగణాధిపుని నా చిత్తమందుంచి
వాగీశ్వరిని భక్తి వర్ధిల్లఁదలచి. 1
భార్గవీశక్తి హృత్పద్మమందెంచి
దుర్గనంతట భక్తితోడ నుతియించి. 2
ధాతనెంతయువేడి దైత్యారి కెఱఁగి
భూతనాథుని వేడ్క బూజగావించి. 3
అమరసంతతి నెంచి యంత మునీంద్ర
సమితికి నే ధాత్రి సాగిలిమ్రొక్కి. 4
భద్రకాళిని గొల్చి భ్రమరాంబ కెరగి
రౌద్రివైష్ణవులను రాధ సేవించి. 5
కోలాపురపు లక్ష్మిఁగొల్చి హింగుళను
జ్వాలాముఖిని మహా జయభద్రనెంచి. 6
అన్నపూర్ణను బుష్కరాక్షి శివగౌరి
నెన్ని యేకాంబరి కెంతయుమ్రొక్కి. 7
జంబుకేశ్వరి నెన్ని చండికామాక్షి
నంబమీనాక్షి గాయత్రి త్రిలింగ. 8
లోనుగాగలశక్తి లోకంబు దలచి
మానుగాఁబరమాత్మ మహిమఁగీర్తించి. 9
పంచభూతావలి న్భావించి సృష్టి
నెంచి పురాణంబు లెన్ని నామదిని. 10
వ్యాసు జైమిని గర్గు వాల్మీకిఁగాళి
దాసు భారవి మాఘు దండి భవభూతి. 11

దలచి నన్నయభట్టు దగ సోమయాజి
కలుగునెఱ్ఱనమంత్రి ఘనపోతనాది. 12

కవిశతంబులనెంచి ఖడ్గహస్తులును
అవిరళతేజులై నట్టిమావంశ. 13

కర్తకౌగోవింద ఘనకొండనాది
కీర్తిశేషులనెల్లఁ గీర్తించి పిదప. 14

మనవిఁజేసెదనాదు మహితాన్వయంబు
తనరెడితుంగభద్రాతీరమందు. 15

మునిగోష్ఠి ధాత్రిపై మోదమేపారఁ
దనరునండూరనె దంటనగరంబు. 16

దాని నిల్పిన మహా ధర్మతత్పరుఁడు
గూనిగోవిందనె కోవిదోత్తముఁడు. 17

మావంశకర్తయా మహనీయునెంతు
భావనారాయణ భక్తిచే వెలయు. 18

అతనికి గుండనా హ్వయుఁడుద్భవింప
నతనికొతఁడు వాని కొతఁడై యొప్ప. 19

నారీతిగావచ్చు నన్వయంబందు
వీరగుండనమంత్రి విఖ్యాతుఁడయ్యె. 20

వానికాకొమ్మన్న వరుఁడుద్భవించి
మానుగాచందోలు మండలంబునకు. 21

మంతిరయ్యెనునట్టి మహితాన్వయంబు
అంతకంతకుసాగె నఖిలదిక్కులకు. 22

అరయగా నండూరు నందున్నవారు
కరణంబులైరి యా గ్రామానికంత. 23

అందులో భావన్న కాదిరాజైన
పొందుగా నాపూజ్యపుత్రుఁడైప్పై. 24

శ్రీమించుగుణశాలి శివరామశీలి
యామహాత్మునకంత యానరసింహ. 25

మనుధీరుడతని యందయ్యెశివరామ
యనఘుఁడాసుందరాంబామహాసాధ్వి. 26
యందుననుఁ బుత్రుగా నర్మిలింగాంచ
నందమా నాబాల్య మందుండిభక్తి. 27
పరమేశ్వరీకృపా బలముచే నేను
ధరమూఁడుశతకముల్ దలచివ్రాసితిని. 28
ధర్మజునశ్వమేధము నంతవ్రాసి
నిర్మించినమకంబు నిటలాక్షుకృపను. 29
తెనిగించితిని వేడ్కఁ దేటపద్యముల
ననువుగా నికశక్తి యనురాగమంద. 30
శక్తిపురాణమాసక్తితోఁగూర్చి
యుక్తియుక్తంబుగా నొనరించివ్రాయ. 31
నెంచినాఁడను నార్య లికనన్ను ప్రేమ
గాంచియాశీస్సులం గరుణతోనిండు. 32
అనిపెద్దలకుమ్రొక్కి యంతదుష్కవుల
తనగొప్పజూపింపఁ దప్పులనకుండ. 33
వాయిమూయుండని వందనంబులను
వేయిఁజేయుచు దీని విధమింకవినుతు. 34

గాయత్రీదేవికి శక్తిపురాణముకృతి నిచ్చుట

ప్లవవర్షమొప్పనాశ్వయుజ శుద్ధమున
నవతరిల్లిన ఘోరి యష్టమీతిథిని. 35
నానందమఠములో నద్భుతరీతి
సానందుకాభక్త సమితిగాయత్రి. 36
శక్తిసన్నిధియందు చాలనవరాత్రి
సక్తులై పూజలన్ సల్పుచుండంగ. 37
నానందయోగి నన్నరసి యిట్లనియె
మానసింపఁ[illegible] మహిమ శీఘ్రముగ. 38

నమకమెల్లను దివ్య నవకమొప్పార
గమనించి పద్యముల్ గాఁగూర్చిదాని. 39
నీ దక్షిణామూర్తి కిచ్చియున్నావు
మోదవార్ధినిమమ్ము ముంచియున్నావు. 40
ఇపుడు శక్తిపురాణ మెసగగా మరల
యుపచయంబుగ గూర్చి యొసర గాయత్రి. 41
కిమ్ము నీ జన్మంబుహెచ్చఁగా దీన
కమ్మగా కథలెల్లఁగ్రాలగానందు. 42
అనునంతలోనె మనమందుగాయత్రి
యనుసంధితంబైన యావేశమొదవి. 43
వల్లెయటంచు నావలవ నప్పటికె
తెల్లమై సిద్ధమౌ ద్విపదకావ్యమును. 44
భావించి గాయత్రి పరముగా కృతిని
గావించితిని జన్మ గడలుకొనంగ. 45

శౌనకాదులు సూతుని దర్శించుట

పంచమహాబాణు పట్ల వనలక్ష్మి
అంచితంబగుపూజ లర్పించువేళ. 46
ఘనవసంతుడు కోర్కెఁగాంచి వనలక్ష్మి
తనదుకౌగిటఁజేర్చి తనరారువేళ. 47
నెందుఁజల్లనివాయు వెంతయుహెచ్చ
నందంద జీవులానందించువేళ. 48
చక్కనిజాబిల్లి జగమెల్లనిండి
చొక్కంపు వైఖరిన్ జొక్కించువేళ. 49
పరభృతంబులుహెచ్చి పంచమస్థాయి
చిఱుత గానరసంబు జిల్కించువేళ. 50
ధ్యాననిష్ఠానంద తత్పరులైన
శౌనకాదులు మహా సత్రయాగమున. 51

శుద్ధాత్ముఁడైయొప్పు సూతముని గాంచి
యిద్ధదివ్యానంద మెసగ నిట్లనిరి. 52
వివిధపురాణముల్ వినిపించినావు.
భవభయంబులఁజల్లఁ బడఁజేసినావు. 53
అనువైన నీదు వాక్యామృతంబింక
గననింక మాకొదవె కాంక్ష పూర్ణముగ. 54
ఎట్లుపుట్టెను జగం బెందులోనిల్చె
నెట్లువర్థిల్లె దా నెందులోఁజేరె. 55
వెలయనీమూర్తు లెవ్విధిజీవులైరి
సలలితంబగు జగత్సంబంధమేది 56
ఆదిలో భూతముల కాధారమేది
యీదిక్కులకుగర్త లెవ్వరై యుండ్రు. 57
ఇవియెల్ల రూపంబు లెట్టెట్టుబొంచె
నవిరతంబుగదెల్పు మాసర్వమనగ 58
శౌనకాదులగాంచి సంతసంబంది
మానుగాజిచ్ఛక్తి మహిమనుం దలచి. 59
తగసూతుఁడనెనిట్లు ధన్యాత్ములార!
భగవతిమహిమచే బల్కుచున్నాఁడ. 60
అధికంబుగానెల్ల నాత్మయందెంచి
కథలుగా నవి విన్తు గాంక్షించమీరు. 61
ననుచువారలగాంచి యతిభక్తితోడ
ననియె బారాశర్యు నాత్మలో దలచి. 62

నారాయణమూర్తి హయగ్రీవావతారము

నళినాక్షుఁడైన శ్రీ నారాయణుండు
కలనదైత్యాళిలో గదిసి దీర్ఘముగ. 63
రణమొప్పసల్పినీరసమును బొంది
మనములో జిచ్ఛక్తి మహిమ నెంచుచును. 64

సమధాత్రివింటి సజ్యముదాల్చి మెడను
గమలాసనస్థుఁడై గాఢమౌ నిద్ర. 65

నందంగ దివ్యులా హరిఁగాంచలేక
అందుకై చింతించి యజునితోఁదెలుప. 66

నాశ్చర్యమైతోప నతఁడును వెదకి
నిశ్చయింపగలేక నివ్వటిల్లుచును. 67

గోలబెట్టగనొక్క గూఢదేశమున
చాలగానిద్రించు చక్రినిఁగాంచి. 68

భయసంభ్రమాశ్చర్య భరితులైనారు
రయమున బిల్చిరారాక్షసాంతకుని. 69

ఓవిష్టరశ్రవా యోహోముకుంద
ఈవిధంబగునిద్ర యెసగె నీకెట్లు. 70

నినుదిక్కుగాఁగొల్చు నిర్జరులమేము
కనువిచ్చిచూడవా కరుణించిమమ్ము. 71

అని యెంతయోవేడి రంతియేగాని
తనమత్తువిడనట్టి దైత్యారిఁగాంచి. 72

పరమేష్ఠి యిట్లనియె భవ్యాత్ములార
హరిని గాంచంగ నా కాశ్చర్యమాయె. 73

నేనొక్కయుక్తిచే నిదురలేపెదను
గాన మీరెడకేగి గాంచుఁడీ యనుచు. 74

నొకవమ్రివేడ్క నాహూయఁగాఁజేసి
ప్రకటితంబుగ దానిఁ బంపగానదియు. 75

హరికంఠభాగమం దమరియున్నట్టి
అరుదైనవింటిసజ్యంబట్టెగొఱుక. 76

ఘోరశబ్దంబొచు కుదిలి యానారి
నారాయణుని కంఠ నరమట్టెద్రుంచ. 77

నప్పుడెజగమెల్ల నంధత్వమైన.
తప్పుఁజేసితిమంచు దరిగానలేక. 78

కైలాసమునకేగి గౌరీశుకెఱఁగి
చాలగావిలపించి సంగతుల్ దెలుప. 79
పురహరుండూహించి పుయిలోడి మఱియు
సురలతోనిట్లనియె సురలార! వినుఁడు. 80
కాదుమానుషమిద్ది కాదురాక్షసము
కాదుదైవతమన్య కారణంబైన 81
కాలస్వరూపమై గ్రాలు చిచ్ఛక్తి
లీలామహత్త్వమే గోలగాదోచె. 82
గానశక్తినివేద కరుణించి మనల
దానవాంతకునిచ్చు దయతోడనన్న. 83

దేవతలు శక్తిని ప్రార్థించుట

పరమేష్ఠిలోనైన బ్రహ్మలనుగూడి
సురలెల్లనొకపట్టు శుభదీక్షతోడ. 84
దివ్యాసనంబులం దేజరిల్లుచును
అవ్యాహతంబుగా నాదిచిచ్ఛక్తి. 85
మరిమరిపూజించి మాధవుకొఱకు
విరివిగాప్రార్థించు విధమెట్టులన్న. 86
నీవే ప్రపంచకపు నిర్మాతవమ్మ
నీవు సత్త్వరజంబులీవె దామసము. 87
నీవు ప్రశస్తవు నీవప్రశస్త
నీవుసంచారివి నీవసంచారి. 88
వీవుచిన్మయమూర్తి వీవెజీవాత్మ
వీవెశాంతియు దాంతి వీవెగాంతియును. 89
నీవెధర్మార్థంబు లీవెమోక్షమవు
నీవెరాగాదులు న్నీవెప్రణవంబు. 90
కారుణ్యరూపవై కలిగించిమమ్ము
భారమంతయుబూని బ్రతికించినావు. 91

నీమహత్త్వంబెన్న నేర్తుమా మేము
మా మొఱన్ వినవమ్మ మమ్మేలుమమ్మ! 92

హరియిట్టులౌటచే నమరాళిదిక్కు
విరిగినవారౌచు విలపించుచుండి. 93

అమ్మ! శ్రీహరిఁబ్రోవుమా లోకమాత
మమ్ముఁ ధన్యులఁజేయు మహనీయచరిత. 94

అని వేడునంతలో నాకసంబందు
కనుపించి లీలఁగా గరుణనిట్లనియె. 95

వినరయ్య సురలార! వింతసంగతిని
వసిగాంచు వైకుంఠ పట్టణంబందు. 96

హరియొకండేయాట లాడుకొనుచుండ
కరము మంగళదేవి గాంచినవ్వంగ. 97

ఆరమాదేవినా యపరత్వమన్న
కారణంబేమటంచి గర్వంబుతోడ 98

హోహోయనుచుదూల హోరాటమైన
గోపించగా లక్ష్మి క్రోధమార్గంబు. 99

శాపంబుగావొప్పి సమయించెహరిని
ఈపగిది దుఃఖించ నేమియౌమీకు. 108

ఒకయుక్తిసల్పెదీ యొప్పుగానింక
ప్రకటితంబుగశార్ఙ్గి బ్రదుకునుగాక. 101

మును హయగ్రీవనాముడు నన్నుగూర్చి
ఘనముగాదపియించగా నేనువాని 102

కగుపించినీకోర్కె యడుగరా యనిన
నగణితంబుగనాత డమరత్వమడుగ 103

నందుకై నేనసహ్యము బొందియుంటి
క్రిందుమీదెఱుగక కెరలుచున్నావు. 104

పుట్టుజంతువులెల్ల భూమిపై నెందు
గిట్టజేసెసత్యమిదే యెఱుగుమింక. 105

గానవావరమింక కాకవేరొకటి
వూనిగోరంగనేపున నిత్తుననిన. 106

ఉల్లాసమంది వారొక్కింతఁగాంచి
వల్లెయనుచు నొక్కవరమిట్లుగోరె. 107

క్షితి నాకు బ్రతిహయగ్రీవుఁడౌదవంగ
నతనిచేతనెమృత్యు వౌనట్లుచేయు. 108

మంతకన్నను మృత్యు వనుమాటనేని
వింతయైనవరంబు వేడ్కనిమ్మనగ. 109

వల్లెయనుచు నట్లె వానికిచ్చితిని
ఇల్లుజేరినవాది హెచ్చియాతండు. 110

నిర్జరాదులనెల్ల నిర్జించియింక
గర్జించి సాధుసంఘమును బోకార్చి. 111

యజ్ఞయాగాదుల నవనిపార్జేసి
ప్రజ్ఞలంగొట్టుచు బలిసియున్నాఁడు. 112

హయశిరంబొండుమీరరసి యీహరికి
నయమునఁగూర్చగా నారాయణుండు. 113

జీవించివాని నిర్జీవిగాఁజేయు
దేవాదులకుపీడ ద్రెళ్ళుటేగాక. 114

అసలు తేజంబబ్బు హరికింకననిన
మసలికదేవతల్ మరిబోయిపోయి. 115

కనియొక్కసామ్రాణి కంఠంబుదెచ్చి
వనజనాభునికంఠ వరమునగూర్చ. 116

చిచ్ఛక్తిదయచేత జీవించిచక్రి
యిచ్ఛతోహయకంతు నెంతయుదాకి. 117

ఘోరంబుగానూరు గొట్టు వర్షములు
ధీరత్వమునబోరి దివిజారిఁజంపె. 118

ఆనాటనుండియే హరి హయగ్రీవ
మూని కీర్తిగడించె ముల్లోకములను. 119

లోకమెల్లనుశక్తి లోలనంబనుట
కీకథనెఱిగించి తికనేమివలయు. 120

ననినసూతునిగాంచి యాశౌనకాదు
లనిరి సద్భక్తితో నంజలిఘటించి. 121

అసలు త్రిమూర్తులెవ్వరి ప్రథమమున
సిసలుగా నీసృష్టిఁ జేసిరెద్దాన. 122

దాని ముఖ్యంబుగా దయదెల్పుమనిన
మౌనులతో సూత మహనీయు డనియె. 123

సృష్టిక్రమము

సృష్టికెల్లను ముందు చిచ్ఛక్తి యొకటి
స్పష్టంబుగా నుండె శాంబరివలన. 124

ఘనమైనభూతముల్ గలిగి యద్దాన
మనవాని తావులై మాత్ర లొప్పారె. 125

నంత పాథోధి దివ్యాభ్యంతరమున
సంతసంబుననొక్క సన్నరూపంబు. 126

యోగ నిద్రను గాంచుచున్నట్టి మూర్తి
కాగంతుకంబుగా నాయె దన్నాభి. 127

నుండి తామరపద్మ మొకటి యందుండి
ఖండితంబుగ బుట్టె గ్రాలునొక పాప 128

ఆపాప దరిగాన కంతయు దిరిగి
ఆపట్టుననె సల్పె నందుండి తపము 129

ఆతపశ్శక్తిచే నాకసంబందు
ద్యోతమానంబయ్యె నొక్క తేజంబు. 130

అంతలో నొకమార్గమప్పుడు దోప
సంతసింపుచు ముందుసాగగా నచట. 131

మధుకైటభులు నాగమనుజాశనులను
పృథుతరంబుగ గాంచి భీతిల్లుచుండ. 132

మఱియొక్క చిత్రమా మహనీయుఁడందె
మిఱుమిట్లు గొనుచున్న మేననొప్పుచును. 133

పరగవెల్గెడినొక్క పట్టుపుట్టమును
గరిమె దాలిచి మోము కళకళలాడ. 134

హస్తాళి శంఖ చక్రాదులందాల్చి
నిస్తులంబగుమాల నివ్వటిల్లంగ. 135

నిద్రబోవుచునున్న నిపుణునిగాంచి
భద్రంబుగాబోయి భయము దన్నలమ. 136

ఆశ్చర్యపడుచుండ నటనొక్కశక్తి
నిశ్చయంబుగలేచి నింగికిఁజేరె. 137

ఇంతలో నతఁడావులింపుచును లేచి
అంతమందించె నాయసురద్వయమును. 138

ఆరౌద్రయుతముగా నాకసంబందు
ధీరుఁడైకనుపట్టె దివ్యరుద్రుండు. 139

ఆముప్పురను గూడి యంతరిక్షమున
నామోదమునగాంచి రద్భుతశక్తి. 140

అంతలో నాశక్తి యాకారమందు
అంతర్గతములయ్యెనట మూడు మరియు. 141

నదియెల్లగాంచి నారాశ్చర్యమంది
పొదలు చుండగనింక బొడకట్టెవింత. 142

దివ్యరథం బొండు దివియందుఁదోచి
యవ్యాహతంబుగా నటవచ్చిరాలె. 143

ఏమిదోచక దాని నెక్కగా వారు
ఆమెయిని బరబర ఆవిమానంబు. 144

పదల మార్గముబట్టి చనఁదోచె కోట్ల
నదులును వృక్షముల్ నవ్యభూములును. 145

కలితకల్పనగాలు గలకలార్భటుల
ఫలముల భక్షించు పక్షి సంతతులు. 146

పర్వతంబులనుండి ప్రవహించు నదులు
సర్వ సౌభాగ్యముల్ జాటు చిత్రములు. 147

అనుపంచ సౌఖ్యాల నంది శోభిల్లు
మనుజాళిచేనొప్పు మహిత సంపదలు. 148

అప్పుడుపోవుచుండ నా విమానంబు
అప్పొటులంబాటి యంతరిక్షమున. 149

మరియొక విధమైన మహిపైని జేర
గరుడపచ్చలమీఱు కాంతియొప్పార. 150

కలకల్పభూజములమరధేనువులు
గరిగ నృత్యములాడు ఘనదివ్యగతుల. 151

గంధర్వ సురసిద్ధ గానాంచితంబు
బంధురంబును నొక్క భవ్యశోభితము. 152

నైసధాత్రినిగాంచ నావిమానంబు
పోని యింకొకరీతి భూమిపై జేర. 153

తిన్నైన యొక మహా తేజోంతరమున
వాడకపము పర్ణశాలనేపార. 154

కాషాయ వస్త్రముల్ గట్టినవారు
తాపసవేషముల్ బెట్టెడివారు. 155

పర యోగసిద్ధులై వర్ధిల్లువారు
పరిగద్దియలనుండి వెలసిల్లువారు. 156

నైయుండనాధాత్రి యందుశోభిల్లు
గాయత్రి నగరిలో గగ్గెనొకబ్రహ్మ. 157

అదిగాంచి చకితులై యరుగుచుండంగ
అదిరవేతొక్క తావయ్యెజిత్రముగ. 158

అదిమహాచిత్రమౌ నభవువాసంబు
సదయుఁడౌనొక మహా శంభుఁడందుండె. 159

మానసకాసార మహిమకైలాస
మానంచకానసా లందొప్పుచుండ. 160

బాలచంద్రుఁడు జటా భాగమందుండ
చాలగా శర్వాణి సన్నిధిఁ గ్రాల. 161
నందివాహనమున నాగభూషలను
పొందికోట్లకు మీఱు భూతముల్గొలువ. 162
నొప్పుశూలినిగాంచి యోహోయటంచు
నప్పుడేగిరివారలపరమార్గమున. 163
చనిచని వేఱొక్క చక్కనిజేర
ఘనవజ్రములకాంతి గలకుడ్యములును. 164
కస్తూరి తావులంగలసి శోభిల్ల
వస్తుసంతతినొప్పు వాడలొప్పార. 165
జవ్వాజి చేమంతి జాజిమల్లియల
నవ్వారిగానొప్పు నట్టిపరిమళ. 166
మండితంబౌ నొక్క మండపంబందు.
దండియౌ శ్రీలక్ష్మి ధాత్రిని గూడి 167
చరణంబులొత్తగా సరసోక్తులాడి
చిరము మంగళమైన చేల మొప్పార. 168
గరుడధ్వజంబొప్పగా శేషశయ్య
గరిమ నీలాభ్రంపు కాంతిచెన్నార. 169
చక్రగదాశంఖ శార్ఙ్గాదులొప్ప
విక్రమస్థితినుండు విష్ణువుంగాంచి. 170
చకితులౌచుండగా సరగున రథము
చకచకబోయె నాచదల మార్గమున. 171

త్రిమూర్తులకు దేవిదర్శనము

కనుపించెనంత జక్కనిపాలరాసి
కనుచుండగా దివ్యగతి దానిమధ్య. 172
అనువైన నవరత్న హర్మ్యభాగమున
ఘనమైన తావొండు గనుపించనందు. 173

మందార చేమంతి మరి నారికేళ
కుంద దివ్యరసాల కోవిదారములు. 174
పారిజాతములు సంపెంగజాజులును
భూరిపున్నాగసుర పొన్నవృక్షములు. 175
భృగుతమాలలు బిల్వపిప్పలాదులును
అగరు కాంచననాగ లశ్వత్థతరులు. 176
కల్పభూజావళి గంధ భూజములు
పొల్పైన కలకండ భూజరంభలును. 177
అందమౌచుండగా నాశాఖలందు
చిందువందుగగూయు చిలుక సంతతులు. 178
వనమధ్యముల వెల్గు వజ్రసోపాన
మనుగతంబౌచుండ నవ్యాహతముగ. 179
పాలవెల్లితరంగ పాళియందొప్ప
బాలజగములకెల్ల సంపదేయనగ. 180
యోజనంబులదీర్ఘ మొప్పుచేగాక
ఈజగంబులకూర్ధ్వ మెసగి శోభిలుచు. 181
పరిణామవంతమై పరిఢవిల్లుచును
అరివర్గ భీకరంబౌచు శోభిలుచు. 182
గోపురంబులు ముద్దు గొల్పుచుండంగ
కాపుగానొప్పు సంగర ధీరలైన. 183
వివిధాస్త్ర శస్త్రసద్వీరవేషముల
అవగణాంచిత శత్రులైన యోషిణులు. 184
కలుగగా నవనిధుల్ గలుగనచ్చోట
అలరారగా దివ్యమైన రూపముల. 185
కమ్మగా విలసిల్లు కల్పభూజముల
కొమ్మల గోయిలల్ గూర్చుండికూయ. 186
పూలగుత్తులతావి భుక్తమౌచుండు
చాలునద్దివినెన్న జాలరెవ్వరును. 187

చారుసౌభాగ్య సంచారిణు లైన
సూరివధూరత్న శోభితం బైన. 188

మండితం బై దోచు మండపంబందు
నిండుగద్దియజేరి నెయ్యమేపార. 189

కెంపువస్త్రముగట్టి కేళీవిలాస
సొంపుధామములొప్ప శుభములొప్పార 190

గలగల తనదివ్య కంకణాల్ మ్రోయ
పొలుపు గూర్చెడి కోటి బోటులమధ్య. 191

కోటి సూర్యులకాంతి గోటితోమీటు
బోటిని గాంచిరా భువన నాయకులు. 192

చూచి విరాళిచే చొక్కి దరిజేరి
యాచిన్మయత్వమ్మ కంజలిజేసి. 193

తమమది నెంచిరా ధన్యను గూర్చి
అమలమైనట్టియా యమ్మనుగాంచ. 194

ఇది జగన్మాతయై యెసగు నాఁదోచె
సదయురాలీపె చిచ్ఛక్తి కళ్యాణి. 195

సకలలోకాధార సౌభాగ్యశాలి
ప్రకటితంబుగ నాదిభగవతి దేవి. 196

మన భాగ్యమున నేడు మనకు గన్పట్టె
అనుచు నానందించు నంతలో వారి. 197

కవలి చారిత్ర మిట్లయ్యె వినరయ్య
యువతీ త్రయంబుగా నొప్పారిరంత. 198

ఏమిలావణ్యం బదేమి సుందరము
ఏమొ వారెవ్వరో యెంచికొనలేక. 199

చూచుచుండ మరొక్క చోద్యమొప్పారె
ఈచరాచరమట్టి యీశ్వరియందు. 200

అద్దంబులో రూపమై యొప్పినట్లు
ఒద్దికగాదోచె హొయలు మీరంగ. 201

అంతనామాత దమ్మరసి ప్రేముడిని
చెంతకురమ్మంచు జేసన్నసల్ప. 203
చేతులౌదలజేర్చి చెలగ మ్రొక్కుచును
ఈతీరుగానామె నెలమి బ్రార్థించి. 203
యీవెధూమియునీర మీవెవాయువును
నీవెతేజంబవు నీవాకసమవు. 204
నీవెకర్తవుభోక్త మీవెశూన్యమవు
నీవెసర్వస్వంబు నీవె ప్రణవంబు. 205
ఒంకుకోటులనెల్ల సంసారమందు
పంతగానాడించు విశ్వస్వరూప. 206
ఆనందమూర్తివై యఖిలభూతముల
మానకబ్రదికించు మహనీయమూర్తి. 207
భూదేవతలునీవె భూతంబులీవె
ఆదితేయులునీవె యఖిలంబునీవె. 208
యజ్ఞంబులునునీవె యాగమునీవె
యజ్ఞభోక్తవునీవె ఆధారమీవె. 209
నిన్నెన్నమేమెట్లు నేర్తుమోతల్లి
మన్నించవమ్మ మా మాతరోయన్న. 210

త్రిమూర్తులకు దేవినిజరూపంబుపదేశించుట

బహువిధంబులనాపె వలికెఁదానిట్లు
బ్రహ్మాండముల నాకుఁదోచినట్లెల్ల. 211
కల్పించినాశము నావింతలీల
కల్పాంతమందు నేకత్వమేనంది. 212
ఆనందమూర్తినై యట గొన్నినాళ్ళ
మూర్తినిపిలుచుండి నామదిఁదోచినప్డు. 213
సృష్టించిలోకముల్ సృష్టికర్తలుగ
స్పష్టంబుగాదగు వారిఁజేసెదను. 214

అట్టినాశక్తిచే నఖిలమున్గూడ
పుట్టిపొందికగాంచు వోవుచునుండు. 215
కుసుమంబులందావి గూడియున్నట్లు
భసితంబునన్గాంతి భాసిల్లునట్లు 216
ఆకసంబునశబ్ద మమరినరీతి
వీకబాలనునేయి వెలసినచక్కి. 217
ధరణియందాతపము దగిలియున్నట్లు
చెఱకునందునదీపి చేరియున్నట్లు. 218
కట్టెయందుననగ్ని గలిసియున్నట్లు
మట్టియందునధూళి మాటుకొన్నట్లు. 219
జలమునందునవహ్ని సమకూరినట్లు
ఇలవజ్రమునతేజ మెసగియున్నట్లు. 220
ఈలోకములనేను నెసగుచుండెదను
చాలరెవ్వరునాకు సర్వవిధముల 221
దారిద్ర్యభాగ్యాది దశలెల్లనేనె
ఆరీతిసత్య ధర్మాదులున్నేనె. 222
నేనెవాణినిలక్ష్మి నేనెరుద్రాణి
నేనెగాయత్రిని నేనెసావిత్రి 223
నేనెయీశానిని నేనె ప్రణవంబు
నేనవిద్యనువిద్య నేనెదిక్కులును. 224
నేన సృష్టిస్థితుల్ నేనెనాశమను
నేనెపరమాత్మను నేనెసర్వంబు. 225
వేయేలనీసర్వవిధ భూతతతులు
నాయాజ్ఞచేతనే నడుచుచున్నారు. 226
అనుచుండగానె నయ్యతివయందుండి
అనుగతంబయ్యె మూడట్టి రూపములు. 227
అందు లక్ష్మినిగోరె నబ్జనాభుండు
పొందుగా గౌరినా భూతనాథుండు. 228

వాణినిగోరెనా పరమేష్ఠియంత
దానికెల్లను మెచ్చి దయతోడదేవి. 229
మరియాదగానిచ్చి మరివారిగాంచ
పురుషరూపంబులఁబొంద నిట్లనియె. 230
నగుగాకమీరలీయబ్జాండమందు
తగురీతి సృష్టికర్తలుగండు పొందు. 231
మఱికామబీజసంబంధ మంత్రమున
పరిశుద్ధసత్త్వులై భద్రముల గనుడు. 232
వేదమార్గాచార విధులనందుంచు
ఆదితేయులగూడి యజ్ఞభాగముల. 233
గైకొంచునాయాజ్ఞ గడితప్పకుండ
ప్రాకటంబుగ నన్ను భావింత్రుగాక. 234
అటుగాక మీరు నాయాజ్ఞలనుమిఱి
కుటిలభావంబులన్ గూడిచెడిరేని. 235
వరుస నాచే నియ్య బడిననీశక్తు
లరుగు మీయందుండి యాక్షణంబునను. 236
అని యానతిచ్చి యా యాదిచిచ్ఛక్తి
పనుపగావారట్టి భవ్యతేజముల. 237
మరలి వచ్చిరి యావిమాన మార్గమున
తిరముగాంచిరివారి దిక్కులయందు. 238
ఈరీతిగావార లెసగిమూర్తులుగ
తీరుగాసృష్టికై తీర్పరులైరి. 239
ఈకధన్వ్రాయించి రేని వినిరేని
సాకల్యముగదేవి సన్నిధిగాంత్రు. 240
ఆదేవి దయచేత నవనియందెల్ల
నాదర్శమానులై యఖిలసంపదల. 241
అనిశౌనకాదులా యఖిలపౌరాణి
గనియిట్టులని సంక గరుణించిమాకు. 242

ఆవిశ్వనిర్మాతవై నసత్కథల
నావిష్కరింపు మేదైన యొకపట్ల. 243
ననగ సూతుడువొంగి యనఘాత్ములార
వినుడు నేనెఱిగింతు విపులమౌగాథ. 244

మహిషాసుర చరిత్ర

మును రంభుడను నొక్క మూర్ఖ దైత్యుండు
కనులకెక్కినకండ కావరముచేత. 245
మహిషినొక్కటిగాంచి మౌఢ్యమార్గమున
సహచరిత్వంబుగా సంగమించంగ. 246
దానికిగర్భమై తనర మహిషుండు
పూనిధాత్రినిబుట్టి ఘోరిదౌనిష్ఠ. 247
కమలాసనునిగూర్చి కఠిన తపంబు
విమలత్వమునసల్పె వేయు వర్షములు. 248
సత్యాధిపతిమెచ్చి చాలప్రేముడిని
ప్రత్యక్షమై కోరు వరమింకననగ. 249
నతడిట్టులనియె నాయబ్జజు గాంచి
క్షితిమూడు లోకముల్ జేరివెదకినను 250
అనియందు ననుగెల్చు నట్టిపురుషుండు
గనుపట్టకయెయుండు గాకనెట్టెటి. 251
ఆయుధంబులు శక్తులన్నియు నాదు
చాయకైనను జేరజాలకపోవు. 252
గాకయట్టి వరంబు కరుణతోనీయ
వే కమలాసనా వీక నాకనగ. 253
వనజాసనుండట్టి వరములనియ్య
మనుజాశనున కొడల్ మత్తెక్కియంత. 254
నాదితేయులబట్టి యతివల జెఱచి
వేదకర్మలనెల్ల పృథివిపాజ్జేసి. 255

పంతంబుతో సాధుబాధకుండౌచు
నంతతో పరితృప్తినంద కౌతండు. 256

అమరావతిని బట్టనప్పుడూహించి
సమయోక్తముగ నొక్క చారునిఁబనుప. 257

అతఁడప్పుడేపోయి యమరాధిపతికి
పితమెల్ల నెఱిఁగించె విశ్రుతఫక్కి. 258

దనుజులు నిర్జరుల్ దలప సోదరులు
గనుక మీవంతెల్ల గడచె స్వర్గమున. 259

మావంతునకు మీరు మర్యాదగాను
ఆవశ్యకంబుగా నౌను వెడలంగ. 260

ఇద్దపద్ధతితోడ నిటుసల్పుకున్న
సిద్ధమై యున్నాము చేయఁగా రణము. 261

నన దివ్యపతి వాని నధికరోషమున
గనిపల్కె రాక్షసులు కావరించిరిగ. 262

మాతదనుజా నీవు తోడనేపోయి
మాతనికి వేతెల్పుమా రమ్మటనుచు. 263

అనఁగనాఁడుపోయి యమరేంద్రువార్త
దనుజునకెఱిగింప దర్పితుండౌచు. 264

దంభఘనులురాగ తాళకేత్వాది
సంభకుంభులతోడ శోణితాక్షుతును. 265

భాష్కల ప్రముఖులు బాణాసురుండు
పుష్కలాదులు మహా పూతిగంధుండు. 266

గూడ సేనలతోడ గోయంచునేగి
మాడంబరంబుగా నమర నగరమును. 267

కమ్మి సాలంబులన్ కంగారొనర్చి
యమ్మాత్కి హర్మ్యాదులవని పాల్చేసి. 268

కోటలం బడవైచి కుదిలించి వనుల
దోటలం జెఱపట్టి బొబ్బరిల్లుచును. 269

ఘోరకృత్యములెన్నొ క్రూరముగ సల్ప
నారీతిగమనించి యమరనాథుండు. 270

నరయ రుద్రులతోడ నమరులతోడ
వరమరుత్తులతోడ వసువులతోడ. 271

గంధర్వసురసిద్ధగణములతోడ
బంధురంబైనదిక్పతులను గలసి. 272

కదలియట్టుల దివ్య గణయుతుండౌచు
నదలించి యరి సేన నప్పుడు దాకె. 273

దనుజులు దేవతల్ దార్కొన్నవేళ
కనకన బ్రహ్మాండ కర్పరంబదిరె. 274

కులపర్వతాదులు గూడచలించె
బలియైన శేషుండు బడలికజెందె. 275

అప్పుడు తునుకలౌనస్త్ర సంతతులు
కత్త్రశంబులు గదల్ ఖడ్గాదులైన. 276

ఖండితంబైన దుక్ఖారసంతతులు
శుండాల మొండెముల్ శూరశవములను. 277

నైననప్పటిరక్త మంభోధియయ్యె
దానిద్రావుచు ఘోర దైత్యభూతాలి. 278

రక్తమాసంబులు రహి మెక్కిమెక్కి
యుక్తంబుగా జిందు లొనరించుచుండె. 279

ఇట్టియుద్ధంబులో నెసగితామ్రుండు
గట్టిగా కోపించి కదలించి రథము. 280

దివిజసేనలదాకి తీవ్రమేపార
ఘువిపైచికొందఱనొప్పకార్చియింక. 281

కుప్పెకోలలగొట్టి కొందరగూల్చి
కుప్పించిగదనేసి కొందరపైచి. 282

నిరవగ్రహంబుగా నిల్పిదేవతల
ధరణిపాలొనరించు తరుణంబునందు. 283

ఘనకాలుఁడా దేవకంటకునిదాకి
సునిశితదివ్యాస్త్ర సోనలుగురియ. 284

దనుజుండు కోపించి ధైర్యంబుతోడ
ఇనసూను గదనేయ నెంతయుదునిమి. 285

గ్రక్కునయమరాజు కాలదండమున
రక్కసుంగొట్టగా రణధాత్రిఁగూలె. 286

నంతరక్తాక్షుఁడా యంతకునిదాకి
సంతతోద్ధారఁగా శరములంగురియ. 287

గదనేసి యాతనిం గాశ్యపిఁగూల్చి
పదివేలధర గూల్చె పలలాశనులను. 288

అదిమన్నరాక్షసుం డదరుచుగాంచి
గదతోడ దేవతల కలగుంపువఱచి. 289

మహిషవాహనునంత మార్కొననెంచ
మహిషాసురునిదాకె మఘవుండు గినుక. 290

ఆకీతినగ్నిద్వయంబుగావాచు
ధీరతతోబోర దివిజారికపుడు. 291

పరమేష్ఠివరదత్త బలముహెచ్చంగ
హరిహయుండునుగూల నదిగాంచిహరుఁడు. 292

మహిషాసురునిదానె మార్కొనగనెంచ
నహమించి దుర్ముఖుం డాభర్గు దాకె. 293

శూలపాణియు వాని శూలాకృతమున
నాలసింపకనేయ నవనిపైగూలె. 294

అంధకాసురుఁడప్పు డాహరిందాకి
సంధించి బాణవర్షంబుపైగురియ. 295

వానిఁజెండాడి యావాసుదేవుండు
కోనఁగూల్చెను గాంచ దున్నరాక్షసుడు. 296

అంత దుంతాసురున కావరబలంబు
అంతకంతకుహెచ్చ నద్భుతరీతి. 297

తనమాయచేగుప్ప దగలోకములను
అనువుగా దనరూపమైన మహిషములు. 298

కోటానకోటులై కూడి దివిజులను
వేటాడగావారు విభ్రాంతులౌచు. 299

ఒకఁడువోయినఁద్రోవ నొకఁడెఱుంగకయె
సకలదిక్కులబర్వ సాగిరావేళ. 300

హరిహరుల్ గమనించి హరిహయుఙ్గాంచి
తఱిగాదుమనకిప్డు దైత్యునింగెల్వ. 301

పరమేష్ఠివరదత్త బలముచే నితఁడు
గరువించియున్నాఁడు గాననీతనికి. 302

అప్పనంబొనరించు డమరలోకమును
ఇప్పుడే మీరెల్ల రేగుఁడెందైన. 303

నాదిశక్తి నివేడి యామాతకరుణ
సాదరంబుగనంది సాధింతుమితని. 304

అనిపల్కి యామూర్తులరుగగానంత
చనిరి నిర్జరులు విషాదంబుతోడ. 305

అనినసూతునిగాంచి యాశౌనకాది
మునులెల్ల దెల్పుమామూలాగ్రముగను. 306

ఆపైనియేరీతి నాదితేయులను
గాపాడెనాదేవి కారుణ్యమెసగ. 307

అనినమౌనులగాంచి యనియెసూతుండు
వినుఁడింక నీగాథ వివరింతుమీకు. 308

దేవతలు వైకుంఠమున కరుగుట

తుహినాద్రి చఱియలందున నిర్జరాళి
తహతహ న్వసియించి తమపరాభవము. 309

తలచుచు కష్టాల దరిగానలేక
విలపించి విలపించి వేసటిల్లుచును. 310

పరమేష్ఠితోఁగూడి వైకుంఠమునకు
గరుడధ్వజునిగాంచగా నేగిరొకట. 311

తరణి కోయిలనోర్చు ధగధగల్ మీర
గురివిందమణులవౌ కోటలొప్పార. 312

పలువిధంబుల నొప్పు పాదపంబులును
కలువతామరలొప్పు గలుగుకోనేళ్ళు. 313

అందుంచి పీయూష మందంపఁజిల్క
సుందరంబైయొప్పు సోపానములను. 314

కలతియ్యమామిళ్ళు కలకండచెట్లు
పలువిధంబులుద్రాక్ష పందిళ్ళఁగ్రాల. 315

చలువ బాటలప్రక్క సంపంగిలతల
చిలుకలు శాస్త్రముల్ చెప్పుచుండంగ. 316

విరజాజి జొంపాల వేడ్కతోబొల్చి
భరతపిట్టలువేద పనసలంజెప్ప. 317

మద్దెలలు తాళముల్ మఱిగొట్టి వరదు
సుద్దులను గీర్తించు శుభవర్గములును. 318

పురుష సూత్రాదులేపున సుస్వరముగ
మరిమఱిన్నుతియించు మహనీయులొప్ప. 319

ముద్రభావములతో మోదమేపార
సద్రూపమునుగాంచు సాధువుల్ గలుగ. 320

పద్మరాగాంచిత ప్రాసాదమమర
పద్మవేదికయందు సౌభాగ్యమొప్ప. 321

అహిశయ్య శ్రీలక్ష్మి యవని దా నుండ
బహూనారదాది సద్భక్తులు గొలువ. 322

నభ్రకాంతులమీఱు నట్టిదేహమున
శుభ్రమౌ బంగారుశోభ ధోవతిని. 323

గట్టివక్షస్థలిని గ్రాలవనమాల
దిట్టయౌ వైకుంఠదేవునటగాంచి. 324

దేవాదు లెల్లరు దీనులై వేడ
దేవదేవుఁడుగాంచి దివ్యమతులార. 325
మనమెల్లరము శక్తి మహితయాగమును
ఘనముగా నిఁకనల్ప కదుణించినామె. 326
మనకష్టములదోలి మనియించుమనల
ననిలేచి వారితో నమరాద్రికరిగి. 327
యటవిశ్వకర్మతో ననగ నాతండు
డిటపైన మందిరాల్ దీర్చె నిముసమున. 328

దేవతలు శక్తి నారాధించుట

మాణిక్యదీపముల్ మఱివెల్గజేసి
పూనిశుద్ధాత్ములై బుధులుమౌనులును. 329
పరమేష్ఠిలోనైన బ్రహ్మలగూడి
పరిశుద్ధులౌచునా పరమచిచ్ఛక్తి. 330
వర్ణబీజములెల్ల వరుసగా వేయు
కర్ణికల్గల దివ్య కంజాతమందు. 331
పదియాఱురేకుల పావనాంతమున
గదియించి వాగ్బీజ కామబీజముల. 332
పరివశ్యబీజాది మంత్రములతోడి
గరిమ పూరించ లోకములెల్లమ్రోసె. 333
దివ్యవాద్యములెల్ల ధిమిధిమిమొరసె
నవ్యాహతంబుగా నచ్చరలాడ. 334
పరమేష్ఠులును వేద పనసలంజెప్ప
సురలును బహురీతి సూక్తముల్ బాడ. 335
ఘటసేవ సలిలాదికము పత్రి పూజ
దిటవుగా సల్పియు దీర్చిదీపముల. 336
ఘనతముత్తైదువల్ కన్యకల్ పూజ
లొనరించగొప్పవీరోత్సవంబులను. 337

కోర్కెపురాణముల్ కోవిదుల్ జెప్ప
తర్కమీమాంస శాస్త్రములొప్పుచుండ. 338
నవరాత్రములు సల్పి నైవేద్యములను
అవిరతంబుగనిచ్చి హారతుల్ బట్టి. 339
మంత్రపుష్పములిచ్చి మహిసాగి మ్రొక్క
మంత్రించినట్లుగా మైమఱచిరంత. 340
అంతబుట్టినవింత నౌనె వర్ణింప
సంతసంబున నొప్పె చదలమార్గమున. 341
కోటిసూర్యులకాంతి గోటితో మీటు
మేటితేజంబొందు మిఱుమిట్లతోడ. 342
దానినిం గాంచనా ధన్యులనుండి
పూనిశక్తులకోట్లు పొంగె నెట్లనిన. 343
ఒక్కొక్క ఘనుని యందొక్కొక్క శక్తి
నిక్కంబుగా లేచి నింగిపై జేరె. 344
ఆదిశక్తిని జేరె నద్భుతరీతి
నాదినంబయ్యె మహాదివ్యనవమి. 345
అంతనాశక్తి యందాయె సర్వంబు
ఎంతనేనద్దాని నెసగ వర్ణింతు. 346
వేవేల నాశక్తి విధమెఱింగింప
నాయనంతునకైన నలవిగావనిన. 347
పాలవేఁడపతిచ్చె పట్టుపుట్టమును
చాల సూర్యుండిచ్చె చక్కనౌహాల. 348
విశ్వకర్మయొసంగె వివిధభూషలను
విశ్వంభరాదేవి వెస దిల్కమిచ్చె. 349
వరుణదేవుండిచ్చె వజ్రాలమాల
హరివాహనంబిచ్చె నబ్ధివైరుండు. 350
హరియు చక్రంబియ్య హరుడు శూలంబు
పరమేష్ఠిదండంబు వజ్రి వజ్రంబు. 351

అనిలుడిచ్చెనుశక్తి ననలుఁడుగదను
ధనదుఁడొకఖడ్గంబు ధర్ముండువిల్లు. 352
తమశక్తికొలదిగా దక్కినవారు
విమలమౌ తనుబహు విధశక్తులియ్య. 353
సమరాదులనుగాంచి యాజగన్మాత
విమలవాక్యములతో వినిచె నీరీతి. 354
అభయమిచ్చితిమీకు అమరాదులార
శుభములందుండు పే ఘోటికలోనె. 355
మున్నరాక్షసుగూల్తు దోర్బలంబెసగ
నన్నదేవతలెల్ల రాశ్చర్యమంద. 356
హరివాహనంబెక్కి యంతరిక్షమున
నెగి నాకద్వారమందుదానిల్చి. 357

మహిషాసురుని పైకి శక్తి యుద్ధమునకు వెడలుట

ఆర్భటిల్లంగ నీ యబ్జాండమూగె
కర్బురస్తోమంబు గడగడలాడె. 358
అది మున్నరాక్షసుం డాలించియంత
గడుడను సేవకుంగాంచి యిట్లనియె. 359
ఎవ్వరిదీశబ్ద మెందుండివచ్చె
రవ్వంతసడికట్టి రమ్ము లేపొమ్ము. 360
కరముగంభీరమై కనుపట్టెగాని
స్వరము బోటిదటంచు చక్కగా చొచ్చె. 361
వనసాతఁడప్పుడే యాజగన్మాత
గనివచ్చి యామహిషుగాంచి యిట్లనియె. 362
ఆశ్చర్యమాయె నా యతివనుగాంచ
నిశ్చయంబుగబల్క నేరరెవ్వరును. 363
మోమునోమునిగెల్చు ముక్కుసంపంగి
కాముగద్దియలౌను కాంతపెదవులును. 364

కలువపూవులదోయి కలికినేత్రములు
నిలువుటద్దంబుల నిలువుజెక్కిళ్లు. 365
కౌను వేదననొప్పు గజగామి యౌను
మేనుతొల్కరితళ్కు మించునికవేణి. 366
నల్లత్రాచులదోలు; నాతిపాదములు
పల్లవంబులనొంచు, పంచాననమున. 367
మెఱుచున్నదికనుల్ మిఱుమిట్లుగొలుప
నారీతియొప్పారు నబలనుగాంచి. 369
మహిషాసురునకిట్టి మగువయేయైన
బహుసౌఖ్యములధాత్రి బ్రజ్వరిల్లెడిని. 369
అనియెంచి యెఱిగించ నాపెనునీకు
చనుదెంచినానన్న చయ్యననతఁడు. 370

గజముఖుఁడనువానిని శక్తి వద్దకనుపుట

గజముఖుండనువానిఁగాంచి యిట్లనియె
నిజముగా నీవింక నిముసంబులోన. 371
నాపెనితకడకేగి యననగుంగాక
భావంబురేకొత్త బహువిధంబులుగ. 372
అనిపల్కగానాతఁడప్పుడేపోయి
కని పరాశక్తితో కామితస్థితిగ. 373
ఎవరిపిల్లవునీవు యెటనుండిరాక
యెవరుబంధువులునీ కేదిదేశంబు. 374
పవరాసదేవతా బలగమున్గెలచి
దివినేలుచున్నట్టి ధీశాలియైన. 375
కాసరరాక్షసు గాంచియున్నావె
అసిద్ధబలునకే నధికమిత్రుఁడను. 876
నీక్షేమమునుగోరి నీకొక్కమాట
నిక్షేపముగ నెఱింగింతు వినుమింక. 377

మానేతనినువించుమన్మథావిష్ట
మానసుడైనాడు మఱుమాటలేల. 378

నీవొప్పనేనేగి నిమిషమాత్రమున
రాపించి శుభముహూర్తమునందజేతు. 379

మూడులోకములు నీ ముచ్చటదీఱ
నాడు నీయరచేత నప్పైననన్న. 380

పకపకాలుననవ్వి పాపిష్ఠ! వినర
సకియనొంటరిఁగాంచి సడపుమాటలను. 381

గర్వించి పల్కితే ఖల! దురాచార!
సర్వంబువినర నా చారిత్రమింక. 382

ఊఱుపేరునులేని యొంటరినేను
నారూపమెన్నగా నలువకుగాదు. 383

బంధువెవ్వరులేని పాంథనైనాను
బంధురాలనునేనె భక్తసంతతికి. 384

సాధుజనులకునేనె సౌభాగ్యమౌదు
బాధజనులకునేనె బ్రహ్మరాక్షసిని. 385

దున్నపోతుకునన్ను దోపనెఱిగించి
మన్నుజేసెదనన్న మాటవినుపించు. 386

చాలకుండిననేడు జంభారికెఱిగి
కాలముగ్గమనించి కదలిపొమ్మనర. 387

ఇదిగాకనీకొక్క చెఱిగింతువినర
అదిరపరమేష్ఠినీ కానాటివరము. 388

ఇల బూరుషులగెల్వనేగాదెయిచ్చె
అలరుబోడినినేను అనిగూల్తునిన్ను. 389

అనుమాట దలపోయరా దురాచార!
క్షణములోపలనిన్ను జంపుదునింక. 390

అనిదెల్పరా! పోయి యసురాధమునకు
అన వాడు తోడనే యరిగి వే దెలుప. 391

ఆమాటలన్నియును నతనిగారించ
నేమేమొయోచించి యిట్లనె నప్పుడు. 392

భువనముల్ క్షోభించ ఘాతంబులదర
అపకర్షణముచేసి యమరులందరను. 393

ధిమిధిమిలాడించి దిక్తటంబులను
అసురారినైన నన్నతివగెల్చునె. 394

ఈ పల్కునాపట్ల హీనమౌగాదె
ఆపె యీరీతిన న్నాడఁగానౌనె. 395

అన విరూపాక్షుఁడతనితోననియె
వనితనుగూర్చి నీ వంటి ధీమనకు. 396

ఈరీతి యోచించ నెంతయుగాదు
ఆదరించగఁబోకు మట్టిమాటలకు, 397

అనుచుండ దుర్ధరుండనియె నాతనికి
మనగజాస్యుఁడుదాని మాటలగూర్చి. 398

అర్థంబుగాకయె అదరి నీయెడకు
వ్యర్థంబుగావచ్చి వాగుచున్నాఁడు. 399

కామాతురత్వంబు కంఠకెగదట్టి
నీమీద మోహంబు నివ్వటిల్లంగ. 400

అర్థవోక్తితో ననె నంతెగాని
వ్యర్థమార్గమటంచు పల్కఁగారాదు. 401

జాగేలననుబంప చయ్యననెను
వేగంబయేగియా విమతనుదెత్తు. 402

అని దున్నరాక్షసుం డానందమంది
ఘనుఁడవీవే దైత్యగణములలోన. 403

సంతసంబాయెనీ సత్యార్థమునకు
మంతవ్యుఁడవు నీవె మనసంఘమందు. 404

అనుచుండ తామ్రాక్షుఁ డనుదైత్యుఁడనియె
జననాథుడనగ నీ చక్కయౌగాక. 405

తంత్రార్థములువల్కి ధరనెల్లగూల్చు
మంత్రిమే యనగ నీ మాడ్కి యౌగాక. 406

కనులపుందగుదాని గనలేనిగొప్ప
తనముగల్గిననిన్ను దైవమే మెఱుగు. 407

వేయుహస్తములొప్ప వేయుఖడ్గములు
పాయకదాల్చెనే భామరౌద్రమున. 408

హరివాహనంబుపై యుర్విఁజెల్లుచును
ఉరమున మనపైకి దుముకునే భామ. 409

బుద్ధులకొకసూక్తి జూపుటకన్న
బుద్ధితక్కువలేమి భూలోకమందు. 410

కల్లకాదిదినాకు గడచినరేయి
నల్లచీరెనుగట్టి నడివీధియందు. 411

గొల్లునసేడ్చుచు గూర్చున్నకాంత
తెల్లవారుచునుండ దేవిస్వప్నమున. 412

గూబతెల్లనుజేరి కొంపలంగూసె
దేవిమోగంబులేదిక్కునందోచె. 413

అనుమానమేలనయ్యది భామగాదు
మనుజాశనులపాలి మారెమ్మయౌను. 414

దీనివారికిదప్పు తెఱగింకలేదు
గాన ధైర్యంబెది గావించిరణము. 415

దీనిచేతనెచచ్చి దివ్యలోకంబు
కానబోవుటె మహాకారణంబౌను. 416

మరణ జన్మలు శక్తిమయముగానెంచి
దురమొనర్చుటెనాకు దోచెమార్గమున 417

వనదున్నరాక్షసుం డాతనింజూచి
చనుము నీవేముందు జన్యంబొనర్ప. 418

తేలునేదోయొక్క తెఱగునీవలన
మేలుకీడులుగూడ మించునీవలన. 419

తామ్రాక్షుడు యుద్ధమునకు వెడలుట

అన రథారూఢుడై యసురులుగొల్వ
చనదుష్టశకునముల్ చయ్యనగాంచి. 420

మృగరాజవాహయై మేటితేజమున
ధగధగవెల్గు మాతనుగాంచివచ్చె. 421

తరళాక్షి! వినుమన్న దామ్రాక్షసంజ్ఞు
మరియున్నరాక్షసు మంత్రిని నేను. 422

మా తేజమెనసుచించు మస్మత్ప్రేమ
గూరివానిని నిన్ను గూర్చ నన్నంపె. 423

కొమ్ములుండును రెండు కూర్చెయొకటుండు
నుమ్మగిట్టలుగల్గు జూటనుగట్టు. 424

ఇభచర్మమున మేను నెనగనేత్రములు
రభసంబుగానుండు రగులును మోము. 425

యజ్ఞాదులరికట్టి యాశాలతేర్చి
ప్రజ్ఞానులనుగూల్చి స్వర్గవాసులను. 426

అవిరతంబగుబాధ లందించినాఁడు
దివిచరాంతకుఁడైన ధీరుడాతండు. 427

అన దేవికోపించి యాతనిఁజూచి
వినమెల్లనీచులో దిరిగెదిదున్న. 428

కెంతపొగరెక్కెరా హీనరాక్షసుఁడ!
మంతిరివిగానట్టి మహిషాధమునకు. 429

అనుచునార్భటిలంగ నవనిగంపించె
కనిదిక్కులనునించె గఱకుబాణములు. 430

అసురులెందరొగూలి రాక్షణంబందు.
కసిని దామ్రాక్షుండు గదనెత్తిపైప. 431

వారాహియది గొట్టిపైవఖడ్గమున
దారుణంబుగవాని తలఛాత్రిఁబడియె. 432

సంతదిక్కులకెల్ల నష్టసంతతులు
సంతతోద్ధారగా శాంకరి యేయ. 433
చతురంగబలముట్టి చచ్చిఘోరముగ
క్షితి గూలునట్టియా చేతకునోడి. 434
హతశేషులేగియాహవవార్త దెలుప
క్షితియూర్ఛపడిలేచి చిందువందొచు. 435
సర్వదిక్కులఁగెల్చి చాలనిర్జరుల
గర్వమువచిన మేటి ఘనుఁడైనమహిషు. 436
మహినిగూల్చెదనంచు మదమెక్కియొక్క
మహిళవచ్చుటకాల మహిమగాదొక్కొ. 437
దైవచేష్టలనేరు దలపోయలేరు
దైవోపహతమౌను ధాత్రియంతయును. 438

బిడాలకుని మంత్రాలోచనము

అనబిడాలకమంత్రి యాతనిగాంచి
వనితగాదది దానివార్త నేగంటి. 439
ముసయుంకసురలచే మరణించమనుచు
మసలగూల్పంగ నెమ్మదిగయోచించి. 440
హరిహరాదులశక్తి నాహూతజేసి
పరనిజతేజముల్ వరుసగానిచ్చి. 441
పంకజాక్షిఁగఁజేసి పంపగాశక్తి
శంకయేటికినిన్ను జంపనేతెంచె. 442
భావియెట్టులొతోచ బడదింకమనకు
ఏవిధంబుననైన హీనించకుండ. 443
జయమృత్యువులుదైవ చర్యగానెంచి
రయమునమనమింక రణముగావించు. 444
ఉచితంబుగాదోచె నోదేవ! యన్న
వచివభాష్కలుఁడిట్లు చయ్యనబలికె. 445

హరిహరాదులనోర్చి హరిహయుఁదోలి
తరణిపుత్రునిగొట్టి ధనదునిగిట్టి. 446
వరుణునిఁదూలించి పవనుఁద్రుళ్ళించి
తరణిచంద్రులనాపి ధరణిభావించి. 447
అట్టివారలకొక్క యాడుదనవెంత
పట్టి తెచ్చెదనింక బంపుమునన్ను. 448
అనగ దుర్ధరుపిటు లనియెకోపమున
మనుజాశనులఁబట్టి మహినిపేరంచి. 449
జననాథునకుసంతసంబుగానింక
కనకష్టమేయైన గాకసుఖమైన 450
సహియించికార్యముల్ జరుపఁగావలయు
నిహపరంబులకీర్తి నెనగగావలయు. 451
నవిశక్తియగుదాని కమ్మయగుగార
కదనమందునదాని గట్టినే దెత్తు. 452

భాష్కల దుర్ముఖులు యుద్ధమునకు వెడలుట

అనమెచ్చిభాష్కలుం డనువారి మఱియు
ఘనదుర్ముఖునిబంప గంటలొప్పార. 453
రథపాళిలో లక్షరణవీరులొప్ప
పృథుతరంబుగనేగి పిల్చియిట్లనిరి. 454
చిన్నదానవునీవు చేపెఱుగవమ్మ
దున్నరాక్షసుడన్న ధూర్తుఁడోతల్లి. 455
దివిచరాదులగెల్చి దీపించినాఁడు
సవనభాగములెల్ల సాధించినాడు. 456
వానితోసరిగారు వసుధనెవ్వరును
గాన వానినిగూడ ఘనముబ్బునీవు. 457
తనరాణిగాఁజేయుఁ దప్పకనిన్ను
అనుమానముంచు కొనకమ్మ రావమ్మ. 458

అన దేవికోపించి యనియెవారలకు
మనదాశసులబంప మహిషొప్పినట్టి. 459

ఘనురాలమదనార్తుఁ గాను రా నేను
తనకొర్కెమహిషియే దగుభార్యగాగ. 460

సన్నిటులాడు మీ నాల్కలగోతు
నన్నుగోపించి వారమ్మాతదాసి. 461

చెలుల గాలుసులేయ ఖండించిచించ
పలుమదేవినిపైచ భాష్కలుండప్పుడు. 462

కలుగగాలుములచే ఖండించిదేవి
బిరబాలములుసవాని కంఠమెనటికె. 463

అది యప్పు స్కంబు లపరిపారంగ
సనిపించిదుస్కుఖుం డాదేవిదాక. 464

గమప్పంబు ఘోరమై యుప్పెనిప్పొరకు
దప్పెట్టుమనదేవి హెచ్చు సైన్యములు, 465

చిమ్ముదేవినిపైన ఖడ్గాదులెల్ల
దుమ్ముదుమ్ముగగొట్టి తూటాదె దేవి. 466

అలతచే దుర్ముఖుండా దేవి దాక
నిలుపునిలుపుమటంచు నించిబాణముల 467

బందిబాములుదిట్టి వారాహినప్ట
ఖండింతుననిపోవగా దేవిపైన. 468

అపరంబుచూర్ణమై యవనిపాలైన
నరఖడ్గమునవచ్చు వానిపైదుమికి. 469

శిరముగట్టిగబట్టి చిందులేయంగ
కలుకఖడ్గముచేత కంఠమేత్రుంచె 470

అడిగాంచిహతశేషు లసురునిజేరి.
అచపదలాడుచు ననిఁగూర్చితెలుప. 471

మహిషాసురుని విలాపము

మహిషుండు మూర్ఛిల్లి మాయగానెంచి
మహినిదొర్లుచులేచి, మంత్రులగాంచి. 472
వింటిరేకద ఘాతవృత్తాంతమెల్ల
బంటుతనమున నొక్కభామ మేతెంచి. 473
భాష్కలదుర్ముఖ ప్రముఖులజంపి
శుష్కింపఁజేసె నా శూరత్వమెల్ల 474
కాలంబుసుఖదుఃఖ కారణంబౌను
కాలమేగదకంటె గాలమైయొప్పు 475
అతిమనోహరుఁడైన యజ్ఞారి కాల
గతిచేతదనసర్వ కళలఁబొలియుంగు. 476
ఇలపురాకృతకర్మలే మేలుకీడు
కలుగజేయునుకాల గతిదప్పగలరె. 477
అనుచుచింతించు మహిషాసురునిగాంచి
యనె మహాచిక్షురుండను నొక్కమంత్రి. 478
పసవీడియనినొక్క భామచేనోడ
నసుర జన్మలకెల్ల హానియౌగాదె. 479
విడుపుమీ భయమెట్టి విధము హీనంబు
గడియలోపలదానిగట్టి తెచ్చెదను. 480

చిక్షురతామ్రుల యుద్ధము

అని రథారూఢుఁడై యసురులగొల్వ
తనకుసహాయుడై తామ్రుఁడేతేర 481
సైన్యఘోషంబుచే జలనిధుల్ గలఁగ
విన్యస్తభీతియై విలుదాల్చిరాగ; 482
శత్రుభీషణమైన శంఖముద్దేవి
చిత్రముగనొత్తగా చిందుపంచాచు. 483

పరుగులెత్తెడివారి భయమేలననుచు
తరుణినిగాంచియా తత్తరల్ వలదు. 484

మరలుము మరలుడీ మదవతిందాని
మరపునందునదీని త్రుళ్ళడగఁజేతు. 485

ననిరథంబును దేవి నంటదోలించి
వినుమునిపల్కెనో విమలాంగినీవు. 486

గర్జించిదనుజాళి గారింపనౌనె
నిర్జరాళినిగూడ నిర్జించునేను. 487

అతిపతేదీనితో యౌనునేమనుచు
మెతరగానున్న ప్రతిమించెరాగంబు. 488

నన్నుచూపులగాంతు సైగలేకాని
కన్నెల్లుజేతురే కాంతలెందైన. 489

పతిచేరికౌగిలి స్పదయుతేగాని
క్షితిహింసజేతురే చేడెలెందైన. 490

మగువనీకివెరెండు మార్గముల్ వినుతు
నగణితంబుగనింక నసురునిగొనుము 491

కానున్ననాచేత ఖండింపబడుము
పీకనిన్నికనేను పీడబోననిన 492

క్రుద్ధయై యాదేవి కూళ మదాంధ
యుద్ధంబులో గొప్పయోద్ధవా నీవు 493

క్షణములో గూల్తు నీచా? యింకరమ్ము
అన దేవిపైనవాఁ డమ్ము లేయంగ. 494

మాహాస్త్రమున దేవి రొమ్మునవేయ
చిషుపుండట మూర్ఛ జెందుట గాంచి. 495

యంతలో దాక్షుఁడా యంబపై బాణ
సంతతుల్ గురియగా శక్తిదూటాడి. 496

మఱియు రౌద్రంబుగా మార్గణంబులను
గురియచుండంగ జిష్ణుడంత లేచి. 497

రా గాంచి దేవి యారాక్షసుండాన
నాగంతుకంబుగా నటత్రాసుఁజేసి. 498
వాహనంబునుపైవ వారాహివచ్చి
బాహాటముగ వాని బరిసెనేయంగ. 499
విషబిందుసురాగ జీల్చె ఖడ్గమున
లక్షణంబునవాయు ధరణిపాత్రైరి. 500
దేవిపై సుమవృష్టి దేవతల్గురియ
నావార్త హతశేష లప్పుడెఱిగింప. 501

బిడాలక అసిలోములు యుద్ధమునకు వచ్చుట.

ధాత్రి మూర్ఛలిలేచి దద్దరిల్లుచును
ఆత్రంబుగా బిల్చి యా బిడాలకుని 502
ఘన ఖడ్గలోముని గలసినవేగి
వనిత నాహవధాత్రిఁ బట్టి తెమ్మనగ. 503
వరరథారూఢులై వారిద్దరపుడు
చరచరనేగిరా సైన్యముల్ గొనుచు. 504
ఘనవాద్యములు మోయఁగా సైన్యధూళి
దిననాథు గప్పభీతిలగ దేవతలు. 505
చని ఖడ్గలోముడా శాంకరింగాంచి
వినతుఁడై శాంతుఁడై వినిపెదానిట్లు. 506
వినవమ్మ నీకొక్క వినతి జేసెదను.
ఘనమైన శాంతి మార్గమును బోనాడి. 507
అమ్మ యిమ్మాడ్కిగా హంకరింపుమను
మమ్మజంపగనేల మఱియింక వినుము 508
దేహికిసౌఖ్యముల్ దెల్లంబుగాను
ఐహికాష్మికంబులు రెండు విధులు. 509
అందునైహికసౌఖ్య మానవనిశ్చయము
పొందించు నిత్యమై భూరిపరంబు. 510

ధర్మార్థసత్యముల్ దాయలుగాన
కర్మశుద్ధినిజేసి గావించవలయు. 511
కపిలకొపిగట్టి కామమ్ముల్ బెరుగ
మోక్షమార్గముపీడ మోసపొతుదకు. 512
దయకన్నహెచ్చైన ధర్మంబులేదు.
దయవీడినీవిట్లు దనుజులఁజంపు 513
చేయుకారణముమ్మ యెఱిఁగించవమ్మ
నీమార్గమరయఁగానేర కున్నాము. 514
అనిపల్కఁగ దేవి యతినినిగాంచి
వినరో వివాదనరా? వినిచెదనీకు. 515
వేదశాస్త్రంబుల విధులెల్లజీవి
కావర్తితంబులౌ సృష్టిమార్గములు. 516
నా సూక్ష్మలగునవ్వి నాస్వరూపమునె
నేమేలనాపత్కె వేదసారంబు. 517
అట్టినేనిలసాక్షినై శిష్టజనుల
గట్టిగారక్షింతు ఖలులదున్మాడి. 518
దుష్టశిక్షణగూడ దోపించు తుదకు
శిష్టరక్షణమును సిద్ధత్వమందు. 519
అందుకై యుగయుగంబందుజన్మించి
మ్రందింతు ఖలులనీమహియందునెపుడు. 520
నేటికీ మహిషుండు నీచుఁడై హెచ్చి
పోటులఘంగించి పూజ్యులఁజంపి. 521
న్యాయసుమాయుల నాశమున్గోరి
న్యాయహీనంబుగానటనచేయంగ. 522
వానిపాపఫలంబు పరిపక్వమౌట
వానినిజంపగా వచ్చియున్నాను. 523
గాన వానిని జంపకమె నేనుపోను
వానికారణమైన వారు మీరౌట. 524

మానకుంటగ మిమ్ము ద్రుంచింతుమంచె.
తోన వానినిగూడ ద్రుంతు నిక్కముగ. 525

అనగ వారలుదేవి కభిముఖులగుచు
సునిశిత దివ్యాస్త్ర సోనలంగురియ. 526

దునిమి నవ్వుచు దేవి ధూర్తబాణమున
గని బిడాలకుపైవ కంఠంబు తెగిన. 527

అసిలోముడదేవి నయుత బాణములు
వెసపైవగా దేవి వీరయైయున్మి. 528

తూపులంగొట్టగా దూలకాతండు
కోపించి సింగమున్ గొట్టు ఖడ్గమున. 529

దేవిపల్లటిగొట్టి దివిజారిబట్టి
గావించె శకటముల్ కప్పరల్ జెదర. 530

ఆవిధంబునదేవి యద్భుతరీతి
నావాహినులజంప నచటి రక్తంబు. 531

నదులు వాఱంగనా నందమేపార
బొమగునెపలలముల్ భూత తండములు. 532

సురలు వర్షింపగా సుమవర్ష మొప్పె.
మొరసెనంబరమందు మురజకాహళలు 533

మహిషాసురుడు యుద్ధమునకు వెడలుట

మహిషాసురుడు వారి మరణముల్ వినుచు
తహతహలాడుచు దారకుంజేరి. 534

ఘనసత్త్వవంతమౌ ఖరములువేయు
గనజేసి యరదమున్ గట్టి చెమ్మనగ. 535

నతడట్లొనర్పగా నరుణ తేజమున
అతిమాత్రమైయొప్పునట్టి కుళ్ళాయి. 536

అహిరాజతుల్యమౌ నట్టి మేల్ధట్టి
బహుజరీవంతమై పరగినధోతి. 537

ధరియించి తన తపో దర్పమేపార
తరకసాదుల దాల్చి తగరథంబెక్కి. 538
దానవ సైన్యముల్ దర్లగావెంట
మానుషత్వముదాల్చి మహిషుండు దరలె. 539
ఎదుట నక్కలుగూసె నెగిరె గృధ్రములు
చదలు రక్తంబయ్యె సైన్యముల్ బెదరె. 540
నాదుర్నిమిత్తంబు లావంత గొనక
ఆదేవిని గాంచి యా యసురుఁడనియె. 541
జగము లొప్పారు సంసారంబు వలన
అగణితంబుగ దాని కౌను భోగంబు 542
దానికి ప్రేమయే తగిన మార్గంబు
గాన సృష్టియనంగ గాంతుడున్పత్తి. 543
కలియుచే యగుగాన కంజదళాక్షి
సలిల భావముతోడ సంభోగమిమ్ము. 544
అమరలోకంబేలి యష్ట దిక్పతుల
సమరంబులోగెల్చి సవన భాగముల. 545
గైకొన్న ధీరుండ ఘనవంశజుండ
నాకన్న మొనగాడు నలువయుగాడు. 546
నీపైని కోర్కెయే నిశ్చయించితిని
కాపాడుమా నీదుకాళ్ళపై బడుదు. 547
అని మ్రొక్కగా దేవి యనె నవ్వియిట్లు
వినరోరి నీచః నా విధమెఱింగింతు. 548
పరమకాంతను నేను పరుగోరనెప్డు
పొరిగొందు నీవంటి భువనకంటకుల. 549
అవనిరాగాదులహంకారములును
యువతీమయంబులై యొప్పురా ధాత్రి. 550
మలమూత్రములతోడ మాంసయుక్తముగ
గలుగు దుర్వాసన కాయంబుతోడ. 551

మహిపూరుషులజంపు మారెమ్మ యువతి
ఇహపరంబుల నేర్చ నిదియె గార్చిచ్చు. 552
క్షణ భంగురమునీటి కణమురా భామ
ఘనులట్టిమార్గమున్గన్నెత్తి కనరు. 553
కషాత్మ! నిన్నిట్లు కామాంధకార
దుష్టపిశాచంబు దొరకన్న కతన. 554
బలుకుచుంటివి చేటుపాటెఱుగకుండ
తులవ! నీ పొగరెల్లఁ దూలింతు నిపుడె. 555
అనగనామహిషుడా యంబనటజూచి
విను త్రిమూర్తులుకూడ విరిబోండ్లతోడ. 556
సంతసించుటలేదె చాలసౌఖ్యముల
అంతుతెలియనిమాట లాడకుమింక. 557
దురముమాటలనింక దూరంబొనర్చి
మరునికేళికిరావె మత్తేభయాన. 558
అనదేవికోపించి యసురునిఁజూచి
మునులుదివ్యులు మహామూర్తులొప్పార. 559
కనిరి సత్కర్మల గావించివారి
ఘనమైన పుణ్యసత్ఫలల కాంతలను. 560
అదిగాక కామాంధులౌచునీవలెనె
వదరగాశిక్షింప బడరె? నాచేత. 561
నీచాత్మ! నీపల్కు నేనెఱుంగుదుర
చూచుచుండంగ నీ చొప్పులావయ్యె. 562
క్షణమైననినుగాంచగా పాపమబ్బు
అన రాక్షసుడు కోర్కెలడుగంటెననుచు. 563
మన్మథాశనుఁరోసి మఱియుద్ధమందు
తన్మయుండై యల్లెత్రాటి నటుగిటి. 564
బాణముల్ గురియుగా భగవతిదున్మి
వానిపై నేయఁగా వాడునునేయ. 565

దురముఘోరం బైన దుర్ధరుండేచి
పరిఘ నేయగ దేవి పల్లటిన్గొట్టి. 566
కఱకుఖడ్గంబుచే కంఠమున్దునిమి
అరసిత్రినేత్రుడా హరినేయ గదను. 567
దురమునందునదేవి ధూర్త బాణమున
నఱికెనుకంఠంబు నాకులుబ్బంగ. 568
అంతలోదేవిపై యంధకుండెదిరి
చెంతకెట్లోపోయి సింగంబునేయ. 569
నాసింగముఱకాళ్ళ నంధకుంద్రొక్కి
చేసెముక్కలుగాగ చీల్చినఖములను. 570
అదిగాంచివేడియై యంతమహిషుండు
గదిసియాదేవిపై గదవైవదేవి. 571
తుత్తుమురుగాదాని దూలనేయంగ
నెత్తురుల్ధారగా నిల్చిమహిషుండు. 572
అదిరి సింగమునేయ నదిగూడ పెచ్చి
యెదుర సింగంబొచు నెంతయుబోర. 573
దేవివానినిగొట్ట దీవ్రాస్త్రములను
పోవక మాతంగ పోతుగాహ స్త. 574
మునబర్వతములెత్తి మూర్ఖతనేయ
నణుమాత్రముగగొట్టె నప్పుడాదేవి. 575
అంతదుంతాసురుం డార్చిబెబ్బులిగ
గంతులేయుచురాగ గదనేసెదేవి. 576
చిఱుతగండై వాడు చెలరేగి తాక
కఱకుబాణములచే ఖండించెదేవి. 577
ఘనమౌచునభమందు గర్జింపనతడు
ఘనమైనదనశక్తి కాశ్యపిగూల్చె. 578
ఈరీతిగావార లెసగురోసముల
పోరిరుగ్రంబుగా భువనంబులూగ. 579

దేవియంతటవాని దీవ్రాస్త్రములను
గావించగాబద్ధు, గాసిల్లివాడు. 580
మాయామాలుమహిషమై మఱియునుదాక
నామాతయునుదాని వంటనేయంగ. 581
మఱివాఁడువారాహి మార్కొనిపల్కె
దుఱమునందుననిన్ను ద్రుంతునిక నన్న. 582
చూతువింతటనాదు చోద్యంబునీదు
పోతరింపణగింతు పోకురా దున్న. 583
అనుచుద్రాక్షాసవం బప్పుడుద్రావి
ఘనసుదర్శనమున కంఠంబునేయ. 584
దిక్కులెల్లనువ్రయ్య దిక్కరుల్ గూల
పెక్కుమంటలు నభో వీధిఁదోపంగ. 585
చదలుఁగంపింపగా చయ్యనంబోయి
యది దానవునికంఠ మప్పుడేత్రెంచె. 586
దేవిపైసుమవృష్టి దేవతల్ గుఱియ
భావించెలోకముల్ భళిభళియనుచు. 587
విజయమౌ దశమిని వినగ నీకథను
విజయంబులేగల్గు విశ్రుతంబుగను. 588
నసియించుపాపముల్ నరకంబుదీరు
వసుధ దద్వంశంబు వర్ధిల్లుచుండు. 589

దేవతలు దేవినిస్తుతించుట

ఆవేళ దివ్యులానందమేపార
భావముల్పొంగగా భగవతిన్గాంచి. 590
నీవెజగములకెల్ల నేత్రివోతల్లి!
నీవెభూతంబులన్నీవె మాత్రలును. 591
యజ్ఞాదులునునీవె యాగమున్నీవె
విజ్ఞానమునునీవె వివిధంబునీవె. 592

నిన్నెఱుంగనివారు నిష్కారణముగ
అన్నిటన్జెడిపోదు రమ్మదొరసాని. 593
మహిషాసురునిచేత మరిగోడులంది
మహిని నీదయచేత మనినాము తల్లి. 594
అనిపేడగాదేవి యనియెవారలకు
వినరయ్య యెవరైన పృథ్విపైనన్న. 595
దలచగాకష్టముల్ దరికైనరావు
ఫశిరః నేనేవారి బాధ్యతలగొందు. 596
దేహాంతముననాదు దివ్యలోకమును
బాహాటముగ గాంత్రు భవభీతిలేదు. 597
అనితెల్పి యాదేవి యపరమార్గమున
చనెనంచుచెల్పెనా శౌనకాదులకు. 598

సూతుని శౌనకాదులు మరలప్రశ్నించుట

అనిన సూతునిగాంచి యాశౌనకాదు
లనిరిట్లుభక్తితో నంచితోక్తముగ. 599
తెలిపినాఁడవు మున్ను దేవి తనసుండి
సలలితంబుగమూడు శక్తులదీసి. 600
మువురుమూర్తులకిచ్చె ముచ్చటల్దీర
నవివాదముగనంటి వానాడుమరల. 601
నాలోకమాత దుర్గాబినెట్లయ్యె
కాళి దక్షునకెట్లు గలిగెనీకథల. 602
వేరువేరుగ మాకు వివరించుమన్న
తీరుగా తనదివ్య దృష్టి బరికించి 603
వినరయ్య వినుపింతు విశదమౌనట్లు
మును మహాకజవయ్యె మూడు లోకముల. 604
అమరలోకంబునందదియు హెచ్చైన
తమశక్తులునుబోవ తనువులుదూల. 605

తమవాసముల వీడి దర్పములడగ
గుములుగట్టుచు విరాగులుగాగ సురల. 606
కగుపించి నారదుండనియె వారలకు
అగచాట్లతోనుంటిరయ్య మీరెల్ల. 607
ఇదిగాక వినుఁడు మీరింకొక్క గాధ
సదయయైయునుదేవి శక్తులనియ్య. 608
హరిహరుల్ వానిచే నవని కార్యముల
బరికించుచుండగా వైకుంఠ హరుల. 609
నాయత్తమైనట్టి యఖిల శక్తులును
మాయమైపోవఁగా మాలిన్యులైరి. 610
అనగ దేవతలెల్ల రాశ్చర్యపడుచు
వినగ జిత్రంబయ్యె విష్ణుశంభువులు 611
ఆరీతిగానెట్టులైరి యాశక్తు
లేరీతిగాబోయె నిది దెల్పుమనిన. 612
వినుడు దీనికి ముఖ్య విధము దెల్లముగ
ఘనమైన చిచ్ఛక్తి కరుణదప్పుటయె. 613
అంతయుజిచ్ఛక్తి యాధీన మనుచు
అంతరువుదామెఱిగి యామాత భక్తి. 614
గర్వహీనంబుగాఁ గడపినన్వారు
సర్వకార్యములును సాధ్యమైతీరు. 615
అటుగాక నెవరే నహంకారమూని
కుటిలులై పూర్వమున్ గొలుపకిరేని. 616
గడ్డిపోచకుగూడ గాకుంద్రుగాక
అడ్డగించక గాధ నంతయు వినుఁడు 617
ఎవరికేనియుభాగ్య మేపారి నపుడు
తప్పులునేమదియందు తత్పూర్వగాధ. 618
చెఱకునందునవెన్న చేకూరగానె
చెఱచదే దీపెల్ల సేగిమూరమున. 619

కల్పవృక్షంబులు గామధేనువులు
సలలితంబగు దివ్యజాతిరత్నములు. 620
కలకంఠులై యొప్ప కాంచనాంగులును
వలకట్టు నిత్యయౌవ్వనము సత్త్వంబు. 621
వెలలేనిహర్మ్యముల్ వింజామరలును
చలువచప్పరములు చాలగద్దియలు. 622
క్రీడాస్థలములును కీరధ్వనులును
వాడకట్టులును యుప్పరిగలువొప్పంగ. 623
హరిహరాదులుగూడ నామోదవశత
మఱచిరి చిచ్ఛక్తి మహిమనొకపల్ల. 624
అప్పుడు హాలాహలు లనెడిరాక్షసులు
అపహారులై లోకమల్లాడఁజేసి. 625
పరమేష్ఠివరదత్త బలముచేవారు
గరువించి పశుపతినమలాక్షుదాక. 626
వెయ్యేండ్లు వారితో వెసబోరిపోరి
అయ్యుమాలక్ష్ములు లని వారి వీడి. 627
నగరంబులనుజేర నారీమణులును
అగుపించకున్కి వారతిభీతులౌచు. 628
పిచ్చిచేజగమెల్ల వెదకి వేసారి
యెచ్చోటగూడదా మెంతయుగనక. 629
గిరిసానువులనేడు కీలుబొమ్మలుగ
చరియించుచున్నారు చయ్యనబొండు. 630
వారితోగూడి యవ్వారిగామీరు
ఆరాధనముసేయు డామాతనింక. 631
అటుపైన మీరెల్ల హాయిగాంచెదరు
కటకటా! మిమ్మెల్లగాంచ కష్టమగు. 632
అనిచెప్పి నారదుం డడుగగా నంత
అనిమిషాదులునుఁ బద్మాక్షశంకరుల. 633

గలసియోచించి యాగముఖశక్తితోడ
సలిపిప్రార్థింప జిచ్ఛక్తి తేజంబు. 634
కనుపట్టగా వారిగమ్మె నొక మంపు
వినుపించెనంత నీవిధమైనవాక్కు. 635
అమరాదులార! మీరభయులుగండు
అమల మనస్కులై యనుద్రిష్టినస్సు 636
బాయకుండగ దుగ్ధపాథోధిజేరి
చేయగా మథనంబు శీఘ్రమందుండి 637
జనియించులక్ష్మి నాసంబంధమౌచు
వనమాలికౌటకునా వరుసలోనింక. 638
వెలలేని సంపదల్ విరచనౌవాని
ఫలితంబు దేవతల్ పాల్గొంద్రుగాక. 639
ఇందుకై హరిహరుల్ హెచ్చుఁగాదోడు
జెందగావలెనింకఁ జేయుఁడట్లనుచు. 640
పోవనదృశ్యమై బుధులుల్లసిల్లి
పావనంబగు దుగ్ధ పాథోధి ద్రచ్చ 641
గమనించి సత్యలోకముజేరి ధాత
సమకొల్పనాతడుం జక్క యోచించి. 642
దేవతావళిబిల్చి తెలివితోరాక్ష
సావళిం బిలిపించి యందరనుగూర్చి 643
సభయందు తాను హెచ్చరికతో బలిని
యుభయనాథునిజేసి యుబ్బించి వార్ధి 644
మథన సంబంధమౌ మాటల వీఁక
నధికంబుగాఁజెప్పి యందర గూర్చి 645
మానక మనమెల్ల మాధవేశ్వరులఁ
గానబోయెదమంచు కదలివారెల్ల. 646
గూడి కైలాస మున్గోర్కెతో చేరి
వేడి శంభునితోడ విష్ణువుజేర. 647

నతఁడుఁహర్షింపగా నందరుగూడ
నతిభక్తి జిచ్ఛక్తి నపుడు ప్రార్థించ. 648
అశరీరవాణితో ననియె నామాత
యసురార మీరు దుగ్ధాబ్ధియందొప్ప. 649
ఓషధావళితగ నొప్పుగా వైచి
ప్రేషులై మంధరాద్రిని నల్పితరిగ. 650
వాసుకిని తఱిత్రాడు వాసిఁగాఁజేసి
యాసుధాబ్ధినిద్రచ్చనగు సర్వమందు 651
ననదేవి వాక్యంబు లసురనిర్జరులు
వినియట్లొనర్పగా వేగంబతరలి. 652

దేవదానవులు మంథరాద్రిని దెచ్చుట

మందరాద్రినిజేరి మరిశక్తి వేడి
బంధురంబగుదాని పాదుఁగదల్చ. 653
గుద్దళ్ళగొనపాలఁగొని కొంతద్రవ్వి
పెద్దయంత్రములచే బెఱికివేసారి. 654
పీకియెట్టెట్టులో పీడ్యమానముగ
నాకంపనలతోడ నాగిరినెల్ల. 655
నానిమెల్లనదప్ప టడుగులతోడ
పూనిదుగ్ధాబ్ధి వైపున కేగుచుండ. 656
భారమౌటయు దాని భరియించలేక
దారిమధ్యంబులో దైత్యనిర్జరుల. 657
నుగ్గునూచంబుగా నొవ్వెడివారు
పగ్గెల్లనుమాని పడిపోవువారు. 658
స్వేదమగ్గలమైన సేయగాలేక
ఈదరిద్రపుకృత్య మేటికనువారు. 659
అంతుదెలియకవస్తి మనియేడ్చువారు
అంతరువు దెలియకిట్లైతిమనువారు. 660

నౌచదీనోక్తుల హరినిప్రార్థింప
నాచక్రపాణియు నంతరిక్షమున, 661

వడివడితార్క్ష్యుపై వచ్చిహోయనుచు
నొడిసి పిడికిటబట్టి యొప్పుమీఱంగ. 662

బంధురంబగు తార్క్ష్యుపై జేసితెచ్చి
మంధరాద్రినివార్ధి మధ్యమందుంచె. 663

అంతవాసుకిబిల్చి యతనిమేనెల్ల
సంతసంబునదువ్వి సమ్మతుంజేసి. 664

యపుడుకొండకుజుట్టి యసురనిర్జరుల
ఉపముగానాదైత్య లొప్పుఫణములను. 665

బట్టపుచ్ఛముబట్ట బర్హిర్ముఖులును
గట్టిగాదుగ్ధాబ్ధి కళకళ పఱచ. 666

దేవదానవులు సముద్రమును త్రచ్చుట

ధరమహాబిలముల త్తఱి దద్దరిల్లె
గిరులుశబ్దించగా గీపెట్టె కపులు. 667

పాతాళముకుకెత్తె బ్రహ్మాండమదిరె
భూతసంఘమువెల్ల బొబ్బలంబెట్టె. 668

నంతగవ్వపుకొండ కమఠకపాటు
అంతర్ధిజెందె దుగ్ధాబ్ధిలోనపుడు 669

దానికైతపియింప దైత్యనిర్జరులు
పూని నిస్సారులై పొగులుచుండంగ. 670

వనజాక్షుఁడప్పుడవ్వార్ధిమధ్యమున
గన లక్షయోజనాల్ గలిగినకూర్మ 671

మరుదుగానౌచు దానరసి పైకెత్తె
సురలుదైత్యులుగూడ చోద్యమందంగ. 672

లోకమెల్ల నుతింపె లోకేశుఁడదిరె
ఆకసంబునుధాత్రి యటమాఱుమ్రోసె. 673

గొల్లలై సురదైత్యకోట్లు మోదమున
కొల్లగానప్పాలకుప్పమథించ. 674

మునుతగోచులబెట్టి మఱిపిడిచుట్లు
వడిజుట్టి మఱిత్రాడు వాటముగబట్టి. 675

ఘాత్రిపొక్కుచు బాహు దండముల్గలిపి
సూత్రంబుగాపూని చూడచోద్యముగ. 676

భుజములరాయుచు బోయెపట్టనుచు
గుబగుబలాడుచు గోరాడుకొనుచు. 677

బొబ్బలంబెట్టుచు హానీకుఁడనుచు
గుబ్బుగుబ్బునద్రిప్ప గొండకవ్వంబు. 678

పదనెక్కిదుగ్ధముల్ పరకలుగట్టి
చవలుబట్టగపట్టి చవిజూచువారు. 679

చెమటలంతయుగమ్మ చెదరెడివారు
తమపేర్లువాకొంచు ద్రచ్చెడివారు. 680

అలయువారిని హాస్యమాడెడివారు
జలధిఁగాంచుచు మెచ్చఁజాలెడివారు 681

నైతర్జభర్జనలందుచుండంగ
గా తిమింగిలకూర్మ కాళవసర్ప 682

చక్రశఫరీవ్యాళ సారసాదులును
చక్రఘరట్టనంజదియుపిష్టంబు. 683

మాదిరిమూర్ఛమై మరలబీయూష
మాదరువుగాలేచి యార్భటిల్లంగ. 684

ఘనసురాసురతర్జ గర్జనల్ సెలగ
వనరాశిఘూర్ణిల్లు వరనాదముబ్బ. 685

ముప్పిరిశబ్దమై మొరసెబ్రహ్మాండ
మప్పుడాదిశలెల్ల హడలి బేజెత్తి. 686

హాలాహలోత్పత్తి

అంతవింతయ్యె నయ్యదివిన్నవింతు
నంతకాంతకునినేత్రాగ్నిశతంబు. 687
ప్రళయకాలానల ప్రభలొక్కవేయు
జలరాశిబడబాగ్నిసమితియులక్ష. 688
కడపటిదినభాను కాంతులర్బుదము
సడలింపజాలు విషజ్వాలలొదవి. 689
కడసారిమేఘముల్ గదిసిఢీకొన్న
పడుపునబెడిదమై వాలాయమౌచు. 690
ఘుగఘుగాయితమైన పొగలరేపుచును
ధగధగద్ధగితమై దర్పించ జగము. 691
పటపట ధ్వనితోడ బ్రద్దలైకూల
చిటచిట చిటచిట జెలగెనాజ్వాల. 692
అసమకాలపు హాలాహలమౌచు రేగి
దెసలు గమ్మగ భీతి దేవదానవులు. 693
ఒకడు పోయినత్రోవ నొకఁడెఱంగకయె
సకలదిక్కుల బర్వసాగె నాజ్వాల. 694
కదలియెల్లెడగమ్మి కట్టలకెక్క
వడిబయళ్ళను గట్టి వాడలనుబట్టి. 695
గిరుల వృక్షంబుల గీల్కొనుచురేగి
మరియరణ్యంబుల మాడ్చుచునరిగి. 696
జనపదంబులనేర్చి సరితు లింకించి
కనకనమండుచు ఘనమార్గమెగసి. 697
సిద్ధాశ్రమంబులం జీకాకుపఱచి
యిద్ధమైసురలోక మెంతయునంటి 698
గ్రహమండలములెల్ల కమ్మిరేగుచును
అహమించి యతలాదు లంతటనంటి 699

ఎక్కియూర్ధ్వంబందు నేమఱకహెచ్చి
నిక్కిచిందాడుచు నిలువకుండంగ. 700
కాలసర్పమురీతి కంఠీరవంబు
లీలబెబ్బులియట్ల లేచెనిధాన 701
వేగరాజమురీతి ఢీకొన్నవాని
కాగజాలకజచ్చు అసురనిర్జరులు. 702
కమలిచీకాకందు గంధర్వచయము
తమకమందెడిసిద్ధ తతులు నాగులును. 703
తాపంబులందు విద్యాధరాదులును
అపన్నులైరంతు నట్టిమానవులు. 704
ఆశ్చర్యపడువార లల్లాడువారు
నిశ్చయింపగలేక నిహతులౌవారు. 705
పరుగిడిపోలేక పడిపోవువారు
మరలిచూడగలేక మ్రుగ్గెడివారు. 706
నైయుండనీరీతి యైనమంటలను
ఆయూసకాలమై యగుపించినంత. 707
అసురనిర్జర బృందమాపురుమనుచు
అసమనేత్రునివేడి రక్షయిమ్మనుచు 708
హర! హరా! మమ్మేల వయ్య గౌరీశ!
అరమరేటికిగావుమయ్యా లోకేశ! 709
పడిపోతిమయ్యా యాపత్తులో మేము
నడిసముద్రమ్ములో నలుగుచున్నాము. 710
దిక్కెవరునీకన్న దీనులము మేము
అక్కటా! పూనుమయ్యా మహాదేవ! 711
అనియిట్లుప్రార్థింప నభవుండాలించి
అనువైన నిజశక్తి నంతభావించి. 712
చిచ్ఛక్తిదనమదింజేర్చి వినుతించి
అచ్ఛప్రభావ సమాసక్తుడగుచు. 713

రక్షింతు మిమ్మెల్ల రహినినేనంచు
వీక్షింపుడని మహావీరత్వమంది. 714

కుప్పించిదానిపై కోపించిదుమికి
నిప్పునేత్రపుమూర్తి నిముసంబులోన. 715

హేలాగతిని వెన్నయేయనగబట్టి
హాలాహలంబునాహరించెనపుడు. 716

ఘర్మంబు బుట్టదాకాయంబునందు
నిర్మలత్వముపోదు నెఱిముఖంబందు. 717

సదయుఁడై యావిసము గాసించియట్లు
అదిర: కలకంఠుడై యా ఖ్యగొప్పె. 718

ఈసత్కథనువిన్న నెలమివ్రాసినను
దోసంబులడుగంటు దొరకు మోక్షంబు. 719

క్షీరాబ్ధిలో ప్రాప్తించిన వస్తువులు

అంతగర్పురదేవులా దుగ్ధరాశి
నంతకంతకుఁదచ్చె నయ్యెనీరీతి. 720

తీరైన మేనితో దీపించుపొడుగు
గూరకోరికలిచ్చు గోవుజన్మించె. 721

స్వచ్ఛమౌ మేనితో శాస్త్రీయమౌచు
నుచ్చైశ్శ్రవమునాగ నొకయశ్వమొదవె 722

అంత నైరావతంబను నొక్కహస్తి
వింతగా జన్మించె విబుధులలరంగ. 723

ఫలపుష్పయుక్తసంపదలనొప్పుచును
కలపభూజంబొండు గలిగిరాజించె. 724

కలకలనగుచు బంగరుబొమ్మలనగ
కులుకుచువిరిబోండ్ల కోటులొప్పారె. 725

కళకళలాడుచు గ్రాలిపదియారు
కళలనొప్పెడిశీత కరుఁడుద్భవించె. 726

సంతరోనాప్పారె నద్భుతంబైన
చింతామణియనంగ జెలగురత్నంబు. 727
ఆకీతిగానప్పు డావార్ధియందు
పూరినవస్తుపుల్ కోటానకోట్లు. 728
వానినెల్లనునాకు వర్ణింపనౌనె
గానిముఖ్యంబొండు గలవద్దివినుఁడు. 729
మగరాలరుచి నొంచి మఱితళ్కుతోడ
ధగధగలాడు సుందరిపుట్టెనప్పుడు. 730

లక్ష్మీదేవివర్ణన

ఏమిలావణ్యంబదేమి సుందరము
ఆమాతవర్ణింప నబ్జజుండోపు. 731
అనగ నాకొంట్లకయ్యది సాధ్యమౌనె
వినుఁడు యథాశక్తి వినుపింతుమీకు. 732
చంద్రబింబముదీర్చి సంపంగినేచి
సంద్రదివ్వలగిరి చక్రంబులేరి. 733
మధుపజాలముగూర్చి మఱివింపులేర్చి
సుధనుకెంపులబెట్టి సూనముల్ జుట్టి. 734
అభ్రమున్ దీప్తించి హస్తహస్తముల
శుభ్రంబుగాదీర్చి సొబగురంభలను. 735
హరిమధ్యములపద్ది యరసికూర్మముల
మరియువెన్నెలదోర్చి మలచి పద్మముల 736
కెరలించిరెక్కలన్ గీరకంఠముల
సరిజేసినేర్పుతో చాలయోచించి 737
వదనమ్ముఘ్రాణమ్ము వరనేత్రశ్రోత్ర
మదిరవేనలివామల్ యధరాధరమ్ము, 738
చనులునాభికయు హస్తములుబెన్నొడలు
గనకౌను పాదముల్ ఘనపిఱుందులును. 739

పదములునఖములు పలుకులొప్పార
పదపడిద్రుహిణులు పదివేలమంది. 740
గూడిసూర్యులకోటి గూర్చిషోళించి
తోడుగాసుధగల్పితొయ్యలిజేసి. 741
రనగజిల్కలకొల్కి యబ్ధినివెడలి
గునగున నడచుచు గోకిలస్వరము. 742
అవిమోదమొచుండ నమృతమందుండి.
అవిక్రృతంబుగబుట్టె నబ్జాక్షియొకతె. 743
ఘనపథంబున చాలకాహళల్ఢక్క
పణవగోముఖశంఖ వాద్యముల్మొరసె. 744
పాడగంధర్వు లప్సరసలాడంగ
వేదమౌనులు వేడ్క వేధలెల్లరును. 745
స్వస్తిపుణ్యాహవాచనములన్జెప్ప
నిస్తులంబుగగవుల్ నెఱిగవ్యమియ్య. 746
నలువబీఠంబును నాగభూషణుఁడు
అలరుకాంచనమాల నభ్రవాహనుడు. 747
పారిజాతపుదండ పాథోధివేడ్క
చారుపట్టంబును శ్వసనుడొప్పారు, 748
చామరంబియ్య నిర్జరశిల్పకారి
ఆమెకమరెడి భూషలన్నియునియ్య. 749
తిలకమియ్యగ ధాత్రి దివ్యమార్గమున
కళకళలాడు నా కన్యకంగాంచి. 750
శ్రౌతమందుండి విశ్రుతమయ్యెనీమె
మాతమహాలక్ష్మి మాయురేయనుచు. 751
మాటిమాటికిదన్ను మఱిలోకమెన్న
నాటలాడెనుయిట్టులాసుందరాంగి. 752
ఇమ్మహాలోకమొక యిల్లేనటంచు
బొమ్మలోనగువారు బొమ్మలేననుచు 753

కుంభినీచక్రమే కుఱుచపీటనుచు
స్తంభంబులేమూల శైలంబులనుచు. 754
భానుసోములను దీపపుమిణ్కులనుచు
పూని యహోరాత్రములె క్షణాలనుచు. 755
జన్మమృత్యువులన్న చక్రడోలనుచు
తన్మయత్వపునిష్ఠ తనమార్గమనుచు. 756
బొమ్మరమ్మలొనర్చు పూజ్యతనుగాంచి
అమ్మహామహులెల్ల రద్భుతపడిరి. 757
ఎవనివరించునో యీపెనాతనికి
నవకుంఠితంబుగా నౌమంగళములు. 758
అనుచుకన్నులుచన్నులాపెఱుంచులను
కనుచునిశ్చేష్టులై గాసిపడుచుండ. 759
ఆపెమందకటాక్ష మభవునిసోక
నాపూరసుఁడయ్యె సర్వైశ్వర్యములను. 760
అంతరెండవదృష్టి యబ్జజుసోక
నంతలోనీసృష్టి కధికారియయ్యె. 761
ఇకను మూడవ దృష్టి యొసగ జిష్ణునకు
ప్రకటితంబుగ లోకపాలకుండయ్యె. 762
ఔరా! యికేమందునయ్య మునులార!
ఆరహస్యమును జెప్పనలవియానాకు? 763
తలచగానే హెచ్చె తన్మయత్వంబు
పులకించె మేనెల్ల పూర్ణమోదమున. 764
ననుచు గద్గదకంఠుడై యిట్లులసితమౌ
ఘనమైన తనదృష్టిగాంచి వైకుంఠు. 765
పదునాల్గులోకముల్ భళిభళియనగ
అదిర! వనమాల నాహరికొప్పవైచె. 766
నాతరుణమున నారదాదులభ్రమున
గీతముల్ పాడగా కృష్ణా! యటంచు. 767

ఘనదివ్యవాద్యముల్ గణగణ మ్రోసె
వనమాలి మైమఱచి వక్షస్థలమున 768
జేర్చె మోదాయత్తచిత్తుడై యపుడె
తీర్చిరచ్చటగొల్వు దివ్యసుందరులు. 769
కనువారిగని తాను కనులెత్తనట్లు
తననాథునోరగా దవిలి కాంచుచును. 770
హరిగాంచసిగ్గుచే నటు జూచినట్లు
సిరినటించెను దివ్యచేటికల్ సెప్ప. 771
హరియును సిరియు మోహాయత్తులైన
మరుతింక హెచ్చించె మార్గణంబులను. 772
మెరసబ్ధిరాజు శ్రీవిష్ణుపున కెఱిగి
పసగల్గు శ్రీకౌస్తుభము కట్నమిచ్చె. 773
వరదివ్యసుమవృష్టి వారిపై గురిసె
పరమేష్ఠులట వేదపనసలజెప్ప 774
నికదీనినాపి పైనెంతయు వినుతు
ప్రకటితంబుగ మహాభవ్యాత్ములార. 775
వారిధి మఱిద్రచ్చ వారుణీయోష
కూరెచిత్రంబుగా గోపువారుచును. 776

సుధాజననము

అంతద్రచ్చగద్రచ్చనర్ణవమందు
వింతగానొప్పారె విమలతేజమున. 777
కమలనేత్రుడు కంబుకంఠుడున్బలుడు
అమల భూషణుడు పీతాంబరధారి. 778
నీలవర్ణపుమేను నిండు యౌవనము
చాలనచ్యుతునంశశాలిధన్వంత్రి. 779
యనగనొక్కఁడు సుధాహస్తుడై రాగ
తనువులుపొంగ నాతని చుట్టుమూగి. 780

బలిమిచే నాకట్టి భళిర! దైత్యాళి
అలసుధాపాత్రంబు నాపగా సురలు 781
వెలవెలబోయి శ్రీవిష్ణువువేడ
కలిని బంపగ దైత్యగణమును గలచ. 782
నందు గొందఱుదాని నాపవద్దనగ
ముందుమాకిడిసాగి పొమ్మనువారు. 783
ఔను కాదని వాదులాడెడివారు
కానిమ్ములేయంచు కనుగీటువారు. 784

మోహినీ స్వరూపము

నైత్యర్లభర్లనువాచుండనెదుట
శాతిప్రత్తిపిచ్చెమ్మ! శారదాకళయొ. 785
కలుము లీనెడిదివ్యకల్కియో? యనగ
కలకలనవ్వుచు కన్నులార్చుచును. 786
మెత్తనిపాదముల్ మేటియూరువులు
బొత్తిగించిన కౌను భూరిపాలిండ్లు. 787
పల్లవంబులనొంచు పాదముల్ మఱియు
చల్లనిచూపుల చకచకస్థితుల. 788
కంబుకంఠంబు సుగంధదేహమును
బింబాధరంబిందు బింబమౌమోము. 789
కలకలధ్వనినించు కంకణాదులును
కలిగి మోహినియౌచు కమలాక్షుడపుడు. 790
చారుపయ్యెదకొంగు సవరించుకొనుచు
తారు చెక్కిళుల హస్తముల నొత్తుచును. 791
తడబడపాదముల్ తలగీటికొనుచు
కడలెల్లగాంచుచు కన్నులార్చుచును. 792
అరయ కీల్జడ చేత నాడించుకొనుచు
మురియుచు దనరైక ముడివైచుకొనుచు. 793

ఉలుకుచు కులుకుచు నొప్పారగాంచి
అలసురాసురులట్టియబలను జూసి. 794
ఘనకశ్యపుని వంశజాతులమమ్మ!
ఘనమించి యేకార్థపౌరుషంబునను. 795
కలహింపుచుంటిమి కాంతరో! మేము
సలలితంబుగ సభాస్థలిగ గూడెదము. 796
ఈ పాత్రజేకొంచు నింపైన సుధను
ఆపన్నులగుమాకు అంచితో క్తముగ. 797
పంచిపెట్టుము నీకు ప్రణుతిచేతుమన
పంచితోక్తులు పల్కె నామోహనాంగి. 798
పలుకులందున సుధల్ భాసిల్లుచుండ
తలపులందున నగ్ని తగిలియున్నట్టి 799
యువతులనెఱుగరా యోయి! మీరెల్ల
నవకాశమునకట్టులంటినేగాని. 800
పూనినేనటుగాక పూజనీయముగ
దీపించెదమికు తెలియుడీ నన్ను. 801
అనెడిభాషలు చూడ్కులాచేష్టలందు
ననుజనిర్జరులుండ తగ సుధాపాత్ర. 802
గొనుచు సుస్నాతులై గూరుచున్నట్టి
వనుజాళి విడి పీక దానవాళులకు. 803
బాపగా సుధపోయు పడతినిగాంచి
మాయవల్కకయుండు మనుజభక్షకుల. 804
గాంచిచిఱునవ్వుతో కనులుగీటుచును
అంచితంబుగబైట నటనొత్తికొనుచు. 805
వారివరుసలతోడ బావమామనుచు
నే నత్తునిదెవేగమేల నీకనుచు. 806
మేషలన్ మరపించి మించి శ్రీధరుడు
జాణతనమున దైత్యసమితి గన్మొరగ. 807

అసురాళియొకని మోమరయుచొక్కుండు
గుసగుసలె మీఱగా కోర్కెలెగయంగ. 808

ఇపు పత్తునని యీపె యేలనోరాదు
ఉడిగాక రమ్మనగ నదియెట్టులౌనో. 809

మది మరి జేరగా మరియాదకాదొ
సురలకెల్లమరించు సుధనెల్లనీపె. 810

అనుచు మాటాడ ధైర్యంబేమిలేక
కనుపొందికల దాని గాంచుచుండంగ. 811

ఇంతలోపల రాహువమరులజేరి
పంతంబుతో సుధాపానంబొనర్చ. 812

శశిభాస్కరులు సైగసల్ప శ్రీధరుడు
నిశితచక్రమునేసి నిల్పెగళమందు. 813

అమరత్వమూర్ధ్వమై యమరగా గ్రిందు
సమరె బడంబౌచు నారాహుకేతు. 814

గ్రహములైపూని యాగ్రహముచేవారు
బహుఘోరముగ నిందు భాస్కరుల నాచు. 815

గ్రహపర్వములయందు కమలజునాజ్ఞ
అహమించి వారలట్లొట్ట గనరాక్కా. 816

ఆరీతి శ్రీధరుండమృత మంతయును
కోరి విబుధులకిచ్చికుందు రాక్షసుల. 817

గని నవ్వుచును రిత్తఘటముట్టికొట్టి
వనితరూపముమార్చి వనమాలియౌచు. 818

సురలెల్లబొగడగా సురమార్గమందు
వరపక్షితురగుడై వైకుంఠమరిగె. 819

ఈసత్కథను విన్ననెలమి వ్రాసినను
దోసంబులడుగంటు దోచు పుణ్యములు. 820

సర్వార్థములుగల్గు శాత్రువుల గెల్చు
నుర్వినాయువుగల్గునొప్పు సర్వంబు. 821

అనిసూతమౌని సంయములకిట్లనియె

దేవాసురులయుద్ధము

ఘనసుధాపానమున్గని సురల్ పొంగ. 822
క్రుద్ధులై సిద్ధులైకూడి దానవులు
యుద్ధంబునకు దోచి వ్యూహముల్ పన్ని. 823
అరదముల్ ద్విరదముల్ హర్యక్షఖడ్గ
తురగమహిషవరాహ దోరణవ్యాఘ్ర. 824
గండభేరుండ మర్కట ఋక్షవృషభ
దంతి భల్లూక పృషదంశ గోమాయు. 825
కాక కుక్కుటహంస కంకాళ శునక
కాకోదర దివాంధ ఖంజరీ శరభ. 826
తిమి తిమింగిల నక్ర ధీర శాతార
సమితి నారోహించి చక్రముల్ గదల. 827
పరిఘపట్టిసఖడ్గ బాణాసనముల
వరభిండివాల దివ్యాస్త్ర సంతతుల. 828
బలిముందుగానిల్చి బటువున దోగ
అల నిర్జరులుగూడ నంచితరీతి. 829
వాహనంబులనెక్కి వటసగా దరలి
వ్యూహంబులొప్పుగా హుంకరింపుచును. 830
ఆయుధంబులతోడ నాయోధనమున
కాయత్తమై యింద్రు నాధిపత్యమున. 831
దలపడ లోకముల్ తత్తరపోయె
జలనిధుల్ ఘూర్ణిల్లె చలియించె నభము. 832
అత్తరి చూర్ణమౌ నస్త్రసతంతులు
కత్తళంబులు గదల్ ఖడ్గముల్ గాగ. 833
తుండె తుండెంబులౌ తురగసంతతులు
ఖండింపబడు మహాగజ కదంబములు. 834

అచిర చూర్ణంబైన నరదపంక్తులును
అడిప! దెబ్బల గూలునట్టి తెక్కెములు. 835

రాలు భూషలు దివ్యరత్నసంతతులు
గ్రాలగా రక్తసాగర మయ్యెనచట. 836

అందు హంసముమెక్కి యాటలాడుచును
చిందులేయ దొడంగె చెలగి భూతములు. 837

ఈపుచే బలితోడ నెదిరెనింద్రుండు
ఆ సురాచార్యుపై నడరె కావ్యుండు. 838

విశ్వకర్మను దాకె వీక నాముయుడు
అశ్వినేయుల దాకె నట విప్రచిత్తి. 839

వరుణదేవునిదాకె వదలకహేతి
నరవాహనుని దాకె నాగముఖుండు. 840

వాయుదేవుని దాకె బళిర! శుంభుండు
పాయక మార్తాండు బలిపుత్త్రి దెదిరె. 841

శ్రాద్ధదేవుని దాకె శంబరాసురుడు
క్రుద్ధుడై యగ్నిపై కుప్పించె మాలి. 842

రహి నిశాపతితోడ రాహుకేతువులు
అహిలోముడనెడివాడాదిత్యసుతులు. 843

ఈరీతిగా వారలెదిరి దివ్యాస్త్ర
తీవులం బోరాడి తెగటార్చి రిపుల. 844

నినుగొల్తు నిప్పుడె నిలునిలుమనుచు
రణధాత్రి ననుదాక రమ్మ్ర రమ్మనుచు. 845

మీసంబులను ద్రిప్పి మీదిపై కుటికె
రోసంబులను దాకి రొప్పుచు బోరి. 846

అట్టహాసములతో నన్యోన్యపాద
ఘట్టనంబుల నింగి కాశ్యపుల్ గదల. 847

భుజముల ధట్టించి బొబ్బలంబెట్టి
ధ్వజములం బడగొట్టి తాకిపీడుచును. 848

శరజాలములనాటి చక్రముల్ రువ్వి
పరశువుల్ బరగించి పరపి శూలములఁ. 849

శక్తులడరించి పాశములచేగట్టి
శక్తి చేగొట్టి ప్రాసములచే నడచి. 850

పరిఘల వైచి ప్రాసములచే మోది
నరికి ఖడ్గములచే నఖముల జీరి. 851

ఒకనితో మొత్తంబు నొకడు మొత్తంబు
ప్రకటితంబుగ దాకి ప్రాణాశలెల్ల. 852

అరచేతులను గొంచు నసురనిర్జరులు
మరిమరి పోరాడ మఘువుపైనడరి. 853

బలుడు మూడిటహస్తి పదిట సారథిని
చలమున నేయగా చలియింపకతడు. 854

నరకె నాబలివింటినారినింద్రుండు
మరి ప్రాసమేయగా మదమున దూల్చె. 855

ఈరీతిగా వారలిద్దరు వోర
కోరి రాక్షసమాయ గూర్చెగా బలుడు. 856

వ్యాఘ్రసింహములొప్పి యార్భటిల్లుచును
శీఘ్రంబుగా జించి చెండాడె సురల. 857

వనగజంబులు రేగి వారిజెండాడె
ఘనమాయ రాక్షసుల్ గలిగిమందలుగ. 858

ప్రళయంబుగా రేగ భయద మేఘములు
పలుతెఱంగుల వారిపై నగ్నులురిచె. 859

సంతలో గారుచిచ్చులముకొనంగ
చింతిల్లిదేవతల్ సేయగా నోడి. 860

చేయకౌదలఁజేర్చి శ్రీహరిగూర్చి
పీతాంబరాచ్యుతా విష్ణుదైత్యారి 861

నారాయణానంద నాగేంద్రశయన
నారసింహప్రభూ నలినాక్ష శౌరి. 862

గోవింద మాధవా కూర్మావతార
శ్రీవత్సలాంఛనా శ్రీమనోనాధ 863
విష్టరశ్రవ వేదవేద్య వైకుంఠ
శిష్టసంరక్షణా చిన్మయానంద 864
అసురాళి మాయలో హతమైతిమయ్యా
వెస నుద్ధరింప సర్వేశ రావయ్యా 865
అని వేడుచుండగా నవరమార్గమున
దనుజారి విచ్చేయ దనుజుల మాయ 866
వదలిపోవగ దైత్య పటిమ బోవంగ
అదవదలై దైత్యు లపుడు పోరంగ 867
గదభుజాకలితుడై కంఠీరవమున
కదలి తార్క్ష్యుని పైచి ఘన కాలనేమి 868
హరి తన గద ద్రిప్పి యాతని వైచె
మరి మాలి కోపించి మార్గణంబులను 869
గురియ నేయగ మించి కంజాక్షు డార్చి
నరికె వాని శిరంబు నాకస లుబ్బంగ 870
ఈతీరు కేశవుం డెంతయు హెచ్చ
వాత వాసవ ధర్మ వరుణాదులెల్ల 871
ఉప్పొంగి దమవంతు యోధులం గెల్వ
గొప్ప ఖండనమైన గూలు రాక్షసుల 872
గని యసురేంద్రు డాఖండలు నేయ
గినిసి యిస్సీ యెంత కీర్తనీయుడవు 873
మాయచేష్టల మమ్ము మార్కొనగ నెంచు
దాయా యిదే చూడు దంభోళి దీన 874
హతమార్తు నిన్నింక ననబలేంద్రుండు
హతమారకుండువె హరి రాకయున్న 875
ఇంతమాత్రంబునకే పొంగెదనుచు
పంతతోద్ధారగా శరములు గురియ 876

జంభరాక్షసుడును జంభారి నేయ
నంభోజనేత్రుడా యసురునిగూల్చె 877
అంతలో పాకుడా హరిహయు దాక
నంతగింపుచు ధాత్రి బడవైచె వజ్రి 878
నముచి రౌద్రముతోడ నాకేశు దాక
గమనించి దంభోళి కాశ్యపి గూల్చె 879
నంత వాయు కుబేర యామ్యాది దిక్ప
సంతతుల్ దమవంతు శాత్రవుల గెల్వ 880
దనుజులు వాలి రత్తరి దైత్యగురుడు
తన జీవవిద్యచే దైత్యులం దేర్చె 881
అమరాళి కమృతమైనట్టి యావేళ
అమరెను సంతోష మఖిల లోకముల 882
ఈ సత్కథమ ధాత్రి నెవరైనవిన్న
దోసముల్ శూన్యమై దోచు పుణ్యములు 883
శత్రువుల్ నశియుంత్రు సౌఖ్యంబు లొదవు
పుత్ర మిత్ర కళత్ర భూములొప్పారు 884
గజవాహములు గల్గు గవులును గల్గు
దేహాంతమున వారు దేవిసన్నిధిని 885
బాహాటముగజేరి ప్రజ్వరిల్లెదరు 886

దాక్షాయణీ చరిత్ర

అనగ మౌనులు మోదమంది యిట్లనిరి
అనఘ శర్వాణి యెట్లయ్యె నీకునకు 888
అదిగూడ దెల్పు మోయయ్య మాకనిన
సదయుడై యెఱిగించె శౌనకాదులకు 889
వారక దూర్వాస వరమునీంద్రుండు
ఘోరంబుగా శక్తిగోర్కె తపించి 890

దొరకొన్న మాలలందున నొక్కమాల
సరళిగా దక్షప్రజాపతి కొసగె 891
దాని బూజింపుచు దక్షుండు వేడ్క
మానసీయంబుగా మాఘమాసమున 892
యమునానదిని తీర్థ మాడగబోయి
అమలత్వమున పూని యర్ఘ్య మియ్యంగ 893
తనదోయిటను వారి దాల్చగా నొక్క
అనుపమంబౌ చిన్ని యరవింద మందు 894
విస్మయాకృతి దాల్చి వెలగె నొకకన్య
తన్మయత్వం బంది దక్షుండు దాని 895
కాంత కియ్యగ నాపె కన్గొనగానె
వింతగా బాలిండ్ల విరిసె దుగ్ధంబు 896
సంతసింపుచు వారి సదనంబు జేర్చి
యెంతేని ప్రేముడిని యెత్తి పెంచగ 897
ఘన శుక్లపక్షసంగత కళానిధిగ
అనువర్ధమానయై హాయిగాంచంగ 898
దాని రూపమునెన్న దరమె శేషునకు
మానినీతిలకంబు మాన్య చంద్రాస్య 899
నాసమౌ సంపంగి నవమౌక్తికముల
దాసులు రదపంక్తి రహి బంభరముల 900
నోర్చు ధమ్మిల్లంబు యుర్వి చక్రముల
గూర్చును పాలిండ్లు కూర్మి పాదములు 901
చిగురుటాకుల నొంచు వెలగు బెన్దొడలు
అగు రంభలే రిక్కలగు నఖపాళి 902
అపరంజి భూషణా లామెకు బెట్ట
చపలాక్షి పరిపూర్ణ శశిబింబమయ్యె 903
తనదు బిడ్డను గాంచి దక్షు డొప్పారు
అనురాగమున పెండ్లి నటు సేయగోర 904

ఎఱిఁగి యామాత దానేగి తన తండ్రి
కెఱిఁగి యిట్లనె నాత డెంతయు మెచ్చ 905
జగముల నీ జంతుజాలము ల్లేన
నగణితంబుగ పుట్టి యంత్యంబుగాంచు 906
వాని కెల్లను మూలతత్వంబు నేనె
మానక నేనుందు మహిని నా యిచ్చ 907
కాల స్వరూపమై గ్రాలు సర్వంబు
కాలము మీరగా గాదు జీవులకు 908
గాన కాలుని గెల్చి ఘనుడైనవాని
పూని మృత్యువు గెల్చి పొలుపొందువాని 909
అట్టివానిని గాక నన్యు జేపట్ట
నట్టి నను ప్రేమ మీయాజ్ఞ పూర్వముగ 910
గని తపోవృత్తికై కదలింపు దన్న
తనయ కోర్కెకు మెచ్చి దక్షుడు మహిషి 911
కెంతయు బోధించి హెచ్చు మోదమున
సంతసంబున నిచ్చి సఖియ లిర్వురను 912

దాక్షాయణి తపం బొనర్చుట

పనుపగా నియతయై ప్రాజ్ఞ మార్గమున
ననుపమంబౌ నొక్క యంతరువు జేరి 913
వాయు చూడ్కుల నొక్క వరుసలో గూర్చి
పాయక మనమందు బశుపతి న్నిల్పి 914
భర్తగా గొనుటకై బహు తపించుటను
నార్తరక్షకు డైన నభవు డెఱింగి 915
కరుణతో విప్రుడై కదలి యాశ్రమము
కరుదెంచ బీఠ మియ్యగ గూరుచుండి 916
పూజల న్నొంది యా పొలతి. నీక్షించి
యోజించి సతినొంద నుల్లసిల్లుచును 917

కలకల నవ్వుచా కపట విప్రుండు
నిలువగా శర్వుడై; నెలత వీక్షించి 918
వెలవెల బోవుచు వేగంబ భక్తి
బలియ దోసిలి యొగ్గి భర్గాయటంచు 919
నా తప్పులను సైచి నను గావుమన్న
నీ తపానికె మెచ్చి నిన్నే వరించి 920
వచ్చితి ననగ నా వామాక్షి హెచ్చి
నిచ్చతో దనతండ్రి కెఱిగింప వచ్చి 921
ఆ క్షణంబున వివాహం బొనరింప
నీక్షించి హరకరా లెల్ల సమకూర్చి 922
నవరత్నచిత్రముల్ నగరాంగణముల
దివురగా నల్పి తన దివ్య దేహమున 923
అదిర శాస్త్రోక్తంబులైన తోరణము
గదుర సౌధాగ్రముల గ్రాలు పతాక 924
లెగుర గాంధర్వమై హెచ్చు మేళముల
నగణితంబుగ నించి యమతుల నొప్పు 925
మందార వనములో మహనీయమైన
మందిరంబున నొప్పు మహాదేవునప్పు 926
గౌరవోక్తంబుగా గని తోడితెచ్చి
కోరికా తును పెండ్లి కూతురుగ జేసి 927
పట్టుదుకూల విభ్రాజిత జేసి
గట్టుపిల్లని చెట్ట గ్రాలగా జేసి 928
విరుల వర్షంబొప్పె వినువీధినుండి
హరి బ్రహ్మాదులు శుభంబౌ గాక యనిరి 929
ఇందిరాదులు పాట లెసగ బాడగను
అందమౌ గీతాదు లలరించి రచట 930
వడిగ దక్షుం డంత భర్గు పాదముల
కడిగి యర్చించి సక్రముగా వహ్ని 931

క్షణమిల్లగా జేసె భద్రముల్ గొనగ
గణుతింపగాలేక కాలభాధితము 932

వివాహ మధ్యమున శివు డంతర్హితుం డగుట

అంతలో దుర్వాసయతి దత్తమాల
గంతుకొట్టైను వాని క్షితియందుండి 933
అంతవఱకును గొప్పయని యెంచుచున్న
అంతకాంతకుపట్లు నయ్యో నీపదము 934
అంత వింతయ్యో నయ్యది యెట్టిదన్న
నంతర్హితుండయ్యె నభవు డచ్చోట 935
కాంతుగానని దుఃఖకడలిలో మున్గి
అంతకంతకు మూర్ఛ నందె నా సతియు 936
ఆశ్చర్యమగ్నులై రందఱు గూడ
నిశ్చయింపగలేక నివ్వెఱపడిరి 937
అంత సతిదేవి యంతరంగమున
చింతించి తానింక శివు జేర నెంచి 938
తల్లిదండ్రులవేడి తపమొనర్పంగ
నెల్ల యాజ్ఞల నంది యేగె వనమునకు 939
వెలిపె లోకముల కాశ్చర్యమౌ తపము
ఇల పతివ్రతమార్గ మిట్టిదా ననగ 940
అంత దక్షుని మనం బంతయు గలగ
నంతచే నిది భర్గు వంచనగ నెంచి 941
సభజేసి బ్రహ్మాది సభ్యులను గాంచి
శుభకాలమున బోయె జూడుడీ హరుడు 942
నాతు నీతని కిచ్చి కుందుచే గాక
నాతప్పు లిప్పుడీ నలువాదులార! 943
దుష్టుడాతడు చాల ధూర్తవర్తనుడు
కష్టుండు ఖలుడును కపట సంచారి 944

అనుచు నేనెఱుగక నంధుడ నైతి
కనలేక పోయి తాకపటి మార్గమును 945
అనుచు శంభుని పట్లహంకారుడయ్యె
నని మానులను గాంచి యనియె సూతుండు. 946

సతీదేవిని శివుడు కైలాసమునకు గొనిపోవుట

సతియు శంభునిగూర్చి నల్పగా దివ్య
మతి దపంబంత నా మన్మథాంతకుడు 947
నందివాహనమందు నలువాదులెల్ల
పొంటుగా దనచుట్టు పొంధి సేవింప 948
కేలశూలముదాల్చి క్రీడగా నతికి
చాల గన్పించగా నతియునుగాంచి 949
పడి లేచి తననాథు భక్తి పూజించి
కడలేని మోదమున కౌగిలించంగ 950
వామదేవుడును దత్పరుడౌచు కరుణ
వామాక్షి హస్తముల్ బట్టి ముద్దిడుచు 951
ఉక్షంబుపై జేర్చి యొప్పు ప్రేముడిని
అక్షయంబుగ సురల్ హరహరాయనగ 952
తనపయి సుమవృష్టి ధారలుగురియ
ఘనమార్గమున వేడ్క కైలాస మేగె 953
ధరను నీకథ వ్రాయ దగ పఠియింప
పరమ సంపదలతో బరగుటెగాక 954
పరమందు జిచ్ఛక్తి ప్రాపు గాంచెదరు
మరి కథ న్వీను దట్లు మదిరాక్షితోడ 955

దక్షుడు కైలాస మునుగుట

గూడి శంభుడు పోవ కూడి నెచ్చెలులు
పాడమార్గము బట్టి వచ్చి దక్షునకు 956

నెఱిగింప గుపితుడై యెంతయులేచి
హాయనకు మర్యాద యగునటె తలప 957
మును పెండ్లినాడొక్క మోసంబొనర్చె
నని పొక్కుచుంత నియ్యది కూడ సల్పె 958
భిక్షుకునకు గద్దె విడియం బటంచు
దక్షుండు దూషించు తటిని భీతిల్లి 959
హరియజాదులు చేరి యనిరిట్లు రుష్టి
ధరణిలోపల నిద్ధి తగని కార్యంబు 960
ఇది మహాదోసమా యిందుశేఖరుడు
సదయుండు పరతత్వశాలి ప్రథముండు 961
నీకల్లుడగువాని నిందించ నౌనె?
యే కాలముననైన నెట్టివారైన 962
బిడ్డనిచ్చిన చోట బింకము గ్గనరు
పెద్దవాడవు నీకు దొసగులు తగవు 963
బిడ్డ ప్రేముడినైన భీమునిజేరి
అడ్డమాడక వాని కనుసారి వగుము 964
అన విని యాదక్షు డప్పుడే తరలి
యినకోటి భాసమై యెసగు కైలాస 965
మార్గమందున నేగి మన్మథాంతకుని
దుర్గమంబగు మహా దుర్గమును జేర 966
ద్వారపాలకు లడ్డి దక్ష నీవెందు
జేర బోయెద వన్న శివునికై యనగ 967
విశ్వంబునకు నేనె విభుడ నటంచు
నైశ్వర్యవంతుడ ననుచు గర్వించి 968
శాశ్వతుండును జగచ్ఛ్రయనేత యైన
నీశ్వరు గాంచగా నేగెదె? తులువ 969
దక్షా! మహాశంభు ధామంబు జేర
దక్షుండవా నీవు? తగవు పోపొమ్ము 970

అనగ దక్షుడు హెచ్చి యనియె వారలకు
గణములారా! జగత్కర్తనౌ నన్ను 971
నిరసించెదరె మీకు నీతియే లేదు
హరుడెంతవాడు వాడధముడం చెఱిగి 972
హరి యజాదులు చేరి యుల్లుదె కాన
హరుని తప్పుల సైచి యాత్మజ కొరకు 973
నరుగు మీవని పల్క సంతవచ్చితిని
మరియాద దప్పె నే మరలెద వహ్వా 974
మేలు మేలింక నీమీద లోకముల
ఖ్యాతి గాంచగ నెట్లు సురలు వచ్చెదరొ 975
ఘను దెట్లు ధర హవిర్భాగము ల్గొనునొ
భువిపైని భవుడెట్లు పూజార్హుడగునొ 976
చూతు నేనని మహా శూరత్వమొప్ప
నాతయొద్దకు జేరి తగ బల్కె నిట్లు 977
ఈరు చెప్పగ శర్వు నెంతయు గాంచ
ద్వారంబు కడకేగ ద్వారపాలకులు 978
నను నాపుటయె గాక నగరి పంచించి
యనుమానమేల నా యభవున కింక 979
పూజ సల్పగరాదు భువనంబులందు
ఈ జగంబున నెవ్వరేని యటుసల్ప 980
నాకు శత్రువులంచు నమ్ముడీ యనుచు
ప్రాకటంబుగ వాని పదముసె కపుడు 981
చనగ తద్వ్యధిగాంచి చతురాననుండు
ఘనముగా నొక్క యజ్ఞము సేయనెంచి 982

బ్రహ్మయజ్ఞము

అమరాదులను బిల్వ నందఱుగూడి
యమరపెద్దపురంబు నప్పుడు జేర 983

కాల మాండూక, మార్కండేయ కణ్వ
చాల వసిష్ఠ విశ్వావసుబ్రహ్మ 1010
అల దధీచి మునీంద్రు డామరుత్పుంతు
తలప వైయాఘ్రు వి స్తారులౌ వారు 1011
రాలేదనుచునుండ రహి నాదధీచి
చాల శిష్యుండౌచు చనుదేర నంత 1012
అగణిత స్థానంబు లందించు చుంత
తగనిట్లు బల్కెను దక్షుని గాంచి 1013

దక్ష దధీచుల సంవాదము

దక్షః నన్నెందు కీత్తరి బిల్చుటనగ
దక్షుడిట్లనియె నత్తరి మౌనితోడ 1014
వింటిరి కద పూర్వవిధమెల్ల బేసి
కంటివానికి నాదు కడపట్టి నిచ్చి 1015
పరిణయం బొనరించు పట్ల దుర్బుద్ధి
మఱి మాయమయ్యె నమ్మాడ్కి వేఁడ్క 1016
తడవ జెప్పకయె నా తనయ నాతండు
అదనెంచి కొనిపోయె నంతర్ధి చూచు 1017
మానసింపుచు నేను మా పట్టి వాంఛ
పూని వాని పురంబు బోవ గావలుబు 1018
గద్దించి నన్ను జీకాకుగా జేసి
రద్దియుం గాక నా యాత్మజ కతడు 1019
మాఱు మాటలజెప్పె మాచొప్ప వీడ
మీఱి యాపరమేష్ఠి మేటి జన్నమున 1020
నంది యాతని వైపు నను నొవ్వ దిట్టె
సంచియంబేల నా శర్వు హీనముగ 1021
జన్నం బొనర్పగా సమకట్టినాడ
నన నవ్వుచు దధీచి యాతని కనియె 1022

యజ్ఞేశ్వరుండైన నభవుని వీడి
యజ్ఞం బొనర్పగా నౌనె యీ జగతి? 1023
హరి యజాదులు వాని యంశములు గారె?
సిరియు నీ జగములా మహాదేవు కళలు 1024
గావె? వేదంబులా ఘనుని వాక్యములె
జీవాంతరాత్మయై వెలుగు నాశర్వు 1025
పరమాత్మ తేజమై పరగు నా భర్గు
సురి సేవ దేవుడై మహినొప్పు నీశు 1026
యజ్ఞ కర్తయు భోక్తయై తత్ఫలంబు
ప్రాజ్ఞతం బొందు నాపశుపతి నీవిడి 1027
శ్రుతి విరుద్ధంబుగా జేయు నీ మఖము
గతి యధో పతితమౌ గాదె యోదక్ష! 1028
కాలకాలుని నీలకంఠు నవ్యయుని
శూలహస్తుని చంద్రచూడు నాశర్వు 1029
నెదిరించగా నెవ్వ డిలనోర్చు? నింత
పదరేల? మాను మెప్పుడు నీకు దక్ష! 1030
యన మండి దక్షు డిట్లనియె నాతనికి
ఘన సరోజాక్షుండు కమలాసనాది 1031
సురులుండగా నొక్క వామదేవుండు
తరుగానె నాకింత తప్పది దీక్ష 1032
కాన వానిని వీడి కల రుద్రులకును
మానక నేనిత్తు మఖభాగములన 1033
ముని యిట్టులనియెనో మూఢుడా! వినుము
ఘనుడైన భూతేశు గని భక్తిగొల్వ 1034
ఫలమబ్బు నవ్వాని పరిగణంబులను
ఖలవృత్తి మాని శంకరు బిల్వుమన్న 1035
రాజాన మితి నధ్వ రాశ్య రుద్రంబు
గాజెల్లు మంత్రంబు గైకొంచు మిగత 1036

పద్రాని కేనిత్తు రూఢిగా హావిని
హద్రుమ వాతడు దాని జూడనేనన్న 1037
మునికోపమున పల్కె మూర్ఖ! దక్షుండ!
యమునకుగా ధాత్రి రుద్రాంశలనంగ 1038
ఘన షణ్ముఖుడు కుంభ కాలనాథుడు
అనగ హాటక కేశవగు విభావసుడు 1039
కాలాగ్ని కూష్మాండ కాక వరుణులును
వాల నాకేశుండు సంతాపకాడు 1040
పనగ నందెవ్వారి కిచ్చిన గాని
హొసగ వాతని కిచ్చు పూజ పూర్ణముగ 1041
సత్య స్వరూపుండు సర్వజ్ఞు డతడు
నిత్యుండు పూర్ణుండు నిర్మలజ్యోతి 1042
మైన శంభుని బిల్వమా, యింకనైన
దాన కాతండిచ్చు మహ ఫలంబన్న 1043
వాల శర్వుని పట్ల సంతాప పడకు
ఏలిల నాతడే యిల కర్త యౌను 1044
అన్న పల్కినకుల్కె యాతడిట్లనియె
పన్ని మాటలనాడ చెల్లునా దక్ష! 1045
జ్ఞాని నిత్యానందఘనుడు పూజ్యుండు
మానక చిచ్ఛక్తిమయుడా భవుండు 1046
హరియజాదులకెల్ల నతడె మూలంబు
పరిపాలకుడు లోక పాలకు డెన్న 1047
తానె పరంజ్యోతి తత్పరుండతడు
ఆనందమూర్తి సర్వైశ్వర్యు డతడు 1048
ధర ఏకమేవ రుద్రమ్మనా వేద
సరణి యేకాకిగా చరియించు నతడె. 1049
సదయు డాతడు వాని సాటి లేరెవరు.
అదిగాక వినుమింక శివునిగూర్చి 1050

మును లొక్కతటి యేగి భూతేశుజూచి
అనుపుగా పరమాత్మయగు నెవ్వడనగ 1051
నతడు సమ్యగ్ధ్యానుడై పరీక్షించి
నతియించి వినుతించి నాగభూషణుడు 1052
సర్వాత్ముడును జగచ్ఛయనేత యతడె
నిర్వికారుడు సదా నిర్మలజ్యోతి 1053
బ్రహ్మాధిపతియును బ్రహ్మణోధిపతి
బ్రహ్మశివోమియై పరగునాతండె 1054
పశుపతిత్వం బంది పరగ రక్షించు
పశమీ జగము వాని వాడె నిత్యుండు 1055
అనుచు దక్షునకింక నాతడు దెలిపె
విన సభాసదులెల్ల విశ్రుతంబుగను 1056
గజముఖాసురుతోలు గైకొన్న కథయు
అజవిష్ణులకు శివు డగపడ్డ కథయు. 1057
వినిపించి మఱియింక వినిపించె నిట్లు
సనకాదులకు వేద శాస్త్రంబులిచ్చె 1058
హరిధాతలకును వేదార్థముల్ దెలిపె
పరిశుద్ధతత్వమీ ఘపుడంచు వేద 1059
సమితి వక్కాణించు సత్యమీమాట
విమలుడాతం డింక వేయు నేమిటికి 1060
అనగ దక్షుండప్పుడనియె సభయందు
విను దధీచీ! వాడు పేద్యుడౌ నతని 1061
కబ్బయయ్యెడు గాక హవిరంశమీయ
నబ్బురంబగు పల్కు లావుమిక సన్న 1062
దుష్టుడా భవునిట్లు దూఱుచున్నావు
కష్టముల్ నీకమరు కాలమేతెంచె 1063
కాచుకో యికనంచు గ్రక్కునలేచి
వేచనియె సభయెల్ల వెలవెలబోవ 1064

కాని దక్షుడు ధైర్యకలితుడై దేవ
ధేనువృక్షాదులం దివ్యరత్నముల 1065

సంతతులను తృప్తి సల్పి ప్రేక్షకులు
సంతోసమున నుండ సరగ నారదుడు 1066

కైలాసమున కేగి కాళీప్రయుక్త
హరిగాంచి నతించి శోభనాకార! 1067

దక్షుండు మిము వీడి దరిలేనియజ్ఞ
దీక్ష సల్పుచునుండె దేవతల్ గూడ 1068

ఈక్షణంబున వాని నెటులైన సరసి
శిక్షింపవే చంద్రశేఖరా! యనిన 1069

సతీదేవి దక్షుని యజ్ఞమున కేగుట

ఆనిదుర్గ మదియందు విస్మయంబంది
ఆనసాధునకు మ్రొక్కి తానేగగోర 1070

నవ్వె శంభుడు పల్కె నా మోహనాంగి!
యెవ్విధంబున నైన నెచ్చోటికైన 1071

ఆవాహనములేక చురుగ రాదనిన
నావారి గాంచగా మనసాయె దేవ! 1072

పెదతండ్రులను తోడు తరుణులగాంచి
కల బంధుజాలము న్గాంచి మాతండ్రి 1073

కెలిగించి మీరీతినెల్ల మీకొఱకు
నటి మాజనకు బుత్తు మహాదేవ! యనిన 1074

అనురాగమున నేగు మట్లే యనంగ
మణియుక్తఘంటికామయ విమానమున 1075

మాలినీ మానినుల్ మంగళాదులను
వాల కెలకుల నొప్పి చామరల్ వీవ 1176

జయ కేశి సునంద లనెడి నాప్రమధ
తరుణుల గొల్వ నంబర భూష లొప్ప 1077

వివిధ వాద్యంబులు విరివిగా మ్రోయ
శివునాజ్ఞ ప్రముఖులు చేరి గొల్వంగ 1078
సహాంబికము జేర దద్భుందు లెల్ల
పిలిపించి మాటాడ రెంతయు మసల 1079

సతీ దక్షుల సంవాదము

చకితుడై యాదేవి జనకుని జూచి
అకటా యనుచు బల్కె నయ్యార్యయటంచు 1080
అఖిలబంధువులకీ వాహ్వాన మిచ్చి
సుఖముగా లోకముల్ జూచి మెచ్చంగ 1081
యాగంబొనర్చుచు యాగనాథుడగు
భోగకంకణు మాన పొసగునే తండ్రి 1082
అదిగాక నేగూతు నల్లుడాతండు
మదినెంచు నీపట్టి మహనీయువిడచి 1083
మఖమొనర్చుట యెట్టి మాట తలపోయ
అఘము చేకూరదే యందు నీకనిన 1084
మండి దక్షుడు సర్వమంగళనుజూచి
యెండి నీనాథుండు మూర్ఖుడౌ మఱియు 1085
ప్రేతధాత్రి వసించు పిచ్చిమెత్తిడిని
నీతిజాతియులేదు నిలువెల్ల విసము 1086
పట్టుచర్మము చేత కసటు శూలమును
బట్టు బూదినిమెత్తు భైరవవాకారి 1087
ఏనాడు నిన్నతని కిచ్చినా నింక
నానాడె నీకు దిలాంబువు లిడితి 1088
పిలువకుండగ నిట్టి పేరంటమునకు
తలచి వచ్చుట నీకు తగదు పోపొమ్ము 1089
అన దుర్గ కోపించి యాతనిజూచి
వినరోరిః నీచః యా శివుడు పవిత్ర 1090

బృందారకులు జగద్విధి యెవ్వడనెతి
సందేహచిత్తులై చని దివ్యగిరికి 1091
ఈజగత్కారణం బెవ్వడో యనగ
అజనార్దనుడును నంబుజాసనుడు 1092
నేను నేన యటంచు నిస్తులంబుగను
హాని పోటుచునుండ భూరి చిచ్ఛక్తి 1093
ప్రణవ స్వరూపయై పరమార్గమందు
అనె మీరలీక్రీతి యదరగానేలః 1094
కర్తహర్తయుపేరె కలడతడు నింక
భర్త చిన్మయమూర్తి ప్రాజ్ఞస్వరూపి 1095
అణువులందణువు మహత్తులన్నిటను
ఘనమౌచు మీకెల్ల కారణంబౌను 1096
అతడు పూరుషుడుగా దతివయునాదు
క్షితి నిచ్చనొప్పారు చెలగు లుప్తించు 1097
అతడ నేపాడు నంచనుచుండ నెదుట
మితిలేని జలజాప్త మేటి తేజమున 1098
హరుడుమా సహితుడై యగుపించు నంత
పరమేష్ఠి విష్ణులా పశుపతి కెఱగి 1099
తమ గర్వముల వీడి తమ్ముదా మెఱిగి
అమరు సద్భక్తితో నంజలు లిడిరి 1100
అతడె శంభుండనగ నభవుండనంగ
క్షితిని నానాథు దక్షిణుడాతండు 1101
ప్రళయకాలమున నీ బ్రహ్మాండమెల్ల
లలితమౌ నేత్రానలంబుచే గాల్చి 1102
చితభస్మముగ వీకజేసి యాభూత
పతి కపాలము దాల్చి భవ్యనిగమములు 1103
వేగగల్పించి యావిధి సర్వమందు
నాగమోక్తంబుగా నతడె దీపించు 1104

ఘనియించు నాదేవు మహిమను నీవు
గనుపన్న దక్షుడా కంజాక్షి గనియె 1105
నేనెఱుంగనివాడె యీశాను డనగ
వానికన్నను నీచవర్తనుండున్నె? 1106
ఇట్టింత ఘోషింప నేమియౌ నీకు
గట్టువిల్తుడు తాళిగట్టినకతన 1107
నీతోడ భాషింప నిశ్చయంబుగను
పాతకం బబ్బునోపడతిరో యింక 1108
బంధుపనే గాను భవు జేరబొమ్మ
మొంపమాటలనాడ మొత్తింతు ననిన 1109
దుష్టునా మమ్మిట్లు దూషించు నీకు
నష్టమౌ సర్వంబు నాకు లల్లాడ 1110
అదిగాక నీయుత్తమాంగమేకాలు
పదరకు మింకనో పాపిష్ఠియనుచు 1111
శపియించి యయ్యాగశాలను వీడి
సపరివారంబుగా జనె పతిన్గాంచ 1112
వినిపించి నాధునకు వృత్తాంత మెల్ల
తన నాథునింగోరె తక్షణంచట 1113

సతీదేవి దాక్షాయణీశరీరమును విడుచుట

నావద్ద మిముదూలె నా మనోనాథ
యేవగించెను మనం బికనిల్వజాల 1114
దాక్షాయణీయంచు ధర నన్ను బిల్వ
కుక్షిలోపల నేర్చె కూడదీజన్మ 1115
నా పునర్జన్మంబునకు నొక్కచోటు
జూపవే యన చంద్రచూడు డదిమెచ్చి 1116
అల్లైననీవు హిమాలయంబందు
బుట్టి పార్వతిగమ్ము పూజ్యు డాతండు 1117

తనపట్టితోడ నిష్టనయగా గోరి
కాని ఘోర నిష్ఠ చేకూరియున్నాడు 1118

అన దుర్గ ముదమంది హరునెంచి బద్ధ
మున మహాతత్వమై మోద మొప్పార 1119

కూటస్థలిని జూడ్కిఁగూర్చి యాధార
కూటాగ్ని నటలేపి కూర్చి వాయువును 1120

తన శరీరమొసర్చె దగ్ధ మాత్రముగ
వెను దుఃఖవంతుడై భీము దేవ్వంగ 1121

వీరభద్ర మహాకాళుల జననము

ఆపైనిగల గాథ నలవియా చెప్ప
కోపానలంబు జేకూర రుద్రునకు 1122

తనదు మూర్తిని నగ్నిదాపగా జేయ
ననవగ్రహంబుగా నగ్ని యందుండి 1123

అయుతశీర్షుడు సహస్రాక్షుండు మఱియు
జయసిద్ధుడును సర్వసంకాశజటుడు 1124

మణికిరీటుడు మహా మహిమాన్వితుండు
ఘన గదా చక్రాది కలిత ప్రశస్త 1125

మౌనాయుధుండు హారాంచితుండు
ఆనర్తముగ నృత్యమాడెడివాడు 1126

రక్తగాత్రుడు మహా రణసోన్ముఖుండు
దిక్తటంబుల గూడ తెగటార్చు బలుడు 1127

భూతి రుద్రాక్ష ప్రభూతుడౌ వీర
జాతుడౌ భద్రుండు జయ్యన బుట్టె 1128

వాని వెంటనె బుట్టె వరబలశాలి
యైన మహాకాళి అట్టహాసమున 1189

వీరభద్ర మహోత్కాయముల విజృంభణము

వామదేవుడు వారి వంక వీక్షించి
ఆమూలముగ చెప్పినంతయు వాడు
భూతవీరులతోడ పోరికై కడగి
భూతలాంబరములు భోరు మనంగ
వివిధాట్టహాసులై వేగంబ తరలి
గనియ యజ్ఞమువారి గని పాఱువారు
వారి బోసిక గావరిగాయ భూత
వీరు లన్నిరాయుధంబు వీర భద్రుండు
భద్రకాళియు వేగ వాహాటముగను
రౌద్రులై తలలెల్ల రాల్చి యూపములు
గోపురంబుల నెట్టి కుడ్యముల్ గూల్చి
యూపంబులను వీకి హోమంబు లాపి
అట్టహాస మొనర్పనవరు దేవతలు
కట్టలై భరగూలు గంధర్వతతులు
చుట్టలై పడిపోవుచున్న నాగులును
పట్టుదప్పగ వేగ పఱచు కిన్నరులు
కటకటంబడు యక్షగణము చారణులు
నటలు వీడగ బిబ్బిజటిలులై తోప
వీరు శర్వోద్భూతవీరులే యనెడి
వారు ఎందులకిట్టు వచ్చితి మనెడి
వారు సతీదుఃఖవార్ధియే యిట్టి
తీరౌచు మనపట్ల చేలె ననువారు
ఆ రుద్రపత్నియే ట్లనియెను నట్టి
వార కాయెనటంచు వాపోవువారు
శ్రుతులు పల్కవె చంద్రమౌళి నిందించి
హతమౌదు రది నిజం బాయె ననువారు

తంత్రి యజ్ఞము గాంచదనవిద్ధ రాగ
గాంత్రించు మొండి కీగతియనువాడు 1143
నీఱవా రనుచుండ వీరభద్రుండు
ఘోరాకృతంబుగా ఘూర్ణిల్లి యచట 1144
ఆరము రుద్రుని రీతి హుంకరింపుచును
ముసలంబుతో శత్రుమూకపై కడచె 1145
ఉయపతి దేవటిల్ నాలుపుండంగ
ఏయమున నాయజ్ఞరంగంబునందు 1146
తన నిష్ఠయందున్న దక్షుని బట్టి
ఘన ఖడ్గమున వాని కంఠము ద్రునిమి 1147
వానిబంధువు లెల్ల వాపోవుచుండ
నానందమున నగ్నినాహుతి జేసె 1148
హరియజాదులు గాంచియప్పుడు భీతిల్లి
హరుని ప్రార్థింపగా నాతని దయను 1149
బస్తమస్తకు డౌచు బ్రతికెదక్షుండు
నిష్ఠలంబుగభద్రునిర్మితుం డౌచు 1150

సూతుడు శక్తిపీఠము లెఱిగించుట

దీనినింతటనాపి దివ్యమైనట్టి
స్థానదుర్గల మహా చరితముల్వినుడు 1151
ఆరీతి సతికాయ మగ్నిలో జేర్చి
మారదంటై మించునట్టి చిత్ప్రకాశను 1152
ఆస నాసింపుడు నభవుండు భ్రాంతి
హాసతీ హాసతీ యని దుఃఖపడుచు 1153
లోకంబులను బట్టిలోలుడుం డౌచు
ప్రాకటంబుగ లేచి పరుగులుపెట్టు 1154
అంత శ్రీహరి సూక్ష్మదౌచు చక్రమున
నంతరువులుగ జేసి యాభాగములను 1155

భూమిపై వెదజల్ల బొల్చె నాచోట్ల
నామహావిష్ణుశక్తిపైన పీఠములు 1156
ఎచ్చటెచ్చట నట్టు లెసగె పీఠములు
నచ్చ టచ్చటనె శర్వాంశ లొప్పంగ 1157
నను శౌనకాదు లిట్లనిరి సూతునకు
వినిపించవే శక్తి విమల తేజములు 1158
నను సూతుడనెనిట్లు లనఘాత్ములార
ఘన శక్తిప్రదములౌ కాశీపీఠములు 1159
వినుడు తెల్పెద మీరు విశదమౌ నట్లు
మునులార మునిచెప్పె మోక్షమార్గంబు 1160
ఆనందకాననంబగు విశాలాక్షి
ఆనంద మఠమునందయ్యె గాయత్రి 1161
అలపుష్కరక్షేత్ర మందయ్యె గౌరి
వలపనై మిశమునం దగె లింగధారి 1162
కమనీయ మగు బ్రయాగమునందు లలిత
విమలమౌ మధురలో వెలసె మీనాక్షి 1163
గంధమాదనమందు కాముకీశక్తి
సంధానముగ మానసం బందు కుముద 1164
దక్షిణక్షేత్రభూస్థలి విశ్వకామ
రక్షణీయగ నుత్తరమున ప్రపూర్ణ 1165
గోమంత భూస్థలి గ్గోమంతదేవి
ఆమహాగజపురం బందయ్యె జయతి 1166
మందరాద్రినిబొల్చె మరి కామచారి
అందెకన్యాకుబ్జమందు శ్రీగౌరి 1167
అల చైత్రరథమునందా మధుశ్రేణి
మలయాద్రిపై నొప్పె మహిత రంభ యన 1168
ఏకామ్రపీఠమం దెసగె కీర్తిమతి
పీక విశ్వమున విశ్వేశ్వరి యనగ 1169

పుష్కరక్షేత్రాన పురుహూతయయ్యె
నుత్కర్ష గామంద నీహారగిరిని 1170
బాగు కేదారాన సన్మార్గదాయి
మూరి స్థానేశ్వరంబున నా భవాని 1171
గోకర్ణపీఠము న్గాంచె భద్రకర్ణి
మీఱ శ్రీగిరియందు వెల్గె మాధవిగ 1172
వెలపరంబున బిల్వపత్రిగా నయ్యె
ఇల భద్రకోటి మందామె భద్ర యన 1173
వెలసె పద్మక్షేత్రధాత్రిపై కమల
విలసించె మందారదేవి వృషభాద్రి 1174
సుప్రకోటస్థ రుద్రాణి యనగ
చిత్రలంజరములోపలనయ్యె కాళి 1175
భూరి సాలగ్రామమున మహాదేవి
బాగు మహాలింగ సంగతిని కపిల 1176
అంచితమౌ శివలింగమందు జాలంద్రి
పొందె మాయా పురిన్ భూరి కౌమారి 1177
మాకోట పీఠియందు మకుటేశ్వరి యన
పీకసంతానమున వేడ్క లలితగను 1178
మహితమౌ గయయందు మంగలాదేవి
మహిపురుషోత్తమం బందున విమల 1179
ఘన సహస్రాక్షంబు గనె నుత్పలాక్షి
ఒనరు హోమమున మహోత్పల యనగ 1180
అలరు విపాశ మందు నమోఘాక్షి
చెల సుపాశమున నారాయణీదేవి 1181
మెఱగి పుండ్రవర్ధనమ్మున పాటలాఖ్య
మెగను త్రికూటాద్రి యందు సుందరిగ 1182
విపులంబునం దొప్పె విపులయే యనగ
వసుమ మలయాద్రి కల్యాణిగా నయ్యె 1183

ప్రేమ సహ్యాద్రిపై చిరమా నసగ
రామతీర్థమునందు రమణగానయ్యె 1154
తలప హరిశ్చంద్రధాత్రి చంద్రికగ
అల మృగావతియయ్యె యమున తీర్థమున 1155
కోట తీర్థమునందు గోటరీదేవి
తేట మాధవమందు ధీర సుగంధ 1156
గోదావరీనదిక్షోణి త్రిసంధ్య
ఆదేవి కార్దలంబందు నందినిగ 1157
హరి గంగాద్వారమం దతిప్రియగ
ద్వారకాపురములో బరగె రుక్మిణిగ 1158
మొనసి శ్రీశివకుండమున శుభానంద
లనువుగా శ్రీబృందవనం దొప్పె రాధ 1159
పాతాళధాత్రిపై పరమేశ్వరిగను
ఆతల్లి శ్రీవినాయకధాత్రి నుమగ 1160
చిత్రంబుగా మధుర జెందె దేవకిగ
చిత్రకూటంబులో సీతయై యొప్పె 1161
అల కరవీరమం దామె శ్రీలక్ష్మి
తెలకింపగా నుష్ణతీర్థమం దభయ 1162
వింధ్యపర్వత మందు వెస సువాసినిగ
వింధ్యపరిసరధాత్రి వెలిగె నితంబ 1163
అల వైద్యనాథమున నారోగ్య యయ్యె
చెలగె మాండవ్య భూస్థితిని మాండవిగ 1164
ఘన మహాకాల సంగతి మహేశ్వరిగ
కనక మహేశ్వరిం గలిగె నాస్వాహ 1165
ఛగలండ మందొప్పె చండికాదేవి
ఇగ వరారోహ సోమేశ్వరం బందు 1166
అల పురండక పురంబందయ్యె చండి
తలప మాహేశ్వరి ప్రగె సోమిదేవి 1167

భువి ప్రభాసంబున బుష్కరావతిగ
అవల వాగ్దేవిగా నామె విధిపుత్రి 1198
రహితలంబందు పారావార యనగ
మహి పయోష్ణిని యయ్యె మహితపింగళగ 1199
భువిని మహాలయంబున మహాభాగ
అవల సింహిక యయ్యెనా కృతస్థని 1200
అరయ కార్తికధాత్రి యందు శంకరిగ
వర లోల యయ్యె నుత్పల ధాత్రియందు 1201
పొరిది సౌభద్రగా శోణసంగమున
మరి సిద్ధవనములో మాత మహాలక్ష్మి 1202
భరతాశ్రమంబున న్వరగె ననంగ
మరియు జాలంధర మహి విశ్వముఖిగ 1203
కిష్కింధ భూధర క్షితియందు తార
నిష్కర్షగా దారుసెలపులో బుష్టి 1204
ఘనమైన కాశ్మీర కాశ్యపి న్మేధ
మొనసి హిమాద్రిపై మురిసె నా భీమ 1205
విశ్వేశ్వరీ ధాత్రి వెలసె దుష్టిగను
శాశ్వతారోహణ క్ష్మాస్థలి మాత 1206
లలితమౌ నాగపాలము నందు వృద్ధి
అలరె శంఖోద్ధార మందు శ్రీధరగ 1207
పిండారక క్షేత్ర పృథివిపై ధృతిగ
దండియౌ చంద్రభాస్థలియందు కళగ 1208
మరి శైవధారిణిగ మచ్చోర మందు
ఉరసిగా బదరియం దొప్పె నాదేవి 1209
కురుధాత్రి యందు చేకూరె నోషధిగ
అరయ బ్రుత్యాలయం బందయ్యె నిభిగ 1210
ఆకాశద్వీపమం దలరె గుణోర్ధ
వీక పశుపతియందు వెలిగె పార్వతిగ 1211

వేద వచనంబందు వెలసె గాయత్రి
ఆచట బ్రహ్మయం దయ్యె సావిత్రి 1212
దివ్యలోకంబులో దేలె నింద్రాణి
అవ్యయం బగు ద్వాదశాత్మ సుప్రభగ 1213
హేమకూటంబులో హెచ్చె మన్మథగ
ప్రేమ మాతల వైష్ణవీ మాత యయ్యె 1214
తెలియంగ సత్యవాదిని కల్విధాత్రి
తలప పీఠాధరీ స్థలియందు సమ్మత 1215
అల వందనీయగా నశ్వద్ధమందు
తలపగా నా తిలోత్తమగ నచ్చరల 1216
ధ్రువ నరుంధతి యయ్యె తగ వధూమణుల
మరి బ్రహ్మకళయయ్యె మానసంబులను 1217
సర్వ్వపం దీరీతి శక్తియే యొచు
నిర్వహించెను సృష్టి నేర్పు మీరంగ 1218
ఈ నూటయెన్మిదై ఎసగు క్షేత్రములు
ఏనోట బడువాడె హెచ్చుభాగ్యుండు 1219
ఎన్నిమంత్రములైన నిలపైని దీని
కెన్నగా సరిగావు యిది నిశ్చయంబు 1220
మానక నీమహా మంత్రరాజములు
దానోట వల్లించ దలప వ్రాయంగ 1221
శక్తితో మాట్లాడజాలుచే గాక
ముక్తి గాంచునుమహామోద మొప్పార 1222

శక్తి హిమాలయమందు జన్మించుట

అరిలశివపట్టియై పుట్టనెంచు
కాలమందున మంచుఘన నగేంద్రుండు 1223
జ్ఞానసమేతుడై శాంతిసత్వమున
బాయక జటిలుడై భస్మత్రిపుండ్ర 1224

రుద్రాక్షధారియై యుచు చర్మమందు
భద్రాసనస్థుడై పరగి చిన్ముద్ర 1225
బట్టి తన మనమందు బ్రహ్మానిం జేర్చి
గట్టిగా తపియించగడగె సురలెన్న 1226
ఆ తపస్స్వర్తయై యా లోకమాత
కౌశికంబున గొప్ప గ్రాలెడు పగిది 1227
ఒకనాడు దారా సుయుక్తుడై యతడు
ప్రకటిత శైరవాస్పద గంధయుతము 1228
మధుపాళి ఝుంకారమరి చక్రవాక
పృథుల టిట్టిభ క్రౌంచ విసర మరాళ 1229
కలకలాంచిత మాము కదళీ రసాల
లలిత పున్నాగ మాలతి కుంద గంధ 1230
శాలి హింతాల విస్తార తక్కోల
సాల విపరీప్లక్షయంబు రుద్రాక్ష 1231
ద్రాక్ష లలిత లవంగరాజితం బౌచు
యక్ష గంధర్వ విద్యాధర విహార 1232
మై యొప్పు కాసార మాతడు గాంచి
పాయక స్నాతుడై భవ్య సద్విభుల 1233
గని నిమీలితుడౌచు గ్రాలు చిచ్ఛక్తి
మనము నందున నిల్పి మఱి బాహ్యకార్య 1234
ములు వీడి భక్తితో ముఖమెత్తి ఎదుట
తిలకించగా నదీదివ్యప్రవాహ 1335
భాగమం దంభోజ భాసురం బౌచు
మాగాడె నొక చిన్ని యోషి దివ్యముగ 1236
అయ్యది పట్టి వా నక్కున జేర్చి
ప్రేమతో నప్పుడే ప్రియపత్ని కియ్య 1237
పన్నలు జేసి నిశ్చలి మనోవృత్తి
పెన్నిధిం గను వీద పెద్దల పోల్కి 1238

మొత్త ముద్దిపిరొంచు నిలుజేర్చినా వి
యత్తలంబున నుండి యలరు లొప్పారె 1239
దివ్యవాద్యము లెల్ల ధిమిధిమి మొరసె
దివ్యమౌ జగమెల్ల ఘళిఘళీ యనగ 1240
మనువీథి యందుండి వినిపించె నిట్లు
అనపాయునిమాత యమపుని రాణి 1241
ఆనందమయ మూర్తి నలరెడి తల్లి
జ్ఞానస్వరూపయై గ్రాలు చిచ్ఛక్తి 1242
గరిమ నిత్యత్వంబు గలిగిన మాత
నరుగ సృష్టిస్థితుల్ జరిపెడి సత్వ 1243
యెద్ది శ్రీలక్ష్మియౌ నెద్ది వాగ్దేవి
యెద్ది పౌలోమియౌ నెద్ది కల్యాణి 1244
యెద్ది పరంజ్యోతి యెద్ది యేకాకి
యెద్ది సత్యము సత్తు యెద్ది బ్రహ్మంబు 1245
ఆ లోకమాతయే యమపుని కొఱకు
వారల జన్మించె హిమవంతు నింట 1246
ఆను వాక్యముల నెంత యుంది యూరనక
మునియుత్రులను గాంచి జనని యిట్లనియె 1247
ఓ దేవేంద్రులార మీ తపమున కేను
సంతసంబుగ మెచ్చి సత్పుత్రి నైతి 1248
నేను పూర్వము మధ్య నింక యంత్యంబు
నేను నిత్యంబును నేను చిచ్ఛక్తి 1249
నే నప్రతర్క్యంబు నే ననుపమంబు
నేను గానిది లేదు యింక సీతాత్రి 1250
అల ధనంజయువేడి యాదిత్యు నెంద
చలవారి జ్యోత్స్నంబు జలధి బడబాగ్ని 1251
ఘంటసిరిలని మాయ యొప్పు నాయందు
ఖండితంబుగ నొప్పు కర్మసంతతులు 1252

తెలియ జొప్పడి లోకగతుల నాశక్తి
తెలియ సృష్టిస్థితుల్ దలపించు చుండు 1253
జ్ఞానమోహముల సృష్టి గాంచగా మిథ్య
గాన చిత్రత్రాణ గ్రాలు ననుగూర్చి 1254
తమముచే వేవింత్రు తమముగా గాంత్రు
జయముచే భావింత్రు జయముగా నెంత్రు 1255
జ్ఞానింపకుండిరు కర్మమానంత్రు
మానక రటసంత్రు మాయయే సంత్రు 1256
మిన్నగా నెంతు నెప్పుడి నైన నేను
అన్నిటై యుండు నాయందైన శక్తి 1257
వ్యక్తమాత్రం బౌచు దీపించు చుండి
సత్వరంబై తోచు న్యాయయుక్తముగ 1258
వైవిధ్యమానై సకలంబు నందు
ప్రపంచోత్పత్తిం పెల్లుమందెడను 1259
నా లక్ష్యభావ సంగతులెల్ల నైంద్ర
జాలంబు లగుచేసు పరగునజొప్ప 1260
నామాయ ఛేదములే సంసారములెల్ల
నామాయ ఛేదములే నరకోటులెల్ల 1261
ఘనదేహములయందు నాను బ్రవేశించి
తనదేహయుంతౌనె తలపోయ నిట్లు 1262
కుండలోపల వెల్గి కుండదే బైట
నుండు వెల్తిని కుండయొప్ప తెంచౌను 1263
బొంకి నుండగనెద్ది పొందుజీవాఖ్య
బొందివెలుపలనెద్ది పూర్ణమైయొప్పు 1264
సర్వజ్ఞత్వమనట్లు సత్తునందనతు
సర్వతంత్రము తత్వదూరమున 1265
ఇట్టి చిత్పూర్ణగోచరించగా హెచ్చు
అట్టి సత్తుననేనె మాపరూపిగను 1266

అనిచెప్పి తనయయ్య కంబికను మ్రొక్కి
పశుపతి పిండోత్పత్తి క్రమమెఱిగించి 1267
జీవికర్మయు మాయ చేష్టలెఱిగించి
ఆవిధంబున దేహి కంత్యమెఱిగించి 1268
పాపపుణ్యంబుల పక్కి నెఱిగించి
ఆపైని నరకాను లన్నిటిని దెలిపి 1269
స్వర్గప్రముఖఫలకల్ప భోగముల్ దెలిపి
అప్పగింపగ నిట్టు లన్నింటిగూడ 1270
తనివిదీర కతండు తనయునుగాంచి
ఘనమైన ముక్తి మార్గము దెల్పుమనగ 1271

శక్తి హిమవంతునకు మోక్షమార్గమును దెల్పుట

దేహత్రయబంధ మెంతయు విడచి
ద్వేషరాగాదుల దెల్వితో ద్రోలి 1272
చక్రశుద్ధినొనర్చి సరగనా వాయు
చక్రమంబున నిల్పి సుషువీధి నర్చి 1273
నాడి మార్గంబునం దాదిత్యచంద్ర
నాదస్పందంతులె యాపైనిడిప్య 1274
గంగలో తానంబు గావించి యుంచి
సంగమంబులపీఠి బాలగానొప్పు 1275
షట్చక్రంబులనొప్పి బుధులెల్లవారు
షట్స్వరోన్నయగుప్ప బుధసేవితులను 1276
దాయశ్శృంగారవిస్తారమై వెలయు
నారీసమూల మహా సవ్యతేయూర 1277
హారాదియుతయుతల్ హాయి గొల్వంగ
వెలన్ జామరల్ సౌరిదిపీవంగ 1278
లంకె గంధర్వవిద్యాధరాదులును
చిత్రనృత్యంబుల చేయుచుండంగ 1279

సురవల్లి దనచుట్టు సురటీలువైప
పరి దివ్యమునులట్టి మహిమ నెన్నంగ 1280

దివ్యలోకము లెన్నొ తెల్వియుదాటి
అవ్యయానందమైనట్టి మార్గమున 1281

తెలకులంబీయూష కేంద్రముల్ దాటి
కలపపుష్పంబుల గంధమునొందెఁ 1282

సుమహాఫలసార శుద్ధపాలేటి
వరతిన్నెలను ద్రాక్ష పందిళ్ళయందు 1283

తేనెమార్గములందు దివ్యసుందరుల
గానమాలింపుచు ఘనపద్మరాగ 1284

కలపవృక్షములందు గ్రాలిదివ్యములగ
కలకలంగూయు చిల్కల మెచ్చికొనుచు 1285

నవరత్నసోపాన నవ్యమార్గమున
నవిరళంబౌకోటలందు బేటలను 1286

అక్షౌహిణీ దివ్యులగు యంగనాళి
వీక్షించి నతియించి యెంతయు హాయ 1287

తులనియ్య మెచ్చు చందుల బోసదోస
తులలేని మణిదీధితుల రత్న దీప 1288

ములవెల్గు నొకవథంబును గాంచి యందు
నలలితానందమౌ నభ్యస్థలమున 1289

మూర్తులెల్లరకాది మూర్తియైలోక
వర్తియౌ పరతేజ పరిపూర్ణపుష్టి 1290

మైనరూపంబది మానితాకార
లీనులౌదుప వారి లీల లద్భుతము 1291

అన నగేంద్రుండప్పు డా మాతకెఱఁగి
గనజేయుమా నీదు ఘనతేజమనగ 1292

విశ్వరూప సందర్శనము

పాదంబులొప్పె మహాతలంబుగను
ఆదటగుల్ఫంబు లలమహాతలము 1293
పదపడి జంఘలాపై రసాతలము
తమిపరిణామువుల్ దగెరసాతలము 1294
జానువుల్ సుతలమై యొప్పారెనంత
ఊరు నిహ్వాంబమై మేటి వితలంబు 1295
తలపి పైపై యొప్పె నతలలోకంబు
విలసిల్లె భూలోక విశదమైనాభి 1296
పరగె నుదరము భువర్లోకమౌచు
వరయ సువర్లోకమయ్యె వక్షంబు 1297
ఘనమహర్లోకమై గ్రాలెగంఠంబు
తనరె గహాలంబు ధాతలోకముల 1298
నాసమెస్థిరముగా నలినాప్త విధులు
వీకనేత్రములుగా వేదముల్ పలుకు 1299
వాయువు ప్రాణమై బరగగా దిశలు
పాయకశ్రుతులౌచు బరగ లోకములు 1300
హృదయంబుగా బరమేశుడు గాగ
అదిరకైలాసంబె మూపెకచముగను 1301
మాయలీలగ శంకమూరంబె సీమ
ఆయహోరాత్రంబు లావెక్షణములుగ 1302
నభము నాభికయైన నదులు నాడులుగ
పరిభవించె స్వర్గమై బంధురస్మితము 1303
విశ్వులాశ్వినులెల్ల వీకనాసలుగ
వైశ్వానరుడె ఫాలభాగమై యొప్ప 1304
శతధృతి స్థానంబె వాలవీకిసుగ
అతులితంబగు పుష్కరంబె కేశంబు 1305

కాయుదె దంష్ట్రలై కాళ్ళలగా వేడ్క
వాల ధర్మంబులై చనె కర్మలెల్ల 1306
పెక్కునేత్రంబుల నెక్కు శిరములును
పెక్కు ఖడ్గములతో పేర్మిమగనుపట్టు 1307
నిచ్చ హిమవంతుడు ఎల్ల మోంమున
నిచ్చ సాష్టాంగంబు లెంతయు వేడ్క 1308
వినుతింప మెచ్చి దీవించి వారలను
తన విశ్వరూప సంవర్జనంబుడిపి 1309
వాకాయజీదేహ దహ్యాకాలమున
క్ష్మాజ్ఞ హిమవంతు తనయగా నౌచు 1310
హరునినే సేవింతు నన్న పల్కునకు
కరము నా హిమవంతు కన్యయై యొప్పె 1311
ఆమ కన్యకాత్వంబు కరుణాతో జూచ
హిమవంతు దంపతుల్ హెచ్చినమోద 1312
ముడులౌచు నగరోత్సవంబు సేయించి
మరి పార్వతిగ బిల్చి మనుచుచుండంగ 1313
బాలగా సితపక్ష శశియో యనంగ
పాలపెరుగుమనుంచె పర్వతుని యింట 1314
అంతనా పద్మాక్షి కైదవయేడు
కొంతగడవ భర్త గూర్చితపియించ 1315
వలపు గల్గిన వల్కె తనతండ్రిగాంచి
ఇల జీవులకు మృత్యు వెంతయు నిజము 1316
కాన మృత్యుపునొంచు ఘను దెవ్వడతని
పూని భర్తగగాంచబోసు దపియించ 1317
విసిగ హిమవంతుడా యమ్మ నిశ్చయము
మనమునందున నాట మణిమెంట విజయ 1318
జపులోను గాగల్గు సఖియుల నిచ్చి
నయముతో పనుప నా నాతియు నేగి 1319

చేరి గౌరీనాథు శిఖరాగ్రమందు
నారక తపునాత్మ వరియించి నిష్ఠ 1320
నిలిచి యేకాగ్రయై నిర్వృతితోడ
సలిలభక్షణగూడా సలుపుటమాని 1321
వాయుభక్షణగూడ వదలి యుగ్రముగ
చేయుచుండె దపంబు శివునాత్మనెంచి 1322

శుంభ నిశుంభుల చరిత్ర

ఈకథ యిట్టుండ నింకొక్క గాథ
చేకొని వినిపింతు తెలుగు నీ కథను 1323
సురరాక్షసుల నెల్ల సునుమున గెలిచి
యసువుగా బీయూష మంది నిర్జరులు 1324
త్రిపురాంతకానిలో దగనొప్పుచుండ
నమిత బలాఢ్యులై నట్టి శుంభుండు 1325
వాని సోదరుడైన వర నిశుంభుండు
పూని మహాదంభ శుంభములతోడ 1326
రక్తబీజాసుర రాక్షసుంగూడి
శక్తుడై తపియించి శతధృతింగూర్చి 1327
పరిశంభి విజయంబు బహు వాహబలము
గరిమ శస్త్రాస్త్రముల్ ఘనతేజములను 1328
పొంది పురుషులచేత బొలియకుండంగ
నందిరి బహుకోట్ల లంతియేగాక 1329
రుధిర బీజాసుడు రుధిరంబు ధాత్రి
నధిగమించగ నట్టి యసురులు లక్ష 1330
మంది జన్మించగా మరి వరంబులను
నంది యా కోట్లుల నవనిపై హెచ్చి 1331
సేనలతోగూడి చెలరేగి బుధుల
పూని హింసించుచు బుధకర్మలెల్ల 1332

సాధించి లోకముల్ సలమల మాడ్చి
ఆ యింద్రు వెళ్ళగొట్టె నిదో నియుగ్ర 1333
చండహస్తుని పాశధరుని దూరించి
చండి వాయువు గిట్టి ధనపుని రెట్టి 1334
ఈశానునదలించి హెచ్చిపై కంతు
నాశక్తిలెగెల్వ సమయముగూడి 1335
సడిదీర నేతెంచి సంగ నారదుడు
సదయుండు సన్మౌని సాధిత వృత్తి 1336
వినుతయ్య నిర్జరుల్ విన్నవించెదను
అనుచింతనము సేయు దప్పటిరక్షను 1337
ఎవ్వరైనను కాలమేపారినప్పుడు
నెవ్వారు గావింత్రు నిష్ట మితరులకు 1338
ఎటువరి హిమవంతు చగిలిన యప్పుడు
అదయుపాటుటుగుటు సమ్మోయటంపు 1339
దర్శించి మీతోడ గలసి దైత్యులను
ద్వేషంబుగా సరిత్రి దర్శిప్పలేడ 1340
హరి సహాయుండునా నందైన సుధను
పరికించి మీరలె భక్షించ లేదె? 1341
ఆమోసమునకునై సట్టి ఫలమిద్ది
ఈ మాడ్కి యోచింప నేమియో మీకు 1342
ఒసరుగా మీకొక్క యుక్తి చెప్పెదను
కని మీరలటు సల్ప కష్టముల్దీఱు 1343
ఈశానునెడబాసి హిమవంతునింట
నాశతో జన్మించి యభవునికొఱకు 1344
చేరి గౌరీనామ శిఖరాగ్రమందు
ఘోరతపంబు చేకొనుచుండె దుర్గ 1345
కాన మీరెల్లగా తాని పూజించి
అనుకూల్యంబుగా నామెను గోర 1346

ఆమాత కృపచేత నౌను మీకెల్ల
కామితంబులు సర్వ కష్టముల్ దీరు 1347
అని దివ్యముని వారలందఱతోడ
చనె నిచ్ఛతోడ సంచారియై యెటకొ 1348

దేవతలు పార్వతిని ప్రార్థించుట

పరమేష్ఠిలోనైన భవ్య నిర్జరులు
హరితోడగూడి నీహారాద్రిజేరి 1349
కని యంట తపియించు ఘనపర్ణశాల
మునివృత్తయై మహా మోదమార్గమున 1350
ఘోరమౌనిష్ఠలో గూరి సర్వంబు
నూరంబుగాజేసి ధూర్జటి గూర్చి 1351
సాకల్య చిత్తయై శక్తి స్వరూప
మేకత్వమున నిల్పి యెసగు పార్వతిని 1352
ప్రాకటంబుగగాంచి ప్రార్థించిరిట్లు
ఓకాళి రుద్రాణి యోకాళికాంబ 1353
సతతమహాతేజ సాధుభాగ్యంబ
నిత సచ్చిదానంద నిర్మలజ్యోతి 1354
ఈవె కర్తృత్వంబ వీవె కారయిక
వీవె క్రియాశక్తి వీవె పరమవును 1355
చంద్రసూర్యాగ్నితేజములెల్ల నీవె
ఇంద్రయామ్యాదిలో కేశులు నీవె 1356
ఈ జగంబులకెల్ల నీశ్వరి వీవె
బీజరూపిణివి నిర్వృతవునీవె 1357
వేదార్థములు నీవె విద్యాదులీవె
ఆదిమూర్తివి నీవె అనుపమంబీవె 1358
కర్మసాక్షివి నీవె కామ్యంబు లీవె
ధర్మమూర్తివి నీవె దైవంబవీవె 1359

శంకరార్ధశరీరి సాధుసౌభాగ్య
సంకటధ్వంస విస్తార కారుణ్య 1360
జయ సచ్చిదానంద జయ విశాలాక్షి
జయ జయ సావిత్రి జయతి గాయత్రి 1361
ఎప్పుడైన రాక్షసుల్ హెచ్చి దేవతల
కృపచెడి బాధింప గీర్త్ర నీయముగ 1362
ననువేడగా వచ్చి నాశమొనరింతు
అని యూరడించినా వట్టి కాలంబు 1363
హా వచ్చె శుంభాదు లకటజన్మించి
ఈ వసుంధరనెల్ల హెచ్చుగా వంచి 1364
వేట కుక్కలరీతి వేచి సజ్జనుల
ఆటలాడుచు నుండె నమ్మ దొరసాని 1365
అనివేడ నంతలో నాపెయంమెండి
ఘనముగా నొకమూర్తి గాశిలెనంచకగ 1366
వంత రెండవమూర్తి యయ్యె కౌశికగ
వింతగా మూడవది వెలసె కాళికగ 1367

శక్తిత్రయము స్వర్గమున కరుగుట

చిన్నారి సరిగంచు చీరలొప్పార
పొన్నంపు మేల్కావి చొక్కాయలొప్ప 1368
హారకేయూరాదులైన భూషలును
మీరి మాధుర్యవాగ్మేలిమితోడ 1369
అదితినందనులార హాయిగనుండు
విదితంబుగా నేడు వెడలి రాక్షసుల 1370
హతమార్చెదముగాక యనుచు నాముగ్గు
అతివేగమునఁబోయి యమరంబుఁజేరి 1371
పూదోటఁబిల్చి పుష్పాటి రేగుచుంత
అచట జాబిల్లి హాయిగొల్పంగ 1372

గరిమ వసంతమై కాలమొప్పార
మఱి విల్లతెమ్మెరల్ మందగతి వీవ 1373
ప్రోవులెల్లజిగుర్చ మురియు సర్వములు
చేవ లోకములెల్ల పిరివిగా కీర 1374
సంతతుల్ కేర బాషాణముల్ గరుగ
బంధుజాలము చొక్క జగమెల్ల మ్రొక్క 1375
సకల మయూరముల్ సలుప నృత్యములు
పికసంతతులువేడ్క వీనులందొర్ప 1376
హరులు హేషింపగా కరులు మోదమున
కరములెత్తుచు నమస్కారముల్ సలుప 1377
శృతులగూర్చుచు వీణ చెలగ మీటుచును
అతిమనోహరముగా నాలాపమమర 1378
షడ్యగాత్రరవంబు పరగ గచ్ఛపిని
దివ్యగాంధారంబు దేవి బాడంగ 1379
కాళికా కౌశికుల్ గలసి పాడుచును
తాళముల్ వైచిరత్తరుణంబునందు 1380
చండముండులు కాల సరణి మోదంబు
నిండ బోవుచు కాంచి నిల్చిచకితుల 1381
గాంచి యొక యడుగైన గదలగానోడి
ముంచి యాశుంభుసామీప్యంబు జేరి 1382

చండముండులు శక్తిత్రయమునుగూర్చి శుంభునితో దెల్పుట

ద్వి: మహాచిత్ర మాయెగా నేడు
నారులు ముగ్గురీ నగరికేతెంచి 1383
యావనంబున నొక్క యాలయంబందు
తేవనొప్పిరి వారి ఠీవినెన్నంగ 1384
అరయమౌనె గీర్వాణ ధాత్రిపైగాని
మరి నాగగంధర్వ మహులపైగాని 1385

వీరిఁబోలినవారి వింటిమే మున్న?
చాటుకచ్ఛపిమెట్ల సవరించి కన్న 1386
లరమోడ్చి సఖికాంతు లందువిందించ
గురుకుచంబుల నంటగూర్చి పీఁటలను 1387
చిఱునవ్వు లమృతంబు జిల్కఁ గాత్రముల
వరకీరములఁగేరు వాక్కులతోడ 1388
మేళవింపుచు వాద మేతలను మాని
లీలమృగాపహరత్ తేగలను మఱచె 1389
కీరమయూరముల్ గేరె రాల్లెల్ల
జారెసీరైవృక్ష సమితి చిగిర్చె 1390
నారీతి హాసుం వరాలిపురాలి
హారహంసశ్రీయు లంత పున్నాగ 1391
కలితాచలయు జంద్రకళచక్రవాక
మలయమారుత మహా మధురవనాట 1392
గమలంఘలును, కచ కర్గింధినూ గాల్ల
గమన శ్రీవణ నాభి ఘన పిరుందులును 1393
చిరునవ్వు పాలిండ్లు చెలగు నుచ్ఛ్వాస
వరచరణాదులై వరుసగా నొప్పె 1394
వారి నెన్నఁగనొక్క భారతంబౌను
వారి పల్కొక్క కోటివరహాలమూట 1395
వారి నాదములాత్మ వరచిదానంద
దారులిద్దర వారు దైవమోహితలె 1396
సారసంబులు వారి జాతంబు లౌట
కోరి త్రాచులు ధాత్రి కోవలంబౌట 1397
అలశంఖములు దిన్నెలందు గన్పట్ట
ఇల చక్రములు భూజ మెలమి జేయుటయు 1398
నళిక జాలంబు బిద్మాల ధూపటయు
ఖేర : రంధలు ధాత్రి వనములంమంట 1399

చివురుటాకులు పికాంచిత ఘత్తహాట
తివురు రెక్కలగాంచ దివియందు సంప 1400
గాకయుండిన వారి కన్నులం దడల
పీక కంఠంబుల న్వేలయు వక్షోజ 1401
నూగారులందొడల నునుపు పాదములు
బాగైన నఖపాల భాగముల నందు 1402
పరియధరోష్ఠాన మాధుర్యముంట
సరిగాపు కెంపులచ్చగ దానినంద 1403
వేయేలనీధాత్రి వెన్నెల తేడు
చేయజాలడు వారి చిరుగోటిగైన 1404
ఇకను చెల్పగనేల నినుకాంతులొరసి
సకలాత్మదెవ్వడో సరగనల్పెసగ 1405
సత్యలోకాధీశు చాలమెప్పించి
దైత్యరారాజవై ధరణియందొప్ప 1406
అష్టదిక్పాలకుల నల్లాడజేసి
స్పష్టంబుగా దివ్యవాసమున్గనిన 1407
ఆనందమౌనె నీయతివలం గొనెడి
యానందమునకు వేయవ భాగమైన 1408
యనగ శుంభుం డప్పుడానందమొంది
ఘనుడైన నొక దార్పుకాని బిలిపించి 1409

శుంభుడు సుగ్రీవుని బంపుట

వింటివె సుగ్రీవ: వీరి మాటలను
వంటయింటికి జేరువరశశంబులుగ 1410
పాపమెవరోగాని పద్మాక్షులంట
ఏసగిదినోవచ్చి యా పురంబందు 1411
నున్నవనమందొప్పుచున్న సౌధమున
నున్నారటదియెంత యొప్పెదిమాట 1412

కావున నీవేగ గావలయునటకు
నీవెఱుంగని చొప్పు యిలయందు లేదు 1413
కానవాపై నీదు కనికరం బొప్ప
పూనినాకై చిన్న పుణ్యకార్యంబు 1414
వెంటనే పోయి నావిధమెఱిగించి
వెంటగైకొనిరమ్ము వేగమే పొమ్ము 1415
అనగ నాసుగ్రీవు డప్పుడె పోయి
అనె నాదితో నిట్టు లహహా మీ రెవరు 1416
మీరమణీయముల్ మీ యొయ్యారములు
మారాజు విని చాల మన్మథప్రేమ 1417
గూరె మీ పుణ్యంబు గొప్పదిగాన
మీరలున్నియెడట్టి మేటినిగూర్చి 1418
పాకశాసనునెట్టి పాలించెవిని
పీక దిక్పాలాది వీరులం గెలిచె 1419
యజ్ఞభాగములెల్ల నతడె భక్షించె
ప్రజ్ఞానుడగువాని సాటిలేరిలను 1420
వాని నామము శుంభవర చక్రవర్తి
వానితమ్ముండొను వర నిశుంభుండు 1420
అదిమేలు వారు మీకనువరులైన
పమనాల్గులోకముల్ పాలించవచ్చు 1422

అంబ సుగ్రీవునకు జవాబిచ్చుట

అన నంబ వచియించె నమరమానవులు
దనుజాలుగూడ నాదర్పాని కొదిగి 1423
నమ్ముగైకొనలేక మసలుచున్నారు
నమ్మగాదిది మేము వారి నామముల 1424
విని చాల ముదముతో వేగవచ్చితిమి
ఘనుడైన నిన్నె మాకడకంపె నిట్లు 1425

వారికిచెప్పు మీవర్తమానంబు
కోరివచ్చితిమిగా కుశలంబు మేము 1426
చూపులుమీరౌట బహుమహార్తమున
జేరనుమ్ములబెండ్లి శీఘ్రంబయౌను 1427
కాని మాకొకదీక్షకలదు. మాతోడ
పూనిపోరగమీకు పొసగును పెండ్లి 1428
అక్కటా ! యికదీని సరయకయున్న
నొక్కనిమునుపైన యోర్వతే మనుసు 1429
అనగ సుగ్రీవుడా యంబనుగాంచి
వినగ నాశ్చర్యమై పెలసె వీనులకు 1430
చెప్పిపీక్షసుబాని పెలు పిగకుడు
విప్పుమాటలిరేల వేగంటె శుంభు 1431
వానితమ్ముని గూడ పటులుగా జేసి
తోన గైకొనివత్తు తొటుప్రిపాటేల 1432
అని వెంటనేపోయి యంతయు చెప్ప
విని మాటకై కొంత యనుమాన మంది 1433

శుంభుడు ధూమ్రలోచనుని పంపుట

ఘనధూమ్రలోచనుంగాంచి నీ విపుడె
చని వారినింక నా చక్కికిటుదెమ్ము 1434
కని సామమున నిట్లు కాదేని బల్మి
అననాత దదియెంత యనుచు దావెడలి 1435
మనమునం దనుమాన మలచగా బోయి
వినవమ్మ మానేత విమల శుంభాఖ్యు 1436
ననుజుండు నిను గూడదలచెను వాని
యనుజుండు తాగూడ నతిప్రేమతోడ 1437
వీరిగైకొననెంచె విధియత్నమిద్ది
మీరె మీభాగ్యంబు మించె పుణ్యంబు 1438

పశునాథుడైన నొప్పని వారిముందు
అశుభంబుగాబల్కనౌనె నెపుడ ఖన 1439
శుద్ధ ఛాందసుడైన సుగ్రీవుడేమొ
యుద్ధతలంపు మీకున్నదంచనగ 1440
నా నిరతి సంగ్రామ తత్పరంబనుచు
నేను బాగుగజెప్పి నీతి నిల్పితిని 1441
కాదేని యాదనుజకంఠీరవములు
ఆదరింతురె మిమ్ము ఆభయము లేదు. 1442
ఈమీది పేర్మిచే మేదినివ్రాలి
కాముశరముల జిక్కగాన శుంఠుండె 1443
ఓసిపోయెనటంచు నొప్పుకున్నాను
చూడుడీ యిదిమంచి శుభము మీకనిన 1444
అటనంబ యుగ్రయై యనియె ఛండాల
యిట తార్క్ష్యకహత నీ విట్లు కూయుదువె 1445
ఛీ నీదుబ్రదుకేల సిగ్గు లేదటర
నీ నాలుకను జీల్తు నిల్వరా యికను 1446
అని కాలరౌద్రియై యమరపూజితను
ఘనమదేభముగోరు గార్దభము రీతి 1447
కోపమ సింగముగోరు గోమాయువనగ
పుడమెక్కి పల్కెదే మఱుమాటలేల 1448
ననికి రమ్మింకని న్నంత మొందింతు
ననగ గోపించి వాడక్కాశిజూచి 1449
పాత్రత మావపుపెంకు భూతియా మొగము
చేశ దిత్తులరీతి చెలగగా చనులు 1450
పేర్లుచుంటివి పుట్టువెధవ ఛీ కుంక
యీలీల నాతోడ హేళనా నీకు 1451
ఛండాలి నాకు నీ శాసనంబేమి
ఉండు ముండికను నిస్సుర్వీగూల్పకయె 1452

వనుషాసన్రి లోచనుండన గూడదనుచు
కణకన నేత్రాగ్ని కణములుప్పొంగ 1473
విలుగట్టి పటువాణ వితతి గుప్పంగ
తిలగింజలుగనేసి తీవ్రబాణముల 1474

విరథుజేయగ వాడు విలునెక్కు పెట్టి
మరియొక్క రథమెక్కి మార్కొనికాళి 1475
పై నేయగా దివ్యభల్లముల్ గురిసి
వానిశతాంగంబు వ్రక్కలుగ నల్పి 1476

వానిబాణాసనంబును ద్రుంచిసూతు
తోన ధాత్రినిగూల్చి తురగసంతతుల 1477
నురుమాడ విరథుడై నూడబాడవుల
పరిఘ కాళినివైవ బట్టి యాచేత 1478

సురవడింపుచు వాని యురమున బొడువ
ధరణినెత్తురు గ్రక్కి దనుజుండు వడిసె 1479
గవిసిసేనల నంపగముల నేయంగ
శవములెల్లెడ నిండె జన్యస్థలమున 1480

పాకలేయుచు రక్త వాహినుల్ సాగ
కాకఘూకాదు లక్కడమూగె వడడు 1481
రెల్ల వృష్ఠలమెక్కె నీరీతినచట
వల్ల కల్లోలమానట్లు బాణములను 1482

ప్రంఖంబులుగ యుద్ధ భూమిపై గురిసి
శంఖారవమొనర్చె నరగ నాకాళి 1483
అంతనాహత శేషు లరిగి పురంబు
అంతకంతకు హెచ్చనేడ్చి దూమ్రాక్షు 1484

డట్లో మహాకాళిదౌ చేతి పరిఘ
దెబ్బచే గూలంగ తికమకలయ్యె 1485

నసగ గుండియ లెల్ల నణచిన రీతి
కొనగ భీతిని శుంభ గోర్కెరాదించి 1466

శుంభుడు తమ్మునితో ఆలోచించుట

అనుజ ! యేమిది చిత్రమాయెరా నేను
కనవినలేదెట్టి కలికిత్రియంబు 1467
మదమెక్కి ధూమ్రాక్షు మహిగూలఁజేసి
అదరుచు నుండి రట్లనఁగ నాతండు 1468
హరిహయుపోనెట్టి యగ్నినిదూల్చి
మరియు ప్రేతాధిపు మదమడగించి 1469
కోణాధిపతి నొక్కకోలచే నొంచి
మానకః పతి నొక్కమాటలో గెల్చి 1470
పవను నొక్కమ్ముచే బాధించియంత
తివిరిన ఈశాను దిప్పలు బెట్టి 1471
నట్టి మనకీచానలన నెంత వాహ్వా
పట్టి తెచ్చెదనింక బనుపుము నన్ను 1472
అని ధూమ్రలోచనుండన వృద్ధుడౌట
వనితల మాయలంబడి యీతైనేమొ 1473
దానికై నీవింత తగదు యోచించ
పూనుధైర్యమనంగ పొంగి యాతండు 1474
సలిపి యాలోచనల్ చండముండులను
పిలిపించి వారితో భీషణంబుగను 1475
సిగ్గువీడుచు క్రొవ్వుచే నిక్కుచున్న
ముగ్గురు వనితలఁ ముందుగా గాలి 1476
గట్టి తెండిటుకట్లు కాదేని పట్టి
మట్టు బెట్టుడు జన్యమహియందు మీరె 0477

అనవారలును లక్షయరదముల్ గొనుచు
ఘన ధరామార్గముల్ గప్పుచుబోయి 1478
ఆర్భటిల్లుచు హెచ్చి యంబనుగాంచి
నిర్భయంబుగ బిల్చి నిల్చి యిట్లనిరి 1479

చండ ముండుల యుద్ధము

శుంభ నిశుంభులజూచి యున్నారె
దంభోళిధరు పాలి దమనులు వారు 1480
అవి వారిగెల్వమా యనబోకు డింక
ఘనసాహసము ముందు కాకి పిల్లెంత 1481
తరళాక్షి వారితో తగపేలననెడి
సరసులౌ హితులైన చక్కని లేరె 1482
సురలెన్న నుతిగన్న చోదులీధాత్రి
మరి వారిమాటలను మహి కొంపగూలు 1483
ఉటుకు మురుకను వార లుందురేగాని
యురకవచ్చెడి నారులుందురే ధాత్రి 1484
ధరరిత్త మంగలాతడు బిల్లితలను
గొరిగినట్లుగ మీకు కూడదీ తగవు 1485
మామాట విని శుంభు మగనిగా గొనుడు
కామశాస్త్రంబులో గట్టి వాడితడు 1486
శర్మ మిత్రులమంచు దలపుడీ మమ్ము
నిర్మలాంగిరో యిట్టి నీతిలేదెందు 1487
అనుచుండ వారి నా యంబయుగ్ర గాంచి
కణకణాగ్నిచ్ఛటల్ కనులదూలించి 1488
చండాలులార మహాశౌర్యముల్ జూప
రండు రండికమిమ్ము రణధాత్రి గూల్తు 1489

నిట్టి శుంభనిశుంభు లెందరిని గావి
మట్టు పెట్టెదకాని మడిమచే నొత్తి 1490
అనుచు దేవియు శంఖ మపుడు పూరించ
గనివారలును దేవి గదిసి తీవ్రముగ 1491
శరవర్షమును గుప్ప శక్తి దున్మాడి
కరము కల్పాంత మేఘము మాడ్కి నురియ 1492
విలురోహితంబుగా వెల్గు చుండంగ
తలపగా శంపానిధానమై బాణ 1493
వర్షము స్ఫురియించె వరపూర్వదేవ
శీర్షముల్ శరజాలి శీర్ణముల్ గాగ 1494
కాళరాత్రిగ నొక్కగదకేల దాల్చి
కాళిపెడలెను జిహ్వ కదలించి కొనుచు 1495
భయద సింగపుతోలు పట్కాధరించి
పయిన నా చర్మమే పైటగా నొప్ప 1496
నిజ్జి పిల్లల వ్యాఘ్రిమెట్లు నారీతి
మిజ్జిచూచుచు సేనమీద లంఘించి 1497
తాటిఫలములరీతి తలలెల్ల రాల్చి
మాటి మాటికి పెచ్చి మనుజాశనులను 1498
పోక బద్దలరీతి బొక్క చాపైని
వీక శతాంగముల్ వీచివైచుచును 1499
గుజ్జాలపిన్నల గూర్చి దౌడలను
బిజ్జుగా మెక్కుచు భీభత్సనర్వ 1500
చండముండులుగాంచి చాలకోపమున
చండాస్త్రముల వేయ సరగనాకాళి 1501
ఖండితంబుగ నొక్క ఖడ్గంబుచేత
చండముండుల ధరాస్థలివైచి త్రొక్కి 1502

ఖండించె శీర్షముల్ గణుతింపసురలు
చండముండులనిట్లు చావనేయంగ 1503

చాముండయై యొప్పెజగతి నాకాళి
ఆ మహావధగాంచి హతశేషులంత 1504

గుండెలు చెదరగ గుప్పలై కూలి
ఖండితంబుగ యుద్ధ కథనెఱిగించి 1505

సనమెంత వారిచే పసలేముగాన
చనెద మెచ్చటికైన చయ్యననవిన 1506

రక్తబీజాసురుని యుద్ధమున కనుపుట

ఇలగూలి ఘంఘంపు యొల్లెల్లో లేచి
తలచి చిత్రింబుగా తనగాథ లెల్ల 1507

ఇదికాలరూపమౌ నిలను సర్వంబు
అచిరకాలంబుచే నౌను క్షీణించు 1508

నని యెంచి రక్తబీజాసురు జేరి
పనిపడి యొప్పించి పంపగా ననికి 1509

ఢక్కాది వాద్య యాడంబరంబులను
దిక్కులెల్లగలంగ దివ్యులదరంగ 1510

సైన్యాళి ధూళిచే సంద్రముల్ గలగ
సన్యస్త భీతులై చని దేవిగాంచి 1511

భువిజంతు జాలముల్ జొనగగానెంచి
నవరసంబుల నెల్ల నలువసృష్టించె 1512

నందు శృంగారము యధికమౌచుండ
లందచూచెదరింక నవని నద్దాని 1513

అదియె సృష్టికి మూల మదియు రక్షణము
అదియె నాశత్వమౌ నదియె సర్వంబు 1514

గాన శృంగారమే గావలెనన్న
పూనిశుంభునిగోసు పోయవునీకేల ? 1515

అతడు దివ్యులపట్ల యంతకుండౌను
అతడునీ కౌను నీవతని కయ్యేదవు 1516

అననంబ కోపించి యనెనోరి ! దుష్ట !
మను నీవు పేర్కొన్న మూలతత్వముల 1517
కల నాశనంబునే గందురు మీరు
కలన నీకాయంబు ఖండింతునన్న 1518

అంత నారక్త బీజాసురుండదరి
చింతనిప్పులరీతి చెలగనేత్రములు 1519
విల్లు సారించి యా వినువీధికంట
పెల్లుగా బాణముల్ జేర్చితిండిరించ 1520
అంబ విల్లెక్కించి యార్పుటిల్లుచును
అంబకంబులు గుప్పి యవయవంబులను 1521

రూక్షాస్త్రములనేయ రుధిరబీజుండు
వక్షంబు బ్రద్దలై వసుధగూలంగ 1522
కాలకేయాది రాక్షసు లెల్లనసమ
కాలులోయనవచ్చి కాళిపై నదరి 1523
అట్టహాసములతో నవనికంపింప
దట్టంబుగా బాణతతిచేత గుప్ప 1524
దాసియంబయు ధనుష్టం కారమొప్ప
జేసె దిగ్గజములు జెవుడు కానంగ 1525

నంతకాళియు రేగి యార్వగా ఘూన
ఘోంతరాశములెల్ల ఘోరునమ్రోసె 1526

అంబవాహనమైన హరి గర్జనమున
కంబురాసులుగూడ గలగె నాపైని 1527

దానవుల్ క్రోధవిస్తారులై బాణ
సోనలంగురియగా చుట చుఱజూచి 1528
ఘోరాస్త్రముల నంబ కూల్చి యార్వంగ
ఘోరాకృతులవచ్చె కోట్లశక్తులిటు 1529
వరచక్రపాణియై వైష్ణవీశక్తి
కరశూలమునను శాంకరి యక్ష సూత్రి 1530
బూనను బ్రాహ్మీశక్తి మొనసి నిజశక్తి
తనర కౌమారి సుత్రామి వజ్రమున 1531
ఘోరనఖపాళిచే దారనరసింహ్వి
మెరి వారాహితా మేటి గదతోడ 1532
తగయామ్యి దండ హస్తముతోడ వింక
నగణితంబగు పాశహస్తయై వరుణి 1533
ఘన ఖడ్గపాణియై కౌబేరి మరియు
కనుపించె నైరుతి గదచేతబట్టి 1534
ఈ రీతిగానెల్ల హెచ్చి శక్తులుగ
మారణంబొనరించె మనుజాశనులను 1535
పెక్కురీతులవారు పేర్చి జన్యమున
నుక్కడించెను లోక ముబ్బూతలూగె 1536
రక్తబీజుండంత రణమున కడరి
దిక్తటంబులుగూడ దిమ్మరబోవ 1537
సమరధాత్రినిబొల్చి పరగ బాణముల
నమితంబుగానేయ నంబ దునుమాడి 1538
ఖండించగా వానికాయమునుండి
దండిగారక్తమై ధారలు వార 1539
బిందు సంఖ్యలనట్టి భీషణులౌర
మ్రిందిన రాక్షసుల్ మహికోట్లుపుట్టి 1540

ధీరత్వమున యుద్ధదేశమున కడరి
కూ౯రంబుగా ఘోర కూల్చగాదేవి 1541

ఎన్నిసారులు వారినెంతయుదునుమ
నెన్నిరక్త కణంబు నేలమిమై జాఱ 1542

అన్నిలక్షలకోట్లు లట్టి రాక్షసులు
తిన్నగాబుట్టి యాదేవిపై కడరి 1543

సురలునిశ్చేష్టులై చూడగా నంబ
కరము గోపించి దాఖండింప నెంచి 1544

చాముండి శక్తిలో సరగనిట్లని పె
నీమదాంధుని రక్త మిలజాఱకుండ 1545

ఘోరాకృతినిదాల్చి కుదర బన్వచును
చేరుగా నీనోరు దెరచి రక్తంబు 1546

పీల్చుచుండుము వీని పీచమడంతు
పొల్చనే రణధాత్రి పోటుబాణముల 1547

సనకాళి ఘోరముగ యఖిలంబునంచు
తన నాలుకనుచాచి తనరగారక్త 1548

బీజు మాయారక్తబీజులను గూడ
నోట దా దునుమాడె నొక్కబాణమున 1549

శుంభ నిశుంభులని కేతెంచుట

హతశేషులేగి యాహవవార్త దెలుప
క్షితి మూర్ఛబడిలేచి చిందుపందొచు 155

నతికోపమున శుంభు డదిసైపలేక

ఘృతయుక్త మౌవహ్నికీల తానగ 1551
తనమూలబలమెల్ల తనవెంటరాగ

అసుబుని శుంభుడా యన్నినంటంగ 1552
చటులధ్వజాగ్ర సంచలిత వాయువున

పటపటజీమూత పటలముల్ విచ్చ
కమనీయ రథనేమి ఘట్టనల ఘూర్ణి 1553
కమలాప్త బింబముఁ గప్పగారజిత
ఘంటానినాద సంఘట్టనల్ నింగి 1554
నంటి దిక్కరులనే యవియ జేయంగ 1555
వేగభారము చేత విఱిగి శేషుండు
భోగంబులను వంప భూరిముసలముల 1556
పరిఘ పట్టిస ఖడ్గ ప్రాసగద పాశ
వరభిండివాల దివ్యాస్త్ర సంతతుల 1557
తెగనొప్పి భగవతి స్రాకి తీక్ష్ణముగ
జగములూగగ నట్టహాసంబొనర్చ 1558
అంబికాశినిగాంచి యావె నిట్లు పిరి
నందకంబుల నేసి యువని పాల్ద్రెళ్ళ 1559
నిప్పుంజమని వీక నిద్దుగుల్ బొంగ
దేవి వింటని గిటి తీవ్రాస్త్రములను 1560
వారినేయగదేవి వాయువు నేయ
దారుణరణమైన ధరదద్దరిల్లె 1561
సురికి యాశుంభుండు హుమ్మని పల్లు
కొర్రికి వాహనమును గొట్టి గదతోడ 1562
నెదిరి, దేహము బెంచి ఎఱ్ఱనికనుల
గదిసి యంబయు వాని గదగూలనేయ 1563
వాడు దేవిని దాకి వరసాయకముల
నేడు తొమ్మిది వందలెన్నియో వేసి 1564
పెళ్లపెళ్లన దిట్టి పెనునిశాచరుల
నెల్ల జంపిన మిమ్ము నిలగూల్తు ననిన 1565
కల్లగాదిదినీకు గడియలో పెద్ద
పెళ్లి జేసెదనంచు పెల్లార్చె దేవి 1566

రంతు రండికమిమ్ము రణధాత్రి గూల్తు
ఖండితంబుగ నన్ను గదనేయ నతడు 1567
అంతలోన నిసుంభుడా వాహనమును
పంతంబుతోనేయ భగభగ మండి 1568
దేవి గదతోనేయ దేవాపులకును
దేవికినపుడు నుత్తేజరణమందు 1569
దనుజపీన్గులు రణస్థలి నిండియుండె
కని కోపమున నగ్నికణములరాల్చి 1570
ఆనిశుంభుడు దేవి నంటిగద నేయ
మానకాతనిబట్టి మహినంట ద్రొక్కి 1571
కటికుండు మేషముగా గరకర కోయు
వటువున నటచిత్రవధ సల్పదాని 1572
చూచి శుంభుండిట్లు చోద్యముగ నెంచి
నీచరాచర మెల్ల నెపగు కాలమున 1573
భ్రాతసచివులు సర్వబలగ మిట్లయ్యె
నేతీరుగాయింక నిలనుండ గలను 1574
దైవనిర్ణయమేరు తప్పించలేరు
దేవాదులనె నేను దివినుండి తఱిమి 1575
నెట్టినా కబలచే నాఱినేడకట
ఇట్టి పరాభవం బెసగగానింక 1576
నా విరోధులుగూడ నన్ను నవ్వంగ
నీవసుంధరయందు నెట్లు జీవింతు 1577
జాతస్య మరణమౌ జగతి నిశ్చయము
క్ష్మాతలంబున లక్ష సంవత్సరములు 1578
బ్రతికినగాని యీ పాడుజీవులకు
గతిలేదు మరణంబుగాక వేరొకటి 1579
అటవిష్ణు లెందరో హరులెందరొక్కా
నిజము సర్వము దైవ నిర్ణయంబౌను 1580

ఘనుడు కీర్తినిగోప గానవేనింక
నని యొనర్చెద జీవితాశను విడచి 1581
గెలుతునా నీ ధాత్రి కీర్తి గడింతు
కలనుగూలిన వీరగతిని గడింతు 1582
ననియద్రినిభమైన యరదంబునెక్కి
దనుజనాయకులెల్ల దనవెంటనంట 1583
దశదిశ దిక్తటంపు దనరగా వేణి
లలిత మైయొప్పుబులాకి నాసమున 1584
ఘనఘనత్కాంచనమౌ కాంచి జఘనమున
తనరు కౌశేయంబుదాల్చి గేహమున 1585
శోభితంబౌదాని జూడగా దేవి
యాభీలముగ శంఖమంత బూరించి 1586
ఆకృతి ముని మోహపు బొమ్మయనగ
కోరి జగములకాంతి గూర్చు యొప్పనగ 15 7
అలపరంజ్యోతి మోహపు లీలయనగ
నిలచిన తొలిప్రాదినీదేవి యనగ 1588
రచితసుందర మహారాసియో యనగ
రుచిరార్కకోట్ల నద్రూపమే ననగ 1589
నీటైన పరకామినీ మోదమనగ
కోటిబ్రహ్మానంద కూటమియ్యనగ 1590
పొసగెడి నపరంజి బొమ్మయే ననగ
మిసిమి గాంచిన సుధామీగడ యనగ 1591
చండ కోదండ ప్రచండత్వమొప్ప
నుండు భగవతిజూచి యుల్లమలియుంగ 1592
పంచబాణుని పుష్పబాణహతుడౌచు
నెంచి రాత్రించరుండిటు వల్కెనపుడు 1593
ఎంతటిజాణవె ఇంతిరో నీవు
దంతి గమనలకిద్ది ధర్మమే చెపుమ 1594

నీరూపమేది యానిశ్చయంబేది
సారసాక్షిరో యింక చాలుబాణములు 1595
కనుబొమల్ వింట్లసంగతిగ భావములు
ఘనమంత్రములు లక్ష్యకము పూరుషుండు 1596
తన మనోరథమె రథంబుగానొప్పు
తనయంగరాగమె కవిత సన్నాహ 1597
గరిమవాగ్రుచి మించి గ్రాలభేరులుగ
మరలక్ష్మియే దివ్యమది భూషణముగ 1598
ననదివ్యచూడ్కుల సంశయంబుగను
ఘనవిడంబన మన్యకరశస్త్రమట్లు 1599
యిమవిదపూరుషునితో యుద్ధమొనరింప
ఆవిరళానందమౌ నదియెల్లమాని 1600
గనవట్టి యారీతి గాంద్రింప నౌనె
మదమెక్కి పురుషుం మార్కొననౌనె 1601
కోపారుణం బట్లు గూర్చగానౌనె
తీక్ష్ణ శస్త్రంబు లేయగానౌనె 1602
ఘోరవాహనమందు మూర్ఛిల్లనౌనె
మరియీరీతిగా మించగా నౌనె 1603
నీకు సంగరమందు యిచ్చయేయున్న
కానిరూపముగల్గి కనుగొనువారి 1604
కేహ్యంబుగారాధి యింతినిన్నాంచి
సహ్యంబెనాకింక జన్యస్థలమున 1605
కర్కశంబౌ నంబకముల నిగ్గూల్చ
తక్క నేటికి ఘట్టిదారి విడుమన్న 1606
జగదంబనవ్వి యాపండాలయిట్లు
నాగరు పటవాద బోలునా నీకు 1607
జననే మొ నీకంత్యకాలంబు
కానున్న నీతోన కలనత్వమేల 1608

వీక నన్నెదిరించి వీలుగాకున్న
నీకాళి నెదిరించు మెంతయునీవ 1809
సంగ కాళియు ధట్టినట్టె బిగియించి
పొంగుచు గదదాల్చి బొబ్బరిల్లంగ 1610
సంచలనమాయె నీ సర్వలోకంబు
పంచభూతములును పరగె దిగ్భ్రమల 1611
నత్తరి యాకాళి యతనిరథంబు
ద్రుత్తుమురుగజేసి తురగాళిజంపి 1612
దారకునిధరగూల్చి దద్దరిల్లంగ
మీరి శుంభుడు గూడ మేటిగదబట్టి 1613
చండిదాపొక్కన శుంభు చండులుద్దండ
చండధారులనంగ దాకి పోరంగ 1614
ఘోరఘోరగ గదల్ పొడిపొడియైన
వారకచాముండి వాలునుంబలక 1615
దాల్చి ఖండించగా దక్షిణ భుజంబు
పొల్చి శుంభుండొంటిభుజమునదండ 1616
మేగురు దానింద్రొక్కి హెచ్చియాశుంభు
గాయంబుదుత్తుమురు గావించెనంత 1617
ఆవేళలోకంబు లావంద మొందె
దేవీత్రయముపైని దేవతల్ పుష్ప 1618
వర్షముల్ గురియించ పరసిద్ధ సాధ్య
హర్షనాదములొప్పె నద్భుతంబుగను 1619
పాచగంధర్వులప్సరస లాడంగ
వేడి రద్దేవిని వేదయున్ మునులు 1620
ఇలను దీనివి వ్రాయ నెంతయు జదువ
కలుగు శత్రుజయంబు ఘనతరైశ్వర్య 1621
సమితి గల్గును వొప్పు జగతిలోనింక
సమరుదేవీలోకయావాస శుభము 1622

శివుడు తపం బొనర్చుట

అనగసూతునిజూచి యనిరిట్లు మునులు
అనఘ నీవాక్యంబు లమృతంబు మాకు 1623
అత్యుగ్రతపమట్లు హరునెంచి సేయు
కాత్యాయనినిగూర్చి కరుణతోమాకు 1624
తెలుపఁగోరెదమన్న దేవిని దలచి
పలికెనిట్లని సూతపౌరాణికుండు 1625
మునులార వినుడింక మొదలనుండియును
వినె నింతవనుక నాశక్తి రూపంబు 1626
మహితగా నికనా యుమా శంకరులకు
గుహుఁడౌచు పుత్రుఁడై కోర్కెఁజన్మించు 1627
కడువిచిత్రమైన యాగాథ తెల్పెదను
మఱియు నాపమువెల్ల-మంత్రించినట్లు 1628
ఆకీర్తి గౌరీమహాఖ్య గిరియందు
కోరి తపమొనర్చి పూర్చి ఘోరముగ 1629
నిశ్చలచిత్తమై నిలచి లోకములు
ఆశ్చర్యమందగా నంబ దపియించు 1630
అంత నా సనకాదులైన సంయములు
ఎంతయు ధాత్రాజ్ఞ నీసరబుచ్చి 1631
జగముకార్యముమాని చాలవైరాగు
లగుచు నిత్యానంద లభవు రీవు 1632
కైలాసమందు భోగప్రదేశమున
జాలన్యగ్రోధ వృక్షచ్ఛాయయందు 1633
నమరించి దివ్యపద్మాసన స్థితిని
కమనీయమగు మాల కరమునవాల్చి 1634
వాని మలపెకిరీతి త్రాచు గోముఖము
పూని సర్వవిలాస భూషలొప్పార 1635

దక్షిణాస్యుండౌచు దనరి చిన్ముద్ర
దక్షిణామూర్తియౌ ధన్యునిజేరి 1636
నతిజేసి నుతిసల్పి నాగభూషణుని
శ్రుతిరహస్యము మాకు చెప్పవేయనగ 1637
కరుణించి సర్వసుజ్ఞానం బొసంగి
వివరియౌ నిగమార్థ వివిధ గోప్యముల 1638
ప్రణవవాచ్యార్థ సత్ఫలలక్ష్యములను
అనువైన నాయారహస్యముల్ దెలిపి 1639
బ్రహ్మపుత్రులతోడ పరమ శివుండు
బ్రహ్మచర్య పరీక్షపద్ధతిం గాంచి 1640
ధ్యానయోగ సమాధి తత్పరుం డౌచు
సానకలోకమున్ మరచియుండంగ 1641
శివదర్శనాయత్త చిత్త దానౌచు
శివ ఘోరతపమందు జేరి యుండంగ 1642
శివశక్తికూటమీక్షితిని లేకునికి
అవతరిల్లెను పాపమనెడి భూతంబు 1643
యజ్ఞయాగాదు లేయవని లేకునికి
అజ్ఞానమెల్ల యందావరించంగ 1644
ఈ రీతిపాపంబు హెచ్చగానపుడు
సారమెల్ల నశించె జగముపై నట్టి 1645
పీడాపహారణకై భీముండునక్క
లేడన్యశరణుండు లెన్నపరికించ 1646
ననియెంచి దివ్యులాయభవుని కొఱకు
ఘనమైనమూకలై కైలాసమరుగ 1647
అనువుగాశైలాదియట వారినాచి
అనువుగాదని వారి నవలకు పనుప 1648
సేయజాలకనోడి శీఘ్రందెవారు
గాయత్రి నగరిలో గల పీఠమందు 1649

దేవతలు బ్రహ్మలోకమున కరుగుట

మునిజనావృతుఁడౌచు ముదముతో నున్న
వనజాసనుని జేరి వారెల్ల మ్రొక్కి 1650
స్తోత్రలంబెల్ల నీకారణంబౌట
మాతవయ్యెదవట్లె మహాతవయ్యెదవు 1651
ధాత్రివయ్యెద వట్లె వర్ధకవయ్యెదవు
ఘాతవయ్యెద వట్లె పాత్రవయ్యెదవు 1652
నతులొనర్చెదమన్న నజుఁడంతనవ్వి
నుతుల నీక్షించియా చొప్పెల్లనడుగ 1653
అదితి సంతతులెల్ల రాపురు మనఁగ
గుసగుస లాడుచా గురుశిష్టులనిమె 1654
శతధృతి వినుము నిర్జరుల దౌస్థిత్రి
మతిమిఃఖ దరము మహాహీనమయ్యె 1655
అప్సర : కశ్యపుని గర్భాన జన్మించి
పుత్రుని మాగ మొనర్చి బహుతేజమంది 1656
హరపద్మం బనే ఘంటదైత్యుండు
తారకాసుర మృగేంద్రముఖుడైనట్టి 1657
యనుజాలంగూడి యాహవ మందౌచు
ఘనదైత్యరాజువలె గదియగా హెచ్చి 1658
ధూమకేతుపురీతి దోచి లోకముల
తామయంబై బాధలంద జేసెడిని 1659
తండ్రి : యికేమందు ధరనెల్ల వారు
గాండ్రించి తిలకించ గడగడలాడు 1660
ఆది తేయులు వారి యాజ్ఞలమోశి
నాది జీవములతో నొప్పుచున్నారు 1661
బలిసివుండే వారి పాపాంగణంబింక
కలయంపి జల్లగా కలిగె నష్టాప్పి 1662

పాకకార్య మొనర్చి వానిదర్పాఱు
లోకదివ్వె వహించి లోఁబడెయముఁడు 1663
వైద్యుఁడై యాద్రోహివాసంబునందు
వైద్యంబొనర్పఁగా వలసె నేఁడకట 1664
రాత్రిం చరుండింక రాత్రిం బవళ్ళు
వేత్రహస్తుండౌచు విలసిల్లవలసె 1665
యాదసాంపతి వాని యాజ్ఞలకొదిఁగి
ఆదట కష్టంబు లందుచున్నాఁడు 1666
మాతరిశ్వుండు సమ్మార్జనంబట్టి
ఆతతాయి గృహంబునందు సల్పెడిని 1667
యక్షేశ్వరుఁడు వాని యంతఃపురాన
రక్షక భటుఁడౌచు రణబాధనుండె 1668
మఱియు నీశాను డామనుజాశి కొల్వ
పరికరంబులమర్చి బ్రదుకఁగావలసె 1669
సప్తాశ్వదనిశంబు సంకుచితమైన
దీప్తుడై యుండు నా దేవారి వీట 1670
జలజారి రెండు పక్షంబుల నచట
నిలచి వెన్నెలగాయు నిశ్చయంబుగను 1671
వసురుద్ర గంధర్వ వరసిద్ధ సాధ్య
విసరముల్ సేవగావింతు రాతనికి 1672
సురజాతు లెల్లరా సురవైరి కొదిఁగి
అరచేతులందుంతు రసువుల నెపుడు 1673
వేయేలనీరీతి విచ్చల విడిగ
వేయుపై నెన్మిదై వెలయు బ్రహ్మాండ 1674
ముల కధినాథుఁడై మోదమందుచును
పలు విధంముల బాధ బఱపుచున్నాఁడ 1675
గాన నాదుష్టులం గడ తేర్పఁగల్గు
వాని నొక్కనిఁజూపు వాణీశయనిన 1676

పాకశాసనుఁడిట్లు పల్కె దీనుఁడగుచు
ఓకమలజా ! యేను నొక్కింత వినుతు 1677

తారకుం డను శస్త్రధారియై యెపుడు
మారణం బొనరించు మాయలమారి 1678

వానియనుజుడు సింహ వక్త్రుండు గూడ
వానికి తుల్యుడౌ పాపకార్యముల 1679

మా యాయుధములను మాదుశక్తులను
ఆ యయ్యలను జేరనైనను లేక 1680

వ్యర్థమైపోవ, మాయందింక, వారి
స్పర్థ మిక్కుటమయ్యె సంతాపమొదవె 1681

ఆబిడ్డలతోడ నసురుల గొల్వ
జాలమీ విధికన్న జావు మేలనిన 1682

ఒక్కింతనిల్చి నిట్టూర్పు నిగిడించి
యక్కమలాసనుం డమరులతోడ 1683

ఒకబడ పాదముల్ దైత్యారిగూర్చి
వడి వడిగా నేగె వైకుంఠమునకు 1684

నారాయణమూర్తి సహితులై దేవతలు శక్తిని ప్రార్థించుట

నారాయణునిజేరి నలువాదు లెల్ల
ఘోరున దుఃఖించి పుండరీకాక్ష 1685

లోకంబు దుష్టకల్లోలమైయుండ
నీకరణి నిట్లుండ నెట్లు మనసాయె 1686

బ్రతుకు వారమె శూరపద్మాసనాది
తతి దౌష్ట్యమున వారి ధాత్రిపై గూల్చు 1687

గతిజూడవే యన్న కంజాక్షుడపుడు
మతులువోయెను మీకు మఘవాదు లార 1688

ఆహాకభీకుండ నౌచున్న నేను
ఆశలన్నియుబాపి యతిపహాస్యముగ 1689

వినుచుంటి వాని నామమునైన వినక
అనుమానమేల నయ్యెది నాకుగాను 1690
మనల నాచిచ్ఛక్తి మనుచునేగాని
దనుజుల ధరిగూల్చు దారియికలేదు 1691
అని మాధవునిగూర్చి యమరులు మునులు
వినయంబుగా శక్తి వేడిరిరీతి 1692
నీవు తల్లివి నీవె నిఖిలసాక్షివిను
నీవె నాదబ్రహ్మ నీవె కాలంబు 1693
నీవె స్వరూపంబు నీవె సర్వాత్మ
నీవె వేదార్థంబు నీవె మోక్షంబు 1694
నిన్ను గానిది లేదు నిఖిలలోకముల
వన్నెకావింపనే ఇంద్రాది యొకరు 1695
విశ్వపు బ్రహ్మకు ఘనమాయ యందు
ఐశ్వర్యమై భవవరా దృష్టంబు నంది 1696
గర్వించిమమ్మెచ గడగుటేగాక
సర్వ సత్పురుషులనొంచి వేదార్థ 1697
కార్యముల్ మాపె నాకతినాత్మనింక
నిర్వాణ మందింప నీవింకబూన 1698
కున్నమాకికదిక్కు యొండులేదన్న
విన్నపం బాలించి వినువీధినుండి 1699
ఘోరుడై లోకముల గుందగాజేయు
వారు బంధులతోడ శోధించి చంపు 1700
పనికి బూనెదనేను వసుధపై నాదు
ఘనమైన తేజమా గౌరి ఘోరముగ 1701
హరునిగూర్చి తపించనతడు నిర్మోహ
పరతనున్నాడంత పర్యంత మెల్ల 1702
నీచరాచరమింక హీనించు గాన
యోచించి మీరెట్టి యుక్తిచేనైన 1703

శివశక్తి చాటమున్ జెందగా జేయ
నవతరింతునుగాక యంత వారలకు 1704
అనగాంచి దేవితో నడుగ వారెల్ల
వినిదేవి వారికా విధమిట్లు దెలిపె 1705
నేరికై నను నెప్పడే ఫలంబైన
కారణంబే లేక కలుగదు ధాత్రి 1706
వినుడు మాకిట్లైన విధము తెల్లముగ
ఘనుడు శంభునివీడి గర్వించి మున్న 1707
కక్షచే దక్షుండు గర్వించియజ్ఞ
దీక్షలో మీరెల్ల తెరిచి హీనముగ 1708
పాలుగొన్నారట్టి పాటు మీకౌనె
ఆలీల సతి దగ్ధమాయె నావేళ 1709
తనము భర్తను వీడి తపియించుచుండె
వనిత యిప్పటికిని వనములయందు 1710
ఆపాప ఫలమెల్ల నవనిలో నిపుడు
ఈ పాపులైపుట్టి హెచ్చిరీరీతి 1711
గానయిట్లుండ మీకష్టముల్ పోవు
పూని మీరొక యుక్తి బొందుడిక పైని 1712
ఏతీరుగానైన నీరు యత్నించి
ఘాతేరు పార్వతుల బొందగాజేయ 1713
గుహుడనై జన్మించి కోరి వారలకు
అహిత రాక్షసకోటి నంత మొందింతు 1714
గాన మీరెల్లరా కార్యంబు కొరకు
పూనుడీయికనంచు బోయెచిచ్ఛక్తి 1715

దేవతులు మన్మథుని శివుని వద్దకు అనుపుట

దేవతల్ సభ గూడ దిలకించి వారి
కీ విధంబున పల్కె నిందిరావరుడు 1716

వింటిరేకద దేవి విమల వాక్యములు
తంటలేదిక పైని దనుజుల వలన 1717
ఆపె బల్కినరీతి యభవు పార్వతుల
కొప్పరస్తులజేయ గల్గు మంగళము 1718
దాని నొనర్ప గందర్పుంబుపేద్క
వూనజుల్కిన గానె పొసగు కార్యంబు 1719
అన నంగజుని వారలందరు దలచ
ఘన మార్గమునవచ్చె కార్ముకుండగుచు 1720
ఆ రతియును వసంతాదులగూడి
వారికెల్లను మ్రొక్కి వైకుంఠుగాంచి 1721
పీతాంబరా నన్ను బిలువగా నేమి
హేతువెయ్యేది తెల్పుమిది యెట్టిదైన 1722
నిర్వహించెద నొక్కనిముసాన ననగ
గీర్వాణ సభయందు కేశవుండనియె 1723
మదనా పరీక్షించ మహి నీకు సములు
సదయులు లేరింక జగముపైనెట్టి 1724
పనులైననగు నీకు పరికించ నితర
ఘనులెల్లరి సృష్టి కార్యంబునందు 1725
నిజముగా స్త్రీపురుష నిర్మలప్రేమ
సృజియించు ధాతవై చెలగు నీసములె 1726
నీవు జీవులమీద నిర్మాతవౌట
భావభవుడనంగ బరగియున్నావు 1727
నేడీ చరాచర నిఖిలావనికిని
చూడ తలిదండ్రులై శోభిల్లునట్టి 1728
తేజశ్శివశివులట్లు తికమకలైన
నీజగంబులబాధ హెచ్చెనికనీవు 1729
వేగవారిని గూర్చ విరివిగా శుభము
సాగునింక సుమాళి శరవృష్టిచేత 1730

నాపటుస్థితినున్న యభవుని మార్చి 1731
ఆపత్కాలంబుగా నందితో జెప్పు

మన భావజుండనిమె నబ్బోయిదేటి 1732
కని శంకనేయగాబడునె మాడునవు

జనకా యివేటికో జనియించె నీకు 1733
మనలేను నేనట్టి మహాని కోపాగ్ని

గాన నప్పిమప్పు తక్కటికమేపార 1734
హానిలేనిక నిట్టి ఘూరి కార్యంబు

అనగ పితామహుం డంగజుచూచి 1735
ఎనుమానమేల వయ్యాది లోకరక్ష

కార్యంబుగాను నిక్కటికంబుదోత 1736
నాకష్టపెట్టుంటి నిన్నరయదేయనగ

అందరాక పిత్తు ఆయభవుడొకయెత్తు 1737
క్షమించింపగలకంఠిమంట యాతనికి

ప్రమంప నాకపినాడు యుర్వినాప్రాణ 1738
కంటకంబని యౌను గాన నేనోప

నని యూరకున్న నాయంగజు జూచి 1739
ఘన కోపమున పల్కె కమల గర్భుండు

కఠినాత్మ దేవతా కార్యంబు కొఱకు 1740
శివు బున్ననేమగు పావనేమౌను

మున్నాదక్షేచి సన్మని నింద్రుడడుగ 1741
వెన్నెముకనీయడో వెడమాటలేల

నన కేశవుండప్పు డనియె నోమదనః 1742
మనబోటివారికి మాటతగునటర

తగమిరా తిగదింక ధాత్రి శివశక్తు 1743
లగణితంబుగ గూడనౌను మంగళము

లన పరమేష్ఠి యూ యంగజునిగాంచి 1744
కనలి శాపంబిచ్చు కందర్పయనిన

విని రతిదేవి తన విభునకిట్లనియె
మనలేము మనమింతమంది బాధించ 1745
బ్రతికి శాపములచే బాధపడుకన్న
నతినిచేతనె గూలి హాయిగా కీర్తి 1746
బరసెదమని పల్క నా రతింగాంచి
కరము వేసట నంది కందర్పుడనియె 1747
కాగలకార్యముల్ గాకపోవెప్పుడు
ఏగతి కల్గునో యెవరెఱుంగుదురు 1748
తల్లి గర్భంబునం దగిలిననాడె
ఎల్లభవిష్యంబు నింపులలాట 1749
ఫలకమందున మూడు పంక్తులపెట్టి
అల పరమాత్మయే యఖిలజీవులకు 1750
ఓతలు బండ్లపై నొకవేళ రాగ
రూఢివచ్చును బండ్లుగూడ యోడలను 1751
గాన సందియమేల కానున్నదెట్లొ
మానదంచని యెంచి మన్మధుండొప్ప 1752
పరమేష్ఠి మఘవుండు పద్మనాభుండు
వరుణాగ్ని సమవర్తి వాయ్వాదులైన 1753
దేవతాదులు మెచ్చి దివ్య మణిహార
భావజేయగ మునుల్ బందురాశీస్సు 1754
లియ్య నానభవార లెల్లరును మెచ్చ
నయ్యారే యమరాంగనాదులాపంచ 1755
శయనకారతురెత్త జలజనాభుండు
పరమేష్ఠిలోనైన బ్రహ్మలందరును 1756
పచ్చపిల్లున కంత పట్టమును గట్టి
మెచ్చ నాకసమందు మేళముల్ హెచ్చ 1757
నాలదా సభవారి కంజలి యొనర్చి
మాలవణమున కోటీర పటీర 1758

పంక శోభిత గాత్రి భానురుండై కె
లంకుల బుధసుతుల్ లాజలం జల్ల 1759
కీరరవమున నొప్పి కికపిక బర్హి
శారికాస్వన భేరి శంఖకాహళుల 1760
చెలకునింట వనాటు చిత్రితరకసం
వర మధూక గుణము పంకేజబాణ 1761
ముటుదౌచు శుభరూప మొప్పగా మసుసు
రతితోడ నేగె నా రజితాద్రి కపుడు 1762

మన్మథుని కైలాసయాత్ర

గమిత యక్షాదిత్య గంధర్వ రుద్ర
మరి సిద్ధసాధ్య సమ్మాన దీపితము 1763
మందార మల్లికా మాధవీ జాజి
చందనాంచిత సింధు సాల పున్నాగ 1764
వర వృక్షతతులలోపలినికుంజముల
మెరయ మదాంగనల్ మిరుమిట్లు గొలుప 1765
నదయలో శ్రీరుద్ర సతుల సంగీత
పదవిచే జాలగా బరగి పీయూష 1766
సారప్రవాహ సంసక్తమై వటులు
భూరి యుపలస్థితుల బొం ఎ సానువులు 1767
చరిత సింహకిశోర శార్దూల ఋక్ష
హరిణకీశలులాయ హస్తి గున్నలును 1768
కమలకల్హార సౌగంధ విభ్రాజ
విమల పీయూష వాపీమనోహరము 1769
నైన కైలాసంబు నాతడు గాంచి
తా దరపైపోగి తద్దయు మొక్కి 1770
వినయంబుగా బట్టి విరికరం బొకటి
గుణమున గూర్చి యా గుడికట్టు దివ్య 1771

రసపసం గూర్పగా రతినాధుడేయ
నసము ఋ[illegible]డసంగ నందుశైలాది 1772
వసియుంచగా వాని వరయాజ్ఞ నేమొ
పసచెడి ధాత్రిపై పడునంత మరుడు 1773
చలనరాహిత్యమై శైలభాగమున
గల చరాచరముల న్గాంచి యాశ్చర్య 1774
తరుడౌచు ఋషిమ నొప్పి కారణం బేమి
అరిరట్టబడె శరం బద్భుతరీతి 1775
సనియెంచి యొకట శైలాదినిగాంచి
లిసుపు ఘర్మంబున తడబడకాళ్ల 1776
పనిమాని శైలాది పర్వక్కకు బోయి
గుణము సెంతటడించి కోర్కెనతియించి 1777
మరియు కేల్మోగిచె యామహనీయుగాంచి
సురల బుత్తెంచ వచ్చుట విన్నవించి 1778
ఈశ్వరాపరనందికేశ్వరా నేడు
విశ్వమెల్లను ఘోర విధ పీడనమున 1779
నష్టమయ్యె నతండు నాకులం దరిమి
అష్టోత్తర సహస్రమైన లోకముల 1780
కధినాధుడై యొప్పె నదిగాక వేద
విధులను బోకార్చె వీకతో వాని 1781
బాధలం గుంది యా పద్మనాభాది
సాధువుల్ చిచ్ఛక్తి జాల ప్రార్థించ 1782
నాపె యా తుహినాద్రి యందౌప్పుగౌరి
నా పగిది రజితాద్రి యందున్న భవుని 1783
కలుపగా నవ్వారి ఘన తేజమందు
నిలచి జన్మింతునే నిల వారికొరకు 1784
అని తెల్పె గాన నే నందుకేతెంచి
పనినెల్ల నింక విస్పష్ట పరచితిని 1785

ననగ నాశైలాది యాతని గరుణ
కనుగొని యోచించి కానిమ్మటంచు 1786
పలికె మదనా ! నీవు పశ్చిమద్వార
కలన నెల్లగబోయి కలవరపడక 1787
సురహిత కార్యంబు జూడు సేయంగ
మరి శంకరుని భక్తి మార్గమున్ వినకు 1788
మని పల్కి విడువగా నపర మార్గమున
చని కీరరథముపై చదలున నిలచి 1789

కామదహనము

సనకాది సేవ్యుడును స్ఫటిక సంకాశ
డును నాగభూషణుండును నారసింహ్వా 1790
చర్మోత్తరీయుడును జగతి విశ్వహాణ
నిర్మలాంచితుడును నిశ్చలుడు యోగ 1791
వాసితుండును కోటి వారి జాప్తాది
వాసితుండును జగత్స్రష్ట భద్రుండు 1792
నియతుడై యొప్పారు నిటలాక్షుగాంచి
భయముచే నాశ్చర్య పస తోడ మనము 179
సంచలించ శరాలి జగతిపై జార
పంచ విల్తుతు వెట్టి వాడనం తేజ 1794
హీనుడై యుండ నాయింతి దనుగాంచి
మానకీతవికబ్బె మరి భయంబనుచు 179
ననుకొనుచుండగా నదిరె వామాక్షి
ఘనకార్ముకమునెత్తి కరముచే మరల 1796
మండలీ కృతచాప మండితుండౌచు
నుండ దేవతలెల్ల పప్పరము నందు 1797
దీపించగా నస్త్ర తేజంబు వలన
దేవదేవుని మన స్థిమితం బొకింత 1798

చెడిన, క్రీగంటనా చిత్తజు గాంచి
వెడలి సూక్ష్మాగ్నియా వెడవింటివాని 1799
భస్మంబొనర్చగా పత్నియటగాంచి
విస్మయ చిత్తయై పృథ్విపై గూలె 1800
నాయగ్నిరథ రథ్యమైన గుసుమేషు
ఆయువు౽ దొలగించ హడలి దేవతలు 1801

దేవతలు శివుని ప్రార్థించుట

పెక్కురీతులనిట్లు విను వీధినుండి
ముక్కంటి కటనుండి మ్రొక్కియిట్లనిరి 1802
ఈ చరాచరమెల్ల నెపనియం దెనగు
నా చిన్మయుండు మా కగునింక దిక్కు 1803
అట్టి యేకాకి నిత్యానందుడైన
గట్టువిల్లున కిదే ఘననమస్కృతులు 1804
దుష్టరాక్షస భయాతురులమౌ మాకు
కష్టముల్ దీర్చవే కామారి యన్న 1805
నాలించి శైలాది నప్పుడే పిలిచి
శూలి వారెవ్వరో చూడు మంచనిన 1806
అనిమెషబ్రహ్మేంద్రులైన దేవతలు
దనుజపీడితులౌచు తమరక్షగోరి 1807
వచుదెంచి నారన్న శంభుండు వారి
గొని తెమ్మనగ నంత గొనితెచ్చి శంభు 1808
సన్నిధిని నిలువగా శంభుడా సురల
సన్నుతుల్గొని వారి సరగ బీఠముల 1809
నిలిపి మీ కోర్కెలన్నియు దెల్పుడనగ
నల నిర్జరులు పల్కి రభవునిగాంచి 1810
కలసి పార్వతి తోడ ఘనుని సుపుత్రి
కలిగించి మమ్ము రక్షణ సల్పుమనిరి 1811

ఇక్కరణి నీగాథ ఇట్లొప్పుచుండ
నక్కాంతు నర్ధాంగి యట మూర్ఛదేరి 1812
హా కాంతుడా చెల్లె ననుకొని నంత
నేకరణి జీవింతు నికనేమి దిక్కు 1813
కల్పాంతమై తోచె గాదె యీవేళ
నిల్పుదెట్టుల ప్రాణ సిచయ మీధాత్రి 1814
హా ! నిన్ను బాయగా నవనిలో నాకు
ప్రాణనాయక వేరు బంధువుల్గలరె 1815
యొక్కతెం దిగనాడి యుర్వి కఠినముగ
నెక్కడకు బోతివో యే యింతి గూడ 1816
వలచినావో యిద్ది ధర్మమా చెప్పుము
నలిపినానేమొ యిచ్చకు కేళియందు 1817
కోపి మొదవగ నీకు కుధర నేనెంత
పాపం బొనర్చితినో పతిని గాన 1818
క్షమియింపకయెయిట్లు శంభుని వలన
విమతుండవైతివె విధియెంత వ్రాసె 1819
నీరీతి నీప్రాణ మెంతయు దీయ
దారుణ సురలెట్లు దాపురంబైరి 1820
పరమేష్ఠి మనకొంపపై చిచ్చునెట్లు
బరపె శ్రీహరి యెంత పాపాత్ముడయ్యె 1821
ననుచు శిరోజంబు లవనిపై జార
తనువు ధూళిని దోగ తనర ఘర్మంబు 1822
రొమ్ముబ్రిద్దలు గాగ రోదనధ్వనుల
నమ్మహా కైలాస మార్భటిల్లంగ 1823
ఎలుగెత్తి శంకరా ! ఈశా ! యటంచు
కలతప్పులను సైచి కావవా తండ్రి 1824
కక్ష యేటికి నీకు కాశ్యపి నొంటి
పక్షి సైతిని ప్రాణ భర్త నెడవాసి 1825

అనుదుఃఖ మాలించి హరుడు నందీశు
గనిపల్కె వినవచ్చె కల్కి ఏడ్చెచట 1826
అతడిట్లు పల్కె దేవాదు లెల్లరును
గతిలేక మీ కొరకు కందర్పు ననుప 1827
కేరపించెనటంచు కిర్రిగంటి మంట
మీరు వానినిగాల్చ మితిలేని దుఃఖ 1828
పరిభవంబున వానిపడతి యేడ్చెడిని
పరియూపె గావరే మహదేవయనుచు 1829
అచ్చాస నగపడునట్లుగా జేయ
హెచ్చిన దుఃఖయై యిలగూలబడిన 1830
మదను కాంతనుజూచి మదనసంహరుడు
సదయుడై యోరతీ సాధుపీవిలను 1831
ఘన పతివ్రిత వౌట కంతుండు నీకు
కనుపించు లీలగా కంతునితోడ 1832
మను మోదమున నంచు మదకాంత ననిపి
సనకాదులనుగాంచి శంకరుండనియె 1833
ఘనులార దేవతా కార్యార్థి నౌదు
చనుడు మీరికనన్ను సర్వజ్ఞు కెఱిగి 1834
సనకాదులేగగా శంకరుండంత
తనమది పార్వతిందలచి యొంటరిగ 1835
మరచి సర్వస్వమును మందార వనిని
ధరణిపై మరివ్రాలి తపియించి తుదకు 1836

శివుని వృద్ధవేషము

మేనుచాపునచాయ మించగా గుల్ప
జానూరుపృల హస్త సమితిపై ద్రాళ్ళ 1837
వలె బలుచిక్కులంబడిన రాలు
చలన కాష్ఠము భాతి శాంబరీదేహ 1838

కంకాళమున ముళ్లు గలియగా వంగి
ఇంక సింఘాణంబు హెచ్చగా నాస 1839

వెలి బొమల్ మరి బోసి వెడద మోమొప్ప
కల శిరః కంపంబు కఠినమౌ మూర్తి 1840

యవరి యుయ్యెలలూగునట్టి వస్త్రియును
కవల చన్గవ మీది కట్లతో ముఖము 1841

చెవులు జారగ పెద్ద చీగిరలందు
తిరు కుండలములు తిపిరి దౌతలను 1842

గలుగ చేతిని పెద్ద కఱ్ఱను బట్టి
యలచు దాతపు నొవ్వులముం గుంటుచును 1843

గూని మెతనుము పెద్దగుబ్రిల్లను కదిగి
జైన తనసిగ ప్రేలు జడల పదాప్రిక 1844

నముల జిక్కులు పట్ట జన్నిదంబులను
వముస జేయుచు మోముపై జేతినిడుచు 1845

వదులైన నంగోచి పావనాండముల
గుదియించి వేదముల్ గొణుగుచు వెడలి 1846

ముసిముసి నవ్వుల ముఖమెత్తి కనుచు
వెనగౌరి తపియించు విడిపట్టుజేర 1847

గాంచి చెలులనుగూడి గౌరి తోడ్తెచ్చి
యంచిత భక్తితో నర్ఘ్యపాద్యములు 1848

చెలగ దివ్యాసనా సీనుగా జేసి
చెలులతో వృంతాళి చేత విసరుచును 1849

మృదుల వాక్యములాడు మేన కాత్మజను
ముదుసలి విప్రుండు మోమెత్తిచూచి 1850

పడతిరో నీకిచట భద్రిమా యెట్టి
తడవాటులేక నీ తపమొప్పుచున్నె 1851

దివ్యోదకంబులును దివురునే యిచట
అవ్యయానందంబు నందుచున్నావె 1852
సుకుమారి నాకునీ జూడ నీతపము
నకు గారణంబౌను నాథుని కోర్కె 1853
నా దోచెనన సిగ్గు గావించ గౌరి
పాదముల్ వెనకాడ పశుపతిం దలచి 1854
చకితు లౌచును నా జయవసంతాది
నికటంపు చెలులతో నింకు మోదమున 1855
కనుసంజ్ఞ దెల్పనా కాంతలా వృద్ధు
గని పల్కిరిట్లు మా కథలెల్ల వినుము 1856
తాతో యనుచు వృద్ధ తాపసిం బిలిచి
మాతన్వి మా చెలియ హిమవంతు తనయ 1857
శైశవంబున తండ్రి సదనంబు నంపి
ఈశు పురాణంబు లెంతయో వినుచు 1858
శివుడె లోకాధారి చిన్మయమూర్తి
భవుడు పూజ్యుడు కాలుపాలి కాలుడును 1859
అనుచు నాతనిదక్క యన్యుని గోర
నని దీక్షబట్టి యాయమ్మ శివమంత్ర 1860
ముల జపించుచు గేలు మోడ్చుచు శివుని
దలచుచు నతనిపై దగిలిన మదిని 1861
నిదురబోవ దొకప్డు నిద్రబోయినను
అదరి లేచును శంభు నాత్మలో దలచి 1862
చలిత గుల్మ లతాది సంఘముల గాంచి
తలచి శంకరుడంచు దా పర్వులెత్తు 1863
కని శూలి గాడంచు కలవర మందు
వినుము తాతా యింక వేయునేమిటికి 1864

గాన నీవె ముఖంబు గని దెల్పుమాకు
పూని యాహరుడీపె బొందునో లేవొ 1865

అన నవ్వి వృద్ధుఁడా యద్రిజనుగాంచి
విను నిశ్చయములౌనె వీరి వాక్యములు 1866

అనిన నాపెయు నిశ్చయంబులె ననుచు
ఘన నన్ను శివుడింక గై కొనగజేయు 1867

మనగాంచి తలయూచి యౌరా యిదేమి
కనవిన కష్టమౌ ఖండ పరశుండు 1868

లోకనిందితుడును లోభి భూతముల
మూకలె తొత్తుగా ముష్టెత్తు కొనును 1869

కనటు చర్మము గట్టు కకపాల బట్టు
భసితంబు బూయు సర్పములను దాచు 1870

ప్రత్తె బట్టును పూను పునుక పూసలును
మిట్టుప్తె వసియుంచు మింగుపో విసము 1871

హరి చర్మమున నొప్పు నాటోతు నెక్కు
మరి శ్మశానంబందు మసలు నిత్యంబు 1872

అట్టి వాని వరించి యవల నీవింక
నెట్టి సౌఖ్యములంచ నెంచి యున్నావు 1873

ఉరు గజాశ్వమునెక్కి యూరేగు నీవు
మరియు దెట్టుల వాని ముసలెద్దునెక్కి 1874

స్వస్తి వాక్యములచే చకితనౌ నీవు
నిస్తులంబుగ భూత నినదముల్ గొనెదె 1875

మంగళ ధ్వనులను మదిమెచ్చునీవు
పొంగుదెట్టుల వాని ప్రత్తె వాద్యముల 1876

విరివియౌ సౌధముల విలసిల్లు నీవు
చరియించ గలవె శ్మశాన భూములను 1877

సరళ ప్రసూనాపచయ మోర్వలేని
కరముల హరునెట్లు కౌగిలించెదవు 1878

తాకగా కందునీ తనువట్టి కఠిను
దాకగా చెడిపోదె తరుణిరో యింక 1879
నీముద్దు మురిపెముల్ నీ మనోహరము
లా మొద్దు ముందౌనె నతినీచ మిద్ది 1880
అదిగాక వంశమెయ్యేది గోత్ర మేది
నదుప లక్షణ మేది సౌభాగ్యమేది 1881
బంధువ్గులలరె దత్ప్రియంబదెంత
బాంధవంబగు విద్య బరగిన వాడె 1882
నీకు పొసగనివాడు నీకేమొ చెప్ప
నోకమలేక్షణా యుగ్రిగోరుదువె 1883
అతనినేనెరుగనే యక్షేశు డియ్యె
బ్రతుకు చుండెను వాని పంచనే జేరి 1884
నీవింక హరునిపై నేస్తముగాక
నావంక జూడుమో నళినాక్షి నేను 1885
ఆచారవంతుండ నౌదు శీలమున
నాచార్యుడను ధాత్రి యజ్ఞాది విధుల 1886
సల్పినాడను శుద్ధ జాతుండ నాకు
అల్పుడా భవుడెన్న నన్నిమార్గముల 1887
ఐశ్వర్యవంతుడ నగు నాకుసముడా
విశ్వమందున లేడు వేయేల దివ్య 1888
భూములున్నవి కల్ప భూజముల్ గలవు
గోమహిషాదులు స్గాద నాకమరు 1889
భవుని మాటలు మాని పడతిరో నన్ను
ధవునిగా గైకొమ్ము ధన్యవయ్యెదవు 1890
అన్నమాటలకుల్కి హాశహారాయనుచు
గ్రన్నన దనసెవుల్ కరముల మూసి 1891
ఓచెలులార మీరౌయ్యన నిట్టి
సీ చాత్మ్ము నెట్టదే నికటమందుండి 1892

అనిన వారలు గోపమంది యోవృద్ధ
ఘనుడు నిత్యానంద కరుడైన హాయని 1893
వృద్ధుడా నీవిట్లు పేర్లిలట కన్న
బుద్ధి తక్కువలేదు పోపొమ్ము నంగ 1894
చివ్వన నిలుచుండి చిఱునవ్వునవ్వి
యవ్వరారోహ కిట్లగుపించె నపుడు 1895

శివుడు నిజరూప మగ బఱచుట

ఘన జటా మకుట సంఘటితేందు శోభ
గన వియన్నది దివ్యకాంతులుప్పొంగ 1896
దర్పించి యద్దాని దాకగా గలిత
సర్ప భూషద్యుతుల్ సమకట్ట వాని 1897
ఛాక దేహచ్ఛటల్ దర్లుచుండంగ
వీక దానిని గూడు వేడ్కతో భూరి 1898
నంది వాహనుని యానంద మేపార
సుందరాస్యుండౌచు శుభకరుండౌచు 1899
గీర్వాణ పూజ్యుడౌ కృత్తి వాసుండు
శర్వాణి పెండ్లివేసముతోడ నిల్చి 1900
చిఱునవ్వునవ్వ యోశివ నీదు భక్తి
గరిమకై మోదించి కన నీకునిట్టు 1901
లైతిగావున సంశయము లెల్లవీడి
నీతలంపును దెల్పు నీరేజ గంధి 1902
అను మహేశ్వరుగాంచి యాశ్చర్యమంది
పెనుమోదమున మహా విటతాటమౌచు 1903
కరములు మోడ్చి యాకంజాక్షి యిట్లు
మరి భక్తి నుతియించె మధురవాక్యముల 1904
సరగ యేసీ పదాబ్జములు బూజించి
హరియజాదులు మోదమంద నెంచెదరా 1905

ఏనీ స్వరూపంబు నీక్షించి యోగి
యాననాబ్జములెల్ల నలరునో సతము 1906
కరముజ్యోతిర్మయా కారత్వమంది
మురియునే నీదివ్యమూర్తి లోకముల 1007
అట్టి భూతేశు పాదాబ్జముల్ భక్తి
పట్టి వేడెద నాకు భర్తగా గోరి 1908
అని వేడుచున్నట్టి యార్యను జూచి
ఘనముదంబున బల్కె ఖండపరశుండు 1909
వినుము దుర్గా నీవు విధమెల్లగంటి
ఘనుడైన మీతండ్రి కడకు నేనింక 1910
తగువారినంపి యా ధన్యు ననుమతిని
తగనిన్ను గైకొందు తప్పక ననుచు 1911
గిరిజ కావరమిచ్చి కృత్తి వాసుండు
అరుగగా కైలాస మంత నాపెయును 1912
చెలిమికత్తియలతో చెలగు మోదమున
తలిదండ్రులనుగాంచ దనవాస మరిగె 1913

శివుడు హిమవంతునికడకు సప్తమహర్షులను పంపుట

ఆతీరుగా భవుండరిగి వాసంబు
క్ష్మాతలంబున గూలి సర్వము మఱచి 1914
మఱియు బార్వతినెంచి మన్మధాయత్త
శరబద్ధుడై యాపె సౌష్టవంబెల్ల 1915
మందినెంచి సర్వము న్మాని మైమఱచి
అదరుచు నొంటిమై యావలింపుచును 1916
ఎపుడు దేనినిగాంచ నెంతయు మోహ
చపలత్వమంది యోశాంకరీ యనును 1917

నిన్నెపుడు గాంతునో నీకరగ్రహణ
మెన్నడే గందునో యీ మజీవంబ 1918
నీ యొయ్యారము రూపు నీ భాషలెన్న
వేయు జిహ్వలుగూడ విఫలముల్గావె 1919
విమలాంగి వేయేల విధివశుండౌచు
అమరాదులకు గూడ నాశ్చర్య మొదవ 1920
మదని గెల్చినయట్టి మహదేవుడట్టి
మదని బాణములనే మరిజిక్కి నీకు 1921
దాసుడై పోవ నెంతటి వారో కల్కి
యాన జిక్కని వారలవనిపై ననుచు 1922
విరహాతురుండౌచు వివికిత్సు డౌచు
హరుడు మేఘ ద్వారమందు నీక్షించి 1923
ఆప్తులు దివ్య మార్గాంచితులైన
సప్తర్షులను వేడ్క బయ్యన బిలువ 1924
ఘన మార్గమునకుంతి కైలాసమునకు
చనుదెంచి భక్తితో సాంబున కెఱగి 1925
అంచితోక్తుల నిట్టు లతని గీర్తించి
రెంచ నీజగమెల్లనే నీదు మయమొ 1926
తెలియగారానట్టి దివ్యమూర్తి వీవు
నిలసమస్తంబయ్యు నేదియు గనని 1927
అత్యంత కేవలుండైన చిత్కళవు
మృత్యుంజయుండవై మెలగు నిత్యుడవు 1928
పరమేష్ఠి వైకుంఠ వాసవాదులగు
వరనిర్జరుల తపః ఫలమౌచు నొప్పి 1929
వరతేజమై మహాబ్రహ్మాండమెల్ల
గరిమనొప్పెడి నిన్ను గాంచ మాకబ్బె 1930
అనితన్ను నుతియించునట్టి పూజ్యులను
ఘనముగా పూజించు ఖండపరశువును 1931

దివ్యమంగళ మహా తేజమున్గాంచి
అవ్యయానందులై యానంద బాష్ప 1932
ములరాల్చి కాబోలు మునిపత్నులెల్ల
రలదారుకావనం బందు మోహించి 1933
రదిగాక కాబోలు నంగజుండితని
గదిసి యనంగుడై బంగారు పడియె 1934
మును సరోజాక్షుడే మోహినీత్వమును
గనివీని వరియించెగాబోలు పురుష 1935
కోటులే మోహించగోరు నీపుణ్య
కోటులుగోరరే భువనంబులందు 1936
మాటిమాటికటంచు మానితభక్తి
పాటపంబున నుండ భర్గుడట్లుండ 1937
కుంభసంభవుడిట్లు కోరివచియించె
శంభో ! మహేశ్వరా ! శర్వ ! నిన్నెన్న 1938
పాపియైనను మహా భాగ్యుడగుచుండ
మాపుణ్య మెట్టిదో మహినీతలంపు 1939
నకు వచ్చి లోకమన్నన నందినాము
ఇకపైని మీయాజ్ఞ యెద్దియో తెలుప 1940
జటపనుంటి మనంగ శర్వుడిట్లనియె
ధర శూరదైత్యుండు తమ్ములనుగూడి 1941
బాధలం బెట్టగా ప్రార్థించి విష్ణు
వేదాదు లెల్లరా విధి మాన్పగోరి 1942
దానికై తుహినాద్రి దపియించు చున్న
జాన స్వరూప జిచ్ఛక్తి పార్వతిని 1913
పొంది మహాసేను బుట్టింపనెంచి
తందుకై మీర లత్యంత శీఘ్రమున 1944
పోయి యాహిమవంతు బొంది తగపల్కి
చేయుడీ శుభమింక చెందుపుణ్యంబు 1945

మరియు గాంతలతోడ మాటాడి వారి
కెరిగించ మీతోడ యింతులనుగూడ 1946
కానివాండనగ వాని కోర్కె నెరవేర్చ
ననఘులంతటపోయి రతివలతోడ 1947

సప్తమహర్షులు హిమవంతునితో పార్వతిని శివునకిమ్మనుట

ధరణి కామక్రోధ దంభ లోభాది
హరణమౌ నోషధీయంబౌ హిమాద్రి 1948
నొప్పు నిర్జర తపంబోషధీ ప్రస్థ
మప్పుడు వారేగి రతివలతోడ 1949
అంత నాగిరిరాజు నంచితోత్తముగ
సంతసంబున నేగి స్వాగిలి మ్రొక్కి 1950
మణిపీఠములనిచ్చి మణిమణింగుశల
ఘనవార్త లడుగ నా ఘనులును నడుగ 1951
గిరిరాజువల్కె మీకృపచేత మేము
తరియించినాము నాతనువు మీయదిగ 1952
తలచి దాసున కాజ్ఞ దయసేతురేని
నలుప సిద్ధంబన్న నరగ నామునుల 1953
నాంగిరసుం డిట్టులనియె మారాక
మంగళ ప్రదమౌను మరిమోదమలర 1954
బంధుమిత్రులగూర్చి పరగ నీసుతను
బంధురంబుగ జేర్చు బాపురేయనగ 1955
చారునిం బనుప నాచారోక్తముగను
సారసేక్షణ వెల్ల సర్వమంగళను 1956
ఘనభూషణాది సంకలితగా జేసి
గని తిలకముందిద్ది కళకళలాడ 1957
నలుప దామునుగూడ చకితయై వెంట
బలిసిరా మోదించి పర్వతేశ్వరుడు 1958

మందస్మిత ముఖాబ్జ మయమైన నాత్మ
వందనంగాచి యానంద మొప్పార 1959

అంక స్థలంబునందలి పేర్మిమజేర్చి
శంక వీడిన ముఖాబ్జమున నొప్పార 1960

ఆ యరుంధతి గాంచి యార్యనుజూపి
ఈ యమ్మ యౌను లోకేశ్వరి యనుచు 1961

నిత్యుండు సిద్ధుండు నిర్మల జ్యోతి
సత్యస్వరూపు డక్షరుడు పూజ్యుండు 1962

భర్త యయ్యెడి యీపె భాగ్య మేమందు
కీర్తి పంతుడవయ్యె గిరిరాజనీవు 1963

గట్టువిల్తుడు తాళిగట్టు నీముద్దు
పట్టి గాంచిన మహా భాగ్యంబు కతన 1964

అట్టి జగన్నాథు డల్లుడౌ పుణ్య
దిట్ట నాభూతేశు తేజంబు వలన 1965

ఇక నీపె కుదయించు నెంతయు గుహుండు
నికషాత్మజుల గూల్చు నిర్జరుండౌచు 1966

గాన నీవింక నాకాలకంఠునకు
పూని కన్యాదానమును సేయుమింక 1967

అన బంధులెల్ల రత్యంత మోదమున
గన నవ్య నతులెల్ల కాంచి మేనకను 1968

లోకమాతను గన్న లోలాక్షివనుచు
వీకగాంచగ నావిధి నగేంద్రుడను 1969

తన భాగ్యమున కుబ్బి తనయ ముద్దిడుచు
ముని పుంగవులకు కేల్మోగిచి సద్భక్తి 1970

తరియించి నామిక తప్పక నాదు
వరపట్టి నిత్తు నా వామ దేవునకు 1971

గాన శుభస్య శీఘ్రింబనుచు నా మ
హాను భావునకు మీ రగును చెల్పంగ 1972

అంత వారలు తథాస్తనగ నాంగిరసు
డింతలో హిమవంతు యింతులనుగాంచి 1973

ఇష్టమే మీ కెల్ల నీ వివాహమున
ఇష్టమేనన మేన కిట్లనె నపుడు 1974

మేము స్తావములమై మెలగుట జేసి
యా మహిమ తెలుగగా నగు నొక్కొమాకు 1975

అదిర మహాదేవు డనిన సంతసమె
అదిగాక మా యల్లుడనగ మోదంబె 1976

కాలుని కాలాన గడతేర్చె నండ్రు
హాలాహలము మ్రింగె నబ్ధియందంట్రు 1977

పరమేష్ఠి తలపుత్రై బట్టెచే నంట్రు
పరి సోమయాజియు మామయు నైన 1978

దక్షుని తలద్రెంచి దండించె నండ్రు
శిక్షించె నచ్చోట జేజేల నంట్రు 1979

కాన నుగ్రత్వంబు గల్గు నా హరుని
మానసం బెన్నగా మా బోంట్లకౌనె 1980

అదిగాక మాబిడ్డ అతి సుకుమారి
సదయురా లీతల్లి సౌఖ్యంబు దరుగ 1981

జీవింతుమా మేము క్షితిపైని నింక
ఆ వామదేవున కాప్త లున్నారె 1982

తలిదండ్రులును సహోదర బంధులెవరు
తలప నేకాకిగా ధర నొప్పునంట 1983

ఈ సమయంబున నీకు కియ్యంగ
ఆసయు భయము నా యందొప్పె రెండు 1984

అన యపుడు ధతి పర్కె నామెకీరీతి
విను జగంబుల కాది వేల్పైనవాని 1985

మాయ గప్పుచు భూత మండలంబులను
పాయ గొట్టుగ వారి పాటును గాంచి 3051
భూత నాయకులందు భూరి విజయుండు
భూతేశు మదనెంచి పొంగి తూణీర 3052
చాప ధారుండౌచు శరముల జిమ్మి
యాపూర్వదేవతల నవనిపై గూల్చి 3053
ఘోరాత్మజులనేసి చొక్కించి వారి
ధారుణిం గూల్చగా తక్షణమెవారు 3054
జనియించి మరియేయ జనియించుచుండ
కని విస్మయంబంది కార్తికేయునకు 3055
ప్రణుతించ క్షణములో బాహులేయుండు
కనుపించి లీలగా ఘన మంత్రమొందు 3056
ఎఱిగించ దానిచే హెచ్చి విజయుండు
మఱి మహాసేను దన మదియందు నిలిపి 3057
భైరవాస్త్రం బేయ ప్రళయకాలంపు
భైరవాకృతముగా బర్వి ఘోరముగ 3058
చిటపట ధ్వని తోడ చెలగి యాదైత్య
పటలి నాక్షణమందె భస్మం బొనర్చె 3059
విజయుని మెచ్చిరా విబుధులెల్లరును
విజయుండవే యనియె విబుధసేనాని 3060
సుమవర్ష మొనగూరె సుర వీధినుండి
ధిమిధిమి మొరయగా దివ్యవాద్యములు 3061

ధర్మకోపుడు యుద్ధమునకువచ్చుట

చారులంతటనేగి సమరచరిత్ర
నీరీతి వినిచిరి హెచ్చి విజయుండ 3062

అనియెందు నీ పుత్రులందఱు నొకడె
అనిచె బరలోకమున కన గుండె లవియ 3063

తగిలిన దుఃఖాబ్ధి దరిగాన కుండ
వగచు తాతనుగాంచి వానిపౌత్రుండు 3064

ధర్మకోపుడు పల్కె తాతాయిదేమి
కర్మమయ్యెను నీకు కంగారి వైతి 3065

నీవిట్లు తపియించ నిర్జరాదులట
గావింతు వెగతాళి గాన ధైర్యమున 3066

నను బంపు శాత్రవుల నలినులిచేసి
కని వీరబాహువు గట్టితెత్తునన 3067

తనపౌత్రి ననుప నాతడును దివ్యాస్త్ర
ఘనుడౌచు సేనతో దరలిపోవంగ 3068

ఆదిగాంచి భూతంబు లార్భటిల్లుచును
గదిసి రాక్షససేన ఖంగాగొనర్చ 3069

ధర్మకోపుడు హెచ్చి ధర్మంబు గీటి
మర్మంబులను జించి మందరంబనగ 3070

తిరిగి భూతగణంబు దిమ్మరవోవ
ధరనేయ వీరుండు తనహస్తమెత్తి 3071

పిలిచి యీతనిగూల్తు భీతిల్లనేల
సలలితంబుగ నంచు చాపంబు గీటి 3072

ధర్మకోపుని దాకి ధైర్యమేపార
మర్మంబు లంటగా మార్గణములేయ 3073

నొచ్చియాప్చుచు వీరు నూరు బాణముల
గుచ్చి వానిని లెక్కగొనక వీరుండు 3074

తగు శరంబులనేయ ధర్మకోపునకు
పగుల వక్షము మూర్ఛబడి వేగలేచి 3075

శాతశిలీ ముఖాస్త్రంబులనేయ
నాతండు రోషించి యతనిపై దుమికి 3076

వానిరథమును బట్టి పైకి విసరంగ
పూని యాతండొక్క భూరిగదనేయ 3077

కరమునబట్టి యాగద నేలపైచె
మరిశూల మేయగా మడమచే ద్రొక్కి 3078

ధర్మకోపునినెత్తి ధరవీచి వీచి
మర్మముల్ బ్రిద్దలై మఱిగూలనేసె 3079

భానుకోపుడు తండ్రితో యుద్ధమాపెద మనుట

హత శేషులేగి యాహవ వార్తదెలుప
క్షితిగూలి మఱిపేచి చిందువందొచు 3080

తపియించు తండ్రి నత్తఱి భానుకోపు
డుపశమింపగజేసి యొనర నిట్లనియె 3081

తండ్రి యికేమందు తగభూత పతులు
గాండ్రించుచున్నారు కాలాను సరణి 3082

నగర లుంఠనమాయె నాకారులెల్ల
పగరచే హతులైరి ప్రధనంబునందు 3083

జయము వైరుల కంచు సరగ నామదికి
భయము తోచెనుగాన బాహులేయునకు 3084

పూని మనమికనైన బోయి ప్రణమిల్లి
సేనాని దయను నార్జింత మాయనగ 3085

నాజ్య సంవేగమౌ అగ్నిచందమున
ప్రజ్వరిల్లుచు పండ్లు పటపట కొరికి 3086

గెల్చిన నాడెల్ల గేరి యీనాడు
పల్చనైతి మటంచు ప్రణుతిసేయంగ 3087

నుమియరే ముఖమునం దువిదలు గూడ
పమయంబు దప్ప నీశ్వరుడైన సేయ 3088

గలడె యాప్తులనెల్ల కదన రంగమున
బలివెట్టి మనమెట్లు బ్రతికి యుండెదము 3089
నీవు భీతుడవైన నిలువు మీయింట
నావంతు నేజేతు నలుగురు మెచ్చ 3090
అనగ భానుండోడి యనియె జనకునకు
జనకా యిదేపోదు సమరంబొనర్ప 3091
ఈతేప వీరుడో యేనొ ప్రాణముల
భూతలంబున నుండ బోలును గాక 3092
ఇపుపురమును గూడ నిల నుండపనుచు
మఱిమఱి రోషించి మచ్చరించంగ 3093
కనిశూరుడింక వేగమున బొమ్మనగ
తనమందిరముజేరి తగిన వేసమున 3094

భానుకోపుని మూడవసారి యుద్ధము

భానుకోపుడు చిత్రభానుడోయనగ
ఆనీతమౌ దివ్యమైన రథమెక్కి 3095
వివిధాస్త్ర శస్త్రములు వెలుగ మాతంగ
అవిరళాశ్వరథాదు లంట తనవెంట 3096
వాహినీ నివహుడై వాద్యాళి లొప్ప
ఆహవస్థలి జేరి యార్భాట మొప్ప 3097
అరిసైన్యముల దాకి యంప వర్షంబు
గురియించ భూతముల్ ఘోరముగదాకి 3098
తరుగిరిపాషాణతతుల బాణముల
మరి ఖడ్గగదచక్ర మహిత ప్రాసముల 3099
సాధనంబుల బోర శవముల వల్లు
గాధరాస్థలి గాగ కాకఘూకాదు 3100
లెసగగా భీభత్స మేపారుచుండ
నసుర సైన్యము లెల్ల నట్టిట్టు బర్వె 3101

భానుకోపుడు దాకి బడబాగ్నిరీతి
బూని యేయగ నొచ్చు భూతవాహినులు 3102
వీరబాహువుగాంచి విలయ కాలుడన
ధీరత్వమున నాపి ధిక్కార మొదవ 3103
అనాడు పారి నాపై ననేమయ్యె
ఈనాడు నాచేత నీల్గవే యనుచు 3104
పైవగా దనుజ నాయకుడు మూర్ఛిల్లి
ఆ వెంటనే లేచి యడర వీరుండు 3105
పావకాస్త్రం బేయ భానుకోపుండు
పావకాస్త్రముననే పరిమార్ప నతడు 31 6
అరీతి హెచ్చగా నసురుడు మాయ
ధారియై సుడియౌచు ధరనెల్ల దిరుగ 3107
వీరుండు గుర్తించి వీక రక్తంపు
ధారలం గ్రక్కగా దైత్యునేయంగ 3108
ఆతండు పూని మాయాస్త్రమేయంగ
భూతసైన్యములెల్ల బొబ్బలువెట్ట 3109
వీరుండు విజ్ఞాన విశిఖముం బైచి
క్రూరమాయాస్త్రముం గుధరపై నేయ 3110
అరథస్థుడై మింట నగుపించనతడు
అరదంబుతో నేగి యసురుని దాక 3111
యుద్ధముద్ధృతమైన యోధద్వయంబు
యుద్ధపద్ధతుల దామేయు చొండొరుల 3112
అభ్రిమెల్లను దూల నంప వర్షంబు
విభ్రమం బొప్ప గావించి మించుచును 3133
పంతంబు లొప్పగా పాద ఘట్టనల
నంతకంతకు హెచ్చి యార్భటిల్లుచును 3114
తమ తొడల్ దట్టించి తాకుచొండొరులు
సమయింతు నిన్ననుచు చంగున నెగసి 8115

సింహనాద ధ్వనుల్ చెలగ నల్పుచును
సింహంబులన దాకి జీవాశ లుడిగి 3116
పోరుచుండగ వారి భూరి వేగములు
తీరుగా మరి బర్వి దిక్కులఁ జించె 3117
పాదఘట్టనల సంబంధ మౌధూళి
రోదసిం బర్వగా రోసముల్ హెచ్చె 3118
భానుకోపుడు వేయు భల్లంబులేసి
పూని వీరురథంబును ధాత్రి నేయ 3119
వీటిడల్లె భాను విరథుని జేయ
వాటు ఢీకొని రక్తపట్టులై యంత 3120
పాయుచు డాయుచు బడుచు లేచుచును
కాయములో దూట్లుగా గాయముల్ గాగ 3121
ధ్వంసమై శల్యముల్ ధరరాలుచుండ
హంసపుఁ ముద్దలై మహిగూల కూల 3122
భానుకోపుడు వీప బరిఘతో నేయ
బూని వీరుడుబట్టి పొడువ వక్షమున 3123
పరమేష్టి దత్తమై పరగు నొకశక్తి
బరగించ నది వీరవాహుండు గాంచి 3124
తెరగి షాణ్మాతుఱు నేయ నొకశక్తి
తరుమాచు ధాత్రిపై తొరగుటగాంచి 3125
భానుకోపుడు గూడ బట్టి ఖడ్గమును
పూని పెనగిరి మహాద్భుతముగా వారు 3126
దేవతాసురవీరధీమ లాతీప
గావింపనట్టి యా ఖడ్గయుద్ధమున 3127
మండలాకృతులౌచు మలయు చొందౌరుల
ఖండనం బొనరించు పట్ల వీరుండు 3128
అతని దక్షిణ భుజం బాటె తెగనేయ
నతడు రెండవ హస్తమందు ఖడ్గమును 3129

పూనబోవగ బట్టి భూరినై పుణిని
దానిగూడను గొట్టి ధరణినేయంగ 3130
పక్షిరీతి నతండు బడ ధాత్రి దొక్క
యాక్షణంబున వీరు డట్టితో నటకె 3131
పూని గురిసెను దివ్య పుష్పవర్షంబు
లోని నాకసమందు దుందుభుల్ మొరసె 3132
ఆరీతిగా దైత్యునట ద్రుంచి మించి
వీరబాహుడు భక్తి పిలసిల్ల గుహుని 3133
పాదములవై వ్రాలి ప్రణమిల్లినంత
ఆదరింపుచు వాని నాంబికేయుండు 3134
యొడలెల్ల నిమురగా నొప్పె తేజంబు
వడి బాహులేయుడా భక్తికి మెచ్చి 3135
సంతసంబొప్పగా సాధు నీకోర్కె
లెంత యుందీర్తు నా కెఱిగింపుమనిన 3136
నీపాదముల భక్తి హెచ్చు భాగ్యంబు
ఆపాదితము సేయు మన సంతసించి 3137
యొసగి సుబ్రహ్మణ్య డొప్పుగా వీరు
అసదృశంగా జేసె నఖిలలోకముల 3138
ధాత్రియందెవరేని తగ దీని నెన్న
శత్రుసంహారంబు సాధ్యమై తీరు 3139
సిరి సంపదల ధాత్రి చెలగి యాగుహుని
కరుణచే శక్తిలోకంబు నందెదరు 3140
పరశురాముడు దీని పఠియించి వేడ్క
అరికోట్ల విదళించె హనుమానుడట్లె 3141
అసుర కోటులనెల్ల హతము గావించె
వెసబాండవులు దీని విన్న మాత్రమున 3142
కౌరవ్యులనుగెల్చి ఘనత జేకొనిరి
వీరబాహుండట్లు విలసిల్లెనంచు 3143

దగసూతు డెబంగించి ధన్యాత్ములార
అగణింతటుగ విస్తు నావలి గాథ 3144

భానుకోపుని మరణవార్తవిని శూరపద్మాసురుడు విలాపించుట

అనుచు నచ్చటినుండి హతశేషు లేగి
వినిచిరా శూరునకు విశ్రితరీతి 3145
కనకన మనమెల్లగాల్రిల ధరవాల్రి
కనుచు దిక్కులనెల్ల కళవళింపుచును 3146
మనము రాయిగ మార వహినుండి లేచి
తనవారు దను జుట్ట తనయుని నెంచి 3147
పిలపించె నా నొసట విధియెంతవ్రాసె
నిలవిర్జరావళుల కెగతాళిగాగ 3148
నని కుమారుని రూప మాత్మ యందొప్ప
తనమహా దుఃఖాబ్ధి దవిలి యుండంగ 3149
అతని పట్టపు దేవియా పద్మకోమ
లతయేత్తుచును వచ్చె లలనలతోడ 3150
హాపుత్రికా పోతివా నాదుతండ్రి
ఏపగిది జీవింతు మెవరురా దిక్కు 3151
ఎంతపాప మొనర్చి తేను నీధాత్రి
నింతయై తీరె నాకిట్లు విధి వ్రాసె 3152
ఆశలెల్లను దీరెరా తుట్టతుదకు
వంశమారగ మాకు వంచనయుగల్గె 3153
అని పుత్రనిర్యాణ మైన శోకమున
తనువు ధూళినిదోగ ధాత్రిపై బడుచు 3154
తన శిరోజము లెల్ల ధాత్రి వ్రేలంగ
తనను హారాదుల త్తరి చూర్ణమంద 3155

ఎలుగెత్తి నాతండ్రి ఎటుబోతి వనుచు
తలను హస్తములతో తగ గొట్టుకొనుచు 3156

పలువిధంబుల నేడ్చి పడతి నెవ్వెట్లొ
అలుక మానిచి పంచి యావలింపుచును 3157

తన దుఃఖ తీవ్ర మంతట కోపవహ్ని
గన సహోదరుడైన ఘనసింహ వక్త్రి 3158

పిలిపించి ఎఱిగించి వృత్తాంత మెల్ల
కలచి శత్రుల గూల్చగా బోదమనిన 3159

అనె సింహ వక్త్రుడా యన్నతో నిట్లు
మును నెంచి నట్లుగా మూడెమనకిట్లు 3160

ఇంతమందియు బోయి నెంతాయె నేడు
పంతగించితి మట్లు బాహులేయుండు 3161

డింభకుండంచు నాడిన ఫలంబబ్బె
శంభు నపత్యంబు సత్య సత్వుండు 3162

అని చెప్పగా హలా హల మయ్యె గాదె
చెనటి మాటలె నీకు చెవులలో జొచ్చె 3163

ఐన నేమాయె నీయాజ్ఞచే నేను
పూని నెల్లిట జన్యభూమిపై శత్రు 3164

పులగెల్తునని రాత్రిబుచ్చి యుదయమున
మిళితచందన దీప్త మేనితో గళిత 3165

కుసుమ ధామాంచిత కోవిదుండౌచు
అసదృశుండుగ నొప్పు చట్ట హాసమున 3166

సింహావక్త్రుడు యుద్ధమునకు వెడలుట

ప్రాసాదికంబు లొప్పగ నశ్వతతుల
భాసిల్లురథ మెక్కి వాహినుల్ గొలువ 3167

రథహస్తి తురగ మారణ సాధనాది
వివిధ వాద్యములొప్ప విపులాతపత్రి 3168

యుతుడౌచు వెడలగా నుగ్ర గృధ్రముల
తతులు గూబలును కేతనమందు వ్రాల 3169

బల్లమెల్లను లొత్కు విపాతంబు గాగ
నిలచి గోమాయువుల్ నెఱి గూయకూయ 3170

ఈతీరు శకునంబు లెంతగానైన
నాత డాహవధాత్రి కరుదెంచుచుండ 3171

పరమేష్ఠిలో నైన బ్రహ్మర్షికాళి
పరుగులెత్తుచు నేగి పార్వతీసుతుని 3172

కాంచి విలపించగా గద్గదికు లౌచు
నెంచి యాతడు రథంబిక దెమ్మనంగ 3173

ఓరవాహుడు పల్కె వినయ మేపార
ఆరాక్షసుని తాక నన్నంపు మనగ 3174

విడునప్పు డతఁకొత్త వెలవిచ్చె గుహుడు
వరిత శస్త్రాస్త్ర సంబంధమౌ రథము 3175

నెందు సన్నద్ధుడై యంబరాభరణ
చందనాదులనొప్పి సరగ గోటీర 3176

మును దాల్చి సుమదామములనొప్పి ఛత్రి
మును దామరాది సమ్మోహితుండౌచు 3177

సర్వవాద్య విశేష సహితుడై భూత
పార్శ్వహితుల్ గొలువగా దోగయాగ్రముగ 3178

ఇరువాగు సైన్యముల్ హెచ్చు తురగోష్ఠి
పరదాడి పృష్ఠమెల్ల యలమ సైన్యముల 3179

గరనల్ సెలగ నాకసమెల్ల బగుల
గర్జించి భూత సంఘములు జృంభించి 3180

తరుగిరి పాషాణ తతుల మహోగ్ర
శరగదా చక్రాది సాధనంబులను 3181
పోర బోదగ హెచ్చుఘాత సంఘముల
ధీరుడౌ సింహుడు దేర్కించి యసుర 3182
తండంబులను దాకి తన కరంబైన
దండంబుతో నేసి ధర గూల్చుచుండ 3183
అసుర సేనాధ్యక్షుడౌ దశాస్యుండు
అనపకీలి యనంగ నాసింహు నాగి 3184
శిత శరంబుల నేయ సింహుండు గినిసి
యతని నేయుగ దంత మది దైత్యు దాకి 3185
ధరగూల దైత్యుడాతని శక్తినేయ
పరిమార్చె నరచేత బట్టి సింహుండు 3186
అసుమ దేయగ శూలమదిబట్టి సింహు
డసమ రుద్రుడనంగ నసుమునిదాకి 3187
వక్షముల గుప్పుమ్మగా వడినెత్తురు గక్క
యాక్షణంబున నేగె నంతకుని గాంచ 3188

అసుర నాయకులంత నాసింహుచుట్టు
ముసురు కొనంగ నా మూకపై దుమ్రి 3189
దెదుర వాని నెదిర్చి హెచ్చి దుర్ముఖుడు
పదులు వందలు వేలు పదివేలు లక్ష 3190
ఘన శరంబుల నేయగా రుద్రుడంత
దునిమి దుర్ముఖునేయ ధూర్త బాణముల 3191
మర్మముల్ బ్రద్దలై మరి బోరనోడి
దుర్ముఖుండెడ బారె దురమంత వీడి 3192
అపుడు మహాకాయు డయుత శీర్షుడును
అపకర్తలౌచు సింహాననుని జూచి 3193
శరముల దొరగించ సరగ ఘాతములు
తరుగిరి పాషాణ తతుల వర్షింప 3194

[illegible]మెల్లజాక్షించి యధికులై వారు
[illegible]కనెత్తి యఖిల భూతముల 3195
[illegible]లో పైచుచుచు పదల వీచుచును
[illegible] పాత్రోపై బడపైచి పట్టి 3196
[illegible] సెలుపుచు మజీ ముష్టి బొడిచి
[illegible]లను గూల్చి హుంకరింపుచును 3197
[illegible] సప్రకు రుదుర్రింతు
[illegible] దండమున 3198
[illegible] మహాకాయుడనువాని నేయ
[illegible] సిహాసనుండేయ 3199
[illegible]పై [illegible]పై [illegible]డంత
[illegible] దెబ్బకు మూర్ఛమయ్యె నరదంబు 3200
[illegible] సింహాసనుడు [illegible] కొలది
[illegible]త్రిపైవ [illegible]డోడె 3201
[illegible] సింహాసనుని దాకి ఘోరముగ
[illegible] దాకి పడిన 3202
[illegible] దండిని సింహవక్త్రింతు బట్టి
[illegible] పైపున వేయగా లక్ష వీరు 3203
[illegible]ని మహా హుంకారములను
[illegible] శరంబుల నేయ సింహవక్త్రింతు 3204
[illegible] లేచి ఢీకొంచు వారి
[illegible] శక్తిపై విసరి పావముల 3205
[illegible] నింక నలినలి సేసి
[illegible] గని వీర [illegible] దాకి 3206
[illegible] నిర్ధూమ ధామముగ
[illegible]సులలనెల్ల నంత మొందింప 3207
[illegible] రహి కటం[illegible]
[illegible] మోదించె 3208

నప్పుడా తనిపుత్రు లౌశక్త్యాధికులు
కుప్పించిరా గాంచి కుప్పెకోలలను 3209
వారినంతరనేసి వాక్రుచ్చ్రభసను
వారుధనువుల వీడు బఢచంచుఖడ్గ 3210
ములనేయ వీడు దమ్ములవానినెల్ల
డిలగింబలుగ గొట్టి తీవ్రకోపమున 3211
వీరభద్రాస్త్రమును వీరుండుపైవ
వారలందరునొక్క పడిజచ్చిపడిరి 3212
అమరులు సుమవృష్టి యతనిపైగురియ
ధిమిధిమిమొరసె నా దివ్యవాద్యఘులు 3213
హరిముఖుండదియెల్ల నవలుచుగాంచి
తరిముదుఃఖంబుచే గలుకోపమున 3214
వీరబాహునిదాసి వీకనిట్లనియె
ధీరనీవెవ్వరో దెలుపుమందనిన 3215
వీరబాహువునేను వీరశరజన్ము
చాయడను తమ్ముడను చరణసేవకుడ 3216
అనాడు దూతపై యరుదెంచిమిమ్ము
వూని కలవడజేసి పోయినవాడ 3217
తలచి వచ్చితి శక్తిధయునాజ్ఞ నేను
కలగుండు వడజేయ గలన మిమ్మెల్ల 3218
అనగ మండుచువాని హరివక్త్రుడేయ
దునిమి నవ్వుచు షేయుటూపులదరించ 3219
దనుజుడాతని చేతి ధనువు వోసేయ
గని వీరు డొందంద గ్రవ్యాదుదేయ 3220
సరగ వీరుడు దైత్యసారథిని గూల్చ
హరిముఖుండంత కాలాగ్ని చందమున 3221
శల్లంబు వేసె నంబరమెల్లనింద
తల్లడిల్లిరి భూత తతులెల్ల వీరు 3222

కత్తి నాటగనేయ నసురుండు క్రోధ
మతియౌచు గద్దిల్లి మండితాస్త్రముల 3223
పీడ నేయనతండు విలయాగ్నిరీతి
ఆరాక్షసుని నేయ అతడును వేయ 3224
సరగదైత్యుడు వీరు చాపంబు దున్మి
మరియు నొందొందుచు మధ్యకాలమున 3225
రక్తస్రవంతుగా రహినల్ప నతడు
శక్తిచే రక్ష్యముల జానేసి హెచ్చ 3226
సింహవక్త్రుండు యోచించి శాంబరిని
అంహస్సుపూరితంబైన పాశమున 3227
కట్టిపూర్వాద్రిలోగల గహ్వరమున
వట్టివైవగ జాములప్పుడే బోయి 3228
వాహలేయునకు దెల్పగ గోపమంది
ఆహవోక్త్రంబుగా నమరించి రథము 3229
తెప్పించి దానిపై దివిరి శస్త్రాస్త్ర
లొప్పగా గుహుడేగి యుద్ధంబొనర్ప 3230
భూతదైతేయులప్పట్ల శస్త్రాస్త్ర
ఘాతలం బాషాణ ఖడ్గఖేటముల 3231
ఘోరంబుగా బోర గుహుండు రౌద్రమున
పారగొట్టెను దైత్య బలములనెల్ల 3232
హరి ముఖుండును నేయ నతని భూతములు
తరుగిరిపాషాణ తతుల నేయంగ 3233
కనియుగ్రుడై మ్రింగ కర్ణనాసారి
ఘన రంధ్రముల వచ్చి కాల్నిలుపలేక 3234
పాఱువారును జిక్కువడువారు గాగ
తారకాంతకు డేయ దైత్యుడును నేయ 3235
పంచాననాస్యుండు పరగ కోపమున
క్రౌంచమ్ము ఘోరాంబకముల నేయంగ 3236

శరజన్ముపై దైత్య తండముల్ గవియ
మరివారలను గూల్చి పంత్రించినట్లు 3237
ఆరాక్షసుని ఫాలమందేసి యతని
ఘోరంబుగా మూర్ఛ గూర్చి బాణముల 3238
అదరిపాటుడిపి వీరాదులవ్వీటువ
పదముల వ్రాలగా బాహులేయుండు 3239
కటుణించి రౌద్రమున గతినాస్త్రతతుల
నెంపి సేనలనెల్ల నేలపాల్జేసి 3240
రథము చూర్ణమొనర్చి రాక్షసునినేయ
అధిగతంబుగ నాత డంది శూలంబు 3241
నేయగా నది దున్మి హెచ్చి పేనాని
ఆ యసురుని నేయ హస్తముల్ దునిమి 3242
మరల బుట్టగ వాని మర్మంబులేసి
శిరములం గుట్టగా జేకూరె మరల 3243
ఇది వీరయాగ సాహిత్యమౌనంచు
కదిసి యాదైత్యునొక కరవాలముననె 3244
అష్టోత్తర సహస్రాంశ వారముల
స్పష్టంబుగా గొట్టబడె కొండలట్లు 3 45
అంత వరబలమెల్ల నడగ దైత్యుండు
పంతగించుచు నొక్క పర్వతంబేయ 3246
ఇకనిట్టి ఖంఠతో నెంతసేపనుచు
ప్రకటితంబుగ వాని బలిసేయనెంచి 3247
బ్రహ్మాండ భాండంబు బ్రద్దలుగనార్చి
బ్రహ్మణ్యమూర్తి సుబ్రహ్మణ్యుడతని 3248
శక్తినంపగ సర్వసైన్య సందోహ
యుక్తంబుగా దైత్యు నుర్విపాల్జేసి 3249
ఉర్వి యుప్పర వీధులుబ్బూతలూగ
బర్వి యాసేనానిపట్ల లీనించె 3250

ఇది వినువారలు న్వినిపించువారు
అదిమి శత్రులనెల్ల నఖిలలోకముల 3251
తులతూగుట మెగాక తుదకు గోలోక
మలతిగా జేరి యందతిశయిల్లెదరు 3252
గరిమను దీని సంగతి నందిరామ
ధరణీ నాథుడుంపె దశకంఠునాడు 3253
అనగ నామును లేమొ యడుగ బోవంగ
తన మదింగాంచి యాతండిట్టులనియె 3254

[illegible] తమ్ముని మరణవార్త విని దుఃఖించుట

కనవినంతయ్యా ఆకరణి సింహాస్య
వదనస్పి యనస్వప్నవరు లెల్లమెచ్చ 3255
అరిగె సుబ్రహ్మణ్యడటుపైని చారు
లరుదెంచి తెల్పగా నసురనాథుండు 3256
కరవ్రాలి పలుసాల్ల తమ్ముడా నన్ను
దురవస్థలో ముంచి తొలగి పోయితివె 3257
మనమాటలకు లోగి మనపనుల్ సేయు
యని పిశాచుల కెంత హాస్యమయ్యెనుర 3258
అని పేర్చి యేడ్చేడ్చి యతనీ దుఃఖంబు
పనివడి కోపమై భగ్గు మనరగ 3259
కొలువు కూటముజేరి కూర్చుండి యాత్మ
బలగంబులను బిల్చి పలికె రోసమున 3260
తెమ్ములాత్మజులను తరుగ జూపుండు
ఎమ్మెయి నల్పవాతీక యుద్ధమునుచు 3261
సతిశయిల్లు నరాతి హతమార్తు నింక
యితర బ్రహ్మాండంబు లేర్పడ వెదకి 3262
నాచూడ్కినా చెప్పి నాకారితతుల
నా యోధన మొనర్ప నాహ్వానముగను 3263

రప్పించుడిక చార రాక్షసుల్ బోయి
తప్పెటాదులతోడ దగకేకలిడుచు 3264
అన చారులేగి యా యబ్జజాండముల
గని యందుగల దివౌకస వైరితతుల 3265
బిలువ వచ్చిరివారు భీషణార్భటుల
నిల మహాబిల జాల మెంతయు మ్రోయ 3266
అంత వారల గాంచి యాశూరపద్ము
డెంతయో యుప్పొంగి హెచ్చువేషమున 3267

శూరపద్ముడు యుద్ధమునకు వెడలుట

పరిమళ ద్రవ్య లేపన భూరి మాల్య
మరి రత్న భూషలంబర వేష మొప్ప 3268
పశుపతాస్త్రం బాది బహు సాధనముల
అశని తుల్యాంచితంబైన టంకార 3269
యుక్తుడై తేజమై యొప్పు రథమందు
దిక్తటంబులు గూడ ధిమిధిమి మ్రోయ 3270
వీర నాగోద్భూత విరచితం బౌచు
ఆరాధితంబైన యఖిల సామగ్రి 3271
హృద్యమై వేద్యమై యొప్పు వాద్యముల
చోద్యంబుగా దైత్య శూరులుప్పొంగ 3272
గోపుర ప్రాకార కోటికలం దాటి
దాపు జేరగ భూత తండముల్ గాంచి 3273
పరుగులెత్తుచుపోయి బాహులేయునకు
యెరిగించ పృషదశ్వు నికదెమ్ము రథము 3274
అన నట్లొనర్చగా నఖిలాయుధముల
ఘన గదాశూల చక్రముల దివ్యాస్త్ర 3275
శక్తి తోమర ప్రాసజాలముసలాది
యుక్తుడై వాద్యాదు లొప్ప నాయకులు 3276

కొలువ సైన్యములతో గూడ దావెతలి
తిలకించె దనుజేంద్రు వీరవాహినుల 3277
ఘోరాతి ఘోరమౌ ఘోషలొప్పారు
వారి యురవడి సర్వవార్ధులం గదిపె 3278
ఒక్కొక్క డొప్పుగా యొక్కొక్క లోక
మొక్కొక్క గడియలో నుక్కడచునట్టి 3279
అయుత శీర్షుఖు రెట్టిహస్త పాదులును
నియత వేగులు రక్త నిబిడకేశులును 3280
అనల నేత్రులు మహా హంకార యుతులు
ఘనసింహ పక్షాద్రిదఘనులపై ఘనులు 3281
ధ్రువ లోకమును మీరు దీర్ఘ కాయులును
భువనముల్ నింపారి పొల్చుటగాంచ 3282
కొండలై వాహిన్ప గొట్టె పిల్లలుగ
నుండిరట భూతాదు లోపగా లేక 3283
వీరవాహుం డాది వీరులా ఘోర
తీరునకు భీతిల్లి తిలకించు చుండ 3284
ఆ నిశాచరు లెల్లరా గుహుంబట్టి
బూన క్రుద్ధుండౌచు పొంగిసేనాని 3285

గుహుడు రాక్షస కోట్ల నురుమాడుట

తనమూలశక్తి తత్వము ననుష్ఠించి
గుణనాద మొనరించ ఘూర్ణిల్లె జగము 3286
అంత వజ్రపు రవ్వలన బాణ ధాటి
యంతకంతకు హెచ్చగా గుహుండేయ 3287
కరశిరః ప్రముఖాంగకములు రాలంగ
కరితురగోష్ట్రి సంఘాతములు గూల 3288
ఛత్రకేతన చిత్ర చామరాదులను
ధాత్రి గొట్టుచు బర్వె దశదిశల్ వెలిగి 3289

భువిని నాకసమును బొంది యా పద్మ
భవుని లోకంబుగా బ్రహ్మాండ మెల్ల 3290
అంది పోవుచు నచ్చటచ్చటం గల్గు
నెందరో రాక్షసుల నేర్చి హతమార్చి 3291
శరజుని బాణముల్ సర్వమున నొప్పి
తరిగె నారాక్షసుల తలలెల్ల నరసి 3292
హరి యజాదులు గూడ హడలి చూడంగ
మరియన్య లోకాళి మనుజాళనులును 3293
మందరై దొమ్మిగా మరి గుహుం జుట్టి
సందివ్వకయె యేయ సర్వాయుధముల 3294
చిఱునవ్వు నవ్వి గార్చిచ్చనగ లేచి
మరి సమీరుని గాంచి మనరథంబింక 3295
బఱపు చిత్రవిచిత్ర ఫక్కితోననిన
బఱప భూమ్యాకాశ బ్రహ్మాండ గతుల 3296
పటుతరంబుగ నస్త్ర పటలమున్గప్పి
కుటిలరాక్షస మహా కోటులను గూల్చ 3297
శవముల వఱ్ఱుగా జగమెల్లనిండ
అవిరళ సారమేయాళి శివాళి 3298
తినుచుండ శరజన్మ సర్వాయుధములు
ఘన మార్గమున బర్వె కర్బురుల్ బెదర 3299
శరజన్మ రథమొప్పె చదల మార్గమున
సురలు మెచ్చగ వాయుచోదకత్వమున 3300
గాంగేయు డట్లు రాక్షస కోట్లదాక
పొంగి రక్తపుటేర్లు భూమి యందుంచి 3301
పాతాళమున కంటె బహు కబంధాది
జాతులెల్లను మెచ్చ జాలగా ద్రావి 3302
దనుజ నాశనమాచు తావొదలినప్డు
గని యన్యజగములం గలుగు దైత్యులును 3303

పిచ్చటిల్లుచు వచ్చి భీషణార్భటుల
హెచ్చి తాకుచు నుండ నీశు పుత్రుండు 3304
విసువ కుండగనేసి వివిధాయుధముల
అసురులన్ బోకార్చ నతి రయం బొప్ప 3305
మరియు దోచుచునుండ మార్గణంబులను
నరికట్టి సర్వ లోకాళి మార్గముల 3306
పూని యేయుచు నుండ భూతేశు తనయు
బాణ ఘాతములచే బహు రాక్షసాళి 3307
యంగంబు లగములై యంతయు నిండ
పొంగి రక్తము సర్వభూములను బర్వ 3308

శూర పద్మాసురుని యుద్ధము

శూరుండు వెలుగీటి శూరత్వ మొప్ప
తేరు బోవగ నిచ్చి ధీరతన్ బల్కె 3309
నాకు మరణ లేదు నాకులను గూడి
యాకరణి ననుదాక నెంచి రాక్షసుల 3310
నిర్జించినట్టి యీ నిన్ను నిర్జించి
నిర్జరాదుల గూల్చి నిముసమందనగ 3311
గాంగేయుడనె శూరుగాంచి యోదుష్ట
పొంగ బోకుము నిన్ను బోకార్తు నింక 3312
అనగ శూరుం డప్పుడధిక కోపమున
దన వింటి నెక్కించి దానవారులను 3313
భూత గణముల నేయ పొంగి వారెల్ల
శాత శిలీముఖాస్త్రంబుల న్గురియ 3314
అసురుండు వెసదున్మి యంత నేయంగ
వెసనిల్వగాలేక విరిగి పారంగ 3315
వీరబాహు ప్రముఖ వీరాధులెల్ల
శూరునేయ నతండు చొక్కించివారి 3316

వీరబాహుని నెత్తి వీచి యాశరజు
జేర జిమ్మగ చంద్రశేఖరుని పట్టి 3317
గర్జిల్లును దాక గర్చురాధిపతి
నిర్జరాధ్యక్షుని నియుతాంబకముల 3318
నేయ లోకమునెల్ల నెంతయు నిండి
పాయక లయకాలు పాశంబు లనగ 3319
బరగ నిర్జరులెల్ల బరగుట గాంచి
హరుని పట్టియు వాని నవని పాల్సేయ 3320
పందలు వేలు నూపై లక్షలిల్లై
సందడింపుచు నేయ చదల నిండంగ 3321
మరియేయ మరియేయ మంటలొప్పారె
శరకీర్ణమైయొప్పె సర్వలోకములు 3322
ఘూరుమావుల శంభు సూనుదేయంగ
శూరుడేసె సమీరు జొక్కగా నపుడు 3323
అపుడు విష్ణ్వాజ్ఞచే నగ్నిదేవుండు
సపచితంబుగ గుక్కుటాకారమౌచు 3324
ధ్వజముగా నొప్పారె బాహులేయనకు
నజయుడౌనట్లుగా నద్భుతరీతి 3325
కడమేఘమట్లుగా గర్జిల్లి యపుడు
కడుకొని శూరు డాక్రందించి యేయ 3326
ఆదితేయులు భయంబందగా గుహుడు
ఆదిత్య మార్గంబు నందియేయంగ 3327
అంబరంబున వారి యరదముల్ తరణి
బింబద్వయంబుగా బేర్చ నార్చుచును 3328
చక్రంబులో నాగ చాలగిరగిరగ
విక్రమించుచు వాయువేగములతోడ 3629
పాతాళమాది సప్తస్థావరముల
ఆతీరు సత్యాదులౌ నూర్ధ్వగతుల 3330

బ్రహ్మాండముల నెల్ల బరగి గర్జిలుచు
బ్రహ్మాండముగ బోర పౌరుషము వొప్ప 3331
సర్వ జగములు గూడ సంక్షోభమందె
నుర్వియుప్పర వీధు లుబ్బాత లూగె 3332
ఈతీరు నేట్లాడ హెచ్చి శరజుండు
పాతకా నిల్వరా పారిపోకనుచు 3333
అరచంబు తుత్తుమురు సన్నుడౌ నరించ
ధరణిపై నొప్పువాతండేసె గుహుని 3334
బాహులేయుడు ద్రుంచి బహు మార్గణముల
బాహుయుగ్మంబుపై పఱువగా నవియు 3335
అతని కర్కశదేహమంటి పొడిచౌచు
క్షితిరాల దనుజుండు చెలరేగి యేయ 3336
అవి వాని నంటకయె యణగి పోవంగ
నవగణింపక మాయ నంది యసురుండు 3337
ఎగిరిపోపగ గుహుండేగె వెన్నంటి
యగణితంబుగ దైత్యుడతలాది నిఖిల 3338
జగములన్నిటి దాటి చక్రవాళాది
యగము లన్నిట దోచ నంటి యాగుహుండు. 3339
సాయకంబుల నేయ శర్వరీచరుడు
ఆయోధన మొనర్చె బ్రహ్మాండమంచి 3340
అటకేగి శరజుడా యసురుని దాకి
చటులాస్త్రముల వాని సాధకము నేయ 3341
అతడు నాకంబంది యధిరథ స్మరణ
గతి జేసికొని మున్ను గ్రమ్మగా బడిన 3342
జగముల బలములం జరచరజించ
నగణితంబుగ దోచు నసుర సంఘములు 3343
బాణవర్షంబులకా బరగించ గుహుని
గానబడయక పర్వి గణములేక్వంగ 3344

ఈసుపట్టియు నప్పు డీక్షణాగ్నులనె
నాశమున్గావించి నాకులుబ్బంగ 3345
తనచక్రి ఖడ్గాయుధంబులఁ బనుప
అనిధాత్రి నొప్పారు యఖిల రాక్షసుల 3346
నాశనం బొనరింప నాకారి విసిగి
పాశమొక్కటి మాయ బరగించియేయ 3347
విజ్ఞానమున దాని విధము దూలించి
ప్రజ్ఞచే ధాత్రిపై బడ దైత్యునేయ 3343
అంత శూరుడు బార నతని వెన్నంటి
వింతగానేయు చవ్విధి బోవ బోవ 3349
పరగ శూరుడు వేయుపై నెన్మిదైన
అరవింద జాండముల కరుగగా గుహుడు 3350
మరి వెంట నంటగా మనుజాశి కలగి
పరుగెత్తి తన వీర భవ్య మహేంద్ర 3351
పురమున కేగగా బోయె వెనువెంట
మరి శూరుడెదనెంచి మంతనోక్తముగ 3352
అతని మాతను దల్చ అపెయు రాగ
అతడేడ్చి తనుగెల్చు నట్లొనర్చుమన 3353
ఏర శూరా యిట్టు లెంత జేసితివి
తారక జిత్తునుందలచి యల్పునిగ 3354
వదలడురా కృత్తివాసు తనయుండు
అదను దప్పెర వినుమైన నొక త్రోవ 3355
మందరాద్రిని నొక్క మహనీయపాత్ర
యందుండు సుధదేగ సద్దాని పట్టిమ 3356
నీవారు జీవించ నేర్తురర యింక
నీవారి గూడి నీనేర్పు జూపించు 3357
మనిచెప్పి యేగ నాయంబ వాక్యమున
దన గెల్పు నిజమంచు దనమది నెంచి 3358

అతడింద్రలోకమౌ నరదముస్వలచి
క్షితిధరంబును గూర్చి జెప్పి తెమ్మనగ 3359
క్షణము లోపల దేగ గాలి మాత్రమునె
అనుజ పుత్రాదులౌ నందరు లేచి 3360
గదుర ఘోరి కతండు గని పొంగి యెక్క
మదపు సింగము నెక్కి మార్కొనియె పుత్ర 3361
పౌత్రానుజుల సర్వబలములం గూడి
శాత్రవులగాంచి నిర్జర భూతతితులు 3362
పక్షులై హడలెత్తి పాఱుచుండంగ
ఆక్షణంబునవెంచి యమర సేనాని 3363
పశుపతాస్త్రంవేయ బహుపద్రముఖులు
దిశవెల్ల దీపించి దివ్యాస్త్ర తతుల 3364
ఫాలాగ్నులనుగూడ భస్మంబొనర్ప
ఆలోనె మాయమై రందపు గూడ 3365
కూపడొంటిగ నిల్చి సుత్రామలోక
మౌరథంబును బిల్చి యంబికాతనయు 3366
వీరగణముల నెల్ల విపరి బ్రహ్మాండ
పారణ్యముల మధ్యమంపు జేయుమన 3367
శరజుండు దివ్యాస్త్ర సమితిచే నిల్పి
యపుడైన నాయింద్ర యరదమున్ బిల్చి 3369
ఇక నీకు సేకూర వింద్రారి పనులు
ప్రకటితంబుగనంచు బనిపియావలకు 3370
అతని నేయగ నప్పు డసురుడేయంగ
నతి ఘోరమైన నాయసుపుంతు వీక 3371
వాహనంబును డిగ్గి వడి శూలమెత్తి
బాహులేయుని వైప పడగొట్టియతడు 3372
పించిలక్షలు కోట్లు మేటి బాణముల
నించి పంచాస్యమును నేలపాల్జేయ 3373

కాక ఘూక మయూర కంకాళ హంస
కాకోదరాది సంజ్ఞలహెచ్చి రిపుల 3374
చీకాకొనర్చి మూర్ఛల జేసి మరియు
పీక రెక్కల గొట్టి విరిచి కొందరిని 3375
తుండాగ్రమున జీల్చి తునిమి కొందరిని
ఖండించి నఖపాళి గదిసి కొందరిని 3376
చరణ ఘాతములచే బదిపి కొందరిని
నురుమాడి నురుమాడి నూర్పిడి యొనర్ప 3377
శిఖిరూపమున నొప్పి జిష్ణుడేతెంచ
శిఖివాహనుండెక్కి జృంభించి దనుజు 3378
కరవాలమున నేయ కట్టురుంపదితి
ధరరూపమును వేగ దాల్చియేతేర 3379
అబ్ధిరూపంబౌచు నద్దానిమ్రింగ
స్తబ్ధుడై దనుజుండు సాగరంబైన 3380
బడవాగ్ని రూపమై భక్షించె గుహుడు
కడువడి విలయాగ్నిగా వతడురాగ 3381
జలధారయై దాని జల్లార్చె గుహుడు
విలయ మారుతముగా వెడలె శూరుండు 3382
కలచె శేషుండౌచు గౌరీసుతుండు
బలముచే శూరుండు బహు మాయలిచ్చె 3383
భూత ప్రేత పిశాచ భూరి శార్దూల
మాతంగ భల్లూక మహిష రూపముల 3384
డాల్చ తత్ప్రతియౌచు తారకాంతకుడు
గూల్చుచుండగ నిల్చె గూలుచుండంగ 3385
ఈ రీతిగా వార లేడహోరాత్రు
లారటింపుచు బోరి రమిత దర్పముల 3386

గుహుని విశ్వరూప సందర్శనము

అంతపై శాంతుడై యసుమ డొప్పార
వింతగా గుహుఁడొప్పె విశ్వరూపమున 3387
పాద మూలంబులఁ బరగె శైలములు
పాదాగ్రముల నపాం పతులు నఖాళి 3388
ఉడు గణంబులు గుల్ఫ మొప్ప దిక్పతులు
తడయక జంఘాళి తనరగా మునులు 3389
జానువుల్ కల్పాగ్ర సంస్థులై తోప
బూది యూపములయ్యె బొసగ దిక్పతులు 3390
జఘన సంధుల యందు ఛాలె రుద్రాళి
జఘన భాగంబందు సప్తముని వసులు 3391
పక్ష పార్శ్వములందు బరగె మూర్తులును
వక్షస్థలంబున స్వరలె శాస్త్రములు 3392
దిక్కుచల్ మేఢ్రమై దివి గుహ్యముగను
అక్కజంబున నాభియయ్యె నాకంబు 3393
విజ్ఞాన మొప్పె నా విమల రూపమున
యజ్ఞోపవీతమై యలరె గుణాళి 3394
రోమంబులం దొప్పె రూఢిగా సృష్టి
ఆమహాస్థలములె హస్తంబులయ్యె 3395
భుజములందున నాత్మ భూవిష్ణులొప్ప
నిజముగా గళమందు నిల్చె కాలంబు 3396
వదనమందున వేద వరము లుప్పొంగ
నుదయించె నోంకార మొప్పి మూలమున 3397
తరణి చంద్రాగ్నులత్తటి నేత్రములుగ
అరయ మంత్రములెల్ల నాతని కళగ 3398
శ్రవణముల్ దిక్కులై చాలగా సృష్టి
తివుర సంకల్పమై దివ్యతేజమున 3399

కోటిప్రభాకరుల కోటిశశిధరుల
గోటి సంతాపుల గోటితో మీటి 3400

పరమచిచ్ఛక్తి సుబ్రహ్మణ్యుడైన
సురలెల్ల నుతియించుచుండ శూరుండు 3401

కాంచి నిర్విణ్ణుడై జ్ఞాన మార్జించి
యెంచె దనమనమునం దిట్లుదైవాజ్ఞ 3402

తనతేజమున నాదు దైత్యమాయలను
పనిగొన్న యప్పుడైన బడయగానైతి 3403

హరిముఖాదులదెల్పి నపుడైన వీని
నెటుగ లేకుంటినే నెంత లుబ్ధుండ 3404

ఇతడు డింభకుడంచు నెంచితినిగాని
గతిలోకములకంచు కానలేనైతి 3405

మూడుమూర్తుల కాదిమూర్తి యితడన్న
జాడయే నెంచక జడబుద్ధినైతి 3406

ఐశ్వర్య మదమున న్నలయ నాకెట్లు
దృశ్యమౌ నా మహా దివ్యమహిమంబు 3407

నా యేలుబడి యిట్లు నటియించి నన్ను
ఈ యవస్థకు దెచ్చె యింతయేమిటికి 3408

వేయుపై నెన్మిది వెలయు లోకములు
ఆయత్తమయ్యె నీయయ్యయందిపుడు 3409

ఈ మహామహనదై యెసగు తేజంబు
నా మనంబున నేడు నాటె నిజముగను 3410

నా తపానికిమెచ్చి నను రక్షసేయ
ఈ తీరుగా నీత డెసగెను గాన 3411

ఇతనికి నతిసేయ నెంచె నామనము
గతి ఈతడే యంచు గలిగెను నాకు 3412

ఐన నీ ఫలమెల్ల నమర నాయకుల
పూని శిక్షార్హుల న్బాన చేయుటయె 3413

నీ మహాదర్శనం బెసగగా నింక
నా మహాదోసముల్ నశియించె నేడు 3414
అని యిట్లు తలపోయు నట్టి కాలమున
తన రూపమును మార్చి తనపూర్వరూప 3415
మున నిల్వ శూరుండు మొదటి యట్లౌచు
అని యొనర్తు నటంచు హంకారమంది 3416
తనమాయచేనట మహాంధకారమును
గన జేసి ఘోరమౌ కాయమేపార 3417
అదితేయుల హతంబార్చ బైకొనగ
నాదిక్కుగాంచి తన యందైన శక్తి 3418
ఆవాహనముజేసి యసురుని జంపు
మీవంచు బంపనది యినకోట్లతేజ 3419
ఘనలార్భుతంబుగా నంధకారమును
దునియించి రాక్షసుని దునుమరా గాంచి 3420
వనధియందున జేరి ఫలపుష్పయుక్త
ఘనవృక్షమయ్యె లోకమున కన్మొరగి 3421
అది మహాద్భుతముగా నఖిల లోకముల
బొంది జృంభించగా భూరిగుహశక్తి 3423
మూలముగ దెగనేయ మొదటిరూపమున
శూల మొక్కటి దాల్చి శూరుడేతేర 3423
చిటపట ధ్వనితోడ చెలగియాశక్తి
పటపటాంచితముగా బ్రహ్మాండమదుర 3424
అదితులెల్లరు మెచ్చ నసురుని యురము
గడిసి ఫట్టున జించి కాశ్యపిపైచి 3425
ఈ వియద్గంగలో నవగాహనంబు
గావించి గుహునిలో గలసె నాక్షణమె 3426
అంత శూరునిశవం బందుండి కేకి
వింత కుక్కుటములై వెడలి యా గుహుని 3427

పాదంబులను వ్రాల బాహులేయుండు
ఆదరింపుచు వాటి నగ్ని వాసవుల 3428
కవగతం బొనరించి యఖిల లోకముల
కవగతంబుగ నప్పుడాకుక్కుటమును 3429
ధ్వజముగా సల్పి యావల మయూరమును
నిజవాహనము సల్పె నిర్జరుల్ పొగడ 3430
వీరబాహుండాది వివిధ సేవకులు
తారకజిత్తు నత్తరి వేడ్కఁగొల్వ 3431
ధాత విష్ణ్వాదు లందరు గాంచి మ్రొక్క
ఆతండు దయతోడ నందరిని గాంచె 3432
వారు తేప్పుచు బోయి షాణ్మాతురుండు
శూరుని జంపిన చొప్పెఱింగింప 3433
అతని పట్టపుదేవి యగు పద్మకోమ
లత ధాత్రిబడి సాధు లక్షింప నేగె 3434
అతని పుత్రుండు మున్నబ్ధిలో జొచ్చి
బ్రతికి మీనంబైన వరహిరణ్యుండు 3435
జనక మాతలనట్లు చనిపోవుటెరిగి
తనవారికై దుఃఖ తప్తుడై తుదకు 3436
ధ్వజవాహనములుగా తండ్రి జీవాత్మ
భజియించు టెఱిగి యాపనికి మోదించి 3!37
తనవారికెల్ల నూర్ధ్వ క్రియల్ సల్పి
చనికావ్య శిష్యుడై బాలవిజ్ఞాన 3438
మును బొంది తపియించి మోక్షమార్జించె
తననులోకంబెన్నదైవాజ్ఞ కతన 3439
వీరబాహుని బిల్చి విబుధ సేనాని
శూరనిర్బంధాన శోకింపుచున్న 3440
అట్టి జయంతాదులైన నిర్జరుల
కట్టులఁ విడుపుమీ కాగనాయాజ్ఞ 3441
ఆన నాతడప్పుడే యట్లొనర్పంగ
ఘనమైన గుహునాజ్ఞగా వారలొప్ప 3442
అమృతము నురియించి యా జన్య ధాత్రి
గమనించి తనపక్ష ఘనుల నందరను 3443

జీవింపగా జేసి శివ శివాత్మజుడు
ఆపీఠ మాహేంద్ర మద్రిలోజేర్చి 3444
సురఘాత జాలముల్ జుట్టి సేవించ
గరిమ జేరెను సంధి ఘన పత్తనమును 3445
ఆరాత్రి వసియించి యరుణోదయమున
గౌరవంబున సర్వ గణయుతుండౌచు 3446
తనమయూరము నెక్కి తగ సమ సంబు
లను గాంచుచును పోయి లక్షింపవేడ్క 3447
అపరశైలంబునం దతడుంట గోర
నపుడు దేవతలెల్లరా విశ్వకర్మ 3448
గన నాతడానగం బందు సుద్యాన
మణి విరాజిత దివ్య మహిమ కల్యాణ 3449
గోపుర ప్రాకార కుడ్యాంచితంబు
దీపిత ఫలపుష్ప దేశీయ వస్తు 3450
విరచితంబౌ పురము వేడ్క నిర్మింప
పరివార యుతముగా బాహులేయుండు 345
అందు దానివసించె హాయిగొల్పంగ
బృందారకులు గోర పురుహూతు డపుడు 3452
భావమందున నెంచి వర నిజపుత్రి
దేవసేనను దెచ్చి దివ్యసేనాని 3453
కియ్యవేడగ నాత డెంతయు నొప్ప
అయ్యెడ సురశిల్పి యట దివ్యరత్న 3454
మణులచే కల్యాణ మండపం బొంపు
గనజేయగా దివ్యగణము మౌనులును 3455
మరిలోకముల నొప్పు మహనీయులెల్ల
హరి శతానందాదు లైన సురవరులు 3456
రాగ దివ్యాసనాల్ రహినిచ్చు నంత
వేగ వచ్చిరి యుమాభీము లావట్ల 3457
తలిదండ్రులకు మ్రొక్కి తారకాంతకుడు
నలరించె తనతండ్రి నంబను గూడ 3458

కుమార స్వామి వివాహము

దివ్య వాద్యములెల్ల ధిమిధిమిమ్రోసె
దేవదేవాదులకా దీర్చి మోదించ 3459

సుర సురాదులగూడ చూచి సేవించ
నరసి సంయమిలోక మాశీర్వదించ 3460
గంభీరముగ దేవ గానముల్ హెచ్చ
రంభోర్వసులు గూడి రక్తిగా నాడ 3461
అరుణ చంద్రులు ఛత్రి మచట బట్టంగ
వరుణ దేవుడు బార్శ్వ వర్తియై కొలువ 3462
మాతరిశ్వుండు వింజామరం బేయ
పీతాంబరుడు హెచ్చుప్రేమ జూపింప 3463
పరమేష్ఠి లోనైన బ్రహ్మ లెల్లరును
వరుసగా వేదాశీ పనసల జెప్ప 3464
తక్కిన దిక్పాల తతులు మోదమున
చక్కబెట్టగ పెండ్లి సామగ్రిలెల్ల 3465
వీర బాహువు భక్తి వెల్ల పూజించ
వారక నవలక్ష వరులు గీర్తించ 3466
అల సురాంగన లెల్ల రారతుల్ బట్ట
సలుప నృత్యంబు లప్సర లెల్ల లక్ష్మి 3467
వాణితోగూడి దివ్యముగ కల్యాణ
గానంబొనర్పగా గాంచి మఘవుండు 3468
అంచితంబుగ లోక మంతయు మెచ్చ
క్రౌంచఘ్ను పాదముల్ గడిగి యాతీర్థ 3469
మును తాను బొంది సమ్మోద మేపార
ఘనుల కెల్లరకిచ్చి కార్తికేయు నట 3470
గంధపుష్పాక్షతా గరు ధూపదీప
సందీప్తుగా జేసి సాగిలిమ్రొక్కి 3471
మధుపర్క మిచ్చియా మహదేవు సుతుని
వధువుతో గూర్చగా వాణీశు నాజ్ఞ 3472
గళమున దివ్యమాంగల్యముఁ గట్టి
కలప పుష్పమాల కంఠమండగ 3473
శతమన్యు పుత్రియా సభయందు దివ్య
పతిమ్రొక్కి వైచె నొకమాల గుహునకును 3474
అవిరళంబుగ నగ్ని కట ప్రదక్షిణ మించ
ధవు పత్నులకు నరుంధతిని జూపించె 3475

తలి దండ్రులకు మ్రొక్కి తన్మయుండౌచు
పలికి వారల గుర్తిచ్చి యీ శిష్యులిడిరి 3476
ఆశర్వ శర్వాణు లావాంఛ మేగ
ఈశు పట్టమున భక్తి యెసగగా సర్వ 3477
విషయముల బూజించి పెద్దలనెల్ల
రథమెక్కి పీఠ సారథ్య మేపార 3478
తనయత్త మామల ననియించు వేడ్క
మనమున దలపోసి మఘవునితోడ 3479
అమరావతికి జేరి యచట సౌఖ్యమున
నమరాళి సేవించ యానంద మొప్ప 3480
సురగణయుంతాది సంవృతుండౌచు
పరిహాసముల నొప్పు బావలతోడ 3481
గంధర్వ గానముల్ గాంచి మెచ్చుచును
బంధురంబగు నాట్యభక్తి గన్గొనుచు 3482
ఇందొక్కి పచారంబు చెన్నెయాగొనుచు
ఇందర్తి బ్రహ్మానంద ఈశ్వరానంద 3883
ములహెచ్చి పత్నితో మోదమేపార
గలసి కొన్నాళ్ళుండి ఘనవాస మరుగ 3484
తలచ జిష్ణుండను తన పత్నితోడ
పిలిసిల్లి సౌంధిగ వీరబాహుండు 3485
శక్తితో సేవించ బంధువుల తోడ
శక్తిధరుడును వేడ్కగనె వాసమునకు 3486
ఇది కథా సారాంశ మింతయు దీని
ఇమిడు వారును భక్తి శాలురై వినెడి 3487
వారు వ్రాసెడి వారు పఠించు వారు
వారు వారల గొల్చువారు తద్బంధు 3488
వర్గంబులును గూడ వసుధగా వేడ్క
నిర్గమింతురు శక్తి నెలవున కొప్ప 3489
అంతియేగాక నీయవని యందొప్పు
అంతకాలముగూడ నైశ్వర్యసిరుల 3490
పరలు చుండగ వారి వంశంబు నందు
కరుణించి చిచ్ఛక్తి కలిగి యొప్పారు 3491
అయ్య మీకెల్లరకు నంజలి మొనర్చి
నెయ్యంబుగా దీని నిలుపుచున్నాడ 3492

ఇది శ్రీ నంపూరివంశ పయఃపారావారరాకాసుధాకర బుధజన
విధేయ నృసింహయామాత్యపౌత్ర శివరామయామాత్యపుత్ర
లక్ష్మీనరసింహరాయ కవి విరచితంబైన శ్రీ శ్రీ
శక్తి పురాణమందలి అంత్యభాగము
సమాప్తము

మాతృశ్రీ ప్రింటర్సు, బాపట్ల. ఫోన్ : 68

జనకు డుం
కనుక బంధ

నయమున
భయమంద

శాశ్వతుండు
యైశ్వర్య

శిక్షింపదే క
దక్షుండో న

జన్నంబు
గ్రిన్నన దీ
పరమేష్ఠి
పురి కాలుచు

అనుమానమే
పని మృత్యు
అతని మహ
కతన సర్వం

అనవొప్పి వ
తసతప్పు మ

సర్వమంగళ
గీర్వాణ వాద

అంత పరిధా
సంతతుల్ వే

చక్కని ఫల
నక్కజంబుగ

జననిగా భావి
కని యక్షతల

జనకు డుండెనె వాని సము లెవ్వరుండ్రు
కనుక బంధువు లెట్లు కలుగు చుండెదరు 1986

నయమున నాథాధి నాథుని గాంచి
భయమంద కుండునె బ్రహ్మాండమెల్ల 1987

శాశ్వతుండును జగచ్ఛయ నేతయైన
యైశ్వర్య డనువాని కధికమెందుండు 1988

శిక్షింపదే కర్త క్షితి దుష్టజనుల
దక్షుండొ నర్చదే త్ర్యక్షరహితముగ 1989

జన్నంబు శ్రుతి వీడి చపల మార్గమున
గ్రన్నన దిట్టడే కాలకంధరుని 1990

పరమేష్ఠి బొంకడే పశుపతి ముందు
మరి కాలుడును నేనె మహిమడ ననడె 1991

అనుమానమేల నా యభవుని దూరు
వని మృత్యు రూపమై పఱువెంట జగతి 1992

అతని మహాశక్తి నర్పించు పనుల
కతన సర్వంబును గాంచు నెవడైన 1993

అననొప్పి వారికా యమ్మయుమ్రొక్కి
తనతప్పు మన్నించ తగవేడి కొంచు 1994

సర్వమంగళ నియ్యి సమ్మతించంగ
గీర్వాణ వాద్యముల్ గెలకుల మ్రోసె 1995

అంత పరిహాసంబు నటసేయ మాని
సంతతుల్ వేర్వేర సతులను .గూడి 1996

చక్కని ఫలమూలా సర్వమంగళకు
నక్కజంబుగ నిచ్చి యంతరంగముల 1997

జననిగా భావించి శర్వు కామినిగ
కని యక్షతల జల్లగా నగేంద్రుండు 1998

మోదించి భక్తితో మ్రొక్కి శుభలగ్న
మావరంబున జెప్పు డనగ వారెంచి 1999
మానక శశి రక్ష మంగళప్రదము
మౌని పొంతన మైత్రి లోదవి జామిత్రి 2000
గుణశుద్ధి నొప్పు ఫల్గుణి యందు మకర
ఘన లగ్నమై యొప్పు గౌరీ వివాహ 2001
మని తెల్పి వారెల్ల నతని వీడ్కొనుచు
చనిరి కైలాస మా శర్వునకు దెలుప 2002

గౌరీశంకరుల వివాహ ప్రయత్నము

అంత నా హిమవంతు డాప్తులతోడ
మంతనం బొనరించి మైనాకు గాంచి 2003
ఓ కుమారా యిద్ది యొప్పు శివహౌను
లోక సర్వస్వ మా లోకింప వచ్చు 2004
లోప మొందగరాదు లోకోత్తరమును
ఈ పెండ్లి మనము గావింపగా వలయు 2005
అని తెల్పి బుధ శిల్పి నప్పుడ పిలిచి
వినిపింపగా నతడు వెంటనే పూని 2006
వైశాల్యమై రత్నవర చిత్రితముల
కౌశలంబైన ప్రాకార ముల్గలుగ 2007
సురుచిర నవరత్న శుభతోరణముల
కరము శోభిలు గవాక్ష ద్వారములును 2008
వెలుగు ముత్యాలు సద్విధ చిత్రితముల
లలితమై యొప్పారు లావణ్యములను 2009
రవిబింబ చుంబిత ప్రాకార దీప్త
ధవళమై యొప్పారు ధ్వజచిహ్నములను 2010
కలుము లొప్పారు చక్కన పద్మరాగ
ముల కోటి సూర్యసమ్మదమైన పెండ్లి 2011

మండపంబు ఘటించి మధ్య నవరత్న
మండిత పీఠముల్ మత్స్యాకృతముగ 2012
వేది యొందొనరించి విలసిల్లు నట్టి
ఆదర్శితము తెన్నొ యమరించ మించ 2013

గౌరీదేవిని పెండ్లి కూతును జేయుట

హిమవంతు నాజ్ఞచే నిందీవరాక్షి
ఉమ పెండ్లికూతుగా నొనరించ నెంచి 2014
మంగళోచితమైన మగువ లగ్నమున
మంగళ వాద్యముల్ మరిమరి మ్రోయ 2015
నమరు పీఠిని ప్రాఙ్ముఖాసీన జేసి
ప్రమద లొప్పగ బాడి రమణీయముగను 2016
సంపంగి నూనెతో సర్వమంగళకు
ఇంపుగా దలయంటి యిడిమేన నలుగు 2017
ఘనమైన శ్రీ గంధకలివోసి కురుల
కొనగోరులను దువ్వ కోర్కెతో జలక 2018
మండపంబున నొక్క మణిపీఠమందు
హండోదకములతో నపుడు శాంకరిని 2019
జలక మాడగజేసి సర్వ తీర్థముల
జలముచే పరిశుద్ధ శాంతి గావించ 2020
పరిమళంబుల గూర్చి బ్రాహ్మ సూక్తముల
విరివిగా పఠియించి వృద్ధ విప్రులును 2021
ముని పత్నులును దైవముదితలు గూడ
అనువైన యా వటము లాపె కొనగూర్చి 2022
అంత నల్లన దేహమందు దడియొత్తి
వింత కౌశేయ మాపెకు గట్టనిచ్చి 2023
వరపీఠి నుంచి యా వపు పంకమలది
సరసిజ ముఖులెల్ల సరసోక్తులాడి 2024

మొలుపారు నూపురంబుల బెట్టి యంత
నలలితంబగు కాంచి జఘనమందొప్ప 2025

కలితకేయూరకంకణ హారతతుల
నలరించి బహువిధంబైన భూషలను 2026

మణిమయంబైన కమ్మలు వెల్గ చెవుల
నొనగూర్చి మణిసత్తు నొప్పగా జేసి 2027

సర్వావయవముల సరగ నీరీతి
సర్వజ్ఞు పత్నిని సవరించి మోదమున 2028

విరిమాలలను వైచి విరిబోడులెల్ల
మెరుగు కజ్జలమును మృదువుగా బెట్టి 2029

పచరించ తిలకంబు ఫాల భాగమున
సచరాచరంబెల్ల శాంకరిని గాంచి 2030

సొమ్ము లీయమ్మకే సొబగౌను గూర్చ
సొమ్ముల కీయమ్మ సొమ్ము సుమ్మింక 2031

గిరిశున కీవెయే గృహిణియౌననుచు
మురియగా గిరిరాజు మునులతో గూడి 2032

అరయగా కైలాస మపుడేగుదెంచి
కరమొప్ప నందీశు గాంచి తదాజ్ఞ 2033

చని సనకాదు లచ్చట గొల్వ దివ్య
మణి పీఠమున నొప్పు మహనీయుగాంచి 2034

ప్రణుతించి దేవ నాభాగ్యంబు కతన
ఘనమైన మీ సేవ గాంచి నా నింక 2035

రక్షించి పెండ్లికై రమ్ము నాపట్టి
నక్షయంబుగ వివాహము గమ్ము దయను 2036

అని వేడు గిరిరాజు హసనోన్ముఖమున
గని యట్లయని మహా కరుణతోననిపి 2037

హరుడంత నందీశు నప్పు డీక్షించి
ధరపిపీలికలాది ధాతయగుదాక 2038

శివుని పెండ్లికి నందీశ్వరు డందరిని పిలుచుట

పిలుపు లేదనువారు పృథివి లేకుండ
పిలుపుమీయింక నా పెండ్లి కెయనిన 2039
అతడు కన్నులుమూసి యాత్మలో సర్వ
మతికించి యేకాగ్రుడై మహాభక్తి 2040
అణువునంటుచు ధాతనందెడుదాక
గని సర్వమును భర్గు కల్యాణమునకు 2041
దండో యనుచు బిల్వ రసివచ్చిరెల్ల
మండలాంచితులును మంత్రించినట్లు 2042
మటి మహస్తశములు మకరాలయములు
సరితులు గిరులును సరగ వృక్షములు 2043
వనదేవతలు సర్వ పశుపక్షిలోహ
ఘన బలాహక కలాకాష్ఠముహూర్త 2044
దినయామ ఋతుపక్షతిధి మాసవర్ష
లొనరగా ప్రళయంబులోజయుగ్మములు 2045
ఇల మహాక్రతులును ఇంద్రియంబులను
కలమంత్ర తంత్ర యజ్ఞములు పుణ్యములు 2046
ధర్మార్థ శౌచ శాస్త్రములు సత్యములు
కర్మలు భూతముల్ కారకంబులును 2047
ఏమని చెప్పుదు నెంత వర్ణింతు
నీమెయిసర్వంబు హేరాళముగను 2048
అవిరాళానందంబు లంది శివశివుల
శివము గాంచగరాగ శివుని శైలాది 2049
ఒక్కొక్కరినిశర్వు కొనరగా జూపె
చక్కగా వేర్వేర చరితముల్ దెలిపి 2050

హరుని కటాక్షంబు నందజేయుచును
మరి వారలిచ్చు సన్మణిహారరత్న 2051
భూషణాదులు శర్వు భూనజేయుచును
తోషణంబై యుండ ద్రుహిణాంత మొప్ప 2052
కరము కైలాసంబు కళకళలాడె
మొరసె కాహళఢక్క మురజడిండిమలు 2053
పరమేష్ఠిలోనైన బ్రహ్మలయదెంచి
తరియయ్యె జాగేల తర్లుకీ యనగ 2054

ఈశ్వరుడు వివాహమునకై తర్లుట

నిస్సాణశృంగాది నిర్ఘోషలెల్ల
దుస్సహంబుగ మ్రోయ దూరశేషులు 2055
వేణువీణాంచిత విద్యాధరాది
గాన నృత్యాదులు క్రమముగానొప్ప 2056
రజతాద్రి నొప్పారు రవముచే నాడు
గజిబిజియయ్యె లోకములెల్ల నంత 2057
మార్గంబులను పంకుమదగంధ తావి
నిర్గమించగ-శోభ నేస్తమాచుండ 2058
కలితమౌ తావి మార్గముల సచ్ఛత్ర
ముల నీడలను జిత్రముగ వచ్చువారు 2059
మరిమనోవేగ సమ్మానితంబైన
హరులపై దామెక్కి యాడించువారు. 2060
కైలాస తుల్యమౌ ఘన మదేభముల
చాలనొప్పుచు ప్రక్క సాగెడివారు 2061
నిస్తంద్రముగ నొప్పు నియమానుకూల
స్వస్తి సూక్తంబుల జదివెడివారు 2062
పసిడి బెత్తంబులు బట్టి పార్శ్వముల
సమితి నట్టట్టుగా నడ్డెడువారు 2063

లలిత గంధర్వమేళములొప్పు చోట్ల
నలలిత విశ్రాంతి సరిజూపువారు 2064
ఈరీతి వారెల్ల హిమగిరి జేరి
జారుభూరౌనట్లు బాకాలనూద 2065

శివుని కళ్యాణ ఘట్టము

హిమవంతుడెఱిగి దా నెదురేగుదెంచి
క్రమముగా వరపూజ గావించిదెచ్చి 2066
ఘనమైన విడుదలం గ్రాలజేయంగ
సనకాదులట లగ్న సమయమ్ముదెలుప 2067
ఘనరత్నమయ పాదుకాదులన్ దాల్చి
దినకరాంచిత కోట్లదివ్య తేజమున 2068
శృంగద్వయ విరాజచిత్ర నవరత్న
సంగతుండును భూష భూషితాంగుండు 2069
నైననుక్షంబుపై నభవుదొప్పంగ
పూని బ్రహ్మాదులప్పుడు వేదసూత్ర 2070
ములజెప్ప దేవతామునినాధులెల్ల
సలలిత లాజ లక్షతల జల్లంగ 2071
హారతుల్ బట్టగా ఆనందమొప్ప
నారదాదులు మహానందముగబాడ 2072
అంతలో గిరిరాజు యఖిల బంధువుల
నెంతయు గొనియేగి యీశ్వరునిగూడ 2073
గోపురప్రాకార కూట సౌధముల
సోపానముల దాటుచును బోవుచుండ 2074
హిమవంతు జామాత నీక్షించువేడ్క
తమ మహాదివ్య సౌధములందు బొల్చి 2075
కని మనపుణ్యంబుగాదె యీ భర్గు
షునము గాంచితి మంచు మదిపొంగువారు 2076

వాహ్వా యెంతటి భాగ్యవంతుడీ పర్వ
తాహ్వయుండీ యల్లు నందెననువారు 2077
అంబకెంతటి భాగ్యమబ్బెనో గనుకు
అంబరకేశ మోహాపు రాణియయ్యె 2078
ననువారు హిమవంతు యల్లుని వేగ
కనువేగమున నలంకారముల్లార 2079
కొందరప్పుడు చీరకొంగులనీడచి
నందిళ్ళకాంచీల నవరించి కొనుచు 2080
కొనగోళ్ళకాటుకల్గొని దాని మరచి
యునుచుచు వస్త్రాల నురికెడివారు 2081
కురుల బుష్పంబుల గూర్చుచు లేచు
తరి ధాత్రిరాల గొందరు బయ్యలెత్త 2082
పతుల కౌగిళులాపి పరుగెత్తు వేగ
గతికి పైటలు జారు ఘర్మముల్ గ్రమ్మ 2083
నీరీతి వారెల్ల రీశుని గాంచ
గోరి సర్వస్వమా గోలలో మరచి 2084
అల్లదే హిమవంతుడన పుణ్యవంతు
డల్లునిగాగాంచె నీ యభవు ననుచుండ 2085
గిరిసుతా గిరిరాజు గేహా మధ్యమున
కరిగి యక్షంబు నందుండి దిగిన 2086
హరిరత్నమయ ములౌ నట్టి పాదుకుల
బరువ నధిష్ఠించి వానికై దండ 2087
గొనుచు మై నాకుపై కుడిహస్తముంచి
చనుచుండె సురలెల్ల జయజయ మనగ 2088
అంతకాంతకు వగ్రమందు శైలాది
యంతలో ఘనవేత్రహస్తుడై యొప్ప 2089
శివుని వాక్యములకై చెవియొగ్గిపద్మ
భవుడు నమ్రతతోడ పల్కుచుండంగ 2090

అరిగి కల్యాణ గేహద్వారమందు
హరుడు నిల్వగ నెల్లరపుడంచితముగ 2091
హరునకు నర్ఘ్యపాద్యంబులు నొసగి
మరి హారతులుబట్ట మహనీయమునను 2092
కక్ష్యాంతరములెల్ల గడచి తద్గేహ
కక్ష్య మణిమయములై గ్రాలుకంబముల 2093
తరణికోటిప్రభల్ తనరు నవరత్న
గరిమ నొప్పు వివాహ గద్దియనుజేర 2094
కాలాగ్నిలోనైన గణనాధులెల్ల
శూలి బరివేష్టింప సురలు లోనైన 2095
వారెల్ల వరుసగా బరగు పీఠముల
జేర ముత్తైదువల్ శివుని సన్నిధిని 2096
పాడ దివ్యంబుగా పెండ్లిపాటలను
వేడు లోకములెల్ల వృషభవాహనుని 2097
చేత గణపతిపూజ చేయించి మరియు
నాతల శుభకర్మలన్ని చేయించ 2098
మేనక లోకముల్ మెచ్చ పార్వతిని
పూని దివ్యాంబర భూషణోచితగ 2099
చేసి యుత్సవముతో శివవాద్యములను
భాసిల్లు కల్యాణపరగీతలొప్ప 2100
మెల్లమెల్లగ దెచ్చి మీఱు మోదమున
నల్లుని దరిని రత్నాసనంబందు 2101
నివసింపజేయగా నిండారుభక్తి
నవిరళానందంబు నందె జగమెల్ల 2102
సురలు మౌనులుగూడ చూడ గిరిరాజు
మరియు ధాత్రాజ్ఞ నా మహదేవుపాద 2103
కంజముల్ దివ్యోదకంబు దనపత్ని
రంజితంబుగపోయ రహితోడగడిగి 2104

తత్త్రయమును వేడ్కఁ దనశిరంబందు
అత్తమేనక శిరంబందుననుజల్లి 2105
శేషమానసభవారి శిరములజల్లి
పాషికంబులగట్టి భవ్యమంత్రోక్తి 2106
మధుపర్కములనిచ్చి మరి పుష్పమాల
లధికంబుగా వైచి హారాదులొసగి 2107
రమణించు దివ్యధారా పూర్వకముగ
అమలత సల్పె కన్యాదానమపుడు 2108
అంతపై సర్వ వాద్యంబులట మ్రోయ
సంతసంబున మహా జయనాద మమర 2109
పాణిగ్రహణమొప్పు వారగా శివుడు
ఘనభోంతరము బహ్వొంగగాజేసె 2110
ఈరీతి లోకంబులెల్ల నాయీశు
గౌరీవివాహ సంగతి మోదమయ్యె 2111
అచట బ్రహ్మయు వివాహంబందు నగ్ని
పచరించగాజేసి పరచి దర్భలను 2112
పరగ వహ్నికుదీచిభాగాన దర్వి
మరి యాజ్యపాత్ర యామాడ్కిఁ బ్రోక్షణము 2113
పూర్ణపాత్రయు నట్లెపూరించి కుశల
నిర్ణయంబుగనుంచి నెక్కొనుచునగ్ని 2114
మరిలాజలనుచేర్చి మంత్రయుక్తముగ
గరిమహోమంబొప్పు గలుగ జేయించి 2115
పదసప్తకము సతీపతుల బోజేసి
పిదప నార్యకరంబు భీముండు పట్టి 2116
గాజేసి యట సన్నెకలును ద్రొక్కించి
ఓజప్రదక్షిణం బొప్ప సేయించి 2117
ఉచితాసనంబులం దొప్పగాజేయ
సచరాచరంబెల్ల సంతసమునొందె 2118

పరమేష్ఠులును సురల్ పద్మనాభుండు
మరి మునుల్ గల సర్వమహనీయతతులు 2119
మ్రొక్కగా శివ శివుల్ మోదించి కరుణ
నెక్కొనకైలాస నెలవు జేరంగ 2120

రతీదేవుని శివుడనుగ్రహించుట

తలచుచుండగను గందర్పు నర్ధాంగి
నిలిచి దుఃఖించుచు నెమ్మిప్రార్థించి 2121
నంతమెల్లగస్వల్పు నార్యకనుసన్న
సంతసింపుచు రతీ సాధునీభర్త 2122
నీకు సాంగుండౌచు నిను మోదపరచు
గాగ నెవ్వరికిని గ స్పటకుండు 2123
పరగరాబోపు ద్వాపరయుగంబందు
హరియైన శ్రీకృష్ణుడైన తేజమున 2124
పొసగ రుక్మిణియందు పుత్రుడై పుట్టి
వసుమతిపైనొప్పు ప్రద్యుమ్నుడనగ 2125
ననిన రతీదేవి యపుడు మోదించి
తనభర్తతోనేగె దనలోకమునకు 2126
మరియు నాశివశేష మధుపర్కమెల్ల
హరియజాదులు భక్తినపుడు గైకొనగ 2127
గరిమ మోదించి యా గంగాధరుండు
మురియుచు నందీశుమూపరముపై దరలి 2128
యగజాత్మతోడ దన యావాసమరిగె
గగన మార్గమునందు గరుణతో చనుడు 2129

శివ కల్యాణ ఫలితం

సూతడా మౌనులంజూచి యిట్లనియె
సీతిరుగా నొప్పు నీవు కల్యాణ 2130

మెవరేని భక్తితో నెలమిపఠించ
నవివేకియైన మహాపూజ్యుడౌను 2131
పుత్రార్థులకు గూర్చు పుత్రసంతతుల
క్షేత్రకాములకు క్షేత్రముల్ గూర్చు 2132
కన్యార్థులకుగూర్చు కన్యకామణుల
సన్యాసులకు మహాజ్ఞాన మొనగూర్చు 2133
ఈ విధంబున ధాత్రినెసగి యంత్యమున
దేవి సన్నిధులోడు తేజరిల్లెదరు 2134
ఇది విన్న మాధవుం డిందిరనుబొందె
నిదివిన్నవిధి వాణి నెంతయు బొందె 2135
శివిరె నింద్రుడు శచీ దివ్యనాధుడుగ
అపని గౌతమమౌని హల్యనటబొందె 2136
ఈ మహత్వంబునే నెంత వర్ణింతు
నా మహాపరమేష్ఠి కలవిగాదనిన 2137
అనగ మౌనులు పల్కిరా సూతుగాంచి
వినిపింపు శివగాథ విస్తృతంబుగను 2138
వ్రతములు క్రతువులు భవ్యయజ్ఞములు
క్షితి మహా తపములు క్షేత్రవాసములు 2139
ఎన్నియైనను దీనికీడౌనె ధాత్రి
అన్నన్న మాకిదేయౌను తపమనిన 2140
వినువారలీరీతి వీనులదోర్చ
వినుపించువారికిని విందౌనుగాదె 2141

శివపార్వతులు సంతోషముగా నుండుట

వినుడిక పైకథా విధము విను
మునులార బ్రహ్మ సమ్మోదమొదీన 2142
శివుడంతిపుర ప్రవేశించి శివతోడ
నవరత్నసింహాసనములందు మరిము 2143

ఉద్యాన వనములం దొప్పు హర్మ్యముల
హృద్యమౌ దివ్య సెలయేటి పులినముల 2144
నగణిత సౌఖ్యంబు లందు చుండంగ
యుగములు క్షణములై యోగాడు చుండ 2145
అంత నాసురలెల్ల రపుడు వైకుంఠు
చెంత జేరగ నందు జిష్ణు డిట్లనియె 2146
శంకరుండనె మున్ను శర్వాణి గూడి
పొంకమ్ముగా నొక్క పుత్త్రునింగాంచి 2147
దుష్ట రాక్షసకోట్ల దుర్నిశ్చదతు నంచు
కష్టముల్ మనకొప్పెగాని యాహరుడు 2148
ఈనరికి నాకృత్య మేమియుగూడ
పీనమేనియును గావింప లేదయ్యె 2149
అన విష్ణు డది నిజంబగునైన వాని
మనసెట్టు లుండెనో మఱి బరీక్షించ 2150
గల వాని బనిచి యా ఘను మార్గమెఱిగి
తిలకించెదము గాక తెలగెద్దియైన 2151
ననయజుండది యట్ల యౌనంచు బవను
గని పల్కె నింకనీ కార్యంబు నీకు 2152
దక్కె నేరికిగాదు తప్పకుండంగ
ముక్కంటి గుర్తించ బోవుమా యనగ 2153
నాత డుల్కుచు బల్కె నాపుష్పబాణు
డా తీరుగా బోయి యధ్వానమయ్యె 2154
నట్టు నేనును బోవ యౌను రెండవది
గట్టువిల్తుని నాకు గాదు గుర్తించ 2155
అన కేశవుండనియె నంగజుం డపుడు
మునియౌచు సనకాది మునులతో గూడి 2156
యుండు నాతనిజేరె యువిదతో బోయె
మండె యాతనికొండల్ మఱియట్టుగాదు 2157

భయము లేదిక నీకు భవుని మానసము
రయమున గుర్తించి రాగ నీకన్న 2158
ఘనుడెవ్వడును లేడు కార్యార్థి వగుము
చనుమన్న విధిలేక శ్వసను డొప్పి కొని 2159
ఘన మార్గమున నేగి కైలాసమచట
గని భయంబొప్పగా గంపించ మనము 2160
హాట నికేతనము కయదెంచ గూఢ
పటజే యోచించు నా సమయ మంచతని 2161
లీలలన్నియు నాత్మ లిఖియించినట్లు
కైలాది గుర్తించి చాలునో యనిల 2162
చోటని రీతిగా శుద్ధాంత మిట్లు
చేడో యెదపేల ఛీ నిల్వ మనిన 2163
భయ విచేతస్కుడై పవమానుడపుడు
నియముగా వినతుడై నలుగడల్ గాంచి 2164
తిసరాక మూలమంతయు విన్నవించ
గని నోటమూసికొని కదలి పొమ్మనగ 2165
మరలి వచ్చిన సురల్ మహిత మోహమున
హరగౌరులెట్లుండి రన సిగ్గు పడుచు 2166
కైలాది నను నాచ శంభుని గనక
నీలీల మరలి యేతెంచి నా ననగ 2167
విబుధాళిఖిన్నులై విధిదూఱుకొనుచు
గబగబయేగి రాకైలాసమునకు 2168

దేవతలు శివుని దర్శించుట

నందీశ్వరుండట్టి నాకులం గాంచి
ఎందుకిట్లువచ్చి తీరు దెల్పుడన 2169
పలికె గోవిందుండు భర్గుగన ననగ
సలలితా మోదుడై శైలాది లోని 2170

కరిగి దివ్యులరాక నంతయుదెలుప
మరి మోదమంది యామహాదేవుడపుడు 2171
రావించి పీఠముల రంజిల్లజేసి
మీవచ్చిన విధంబు మేలుదెల్పుడన 2172
నీకు వందనమయ్య నీ వన్నియట్లు
లోకరక్షణ యందు లోలుండవౌచు 2173
పుత్రునింబుట్టించి భూరి నిర్జరుల
శత్రులంబోకార్చు చాయ గనుమనగ 2174

ఈశ్వరుడూర్ధ్వ రేతస్కుడై కుమారుని బుట్టించుట

కరుణించి యప్పుడా ఖండపరశుండు
తిరమౌ పరాశక్తి తేజంబు నెంచి 2175
మరి యూర్ధ్వ రేతస్సు మహనీయముగను
ధరియించి షడ్వక్త్ర ధారియై వామ 2176
భాగ మందున నొప్పు భగవతి నాంచ
నాగంతుకంబుగా నభవుతేజంబు 2177
కోటి సూర్యులకాంతి గోట మీటుచును
కోటిబడబాగ్నులం గుంటు వెట్టుచును 2178
దశదిశల్ బర్వి నత్తఱి సురల్గాంచి
అశని పాతంబైన యట్లుగా బరవ 2179
వారి నెల్లరగాంచి వామదేవుండు
కోరి దానిని శాంతిగూర్చి దేవతల 2180
వాయు పవనులబిల్చి వహియించి దీని
నాయాజ్ఞగొనుచు గం నదీ ముఖ్య 2181
కూల మందున నొప్పుగూరు శరమందు
చాలజేర్చుడటన్న చాల కున్నంత 2182
నగు మొగంబునగాంచి నాగభూషణుడు
అగు మీకుబలము నాయాజ్ఞచే ననగ 2183

అనిలాగ్నులప్పుడా యభవుని పదను
గొనిచచ్చి చెడి యెల్లా గొనిపోయిపోయి 2184
మందాకినీ ద్వీప మధ్య స్థలమున
సుందరంబై మహా శోభతో నొప్పు 2185
శరకాననమునందు చక్కని కమల
వరమందు భవునాజ్ఞ వారుంచి రపుడు 2186
ఆకీయ తేజంబు నందుంచి యపుడు
ఆపరంబుగ బుట్టె నారు వక్త్రముల 2187
ద్వాదశహస్తుడై పాదద్వయమున
నాడిచిచ్ఛక్తి మహామూర్తి యపుడు 2188

షణ్ముఖుని షట్కృత్తికలు పెంచుట

అప్పుడా దివినుండి యలరులు గురిసె
గొప్ప వాద్యములనుగూడ మొరయంగ 2189
శౌరి షట్కృత్తికా సమితిని బిల్చి
మీరలీపసి బాలు మించు ప్రేముడిని 2190
పాలిచ్చి పెంచుడిది భవునాజ్ఞయనగ
పాలు చేపంగ నా పద్మాక్షులపుడు 2191
పాలిచ్చి పెంచగా బాలుడొప్పారి
చాల బెరిగెను శుద్ధ చంద్రుడో యనగ 2192
ఆరు రూపములతో నగుపించి యతడు
వారి దుగ్ధములెల్ల వరుసగా గ్రోలి 2193
శైశవ క్రీడల చాల నొప్పంగ
నీరు తేజంబిట్లు లెసగు చుండంగ 2194

మణిపుత్రులును మఱి లక్షమంది జన్మించుట

ఘన దివ్యముని యేగి కైలాసమునకు
వినిచె పార్వతి కెల్లవిధము తెల్లముగను 2195

ఒకనాడు రుద్రాణి వ్యోమకేశుండు
ప్రకటితంబుగ నాద పాదమంజీర 2196
ఖచిత రత్నము లెల్ల గమన వేగమున
ప్రచురించె ధాత్రిపై రాలి తేజముల 2197
పదిరత్నముల యందు పార్వతి కళల
పదిమంది కాంతలై భవుని గాంచంగ 2198
హాయని వారిని గాంచ నట్టి తేజమున
పరగ గర్భంబులా భామలకొప్పె 2199
అది గాంచి యాదుర్గ యనె నీసుతోడ
వదలకుండుడు గర్భ భారముల మీరు 2200
అని శపించగ నట్టి యతివల ఘర్మ
కణము లందున లక్ష ఘనులుద్భవించ 2201
వారలం గని మెచ్చి వామదేవుండు
వారి నా గుహునితో వర్ధిలగనించె 2202
ఆ రత్న సతులెల్ల రంత పార్వతిని
కోరి సేవించగా గొన్నినాళ్ళట్లు 2203
మీరు ప్రసూతలై మించుడీ యనిన
వార లట్లైనంత వరుసగానైరి 2204
రతన వల్లికి బుట్టి రహి వీరబాహు
క్షితినా బ్రివాళ కుక్షిని వీరహరుడు 2205
వీర మహేంద్రుండు వెలసె బౌష్యమిని
వీర మాహేశ్వరుడు వెలసె గోమేధి 2206
వైడూర్యమున నయ్యె వరపురందరుడు
పాడిగా వజ్రంబు వడసె రాక్షసుని 2207
మరకతంబున వీర మార్తాండుడయ్యె
మరి వీరకాలు డిమ్మహి కెంపునందు 2208
నీలమణికిని వీర నేత్రుడొప్పారె
నీలీల దీపించి రెలమివారెల్ల 2209

వీరలందరు గూడ వీరులై పెచ్చి
వారక భవునాజ్ఞ వర్ధిల్లి ధాత్రి 2210
ఆ మహాసేనాని కతి భక్తులైరి
ప్రేమతో నొకనాడు భీముడాగౌరి 2211

గౌరీ శంకరులు కుమారుని గాంచ వేగుట

గాంచి పల్కెను ఇట్లు కడు ప్రేమతోడ
గాంచ బోదము నేడు గారవం బొప్ప 2212
మన కుమారుని దివ్య మహిముని యనగ
మనమున నుప్పొంగి మహనీయ గౌరి 2213
నంది వాహన మందు నాధుని తోడ
పొందుగా గుహుడొప్పు భూమిని జేరి 2214
దిగి నందిపైనుండి తేటతో నచట
తగుపుత్రి లార్వుర తనదు కౌగిలిని 2215
చేర్చగా నాక్షణమె చిన్మయత్వమున
పేర్చి యొక్కండుగా బ్రేమ దళుకొత్త 2216
ఆరీతిగా మోము లారు పదిరెండు
గూర హస్తంబులు కూర్మితో గౌరి 2217
అంక స్థలిని జేర్చి యతి ప్రేమతోడ
పొంకించు జనుపాలు పొనగద్రావించె 2218
గరిమ నా చనుబాల కణములు పేక్క
నరయ బరాశరు దైవ శాపమున 2219
మును గంగ బడియుండు మునిసుతుల్ బొందె
చనిరి యాశాప మోక్షమును వారంది 2220
ఆకృత్తి కలగాంచి యనియె శంభుండు
మీకృతంబున వీడు మించగా జేసి 2221
మహికార్తికేయ నామమును వహించి
బహు కీర్తివంతుడై భాసిల్లుగాక 2222

ఈ కుమారుని జన్మ మెవడైన వినిన
శ్రీకరంబుగ ధాత్రి వెలగి చిచ్ఛక్తి 2223
పరమ భక్తులరౌచు భవరహితులౌచు
నిరుపమంబౌ శక్తి నెలవు గాంచెదరు 2224

కార్తికేయుని శైశవక్రీడలు

సర్వస్వరూపముల జాలుచిచ్ఛక్తి
గీర్వాణులను బ్రోవ గీర్తనీయముగ 2225
ఈశు పుత్రత్వమున నెసగు నాగుహుని
శైశవ క్రీడల జాలవర్ణింప 2226
నా బోంట్ల కెట్లౌను నలువకేగాదు
ఈపాప విడచుచో నెసగదు శక్తి 2227
ఘన మహోన్నతశాఖ గలిగిన ఫలము
గొనవామనుండైన గోరెడులీల 2228
పూనుచున్నాడ నేపున బాల్యమందు
మానక చిచ్ఛక్తి మహిముడై యతడు 2229
పదునాల్గులోకముల్ బర్వులెత్తుచును
ఉదయించు రవిబింబ మొడిసి పట్టుచును 2230
తిరిగి పాతాళంబు ధీరత డిగ్గి
మెరసి భూలోకంబు మీది కెగురుచును 2231
కుప్పించి యా మేరు కూటాన దుమికి
యుప్పరంబున కేగి యూపి స్వర్గంబు 2232
కైలాసమున కేగి గంతు వేయుచును
ఆలీల ధ్రువలోక మంటి యాడుచును 2233
సత్యలోకము జేరి చక్రి లోకమున
కత్యంతమున జేరి యందునిందనక 2234
చరియించె దన బాల్య చాపల్య మొప్ప
మరి దిగ్గజంబులఁ మార్కొని యేయు 2235

వాయు రజ్జువు దుస్రించి వాహ్వారెయనును
పాయక పరమేష్ఠి బట్టి యాడించు 2236
శేషుని గరుడునిం జేర్చి మోదించు
భాషించు గౌరితో బాలుడై యొకట 2237
ఐరావతమునెక్కి హారహారాయనును
మేరు భూధరమెక్కి మీటు శిఖరముల 2238
ఉక్షంబు మూపురం బూగులాడించు
శిక్షించు నొకపట్ట జేజేలనెల్ల 2239

దేవతలు కార్తికేయుని స్తుతించుట

కార్తికేయుని బాధగనలేక దివ్యు
లార్తులైయొక్కనా డతనినిజేరి 2240
నుతియించి రీరీతినోరులకొలది
క్షితినీవె గతినీవె చిన్మయమీవె 2241
భవభంజనమవీవె ప్రణవంబవీవె
అవతారములునీవె యఖిలంబునీవె 2242
భక్త రక్షణమీవె బ్రహ్మాండమీవె
శక్తివంతుడవీవె జగములునీవె 2243
సృష్టిస్థితులునీవె జీవాళినీవె
స్పష్టంబుగా జగత్పాలకమీవె 2244
మముబ్రోవ జిచ్ఛక్తిమహియందు బుట్టి
కామరొప్ప మాకొనగు కోర్కులును నీవె 2245
ఈవెందుకీధాత్రి కెసగ వచ్చితివొ
ఆవివరమును జ్ఞప్తికైన జేకొనుము 2246
నక్తంచరుల బాధనలినలియౌచు
శక్తులుడిగిన మమ్ము చనునె బాధించ 2247
అనియేడ్చు నమరుల నాతడుగాంచి
తనదివ్యరూప మాతండిట్లుజూపె 2248

విశ్వరూప సందర్శనము

అతలాది లోకంబులై పదంబులుగ
వితత కూపారముల్ వెలసె వస్త్రముగ 2249
దిక్కులును శ్రోతులౌచు తేజరిల్లంగ
చక్కగా నాకమే చనె మస్తకముగ 2250
జలధరంబులు కేశ సమితి ధారలును
వెలిగె యా పూవులై విశ్వమే యాత్మ 2251
మతి భవానియు గాగ మరియు వైకుంఠ
పతి యజుండును వాని పార్శ్వము ల్గాగ 2252
వాక్కు భారతిదేవి భార్గవియె కళగ
అక్కరణి పవమాను డంత ప్రాణముగ 2253
తరణి చంద్రాగ్నులు తగనేత్రములుగ
గరిమ నాకాలుండు గాగ కోపంబు 2254
భుజగాధిపతి పాద భూషణంబుగను
రజిత గిరీశుండు రాజితంబుగను 2255
ఈరీతి బ్రహ్మాండమూర్తిగా నౌచు
మీరి భాస్కరకోటి మించి నిర్జ్వలను 2256
విపులమై యొప్పు తన విశ్వరూపమును
కృపతోడ నక్కార్తికేయుండు జూపి 2257
తన తేజమును గాంచి తన్మయంబందు
ఘన నిర్జరాదులం గాంచి యిట్లనియె 2258
మును నొకప్పుడు కేలు మోడ్చి మీరెల్ల
నను వేడ నేనంటి నాడు మీకిట్లు 2259
కైలాస వాసియై గ్రాలు శంకరుని
చాల హిమగిరి నొప్పు శర్వాణి గలుప 2260
వారికే జన్మించి వసుధ రాక్షసుల
వారటింపగజేతు నన్న పల్కునకు 2261

నేను జన్మించితి నిశ్చయంబుగను
పూఁచి రాక్షస కోట్ల ఫొగరడతు ననగ 2262

దేవతలు కార్తికేయునకు సేనాపతిత్వమును గట్టుట

సుమవర్ష మొప్పగా సురవీధినుండి
అమరవాద్యములెల్ల నప్పుడు మ్రోసె 2263
నారదాదులును గానం బొప్ప సేయ
హారతుల్ దివ్యాంగనాదులు బట్ట 2264
సురల నందర గూర్చి సురపెద్ద పలుక
మరి దివ్యులును గోరి మహనీయముగను 2265
విశ్వకర్మను బిల్చి వేడ్కతో ననగ
విశ్వమెల్లనుతించ వేగంబ యిట్లు 2266
మణిమయ ప్రాకార మహిత ప్రాసాద
మును సర్వ సౌభాగ్యమును గాంచినట్టి 2267
శోభితంబై యొప్పుచున్న ధ్వజములును
ఆ భోగ దివ్య కల్హార రాజీవ 2268
రచిత కాసారాది రమణీయములును
రుచిర విద్యుద్దీప రోచు లొప్పారు 2269
కళల దివ్యంబుగా ఘన రత్నచిత్రి
ముల నొప్పు మండపంబులు చప్పరములు 2270
రవికాంతులను వెల్గు రత్న పీఠములు
తివుర జేసెను మహా దివ్యమే ననగ 2271
ఆనాడు బ్రహ్మాదులందరా పురిని
సేనాధి పతినిగా జేసిరాగుహుని 2272
సుమ వర్ష మొప్పె నా సురవీధినుండి
అమర గానములెల్ల నప్పుడొప్పార 2273

నారద తుంబురుల్ నర్మిలి బాడ
హారతుల్ బట్టగా నమరాంగనలును 2274
ఇచట నొక చిత్రంబు నెంతయు వినుత
అచలమైయొప్ప నొక యద్భుత గాథ 2275
ఒక బ్రాహ్మణుడు యజ్ఞమొనరింప మేష
మొక దాని దేగ నందుండి చిత్రముగ 2276
అతి సుందరం బౌచు నాగంతుకముగ
క్షితి నొక్క మేషమై చెలగి లోకముల 2277
అల్లాడ తల్లడం బంద జేయంగ
బల్లిదుండౌ వీరబాహుండు దాని 2278
బట్ట తన నేర్పుచే బాహులేయునకు
నట్టె సమర్పించ నతి భక్తి తోడ 2279
వీరబాహును మెచ్చి వేడ్క షణ్ముఖుడు
కోరి వాహనముగా గొనె దాని నంత 2280
ఈ రీతి కొన్ని నాళ్లేగ మాధవుడు
చారు సౌభాగ్యలై చనెడి పీయూష 2281
సౌందర్యవల్లి నా జను వధూమణుల
నందక త్తెలదెచ్చి యాగుహుని కియ్య 2282
సంతసంబున గొంచు శంభుని పట్టి
అంత వారలతోడ నమరులు గొల్వ 2283
ధౌతాచలము జేరి తల్లి దండ్రులకు
ప్రీతితో ప్రణమిల్లి వేడుకల్ గొలిపి 2284
సంతసింపుచునుండ సర్వదేవతలు
అంత నాకైలాస మరిగి యాభర్గు 2285
సుర గురూ: శంకరా! శూరాదులెల్ల
గరువించి మమ్మెల్ల గడతేర్చుచుండ 2286
నెన్నాళ్ల మేమిట్లు నేడ్చుచుండెదము
ఇన్నన్నదనుజాళిదౌ యుపద్రవము 2287

మాన్పి మమ్మికనైన మనజేయుమంచు
విన్పించి నిర్జరుల్ వేసట నంద 2288
శైలజాతయు బల్క చంద్రశేఖరుడు
చాలగా యోచించి షణ్ముఖుని బిల్చి 2289

శివుడు షణ్ముఖుని యుద్ధమున కనుపుట

ఓకుమారా ! ఇంక నొప్పునాయాజ్ఞ
పీక రాక్షస కోట్ల విదళింప బొమ్ము 2290
సురకోట్ల హితమింక జూడుమాయనుచు
హరుడాతనికి సహాయము గాగ భూత 2291
గణములం దగనిచ్చి ఘనశక్తి నొసగి
అనువైన దివ్య మంత్రాదుల నిచ్చి 2292
ప్రాసతోమర ఖడ్గ బాణ శూలాదు
లౌసాధనములిచ్చి యంత నొకదివ్య 2293
మైన యరదంబిచ్చి యనిలు సారథ్య
మూనజేయుచు ప్రేమ యొప్పారుచుండ 2294
శిరము మూర్కొని పల్కె జిరజీవియనుచు
పరిమార్పుమా దుష్ట బలముల నెల్ల 2295
అనగ మ్రొక్కుచు శంభు కంబకు గూడ
వినయంబుగాలేచి వేడ్క నాగుహుడు 2296
తనవెంట భూత సంతతులు దర్లంగ
గణనాధులును వేడ్కగ్రాలు చుండంగ 2297
బ్రహ్మాది సురలెల్ల బాహులేయునకు
జిహ్మశలమ్ములొసంగి చిరజీవి యనగ 2298
రావించి వృషదశ్వరథచోదకునిగ
గావించి స్వస్తి వాక్యంబులం గొనుచు 2299
వీరబాహ్వాదులుఁ వెంట దర్లంగ
కోరి పయనంబైన గుహుని ప్రేమమ్మున 2300

అరసినారదు డిట్టులనె మార్గమందు
హరసుతా ; వినుము నాదైన విన్నపము 2301
కలడొక్క దుష్టుడౌ క్రౌంచ రాక్షసుడు
ఇల నగస్త్యుని శాపమెసగగా నతడు 2302
నగరూపమైయుండు నయమున నతని
కగుపాటులో 'మాయ' యను పురం బందు 2303
తారకుండను శూరదైత్యానుజుండు
మిరు నాతండౌను మేటిబలశాలి 2304
అతని గెల్వంగ జాల రఖిల లోకముల
అతనికా క్రౌంచున కతిదోస్తి కలదు 2305
క్రౌంచగిరిపై మాయగల కోటలుండు
ఎంచ వానిని నేరి కేనియునుగాని 2306
తారకాసుర క్రౌంచ దనుజులిట్లుండ
శూర సింహాసనుల్ శోభిల్లు చుండ్రు 2307
కాన నాశూరునికన్న మునుముందె
పూని వీరిద్దున నొప్పసగు గూల్చంగ 2308

తారకాసురుని యుద్ధము

అనవీరబాహునకు ననియె సేనాని
పని బూనుమిక వీరిపైన తలపడగ 2309
అనవాహినులయందు నర్ధమేర్పరచి
చని క్రౌంచగిరి మాయ శాలముల్గ్రిమ్మె 2310
అదివిన్న తారకుండధిక రోసమున
నదరి నోటికొలంది బ్రహ్మాండ మదుర 2311
రణభేర్లు గొట్టించి రాణువల్ కదల
అనిశక్తి ధరుసేన నప్పుడుదాకె 2312
ఆతాకునకు నూర్ధ్వ మల్లాడెనింక
పాతాళలోకముల్ బరగె దిగ్భ్రమల 2313

అత్తటి ధరగూలు హస్తి తండములు
తుత్తుమురులై పోవు తురగ సంతతులు 2314
ధరరాలునట్టి యరదములు యానములు
మరిగజారోహకుల్ మావురౌతులును 2315
తునకలౌ శస్త్రము ల్బాణముల్ గాగ
అణువులౌ భిండి వాలాది సాధనలు 2316
బొరియైన తోమరంబులును చక్రములు
మరి దుమ్ముదుమ్మైన మహితప్రాసములు 2317
ఈరీతి భూతవాహినులు రాక్షసులు
ఘోరంబుగా బోర ఘూర్ణిల్లెజగము 2318
వాకలేయుచు రక్త వాహిను ల్గాగ
కాక ఘూకంబులు కంకాళములును 2319
పీక గౌక్కెర శ్వాన భేరుండకములు
రాకాసి పక్షులుం రాబందుచయము 2320
బాలవృద్ధులతోడ పరిజనం బొప్ప
చాలపుత్తెల మెక్కి సరగ నాడుచును 2321
ధ్వంసమైయొప్పు యుద్ధపుధాత్రియందు
మాంసపిండములలో మటి బంతులాడి 2322
ఘన శుభకార్యసంగతుల నొప్పుచును
తనువులమరచి విస్తార మోదమున 2323
తంధాన తాన తంధాన తానునుచు
బంధురంబుగ నాడె బహు నాటకముల 2324
ఈరీతి ఘోరమై హెచ్చగా రణము
వీరబాహ్వాదులౌ వీరాధిపతులు 2325
ఘోరాంబకంబులఁ గురియించి దైత్య
వీరులఁ నురుమాడ వివశులై వారు 2326
పారుచుండగ నాపి భయమేలననుచు
తారకాసురుడు రథంబంత డిగ్గి 2327

ఖారవిరచిత మహా పట్టాన్వితంబు
ఘోరమౌ గదకేలగొని పండ్లుకొరికి 2328
అసమకాలపు మేఘమనగ గర్జించి
వెస భూతసేనపై వీకతోనుఱికి 2329
డేగరీతిగ వారిఢీకొంచు ధాత్రి
నాగంతుకంబుగా నని ధాత్రి గూల్చి 2330
భూతనాధుల దూల్చి భూరిగణపతుల
భూతలంబున ద్రొబ్బి భుజమప్పళించి 2331
వీరవిహారంబు వెస సల్పుచుండ
వీరకేసరిగాంచి వీతి హోత్రుడుగ 2332
పొంగి దారకు నాగి భూరి బాణముల
నంగంబులవియగా నప్పుడేయంగ 2333
దారకుండును హెచ్చి దనరథంబెక్కి
వీరకేసరిదాకి వివిధాయధముల 2334
గుప్పించగా రెండు ఘోర బెబ్బులులు
కుప్పించు మాతంగ గున్నలో యనగ 2335
నొకరు నొండొరుదాకు చొంప సమకట్టి
సకలశస్త్రాస్త్ర సంజాతముల్ గుప్ప 2336
వీరకేసరి హెచ్చి వీరరోసమున
తారకాసురకేతు దండంబు నరకి 2337
కఱకు బాణముల నంగమ్ము లన్గొనుప
మరివాడు లోకముల్ మారు మ్రోయంగ 2338
తనగదాదండమంతట నూచివైవ
చనిరొమ్ము నంటగా చైతన్యముడిగి 2339
వీరకేసరి ధాత్రి వేగ గూలంగ
పారుసేనల కడ్డుపడి ద్రిప్పి మరల 2340
పడిన తమ్ముని వీరబాహుండుగాంచి
పిడుగురీతిగ పేరబిలచి తారకుని 2341

దుర్మదాంధాయింక దుర్గములోనీవు
మర్మముల్ విదళింతు మహిగూల్తునిన్ను 2342
అనవాడు భగ్గు మంచగ్ని హోత్రుడుగ
గనుమింక నీయనుజు గతి గూర్తునీకు 2343
ననగవారలు దాకి రాబోతులనగ
ఘనసింధువులు రెండుగదిసినయట్లు 2344
పంచాస్యములురెండు పౌరుషంబొప్ప
మించిఢీకొనినట్లు మేటి బెబ్బులులు 2345
కొండ్రు కొండ్రనరేగి గవియుచందాన
తీండ్రించి పోరాడు ద్విరదంబులనగ 2346
దాకిశస్త్రాస్త్రముల్ దగ గుప్పికొనుచు
వీక నొండొరుబట్టి విదళించి కొనుచు 2347
పోరుచుండగనట్లు భూతేశు పట్టి
తారకాసురు చతుర్దశ బాణములను 2348
విరథు సేయనతండు వినువీధికెగసి
మరిలక్ష ఘంటికామయ శోభితంబు 2349
అభవు దత్తంబైన యట్టి శూలంబు
నభిఘాతముగ నేయ నభవునిపట్టి 2350
బాహులేయుని మదిఁ బ్రార్థించుచుండ
రాహువా శుభ్రాంశు రహిగ్రమ్మినట్లు 2351
క్రమ్మి మూర్ఛను బొందగా జేసెగాని
అమ్మహాబలు సేయదాయె నేమియును 2352
అదిగాంచి గీర్వాణులదరి హోయనుచు
పదిదిక్కులకుగూడ బర్వగా హెచ్చి 2353
తారకుండును వారి దరిమి యేయంగ
వీరబాహువు మూర్ఛవీడి గొంతెత్తి 2354
తారకా నిల్వరా తక్కరీ యింక
తారు మారొనరింతు దైత్యులేశ్వంగ 2355

క్షణములోపల నిన్ను సమవర్తికిత్తు
నన తారకుండిట్టులనియె నాతనికి 2356
వీరబాహూ నాదు విధమెఱుంగకయె
పోరనన్నెదురగా పొంగుచున్నావు 2357
వినుమింక ననుగూర్చి విష్ణు చక్రంబు
ననిమిషాధిపు వజ్రమగ్ని కుంతలము 2358
వరధనాధిపు కత్తి వరుణనాయుధము
మరిసదాగతి శక్తి మనుజ భక్షకుని 2359
గదయును నాచేత ఖండింపబడియె
నదిగాక బ్రహ్మాస్త్ర మణచగాబడియె 2360
నీ వెంత ననుజూడు నీకు నాచేత
చావు నిక్కంబన్న శంభుని సుతుడు 2361
చూతురా తారకా చోద్యంబునీదు
పోతరంబిక మాన్తు పోరరాయనుచు 2362
గంభీరముగ నార్చి ఖగగోళమెల్ల
స్తంభించ బాణముల్ సంధించియేయ 2363
తారకుండును వాని బాకి ఘోరముగ
ఘోరాంబకంబులన్ గ్రమ్మరించంగ 2364
అపరూపముల బోరు నాద్వయంబందు
నపకర్తలెవ్వరో యపకృష్టు లెవరొ 2365
తేరిచూడగరాక తెగజూచికొనుచు
తారకాసుర శంభు తనయులు బోర 2366
అనల వాయుకుబేర ఐంద్రాస్త్రచంద్ర
ఆనల కృతాంత మేఘాద్యస్త్రములను 2367
అసురుడేయగ వాని నన్నిటినిగూడ
వెసగూల్చె ప్రత్యస్త్ర విధుల వీరుండు 2368
మాయాస్త్రమేయగా మహదేవ సుతుడు
షాయజేసెను వీర భద్రాస్త్రమేసి 2369

ఈ రీతిగా ఘోర యిందాద్రి విసికి
వీరబాహునిగెల్చు విధమిట్టి దనుచు 2370
నెంచి మూషకమౌచు నిరుకుమార్గమున
క్రౌంచాద్రి గల గుహ గర్భమును జొచ్చె 2371
అయ్యెడ విజిగీషుడై వీరబాహు
చయ్యన దారకుం జంపుదేననుచు 2372
అతని దరుముచు వెంట నరుగగా నతడు
అతిశయంబై యొప్పునట్టి మార్గముల 2373
దుర్గమంబులగూడ దూరు నా వీరు
మార్గముల్ దప్పించి మాయ క్రౌంచుంపు 2374
పలువిధంబుల జిక్కు పరచ వీరుండు
కలవరపడిగూడ కాదు చీకటిని 2375
తిరుగు చుండగ వాని దిక్కు గనలేక
అరిగి రాతని గాంచ నతని సోదరులు 2376
కాని తనమాయచే క్రౌంచాసురుండు
పూని వారల నేచ బూడ్చె మార్గముల 2377
ఈ రీతిగా వార లెంతయు నుండ
తారకుం డరుదెంచి తనరథం బెక్కి 2378
జయభేరి గొట్టించి సంసిద్ధుడౌచు
రయమున దమ నాధ రహితమై నట్టి 2379
భూత సేనల దాకి భుజ మప్పళించి
శాతశిలీముఖాస్త్రముల గుప్పించి 2380
ఊచ కోతగ గోసి యుక్కడపుచుండ
పోరిచు వారలు లేక పుయిలోడు నవటి 2381
ఆర్త ధ్వనుల నెల్ల నాలించి వీక
కార్తికేయుం డన్నిలు గాంచి యరదంబు 2382
గట్టి తెమ్మనగ నా ఘనుడట్లొనర్ప
పట్టి శక్తిని చేత బాహులేయుండు 2383

అతని దాకగ గాంచి యద్భుతరీతి
వితతమై యొప్పారె వివిధ వాద్యములు 2384
రావంబులకు దైత్య రాజువల్ చెదర
దేవ వాద్యములెల్ల ధిమిధిమిలాడె 2385
రథముల ఢణఢణల్ రహి భూతపతుల
ప్రథిత ఘట్టన లొప్ప ప్రతిఘాతరవము 2386
గజ బృంహితములు కంఖాళహేషాది
గజి బిజి ధ్వనులచే గలగ లోకములు 2387
ఉదధి ద్వయంబుగా నొప్పెదైతేయ
త్రిదశ పక్షము లొప్పె తెంపు లేకుండ 2388
వాకలేయుచు రక్త వాహినుల్ గాగ
కాక ఘూకములు కంకాళ సంచయము 2389
భూతప్రేత గణంబు భూరి భేతాళ
జాతంబులును మహా సంతసం బొప్ప 2390
నల్ల కొల్లగ ద్రావి నానా విధముల
అల్లిబిల్లుల హెచ్చి యాడలాడంగ 2391
ఘోరు ఘోరంబుగా ఘొంగారు చుండ
శూర సన్నిభమైన శోభతో నొప్పి 2392
శౌర్య గాంభీర్య విస్తార తేజముల
ధుర్యులై పటు చాప తూణేశుడైన 2393
ఆగుహుం గాంచి యా యసుర నాథుండు
వేగ నా సేనాని విధము దలపోసి 2394
తన మనం బందు వింతగ నూహ సల్పి
తన సారథిని బిల్చి తన రథం బటకు 2395
జేర బోనిమ్మనిగ జెప్పెర నతడు
అరదంబున దోలె నాగుహుని జేరె 2396
బాహులేయుని గాంచి భక్తితో మ్రొక్కి
అహా షడాననా హరుడు నిన్గాంచి 2397

తన మహా పుత్రిసక్తత లాభమందె
ఘన భవానియు గూడ గాంచెనా వల్లె 2398

ఈ సురాసురుల కిల్లెసగ సంగరము
వారిపె దైవము చేట వారిలిన నాడె 2399

అమరుల కెట్టులో యట్టులె దైత్య
సమితికిం గూడ నా శర్వుడగు గాన 2400

అభవాత్మజుడవీ వఖిల పూజ్యుడవు
ఉభయుల కొకరీతి యొప్పునే గాని 2401

ధర్మమా పక్షపాతమున మమ్మెచ
నిర్మలాత్మక ఇంక నీవు గనుమేను 2402

తారకాసురుడ ఈ దైత్య నాథుండ
ఘోరానుజుంత నా చొప్పు దెల్పితిని 2403

అనగ షాణ్మాతురుం డనియె ధీరతను
వినుమోయి తారకా వినుతు నికెల్ల 2404

మా చేతనే సృష్టి మహిమ శోభిల్ల
నీచరాచరమెల్ల నెసగు మావలన 2405

దానికై విధి నిషేధముల నేర్పరచి
పూని తత్కర్తల బొసగ నిల్పితిమి 2406

ఎవరైన నావిధుల హెచ్చి యీధాత్రి
నవియించగా వధ్యు లౌదురు మాకు 2407

కాన మా యాజ్ఞచే కమల నాభాది
మాననీయుల దివ్య మహిమ యొప్పెదరు 2408

వారి మార్గాని మీరు వారి బాధించి
నారౌట మిము శిక్ష నాకౌను సేయ 2409

నిను జంపి వెంటనే నీ సహోదరుల
దునిమి సంతసమెల్ల తోప జేయుదును 2410

అనగ దారకు డప్పు డా బాహులేయు
గని దైత్యు లస్వప్న గముల నేచుటయు 2411

విధి యాజ్ఞయగుగాదె వివరించి చూడ
అధికుఁడై యొకఁడొప్ప నాతని నణచ 2412
విధి యాజ్ఞయే యైన వివరించి చూడ
విధియాజ్ఞ యది యెట్లు వేధవాజ్ఞగాక 2413
నీవు బాలుఁడ వంచు నిను జంప లేక
ఈ విధంబున బల్కి విధి నచ్చుకున్న 2414
నై యింక రారమ్ము జన్యంబొనర్ప
మా యింతు నే నీదు మదమడగింతు 2415
వీర బాహ్వాదులే విధి నందినారొ
కోరి నీవును దాని గొన నుంటివనగ 2416
కని రదంబుల గీటి కార్తి కేయుండు
ఘనుఁడ వై తివి దైత్య కాని యిక నిల్వు 2417
పట్టి నీతలపుట్ట సవని పాల్జేతు
మిట్టి పోకుమటన్న మించుకోపమున 2418
తారకుండార్చి విస్తార గుణనాధ
మారటింపుచు సల్పి యమ్ములం గురియ 2419
కార్తికేయుం డంత్యకాలుఁడో యనగ
ధూర్త బాణంబుల నొరగించి కోట్లు 2420
ప్రళయ కాలము రీతి బరగి లోకముల
కళవళింపగ జేయగా తేఱిచూచి 2421
తారకుండంత విస్తార రోసమున
మార సూదను పుత్రి మార్కొనియేచు 2422
ఆవిశాఖుఁడు వాని నణచి జృంభించి
తావక దివ్యాస్త్ర తప్తునిగ జేయ 2423
నవ్యాప నవ్యులై శరజతారకులు
అవ్యయంబుగ బోరు నప్పుడవ్వారి 2424
ధిక్కార హుంకార ధీరశబ్దములు
అక్కజ భ్రమణంబు లారథధ్వనులు 2425

హస్త లాఘవములు హుంకారములును
విస్తరిల్లగవాని వీర రోషముల 2426
ఘోరయుద్ధ మొనర్ప ఘూర్ణిల్లె జగము
ఆరణంబున దారకారి జృంభించి 2427
అతి లాఘవంబుగా నా దైత్యురథము
శత భిన్నముల సల్ప సరగదారకుఁడు 2428
వేరొక్క రథమెక్కి విరివిగా నేయ
తారకారియు వాని ధనువు తున్మాడి 2429
వర్మంబు లంటగా మరి యేయ యేయ
దుర్మదుండై వాఁడు మూర్ఛె వడగాను 2430
కార్తికేయుఁడు హెచ్చి కార్ముకం బుడిపి
ధూర్తుడై సారథిని ద్రుంచి యార్వంగ 2431
తానె చోదకుఁ డౌచు దద్దరిల్లుచును
పూని మారుతి నేసి పొందించె మూర్ఛ 2432
అసుర నాయకుఁడెల్ల రట్ట హాసమున
ముసల పట్టిస ఖడ్గ ముద్గ రాదులను 2433
సాధనంబులను పాషాణ వర్షముల
ఆ ధనుర్ధరు నేయ నప్పుడా గుహుఁడు 2434
హస్త లాఘవ మొప్ప నాయోధ వరుల
నిస్తులంబగు బాణ నిహతుల జేసి 2435
ధీరుడే బాణముల దిశలెల్ల నింప
తారకుండును మహాధైర్యమేపార 2436
హుమ్మంచు వేధాస్త్ర మొప్పుగా నేయ
నమ్మహాస్త్రము వాని నంటకయె గూలె 2437
తారకుండును క్రోధ తామ్రాక్షుఁడౌచు
వారుణాస్త్రంబును వాతాశనమును 2438
యామ్యాస్త్రమును భాస్కరాస్త్రంబు నింక
సౌమ్యాస్త్రమును భూరి జాత వేదమును 2439

సమ్మోహనమును వైశ్రవణముఁ మరియు
నమ్మహా మేఘాస్త్ర మచల బాణమును 2440
యక్షాస్త్రము న్పన్నగాశ నాస్త్రంబు
రాక్షసాస్త్రంబును రహినేయ గుహుని 2441
పాద పద్మంబులఁ బడి శాంతినందె
నాదట తారకుం డభవాస్త్ర మేయ 2442
అది మహాఘోర మౌ చప్పుడు రాగ
పదిలంబుగా దాని భక్షించె గుహుడు 2443
అట్టు దివ్యాస్త్రంబు లన్నియు సనిన
పట్టు నప్పె నటంచు పాకారి వైరి 2444
రథచోదకుని బిల్చి రహిపల్కె నిట్లు
ప్రధన మందున వీడు బడుట కష్టంబు 2445
కాన నీ నేర్పెల్ల గనజేసి రథము
పూని చిత్రంబుగా బోవ నిమ్మనగ 2446
ఆరథంబును జిత్రమౌ రీతి నతడు
ఆరాటముగ మింట నాట లాడించ 2447
తారకుండును బాణతతి బట్టునట్టె
తీరు వదలెడి పీరు తెలియరాకుండ 2448
కాలాభ్రమంబుగా కరలాఘవమున
చాల దివ్యాస్త్ర వర్షంబంత గురియ 2449
భీషణాకారుడై భీభత్స గల్ల
రోషించి రవికోట్ల రుచిరుడై వాయు 2450
మానసవేగముఁ మరపించు నట్లు
కానలే కనిమిష గణము భ్రమించ 2451
వేయు లక్షలు కోట్లు విశిఖంబు లేయ
నాయధికమున కోడి హాహా యటంచు 2452
మాయచేత జయించ మదినెంచి యతడు
మాయమై క్రౌంచాద్రి మధ్య వసించ 2453

అంత క్రౌంచుని సహాయ ప్రమాయ వలన
పంతగా త్రిపురముల్ వినువీధి దోప 2454
త్రిపురాసురుల పోల్కి తేజరిల్లంగ
త్రిపురాంతకుండౌచు త్రిపురముల్ గాల్చె 2455
సముద్రాభ్రముగ వాడు సరగనేతెంచ
సమయించె వాయువుగ షాణ్మాతురుడు 2456
అంభోధి వలె నప్పు డసురుడు రాగ
కుంభసంభవుడౌచు గొనె శక్తిధరుడు 2457
చక్రవాళంబుగా చాల నొప్పార
నాక్రమించెను హంసుడై శక్తిధరుడు 2458
కారు చిచ్చుగ వాడు గదియ షణ్ముఖుడు
దారుణాకృతి నొప్పి దర్పించి మ్రింగె 2459
ఈ రీతిగా వార లెసగ ఘోరముగ
పోరుచుండ గుహుండు భూరి తేజమున 2460
మూర్తిభవంబైన మూల తత్త్వమును
గుర్తించి యద్దాని గూర్చి తన శక్తి 2461
నేయ భాస్కర కోట్ల హెచ్చి శతకోటి
వేయు కోటుల దాటి విస్మయంబొదవ 2462
పరగి దిక్కు నెల్ల బంధురంబుగను
మరి తారకునిబట్టి మహిత రౌద్రమున 2463
వక్షస్థలము జించి వడిగ నా క్రౌంచ
రాక్షసుని జంపగా రణ వసుంధరను 2644
మాయ కోటలు బోయె మరుక్షణంబందె
నాయెడ వీరబాహ్వాదు లరుదెంచి 2465
శక్తి ధరునకు మ్రొక్కి చాల మోదమున
శక్తి కొలది నుతించి జయ శీల వైరి 2466
పరుల వర్షం బొప్పె వినువీధి నుండి
పరివిగా జయ దుందుభి ధ్వనులు మ్రోయ 2467

శ్లాఘించె లోకముల్ శరజన్మునప్డు
ఆఖండ లాదులును బొరాయనంగ 2468
ఈ సత్కథను విన్న నెలమిని వ్రాయ
భాసురంబుగ సర్వ భద్రముల్ గలుగు 2469
తూలు శత్రు చయంబు తొలగు పాపములు
చాల సౌభాగ్య సంచయ మెప్పు ధాత్రి 2470
దేవతానందంబు దీపించు తుదకు
దేవ సన్నిధినొప్పి తేజరిల్లెదరు 2471
అనగ నామునులెల్ల రధిక మోదమున
వినుపించవే గాథ వీనులలరంగ 2472
అన సూతజుడు పొంగి యధిక మోదమున
వినుడంచు దెల్పె పై విధము మౌనులకు 2473
వీర బాహ్వాదులై వెలయు సోదరులు
చేరి కొల్వంగ నా సేనాని యంత 2474
మాతామహుని గాంచ మన సైన నేగి
ప్రీతిగా వారిచ్చు వివిధోచితముల 2475
వంది దేవ గిరీంద్ర మాపైని జేరి
యుందు నిర్జర శిల్పి యద్భుతంబుగను 2476
బహురత్న చిత్ర విభ్రాజమానంబు
ఆహా దివ్యలోకాళులంద నూపంబు 2477
ఐన నగరంబొండు నచట నిర్మించ
పూని పరిగణముతో పొల్చె నాతండు 2478

తారకుని వధానంతరగాథ

అట తారకుని పత్ని లతిదుఃఖ మెసగ
కటకటా మా కర్మ కాలె నిట్లనుచు 2479
వా పోవుచును పోయి పడియున్ననాధు
దాపునంబడి దుఃఖతప్తులై యుండ 2480

అనుపుని వరపుత్రుడా సురేంద్రుండు
వెసదుఃఖమంది తమ విధి దూఱు కొనుచు 2481
అంత తన తండ్రికట అపర సత్కార్మ
లంతట సల్పి రాదట నిల్వలేక 2482
తన పెద్ద తండ్రియై తగ శూరపద్మ
ఘన పత్తనము జేరి కాళ్ళపై వ్రాలి 2483
ఎంతయో విలపించి ఎల్లెల్లో తుదకు
అంతయు దెల్పగా నచటి వృత్తంబు 2484
తన సోదరాత్మజుని తా కౌగిలించి
కొని వారి మరణముల్ కోరి పలుసార్లు 2485
వినుపించుకొని వాని పిన తమ్ముడైన
ఘన సింహ వక్త్రునిం గౌగిలించుకొని 2486
అతడు దానును గూడ యనుజుని దలచి
క్షితిగూలి ఎల్లెల్లో చేతస్కులైన 2487
శూరు డమాత్యులం జూచి యిట్లనియె
నారటింపగనేమి యౌను మనకింక 2488
సేనలం గూర్పుడీ శీఘ్రముగ మీరు
మానక శత్రుల మహిగూల్తు మింక 2489
భువిని నాకసమును బూంచి హస్తముల
అవియ జేతు మనంగ ననె వృద్ధమంత్రి 2490
వినవయ్య యోశూర వినుతునే నొకటి
ఘన నాధుడగు వాడు గనవలె నీతి 2491
ఎఱిగి ముందగుదాని నెంతయును సేయ
మఱియాదగా ధాత్రి మనునట్లుగాక 2492
మొండి పటొనరించ మొదటికే చెఱుపు
చండికా తనయుడౌ షడ్వక్త్రుడనగ 2493
ఏమిగా నెంచితివొ యిల దివ్యులెల్ల
మీమాయలకునోడి మిము గూల్చశక్తి 2494

నాహలాయముగ వేడ నాపె గరుణించి
భాహులేయత్వాన బంధురంబుగను 2495
బరగి జన్మించె నీ పరమ గోప్యంబు
నెఱిగించె నారదుం డేకాంతముగను 2496
మనకు పూజార్హుడ మ్మహనీయు గొలువ
ననపాయముగ నింక నఖిల కష్టముల 2497
గొనుచు షణ్ముఖు జేరి కొలువగా నతడు
మనపట్ల నెనరుంచు మనుచును మనల 2498
అనగ నేమేమియో నాతడూహించి
ఘనులైన చారులం గాంచి యిట్లనియె 2499
వెంటనే మీరేగి వివరమంతయును
కంటితో గమనించి కదలి రండిటకు 2500
అని పంపగా వార లప్పుడటోయి
కనుచుండి రెల్ల సంగతుల బూర్ణముగ 2501
ఇక్కడి కథలెల్ల ఇట్లుండ నచట
అక్కడా సేనాని యాంగిరసు గాంచి 2502
శూరాదులై యొప్పు చున్నదైత్యాళి
పీరు వారల జన్మ తీరు దెల్పుమన 2503

శూరాదుల జన్మ వృత్తాంతము

కలడు మున్నొక దైత్య ఘనుడు సత్వుండు
ఇల సురేంద్రాఖ్యుడై ఎసగు నాతండు 2504
మంగళకేశి నా మగువతో వేడ్క
సంగమించగ మహా సౌందర్య శాలి 2505
సరస బుట్టెను మహా సంతోసమొదవ
మరి కావ్య శిష్యయై మహివిద్యలెల్ల 2506
పొందుటంతయు గాక భూరిశాంబరిని
పొంది ప్రీతాత్మయై పొంగారుచున్న 2507

తన కుమారినిగాంచి దైత్య నాధుండు
వినుపించి కశ్యపుని విధమెుక్కనాడు 2508
ఎంతకష్టంబైన యేగి యామునిని
సంతసిల్లగ జేసి సంతానమొంద 2509
దానిచే నిర్జరుపల్ ధాత్రి గూలెదరు
గాన నేగుమటన్న కన్యకయునొప్పి 2510
అరయ గంగా కూల మందొక్కచోట
మఱి తపోనిష్ఠుడై మహనీయుడైన 2511
కశ్యపమునినాధు గాంచి మోదమున
వశ్యంబొనర్చికొన వనితయూహించి 2512
తనమాయచే మహత్తర పుష్పఫలిత
వనమొందు కల్పించి వరగ నద్దాని 2513
అంటి రత్నాన్వితంబై యొప్పునొక్క
మంటపంబున జేరి మాధుర్య మెసగ 2514
శిలలెల్ల కరుగగా శివఘోషమొప్ప
సలలితంబుగ బాడ సంయమీంద్రుండు 2515
కనువిచ్చి యాశ్చర్య కలితుడై యెంచి
చనికాంచి మదిపొంగ సారసేక్షణతొ 2516
యెవ్వరి దానవీ వెందుండి యిటకు
యెవ్విధంబున జేరి యిట్లొప్పినావు 2517
కలరూపమెఱిగించు కలికిరోయన్న
కలకల నవ్వుచా కాంతయిట్లనియె 2512
నేనొకా నొక యోషినెంతయునిటకు
తానమాడగవస్తి దైవతీర్థమున 2519
తపము సల్పెడి మీకు తగునె మాఖోటి
చపలాక్షి నొంటిగా చయ్యన బిలువ 2520
ఆలస్య మాయెనే నరిగెదనంచు
బాలపల్కిన కశ్యపబ్రహ్మ విరహ 2521

తాప ముప్పొంగగా తన్వీరో నేను
ఆ పితామహుని వంశాంచితుడ నౌదు 2522
నీ మీద మోహంబు నెలకొన్నకతన
కాము శరముల జిక్కగానయ్యె నాకు 2523
నా తపోశక్తిచే నళినాక్షి నీకు
జేటు సన్నియు నింక చిత్తజునికేళి 2524
తనియింపు మన గాంచి తన తళ్కుబెళ్కు
లను చూపులను మౌని నప్పుడే నిల్పి 2525
అంతలోపల మాయమైన కశ్యపుడు
అంతు దెలియక ధాత్రి యందొత్తగిల్లి 2526
ఏకల చిత్తుండౌచు వీక్షింపుచుండ
నొకయెడ నొప్పుగా యోషియొప్పార 2527
పెన్నిధిం గను పేద పెద్దయో యనగ
యున్న మానిని గాంచి యువిద యిట్లనియె 2528
పాప మీవిక నాదుపైనొప్పు మోహ
తాపమున నున్నావు దగనొండు వినుము 2529
నేనెట్టి రూపంబు నెలమి గాంచెదనొ
మానక నీవు నాపూడ్కిగా నౌచు 2530
నను గూడెదేని యానంద మొనగూర్తు
నన నట్లెయనెనా మహర్షిమోదమున 2531
తనమాయ చిత్రంబు తనరగా మొదటి
ఘనయామమున వారు గలియగా ఞూరు 2532
డనువాడు జన్మించె నంత నవ్వారి
తను ఘర్మముల కోటి దైత్యు లొప్పార 2533
అంత రెండవ యామ మందు హర్యక్ష
వంతులుగాగ నా వంటి ముఖుడౌదవె 2534
మరిబుట్ట ఘర్మముల మనుజ భక్షకులు
గరిమ మూడిట మహా గజముల రీతి 2535

సంగమించగ నొప్పె సామజాసురుడు
పొంగ ఘర్మములందు భూరి రాక్షసులు 2536
ఆతీవ చాతుర్థిమందు మేఘముల
దౌతిరుగానైన నజముఖియయ్యె 2537
అంత ఘర్మంబుల నైరి రాక్షసులు
వింతగా నారీతి వెళ్ళ నారాత్రి 2538
మాయ కశ్యపునిదౌ మన్మథప్రేమ
జాయ తొల్లింటి రూపము లందిరపుడు 2539
అంత నాకశ్యపుం డపుడు తెలివొంది
చింతించి తన దుష్టచేష్టకై యపుడు 2540
సుజ్ఞాన వంతుడై శుభ ముహూర్తమున
యజ్ఞ దీక్ష వహించె నభవుని గూర్చి 2541
అంత నాశూరాసురులైన రాక్షసులు
మంతనంబున సర్వ మంత్రంబు లెఱిగి 2542
అయుత యోజన విశాలాంచితమొప్ప
నియమించి యొకశాల నిర్ణయోక్తముగ 2543
అండా కృతములుగా నాశాలయందు
కుండంబులను వేయు గూడ ఘటియించి 2544
మూలశక్తులనెల్ల మోటించినగ్ని
చాలప్రజ్వలజేసి భాగమాంసాదు 2545
లాజ్యంబులో జేర్చి యభవునిగూర్చి
ప్రజ్వరిల్లగ వీరవద యాగములను 2546
ధీపతులై యట మూడు దివ్య వర్షములు
మీరి సల్పహరుండు మెచ్చి యగుపించి 2547
కోరుడీయిక మీదు కోర్కుల ననుచు
గారవంబున బల్క గాశ్యపేయులను 2548
అందు శూరుండిట్టు లనియె సద్భక్తి
ఇందుశేఖర యో మహేశ్వరా మాకు 2549

వేయుపై నెన్మిదై వెలయు బ్రహ్మాండ
నాయ కత్వంబిమ్ము నాకులెల్లరును 2550
మాకు సేవకులుగా మముగెల్చువాడు
లేక యుండగ నింక లెస్సగా మాకు 2551
వేయుయుగములు ధాత్రివిలసిల్లునట్లు
ఆయువౌనట్లుగా యభవ చేయుమన 2552
మంచి నడకల మీరు మహినొప్పు నెడల
నంచితంబుగ గోర్కులన్నియునౌను 2553
ఆ విధంబును మీరి యదరిననాడు
నా వంక మృత్యువై నష్టించు మిమ్ము 2554
అనిశంఘుడేగగా నావిధంబునకు
మనుజాశనులకొడల్ మత్తెక్కి యంత 2555
కోటానకోటులై కొల్చురాక్షసుల
తోటి సర్వముగెల్చి దొరతనంబంది 2556
కావ్యశిష్యత్వాన ఘనకళల్ బొంది
దివ్యగణములనొంచి దిక్పతుల గెలిచి 2557
వైకుంఠమును గూడ వడసగా గెల్చి
ఆకతాయుల నెల్ల నందందు నిల్పి 2558
ఘనులౌచు నా విశ్వకర్మ నామయుని
గని పల్కగా వారు కౌశలం బొప్ప 2559
సర్వ సౌభాగ్య విస్తారంబు లౌచు
నిర్వాహకములైన నిగమ త్రియంబు 2560
నిర్మించ వారందు నిలచి లోకముల
దుర్మదాంధత్వమున దోలి సజ్జనుల 2561
గట్టిగా నస్వప్న గణములచేత
వెట్టిగైకొనుచు నా విధి ధివ్యమునుల 2562
బాధించుచును పుణ్యవనితల చెరచి
వేధించు చున్నారు వీక లోకముల 2563

వారి బాధలనెల్ల వరుసగా నెంచ
లేరు బ్రహ్మాదులీ లీలగోలయ్యె 2564
సన కార్తికేయుడీ యంక మట్లుంచి
మును దెల్పితిరి యజోముఖియనుదాని 2565

విన గుతూహల మయ్యె వినుపించుడనగ
వినుపించ దొడగె నా విధమిట్లు గురుడు 2566

అది కామ భోగేచ్ఛ నధికు రాలౌచు
మదమెక్కి తిరుగుచు మగల గూడుచును 2567
అభిసారికల దెచ్చి యన్నలకు గూర్చి
వ్యభిచార విద్యయం దధికురాలౌచు 2568

తిరుగుచు జగమెల్ల తెరువర్లతోడ
కరము కామోప భోగము లందుచుండ 2569

దుర్వాసు డొకనాడు దోచగా మదన
గర్వియై రమియించగా గోరనతడు 2570
ఓసి దుశ్శీల నేనోప దాపసుడ
ఆసలెల్లను వీడినట్టి వృద్ధుండ 2571
నను వీడు నను వీడు నతి సల్పదనిన
కనికరత్వములేక కాశ్యపిని వైచి 2572
యుపరతిం గావించి యొనర సద్యమున
అపజాతులనుగాంచె నతని నిల్వలుడు 2573

వాతాపులను వారి వారట్లు తల్లి
దౌతీరులై చాల యసుర కృత్యముల 2574

గడగి బాధలబెట్టి కడకు నగస్త్యు
కడుపులో జీర్ణించి కాలగతి గనిరి 2575
వారి సంగతులివ్వి వాని నట్లుంచి
శూరాదులనుగూడ జూడుమిక జంప 2576

గుహుండు శూరపద్మునికడకు వీరబాహుని దూతగా పంపుట

అన మహాసేనాని యాశ్చర్యపడుచు
పని బూనెదను శూరు వసుధపై గూల్చ 2577
పని యేమియో ఆత్మయం దూహసల్పి
ఘన వీరబాహునుం గాంచి యిట్లనియె 2578
సురహితార్థంబుగా సురవైరి నగర
మరిగి యాతనితోడ ననుము నాయాజ్ఞ 2579
శూరదైత్యా యింక చూడు నీగతిని
రార పోరికి నీదు రాణువల్ గొనుచు 2580
మిక్కుటంబాయెరా మీదౌష్ట్య మెల్ల
గ్రిక్కింతురా పొగరు గడియ లోపలనె 2581
మీరింక నీధాత్రి మిగులగా ఘోర
క్రూరమార్గము వీడికొనుచు సద్వృత్తి 2582
నీదు కర్మాగార నిలయమౌ బుధుల
నాదరింపుచు నిండ్ల కనుపగా వలయు 2583
ఆవల మీవశంబైన క్షేత్రముల
నెవరివో యవ్వారి కీయగా వలయు 2584
మదము వీడుచు వేద మార్గమే గతిగ
మదినెంచి త్యాజముల్ మానగావలయు 2585
అదిగాక మును సల్పినట్టి కర్మలకు
బదులు శిక్షలుగూడ బడయ గావలయు 2586
శ్రుతి మార్గమే యింక క్షితియందు పరమ
గతియన్న జ్ఞానమును గాంచగావలయు 2587
వెయ్యేల మీకిట్టి విధి నచ్చకున్న
కయ్యంబునకు రండు గణములతోడ 2588
అన వీరుడుప్పొంగి యద్భుతరీతి
గని మహాసేనాని కప్పుడు మ్రొక్కి 2589

అర్ణవంబులు దూల నాకాశమగుల
ఘూర్ణిల్లి గ్రహరాజి గులగులల్గాగ 2590
వేగాతిశయముచే వీరుడాకాశ
మాగుబ్బు గొననేగు నప్పుడొకలంక 2591

అళీక ముఖాదులు వీరబాహునిచే చచ్చుట

పాలించు నా శూరు పాళెగాడైన
నాళీకముఖనాముడైన రాక్షసుడు 2592
అరువందల మంది నతనికి గూర్చి
వీరసింహుండనే వీరుని బనుప 2593
అతడు రౌద్రాకారుడై వీరుదాకి
శతతీక్ష్ణ బాణముల్ సంధించియేయ 25'4
వెసఖడ్గమున వాని వివిధాయుధముల
నసిజేసి ఖడ్గంబు నుంకించివైవ 2595
వీరసింహుండేగె పితృపతింగనగ
తారు మారయ్యె న త్తటిగణంబెల్ల 2596
అతిమానుడనెడి వా డప్పుడు దాకి
క్షితి గూలె దనుజేంద్రసేనుడు గూలె 2597
వీర బాహుండంత వినువీధికేగి
వీర మాహేంద్రంపు వీటిని జేరి 2598
అరసి యుత్తర పూర్వమైన కోటలను
గరిమ దక్షిణ మందు గాంచెనాగాస్యు 2599
అప్పుడా నాగాస్యు డాతని గాంచి
చెప్పు మెవ్వడ వోరి చెనటి నిగ్గాంచ 2600
అమరుల వాడవై నట్లు దోచెడిని
కుమతి నిన్నిప్పుడే గూల్చెద చూడు 2601
మని పూని యతనిపై నచలంబు వేయ
గను వీరు మెయినంటి కాశ్యపి బడిన 2602

గదవైవ వీరుండు కరము చేబట్టి
యదిరి రాక్షసు నేయ నాతండు గూలె 2603

వీరబాహువు సూక్ష్మాకారుడై వీరమాహేంద్ర పట్టణములో దిరుగుట

అంత సూక్ష్మాకారు డౌచు వీరుండు
అంతరిక్షముననే యరిగ దేవేశ 2604
గోపుర ప్రాకార కుడ్యముల్ దాటి
యాపురంబున వీధు లన్నిటిని గాంచి 2605
ఏగ నేగగ నొక్కయెడ జయంతాదు
లాగుబ్బుగా నేడ్చునట్టి చెఱసాల 2606
గని చాల సూక్ష్మంబుగా వారి కగుచు
చనె మీకు కష్టముల్ చాల శుభమౌను 2607
తారకాసుర క్రౌంచ దనుజులు వడిరి
శూర సింహాసనుల్ శూన్యించ గలరు 2608
అని తిరోహితుడైన అమర సంచయము
కనువివ్వ నటనేమి కనబడకుండె 2609
అంత వీరుడు సూక్ష్మమౌ చేగి యేగి
ఆంతికంబున గాంచె నప్పుడు రత్న 2610
సింహాసనుడు చీన చీనాంబరుండు
సింహవక్త్రుని తోడ చెలగుచు దైత్య 2611
వర్గముల్ కొలువగా వాద్యముల తోడ
స్వర్గవాసులు సేవ సల్పుచుండంగ 2612
శూరుడుండగ వాని శుంఠగానెంచి
ఆరీతి నటనొప్పు నట్టి వేతొక్క 2613
గద్దెపై తాను ధిక్కార మేపార
హద్దు పద్దును మీరి యతడు గూర్చుండ 2614

అతని తేజముగాంచి యసుర వర్గంబు
ఇతడెవ్వడో యంచు నెంచి గాంచగను 2615
శూరుడాతని వంక చురచుర జూచి
మీరి యీతీరుగా మెలగు చున్నావు 2616
ఎవ్వండ వీవు నీ వేటికిటు రాక
ఎవ్వడంపించె నీకేది దేశంబు 2617
ననుగాంచగా లేరు నలువాదులైన
మొనగాడవా నీవు మొండిధైర్యమున 2618
జంకు గొంకును లేక సమపీఠమందు
అంకురించితివి నా కాశ్చర్య మొదవ 2619
అని కోప పడుచున్న నసురుని గాంచి
ఘన వీర బాహుండీ కరణి భాషించె 2620
నీ పరాజితులైన నిర్జరుల్ మునులు
ఆ పరాశక్తి దామంత ప్రార్థించి 2621

వీరబాహుండు శూరునకు తనదూత కృత్యమును తెలుపుట

మనవి సేయగ నాపె మహాదేవునందు
అనువుగా జన్మించి యణతు దైత్యులను 2622
అన్నమాటను శంభునందు జన్మించి
యెన్న సేనానియై హెచ్చి లోకముల 2623
కధినేతయై తారకాదులను జంపి
అధి కృతంబుగనె నన్నంపె నీకడకు 2624
నీవశంబున నున్న నిర్జరాదులను
నీ విప్పుడే విడువు మింతియేగాక 2625
ఎవరి భూములు వారికిచ్చి గుహునాజ్ఞ
భువి వేదమార్గమును బొంది మదముడిగి 2626
మను డట్లు కాదేని మహిని తారకుడు
కనినట్టి గతియె మీకర్మ యందౌను 2627

అని తెల్పుమనె గుహుండని వీరుడన్న
కనకన నేత్రాగ్ని కణములురాల్చి 2628
చూటుచూ వీరునింజూచి యిట్లనియె
క్రూరాత్మ నాముందు కూతువె యిట్లు 2629
నాకు లోబడినట్టి నాకుల నెల్ల
నేకరణి విడిపింతు నిల నాగుహుండ 2630
నగ బాలుడుగ నెంచి యట్లుంచి నాపు
పొగరెక్క క్షణములో బోకార్తునన్న 2631
వీఱంపు వేడియై పినర దౌర్భాగ్య
ఈరీతి నాడుని న్నిల గూలనేయ 2632
ఆగుహుని యాజ్ఞ నాకమరియెయున్న
వేగ నీతలపుట్టె విదళించనటర 2633
అన శూరు డటనొప్పు యసురులగాంచి
పని మించె నికవీని బంధింపుడనగ 2634
పరిఘ పట్టిస ప్రాస పాశగదచక్ర
ధరు లాతనిం జుట్ట దలచి యాగుహుని 2635
తలలు కంఠంబులు తనువులు గూడ
నలినలిగా జేసి నవ్వు చున్నంత 2636
శతముఖుండను వాడు చయ్యన దాకి
శత తీక్ష్ణ బాణములు చయ్యననేసి 2637
పట్ట బోయిన వాని బడవైచి కుతిక
బట్టి పీచిన వాడు పరలోకమరిగె 2638
ఆరీతి బలవంతులైన రాక్షసుల
వీరుండు సమవర్తి వీటి కంపించి 2639
పట్టణం బంతయును పడదన్నియపుడు
అట్టహాసంబుగా నంతరిక్షమున 2640
ఉదధులన్నియు దాటి యుద్ఘాటముగను
పదిలంబుగాజేర బాహులేయుండు 2641

అతని కౌగిటజేర్చి ఆయాసముడుప
కతనెల్ల నెఱిగించె కార్తికేయునకు 2642

శూర పద్మాసురుడు మంత్రులతో యోచించుట

ఈగాథ ఇట్లొప్ప అచట శూరుండు
ఆగంతుకంబుగా నసుర నాయకుల 2643
సభజేసి యిటుపల్కె షాణ్మాతురుండు
ఇభరాక్షసుని క్రౌంచు నిల గూలనేసి 2644
సుర పక్షమున జేరి శూరత్వ మెసగ
మరి సంధి నగరిలో మండితుండౌచు 2645
దూత పంపగ వాడు దుండగం బొప్ప
నేతీరు సల్పెనో ఈ రెఱుంగుదురు 5646
ఇప్పుడే మీరెల్ల నెంచి మీమదుల
కొప్ప రీతిగ దెల్పు డొక్కవాక్యమన 2647
కాలచిత్తుడు మహా కంఠమాయూర
శూలాతి ఘోరులు శుంభాదులెల్ల
నేమేమొ యోచించి ఈ రీతి ననిరి
ఈమాత్రమునకు నీకేల యీ చింత 2649
అంతగా యుద్ధమే యైన నొక్కకరి
అంతమందింపగా నమరి యున్నారు 2650
అదిగాక మనకోడి నట్టి నిర్జరుల
గదిసి వచ్చిన వాని గణుతింపనేల 2651
సురలోక మొక్కొకరి చూడ్కిలో మేము
హరియించగా సిద్ధమై యొప్పినాము 2652
అనుచుంత హరివక్త్రుడనె నన్నతోడ
కనుము నీవికనైన కాల బాధితము 2653
హరునితేజమును నీవల్పముగ నెంచి
పర మార్గమును బట్టి పాత్రికనెంచితివి 2654

ఈ యమాత్యుల మాట లెంతయునమ్మి
చేయ సంగ్రామంబు చేయి నిశ్చయము 2655

మన మూలమునగదా మఘవాదు లెల్ల
గనిరి కష్టము లట్లు ఘనవేద విధులు 2656

మన మూలమున గదా మహిని లుప్తించె
మన మూలమునగదా మహహానీయ తతికి 2657

కనరాని యిక్కట్టు గల్గె నీనాడు
మనకిట్టి చెడుపేరు మహియందు గలుగ 2658

అంచుకై దేవాదు లందరును గూడి
పొంచుగా జిచ్ఛక్తి బ్రోవ ప్రార్థించ 2659

ఈతీప గుహుడుగా యెసగెనేగాని
ఆతడల్పుండుగా డదియును గాక 2660

హరునిచే మనమంది నట్టివరములను
ధర నూట ఎన్మిదై తగు యుగంబులుగ 2661

నై యొప్పు నాయుష్య మది క్షీణమయ్యె
ఆయత్త మాయె మన కంత్యంబు గూడ 2662

మరచియే మనలోడ మహదేవుడనియె
మరణంబు దన కృతంబౌను మన కనుచు 2663

అదియెల్ల బరికించ నగ్రజా మనకు
తుది కాలమయ్యె నా దోచె రూఢిగను 2664

కనుక నందియమేల కార్తికేయునకు
మనము మొక్కినచాలు మహనీయుడౌట 2665

మనల సత్కృప తోడ మనుచునుగాన
గనుమింక నట్టి మార్గము మంచిదనగ 2666

శూర పద్మాసురుడు తమ్మునకు జవాబిచ్చుట

శూరు డనుజునివంక చుఱచుఱ జూచి
యోరి దౌర్భాగ్యుడా యోసింహవక్త్ర 2667

ధర జన్మలకు మృత్యు తానమె మొదల
మరణముఁ గెలువగా మహినోపగలరె 2668

మరణ జన్మలు జీవి మరచుట్టు లౌను
కరము మరణంబన్న కాలాను సరణి 2669

ఈ దేహమును వీడి ఇంకొక్క ప్రాప్త
మౌ దేహమందుంటె యౌనురా ధాత్రి 2670

జ్ఞానవంతులు మల్కనగ నెంతురీ సిని
గాన మరణ భయంబు గట్టి పెట్టింక 2671

అసుర జాతిని బుట్టి యబ్జాండముల
వెతనేలి దీక్షతో వీరయాగముల 2672

ఎన్నియో సల్పి యీ హీన మృత్యువున
కెన్న భీతిల్లగా నెంత వారమురా 2673

క్రౌంచతారకు లట్లుగాగ మాయందు
ఎంచ నిట్లయ్యెనం చెంచరే సురలు 2674

మనకర్మ ఫలమెల్ల మనము గాకుండ
అనుభవింతురె యన్యు లట్టి వికనేల 2675

వినుము నిశ్చయమింక వీరచిచ్ఛక్తి
మనల జంపగనెంచి మహాదేవు కొదవ 2676

చంప కెట్టులబోవు చచ్చు కాలమున
కంపించ తొలగునె కాల బాధితము 2677

మనయాయువై పోవ మనమెట్లు ధాత్రి
మన జాలుదుము రోరి మనగోరుటెల్ల 2678

కష్టముల్ జెందగా గాదొక్కొ నీదు
యిష్టమౌ నట్లుగా యిలనుండు మేను 2679

జన్య యాగమొనర్చి జగముల మెచ్చ
అన్యథాత్వము మాని యాపరంజ్యోతి 2680

యందు లీనింతు నే నంత్య కాలమున
సంచంబుగా ననిన హర్యక్ష ముఖుడు 2681

అననోడి తనయన్న నాతఁడు మెచ్చి
అనికి సద్ధంబయ్యె నాతఁడుఁగూడ 2682

షడానన శూర పద్మాసురులు యుద్ధమునకు తారసిల్లుట

ఈరీతి వారంత నచట సేనాని
భూరి కోట్లకు మీరు భూతవాహినులు 2683
మఱి గణాధిపులును మహిత విగ్రహులు
కరమొప్పు నవలక్ష గణములు రత్న 2684
సుతులైన సోదరుల్ చుట్టు బలియంగ
అతి మాత్రముగ సేన లన్నింటియందు 2685
తగిన వారిని గణాధ్యక్షులుగఁ జేసి
అగణితంబుగ దోగ నంత నారదుడు 2686
శూరు నిగమముఁ జేరి శూరా యుదేమి
కోరి యాహవమునకు గుహుఁడు నీదెసకు 2687
చేర నీవిట్లుండ క్షేమమా లెమ్ము
వారలను ఢీకొంట వశ్యకంబనగ 2689
ఆతడుం గూడ సైన్యాధినాయకుల
నాతిరుగా చేసి యఖిల సేనలకు 2689
వాని వరపుత్రుఁడై వరలు ధీరుడగు
భాను కోపుని మహా పతినిగాఁ జేయ 2690
సన్నద్ధులై యసుర సైన్యముల్ వెడల
గ్రిన్నన తత్పుతుల్ ఖడ్గఖేటాది 2691
ఆయుధంబులతోడ నంత రౌద్రమున
నాయత్తుడై యప్పుడాతడు వెడలె 2692
తారకాసురు జిత్తు తన మహారధుని
వీర బాహునిగాంచి వీక నవలక్ష 2693
సేనలఁ మరి భూత సేనలఁ గొనుచు
భానుకోపుని దాకు పనికి బొమ్మనగ 2694

అతీరు సైన్యంబు లట్ట హాసమున
భూత లాంబరములు ఘోరు కొనంగ 2695
దాకె నవాంపతుల్ దొర్కొన్నయట్లు
ఆకసానంతంబు లట దాకినట్లు 2696
సంకులం బడరంగ సైనికుల్ బెనగి
రంకూరితంబులౌ నట్టి రోసముల 2697
నొకని నొక్కడు బట్టి యుర్విపై కేయ
ప్రకటితంబుగ వానిపైదుముక నొకడు 2698
ఒకనితో పదిమంది యొకడు పదిమంది
నకలంకముగ దాకు చట్ట హాసముల 2699
తొడల గొట్టుచు పైకిదుమికి శాత్రవుల
మెడల బట్టునొకండు మీదిరి రోసమున 2700
మీసంబులను ద్రిప్పి మీపై కుతికి
రోసంబులను దాకి రొప్పులతోడ 2701
అట్టిట్టు పోరాడ నందైన పాద
ఘట్టనంబుల ధాత్రి కంపించుచుండ 2702
ముక్కలౌ రధ్యముల్ మొగ్గు ఏనుగులు
చక్కలౌ రధములుః చక్రముల్గాగ 2703
వడిగూలు బెక్కెముల్ బాహుశాస్త్రతతులు
నడయూడు ప్రేవులు న్నరములు గాగ 2704
రక్త వాహినులలో రహిఘూత ప్రేత
శక్తులాటల వేడ్క సల్పుచుండంగ 2705
అనిలాసురుని దాకెనపుడు సింహుండు
ఆని మయూరుని దాకెనపుడు నీలుండు 2706
గజముఖాసురునిపై గవిసె వామధుడు
విజయ సేనుని దాకె వీరరక్షుండు 2707
మాననీయుడు దాకె మహిష రాక్షసుని
భాను కోపుని దాకె వడి దండకుండు 2708

అనిలాసురుని దాకె నాపుష్పముఖుడు
ఘన చిత్రసేనుండు ఖరముఖుం దాకె 2709
ఈరీతి వారెల్ల రెసగి యొక్కొక్క
తీరుగా నొక్కొక్క ధీరు మార్కొంచు 2710
శరములం బరగించి చక్రముల్ రువ్వి
పరశువుల్ ఖడ్గముల్ ప్రాసముల్ వైచి 2711
గుంతలంబులు గుప్పి కూర్చి శక్తులను
పంతగింపుచు వైచి ప్రాణానలుడిగి 2712
పరవీర శవములఁ బరపి కుప్పలుగ
మరి ధ్వజంబుల గొట్టి మావులను గూల్చి 2713
అరదాళి ధరరాచి హస్తులను గూల్చి
బిరుదులఁ బ్రకటించి భీభత్సనర్చి 2714
రక్త ప్రవాహముల్ రణధాత్రి బరపి
దిక్తటంబులుగూడ ధిమిధిమిలాడ 2715
బ్రహ్మాండ భాండముల్ బ్రద్దలైకూల
బ్రహ్మాదులెల్ల దిగ్భ్రమల గూరంగ 2716
రణభేరు లటధాత్రి రణగణ మ్రోయ
తన శాత్రవు డెవండొ తన వాడెవండొ 2717
నేర్పరించగ రాక నిఖిల యోధులను
దర్పంబు లొప్పగా దాకి పోరంగ 2718

భూతరాక్షస నాయకుల సంగ్రామము

అనిలాసురుని వైచె నపుడు శుంభుండు
అనిహయూరుని నొంచె నపుడు నీలుండు 2719
గజముఖాసురు వైచె ఘనుడు మధుండు
విజయ రాక్షసు మించె వీక రుక్షుండు 2720
మానసీముడు గెల్చె మహిషరాక్షసుని
ఖాను కోపుండును వడి ఖండకుంగు 2721

అట్టి హాసములతో నంప వర్షముల
దిట్టంబుగా గురిసి తీవ్రకోపములు 2722
గూర్చి పోరగ భాను కోపుండు హెచ్చి
ధీరత్వమున నేయ దుర్వింతె దండకుడు 2723
పంత మేయగ బట్టి దండకుండధిపు
ఖండించి రథమ్ము జెక్కలు సల్పిమూతు 2724
ధాత్రి పై వగ వాడు ధద్దరిల్లుచును
ఆత్రంబు తోడ నొండరథమ్ము వహించి 2725
వేల బాణము వేయ విట్ట తాట్టనముగ
చాల దండకుడును స్యందనం బట్టి 2726
పట్టి గిరగిరద్రిప్పి పైకి విసరంగ
నట్టె ధాత్రినిగూలి యది చూర్ణమైన 2727

భానుకోపుని విజృంభణము

భానుకోపుడు మహా భయదమౌ శక్తి
పూని యేయ నతండు భువి మూర్ఛవాలిల 2728
అంత భానుడు దండినట్లె యొనర్చి
పింతగా బాణముల్ వేలు గురియించి 2729
భూత గణములనెల్ల పోరి పుచ్చుచుండు
ధీతిగన్గొని ఘోరకీర్తి నవలక్ష 2730
వీర లాతని నొగి వివిధాస్త్రములను
ధారగా గురియుంచ దప్పించికొనుచు 2731
వేను కోట్ల శరంబు లెక్కించి వారి
బాణాసనము లెల్ల ఖండనేయ ధాత్రి 2732
వీరసింహుడు ధాకి వివిధాస్త్రములను
ధారగా గురియగా దర్పించి యతడు 2733
నారాయణాస్త్రమును నారించివైవ
వీరసింహుడు ధాత్రి వెరమూర్ఛగూలె 2734

ర మార్తాండుండు వేల బాణముల
ధీర తన్గురిసియా ధీపు రథ్యముల 2735
ధరగొట్ట భానుండు దద్దరిల్లుచును
మరి యొక్కరథమెక్కి మార్కొని యేయ 2736
వీరమాహేంద్రు డవ్వీరుని దాకి
ధీరత్వమున నేయ దిర్దిర దిరిగి 2737
పలలాశి ఖడ్గంబు పరప మాహేంద్రి
నిలమూర్ఛ బఱుపగా హెచ్చి యావీర 2738
రాక్షసుండెదిరి యారాక్షసుదాకి
యాక్షణం బందు ఘోరాస్త్రముల్ వైచి 2739
కోటిందునురాల్చి గూల్చి పెక్కెంబు
మీటి సారధి నొక్కమేటి భల్లమున 2740
నేయగా భానుండు హెచ్చి వాహినుల
పాయ గొట్టగ వాని భవ్యరథ్యములు 2741
నంత నీశాత్మజుండద్భుత రీతి
అంతరిక్షంబుపై కపుడు జిమ్మంగ 2742
భానుకోపుడు రాత్రి బడిలేచి యతని
క్షోణి దూల్చెను నొక్క శూలము వైచి 2743
వీర మాహేశ్వరుడు వీరకాలుడును
వీరకేసరియును వీరనేత్రుకును 2744
అంతట నాదైత్యు నద్భుతరీతి
పంత గింపుచు దాకి భవ్యాస్త్రములను 2745
దనుజ నాయకులను ధరణి పాల్జేసి
తనువులు జించి చిత్రిపు పధంగూర్చ 2746
భానుకోపుడు వారిపై నసంఖ్యాక
బాణముల్ గుప్పించ వారును నేయ 2747
అంధకారము గప్పియసుర శూరుండు
సంధించి బాణముల్ చాలయేయంగ 2748

భానుకోపుడు వీరబాహువుని దాకుట

వీరబాహువు గాంచి వెసనారి గీటి
భువన లోకముల్ బొబ్బరిల్లంగ 2749
తేరితాగున్న లేకమై దివిరిన రీత
భూతేశ నేత్రాగ్ని పొంగారు నట్లు 2750
భానుకోపుని దాకి భళిర యోదైత్య
ఆనందమాయెనీ అట్టహాసమున 2751
చలమున నను దాక నై యింకరార
తెలియు నీకో నాకొ తిక్కయిక ననగ 2752
భానుకోపుడు తేరి పారగాగాంచి
పూని నాముందు నీ పొగరేల వీర 2753
ఆనాడు దూతవై యార్చటిల్లితివి
యీనాడు యోధవై హెచ్చుచున్నావు 2754
కనుమింక నిను ధాత్రి గడియలో గూల్తు
నన దుష్టుడా దూతనై నేనురాగ 2755
ఏమూల నుంటివో యెఱుకయే లేదు
ఆమాట లట్లుంచి అనికి రమ్మనగ 2756

వీరబాహు భానుకోపులు ఘోరముగాపోరుట

కనిదైత్యుడా రంబకముల నేయంగ
ఘన వీరబాహుడును ఖండించి మించ 2757
అని దైత్యుడుగ్రుడై యర్వదేయంగ
అనవర్గళంబుగా నవిగూఢ ద్రుంచె 2758
భానుకోపుడు హెచ్చి పదివేలనేయ
తోనవీరుడు వాని దూల్చు నిర్భరను 2759
ప్రళయ కాలాభ్రముల పగిది గర్జిలుచు
తలప విండ్లును రోహితంబులై యొప్ప 2760

శరరోచులెల్ల చంచలలుగానైన
మరిబాణవర్షముల్ మస్తుగాగురియు 2761
ఘనులైనవారి సంగర నైపుణంబు
ఘనదివ్యు లనిమిష కట్టరుల్ గాగ 2762
వీరబాహుఁడు వాని విలుద్రుంచి యార్చ
మీరి భానుండొండు మేటి విల్లంది 2763
వీర బాహుని పైవ వీర రౌద్రిమున
క్రూరాస్త్రమున దైత్య కోదండమేసి 2764
కవచమున్నఱుకగా గడగి భానుండు
అవగుణింపకనేసె నయుతాంబకములు 2765
వీపు డల్లేయనా వీపు లిర్వురును
ఆఁటింపుచు బోర నసురనాయకులు 2766
వీరబాహునుజుట్టి వివిధాంబకములు
క్రూరంబుగానేయ గుహుని ధ్యానించి 2767
అట్టహాసమొనర్చి అసుర నాయకుల
డిట్టంబుగా దిమ్మదిరుగ సేయంగ 2768
వీరబాహూ నిన్ను విడువ నేననగ
శూరపుత్రి యింక చూడరాయనుచు 2769
సవ్యాప సవ్య విస్తార రీతులను
నవ్యఫక్కిని వారు నడపి తేరులను 2770
తీయుటల్ వేయుటల్ తెలియరాకుండ
పాయుటల్ దాకుటల్ భావింపరాక 2771
కోట్ల కుక్కలరీతి కవ్వించి కొనుచు
యేట్లాటలాడగా హెచ్చి వీరుండు 2772
భానుకోపుని మూర్ఛ బఱపి సైన్యముల
నోనేయ దైత్యుడును నూల్కొనియపుడు 2773
తనలోనెనెంచె నీతని నొంచు నట్టి
మొనగాడు లేడింక మూడు లోకముల 2774

గడియలోపల వీని గడతేర్చకున్న
మడియ జేయడె నన్ను మచ్చరిక ననుచు 2775
పెల్లేయ నతడేయ పెనుమంట లెగసె
తల్ల డిల్లెను లోక తండ మాపైని 2776
ఇరువురు విరథులై హెచ్చి వేర్వేరు
అరదంబులను నిల్చి యపుడు బోరంగ 2777
రాక్షసాధిపుని సారథిని బోకార్చి
పక్షస్థలిని జొన్పె దివ్యాస్త్రమొకటి 2778
అరదమొండెక్కి బోనంతలోనతని
తరకసంబును గొట్టి తనువునోనేయ 2779
ఔర వీడింక నా కలవిగాడనుచు
నారటింపుచు మోహనాస్త్ర మేయంగ 2780
మూర్ఛ నందిన వీరు మూర్ఖ రాక్షసుడు
ఆర్చి శిరమును గోయ నపుడెంచుచుండ 2781
శిఖి వాహనుడు రాజశేఖరాస్త్రంపు
ముఖ మహాస్త్రంబేయ మోహనాస్త్రమును 2782
భానుండు చీకటిం భంజించునట్లు
పోనార్చె తనవాడు పొంగగా నపుడు 2783
అతిశయిల్లుచు వీరు డమిత కోపమున
క్షితిగూల్తునింక నీ చెనటి నటంచు 2784
పశుపతాస్త్రం దెత్తు ఫక్కి గమనించి
వశముగా దనియెంచి భానుడని వీడి 2785
పురము జేరెను బుధుల్ పొంగగానపుడు
కరము నాతీరు నాకర్ణించి శూరు 2786

అతిశూర సురేంద్రులు యుద్ధమున కేతెంచుట

దారాత్రి వేగించి యరుణోదయమున
వారలన్ బనిచి తత్సర్వ లోకముల 2787

గల రాక్షసులను వేగమున రప్పించి
అల తారకుని పుత్రు హరివక్త్ర తనయు 2788
లతిశూరు డసురేంద్రులను వారిసైన్య
పతులుగా జేసి యొప్పుగ నంప వారు 2789
పటహ కాహళ ఢక్కా పణవాదులొప్ప
పటు వాజి రథహస్తి భటవీరు లెసగ 2790
సమయోద్ధితార్ధ విస్తార ఘోషమున
భ్రమజెంద లోకముల్ ప్రళయమో యనగ 2791
పఱతెంచె శరజన్ము బలములు రాగ
నిరువాగు సైన్యంబు లెసిగి దార్కొనగ 2792
చరణ ఘట్టన రజచ్ఛయమెల్ల రేగి
తరణిని గప్పరక్తము దాని నణచ 2793
భూత సేనలు పీక పొంగి బడబాగ్ని
రీతి తరుగిరులెల్ల రెచ్చియేయంగ 2794
అసురులు నిజసాధ నాదు లేయంగ
వెస భూతసైన్యముల్ వెనుకంజలిడగ 2795
నాయకుల్ చెలరేగి నాకారి తతుల
నేయగ రుధిరముల్ హెచ్చగా దుష్ట 2796
ఖగ పిశాచాదు లాకలి దీర మెసవి
మిగులుగా శూరుండు మించి యదిగాంచి 2797
దశసహస్ర తురంగ దర్పితం బౌచు
ఆశని కల్పితమైన యరదమున్ బరపి 2798

అతిశూరు డుగ్రునిచే జచ్చుట

కాలాభ్రమమురీతి గర్జించి బాణ
జాలమున్ వర్షింప నరగ నాభూత 2799
పతులలో నుగ్రుండు పగరపైనడరి
అతి చిత్రముగ శూరునంటి వర్మంబు 2800

చించి యరదము నేయ చెలగి శూరుండు
యెంచి వానిని రక్త మెసగగా జేయ 2801
రథరథ్యములగూల్చి రభసించి యతడు
ప్రధన మందతిఘోరు పైకి లంఘించ 2802
మరియొక్క రథమెక్కి మార్కొనియుగ్రు
సురము నేయగ హెచ్చి పూన్కినిదైత్య 2803
రథ సూతుకేతు రథ్యములను గూల్చి
యథమస్థునిగ జేయ నన్య రథమెక్కి 2804
అనలాస్త్ర మేయగా నయ్యుగ్రు డగ్రు
డసి దాని మ్రింగగా నని శూరుడంత 2805
వారుణాస్త్రమునేయ వాడట్లు మ్రింగె
కోరి బ్రహ్మాస్త్ర మా క్రోశించిపైన 2806
ఉగ్రుండు గుహునెంచి య్యుగ్రుడై దాని
నిగ్రహించిన వాడు నిశిత రోసమున 2807
నారాయణాస్త్రమును నాటనేయంగ
కోరియుగ్రుడు దాని గూడ భక్షించె 2808
ఆశ్చర్యమంది యా యతిశూరు డుగ్రు
నిశ్చయింపగ లేక నివ్వెర పడుచు 2809
పశుపతాస్త్రమునేయ పరికించి దాని
నిశితరూపము గాంచి నిలచి యుగ్రుండు 2810
బాణాసనంబు లప్పట్టున వదలి
స్థాణునెంచుచు మన స్థాణుడైయుంత 2811
అతని నంటక చేరె నాకసంబునకు
అతిరేకముగ నన్న నపుడు శౌనకుడు 2812
అనియె సూతుని తోడ నాయస్త్రమెట్లు
అనుపయుక్తంబయ్యె నాయుగ్రుపట్ల 2813
నన సూతుడనియె ము న్నతిశూరునకును
ఘన మహేశ్వరుడిచ్చు కాలంబునందు 2814

అయత్త హీనుడై యదరి యేయంగ
చేయజాలదు దీని చేష్ట యేమియును 2815
అనె గాన దీని విధ మట్లయ్యె నింక
వినరయ్య నద్దాని విధమట్లుగాగ 2816
అతిశూరు డతి శూరుడౌచు నాభూత
పతి దండమున నేయ బట్టి తనచేత 2817
దాని చేతనె గొట్టి దైత్యుడీల్గంగ
పూని దివ్య గణంబు పొంగగా నచట 2818
సుమవృష్టి గురియగ చూచిహర్షమున
కొమరు సామియు మెచ్చె కోరి నాయుగ్రు 2819

అసురేంద్రుని యుద్ధము

అదిగాంచి యసురేంద్రు డాగ్రహాండగుచు
పదులు వందలు వేలు బాణముల్ గుప్పి 2820
భూతగణములనెల్ల బోకార్చి హెచ్చు
రీతి గన్గొనియట్టె రేగి కనకుండు 2821
అతని రథమున వ్రాలి యతని గార్ముకము
క్షితివైచి మించి యేసెను దేహమవియ 2822
ఒండు తేరతడెక్కి యేయ జిక్కకయె
మండి రివ్వున బంతి మాడ్కిగా నెగసె 2823
మత్తుండు దాని యా మనుజాశి యెడల
నెత్తుటం జొత్తిల్ల నెరవ బాణముల 2824
పడనేయ సింహుడా పట్ట జృంభించి
పడి రథ్యముల గూల్చ వాడుగ్రుడౌచు 2825
కుంతలంబున గొట్టి కుధరపై నేయ
అంతలో దండకుం డాతనిదాకి 2826
వాని రథమును వీచివైవ నొండెక్కి
పూవి దండకునేయ భూమిపై బడియె 2827

సోమకుం డడరి యాసురవైరిదాక
క్షేమాస్త్రముల వాని పృథ్విపై నేసె 2828
విజయు డంతటదాకి వివిధాయుధముల
అజయుడై పోర దానతనిని దూల్చి 2829
దండంబు దాల్చి యాదైత్యు డుగ్రముగ
గండడంచగ భూత గణములనెల్ల 2830
వీరబాహువు దాకి వివిధాస్త్ర సమితి
గూర్చి రువ్వగా గూలి యొక్కింత 2831
వీరబాహుని వేసి వీర రౌద్రమున
ధారకుంగొట్టి కోదండంబు దునుమ 2832
అతిడొక్క బలువింట నసురుని నేయ
నతడు ఖడ్గము బట్టి నాదైత్యురథము 2833
పైకెగసి తలబట్టి పదపైచి యతని
ప్రకటితంబుగ పీక పరపర కోసె 2834
అసురసేనలు దాని కావురు మనగ
వెన భూత పక్షంబు వీక్షించి మెచ్చ 2835

శూరపద్మాసురుడు యుద్ధమునకు వచ్చుట

పతులీవిధంబుగా పడుటకు నోడి
దితిజులెల్లను బాఱదిక్కులుపట్టి 2836
శూరపద్మాసురుడు చూచి కోపించి
ఘోరంబుగా నార్చి గుణము మ్రోగించె 2837
సుర తండములు వాని జూడ హడలెత్త
మరియు లోకములెల్ల మారు మ్రోయంగ 2838
సేనాధిపతులెల్ల చుట్టుక్రమ్ముకొని
పూనియేయుచు నుండ బొంగలించుచును 2839
పదులు వందలు వేలు పదివేలు లక్ష

గుదులు గుదులుగ పీక గ్రుమ్మరించుచును 2840
కాయముల్ తూట్లుగా గాయములజేసి
ఆయాస మొనరించ నరి నవలక్ష 2841
వీరులాతని దాక వేగంబ యతడు
వారినందరనేయ వాడి తనపేరు 2842
వీరమార్తాండుండు వీకదనుదాక
శూరుడాతని పైచె చోద్యంబుగాను 2843
వీరరాక్షసుడంత వేగ దాకొనుచు
శూరుకరమున నొప్పుచున్న కార్ముకము 2844
ధారుణిం బడగొట్ట దైత్యుడుగ్రముగ
వీరరాక్షసునెత్తి వినువీధి విసరె 2845
వీరమాహేంద్రుడు విల్లు మ్రోయించి
శూరుని పెల్లేయ చొక్కియొక్కింత 2846
వీరమాహేంద్రుని విసరి వేయంగ
వీరవరుండేసె వివిధాంబకములు 2847
శూరుడాతని పైచె శూలాకృతమున
వీరమాహేశుండు విశిఖంబులేయ 2848
శూరు డాతనిగూడ చొక్కించి మించె
వీరకేసరి హెచ్చి వీకనేయంగ 2849
శూరుడేయ నతండు చొక్కిధరవ్రాలె
వీరసింహుడు మహా వీరాంతకారి 2850
శూరాదులను గూడ చొక్కగానేయ
వీరబాహుడు రాగ వీక్షించి యనియె 2851
వారక దూతవై వచ్చి కొందరిని
గారించి యేగిన ఘనుడవా నీవు 2852
పోరు మిచ్చట నీదు పొగరడగింతు
మీరి నిన్ననిపిన మేటితో గూడ 2853

నన నంతమొనగాడ వౌటచే నాడు
మని యెట్లొ నాచేత మహినిల్చి నావు 2854
అని శూరుదేయ నత్యంత శీఘ్రముగ
ఘన వీరబాహు జుల్కనగ నవిదుృంచి 2855
శూరపద్మ నంతడు చుఱచుఱ జూచి
కూరాంబకములచే గుృచ్చియని హెచ్చి 2856
కోటి బాణంబుల స్సూర్చి సారధిని
మీట శూరుడు వానిమెచ్చి యరదంబు 2857
తెృళ్ళనేయగనొండు తేరతండెక్కి
పెల్లార్చి యాగ్నేయ పృషదశ్వ వరుణ 2858
యామ్య సుతాృమ సప్తాశ్వ శుభాృంశు
సౌమ్య కవ్యాద వైశృవణ పరమేష్ఠి 2859
దామోదరాస్త్రముల దైత్యునేయంగ
భూమిపై గూలె నప్పుడు వానిదాకి 2860
వీరబాహువుచాల విస్మయంబంది
యూరకాతని గాంచు చుండు శూరుండు 2861
అగుదువు రోరి సాహసుడ వీవనుచు
ఎగతాళిసేయగా హెచ్చి వీరుండు 2862
పాశుపతమున నేయ పలలాశిగూడ
ఆశరమె యేయగా నవిరెండు గూడ 2863
అవనిపై గూల నత్యధిక బాణముల
నవగుణింపకనేయ నధికరోషమున 2864
శూరుదేయ నతండు చొక్కిధరవాృల
పూరించి శంఖంబు బొబ్బరిల్లుచును 2865
దివిజసేనల నేసి దీప్తించు చుండ
గవిసె సేనాని యదిగాంచి తీవృమున 2866
రణభేర్లు మోృయగా రాక్షసుండతని
గని పల్కెనిట్లు నీ గణనాధు లెల్ల 2867

పడుచైన గని నీదు బాల్య చాపలము
విడువుమికనైన నీ విష్ణ్వాదిసురల 2868
చందమౌదువన నా షాణ్మాతురుండు
మందస్మితుండౌచు మనిజాశి కనియె 2869
భేషభేషిక నట్టి బింకమేపార
రోషమెల్లను నాకు రూపించు మిచట 2870
అనగ శూరుం దప్పు డట్టహాసమున
గుణనాద మొనరించ ఘూర్ణిల్లె ధాత్రి 2871
కార్తికేయుడొనర్చు కార్ముక ధ్వనికి
ఆర్తత్వమొందె నీ యబ్జజాండంబు 2872
శూరుండు రోషమున సునిశితాంబకము
లారూఢముగనేయ నాగుణుండేయ 2873
నొకని నొప్పక నొక్క డొకనిపై గవిసి
ప్రకటితంబుగ బోర బాహులేయుండు 2874
సరగ సూతుని రథాశ్వములతో గూల్చి
మరియార్చ శూరుండు మహిత శూలమును 2875
అడరించగా ద్రుంచి యాంబికేయుండు
వడికిరీటంబేసి వర్మ మవియించ 2876
అంతలో రాత్రించరాధి పతులెల్ల
పంతగించుచు క్రమ్మి బహుళాయుధముల 2877
పరుప శక్తిధరుండు పరికించి వీక
తరణికోటి ప్రభల తనరుచక్రమును 2878
కరమున వీక నాకర్షించిపైవ
పరగి దెసలెల్లెడల భగభగమనుచు 2879
లాఘువంబున పైకి లఘించ గాంచి
యాఘునుండరిగె గేహపు జాడబట్టి 2880
సురమహాసేనాని చూచి దన వారి
పురలుంఠనము సేయ బోవుడీ యనగ 2881

సందడింపుచు బోయి సాలముల్ వైచి
అందందు మార్గంబు లరికట్టుచుంత 2882

అతిఘోరుని మేఘుడు వధించుట

అదిగాంచి పురరక్షకతిఘోరదైత్యు
డెదిరించ సేనతో నెనగె సంగరము 2883
అతిఘోరు డతిఘోరుడౌచు ముసలంబు
నతిఘోరముగ బట్టి యార్భటిల్లంగ 2884
భూతసైన్యములెల్ల బొంద దైన్యంబు
భూతనాయకులలో భూరి మేఘుండు 2885
పర్వతంబేయ నా పలలాశి గూల్చ
పర్వన మేఘుడప్పలలాశి వీవ 2886
వసురుడా విసురుచే నవనిపై గూలి
వెసదన్నుకొని వేగ విడచె బ్రాణంబు 2887
భూత సంఘంబెల్ల బురుజులు బీకి
ఆతీరుగా గోపురాదులవైవ 2888
బృందారకులుగాంచి బిక్కటిల్లుచును
సందడింపుచు హెచ్చ సర్వనగరంబు. 2889
ఆభీలగతి నాశ మౌనట్లొనర్చి
భీభత్సుగా జేసి పేర్చి యార్వంగ 2890
భానుకోపుడు తండ్రి పదముల కెఱగి
దీనుడై యపుడైన తెఱగెఱిగించ 2891

భానుకోపుని రెండవ యుద్ధము

ఆతడుల్కుచు వానికప్పు డిట్లనియె
నేతీరుగానైన నణతునె గుహుని 7892

వీరబాహుని జంపు విధమెట్టులైన
నారయు మీవంచు నాతని బనిపి 2893
దనుజ శిల్పికి దెల్ప తక్షణ మతడు
ఘనముగా పూర్వపై ఖరి తీర్చె పృధివి 2894
అంత మహాకాయుడనువాని వీటి
కెంతయు గాపుగా నేర్పాటుజేసి 2895
భానుకోపుడు మహాభక్తి చేకూర
వాని యవ్వను మహాభక్తితోదలచ 2896
అరుదెంచగా మ్రొక్కి యవ్వనాచేత
దురమునందున వీరు ద్రుంచగా జేయు 2897
మన సంతసించి యాయమ్మ మాయాస్త్ర
మునునిచ్చి దీననేపున గల్గుశక్తి 2898
ఒకదినంబున శత్రు నొంచి యొప్పారు
ప్రకటితంబుగ నంతపైన గాదనుచు 2899
నాపె యేగగ నాత డతిశయంబంది
చాపతూణీరాది సర్వసాధనల 2900
నొప్పి యసురులు గొల్వ హొయలుగావెడలి
తప్పెటల్ మురజాది ధ్వనులుల్లసిల్ల 2901
అనిధాత్రిజేరి తురగాస్యునిజూచి
చని వీరబాహుతో సరగ నిట్లనును 2902
మొనగాడవైన నిక మొనలతోరమ్ము
మన నాతడప్పుడే యరిగి యా గుహుని 2903
సభనున్న తద్వీరు జయ్యన బిలిచి
అభియాతి పేరుతో నంతయు దులుప 2904
భగ్గునమండి యాబాహులేయునకు
అగ్గలికతో మ్రొక్కి యడుగ తదాజ్ఞ 2905
ఆనతియ్యగ నాత డద్భుత రీతి
పూనిసేనల తోడ భువనంబులదర 2906

అరదమారోహించి యార్భటిల్లుచును
మురజాది వాద్యముల్ మ్రోయుచుండంగ 2907

వీరబాహు భానుకోపులు ఘోరముగా బోరుట

సర్వసన్నాహుడై శరజన్ము దలచి
గర్వించుచున్న రాక్షస సేనదాకె 2908
రణ వాద్యముల ఘోర రవముప్పతిల్ల
గుణరణ ధ్వనులను ఘోరంబుగాగ 2909
ఒండొరుల బాణాదు లొండొరులు దునుమ
పిండి పిండిగరంలి భీభత్సగాగ 2910
కరములు చరణాశికములును ధాత్రి
బరగ యోధుల యందు భటుడొక్కభటుని 2911
నేలగొట్ట నొకండు నింగి విసరంగ
చాల గెల్చిన యప్డు సంతసంపుచును 2912
కొంద రద్భుతముగా కొందఱన్నార్చి
చిందములూర్పించి చిందులేయంగ 2913
రక్తంపు వాహినుల్ రణధాత్రి హెచ్చ
శక్తితో బోరాడె సర్వసైన్యములు 2914
భానుకోపుం డంత్య భానుండె ననగ
పూని భూతంబులఁ బొరిబుచ్చుచుండ 2915
వీరబాహువుగాంచి విలయ రుద్రుడన
కోరి యాతని దాకె గోపురుండౌచు 2916
పంచాస్యములు మహా భల్లూకములును
యెంచ శార్దూలంబు లిభరాజములును 2917
దారుకొన్నట్లుగా దాకి వారంత
పేరులై యేట్లాడ విశిఖంబు లెల్ల 2918

తారా పథంబున న్దారి సర్పముల
తిరుగా బోరి ధాత్రిని రాలుచుండ 2919
సవ్యాపసవ్య విస్తార మార్గముల
నవ్యమై ఖరులలో నలువాదులెన్న 2920
రథరథ్యముల తోడ రహిని నాకంపు
పథమున న్విహరించి బ్రహ్మలోకంబు 2921
నందు నొప్పుచు నెందు నరయ దారౌచు
సందులేకుండ వీక్షణముగా బోరు 2922
చుంటి దైత్యుడు పీయ సునిశితాస్త్రముల
దండిగానేయ నాతంతును హెచ్చి 2923
ధర గూల్చె సూతు కేతనముల తోడ
అరదంబు మరియొక్క నరదంబునెక్కి 2924
కరము వీరుని నేయ కంపించి యతడు
కరలాఘవం బొప్పగా నతనినేయ 2925
వారుణాస్త్రము నేయ భానుకోపుండు
వీరు డబ్ద్యమునను వెడలించె దాని 2926
అసురుండు కోపించి యనిలాస్త్రమేయ
వెస బన్నగాస్త్రమున పృథ్విపై గూల్చె 2927
గరుడాస్త్రమేయగా కలుషించి యతడు
ధరగూల్చె వృషభాస్త్ర త స్తంబొనర్చె 2928
నారాయణాస్త్రమును నాకారివైవ
వీరభద్రాస్త్రమున వీరుండు గూల్చె 2929
పశుపతాస్త్రంబేయ భవుని సుతుండు
పశుపతాస్త్రముననే బడనేసె దాని 2930
నిపుణులై వారిట్లు నిగిడి పోరంగ
అపుడు భాస్కర బింబ మస్తాద్రి జేరె 2931
తఱియందు మదినెంచి దైత్యాత్మజుండు
మఱి యదృశ్యం బయ్యె మాయ రోదసిని 2932

అప్పుడు దైత్యుండేగి యనిపీడి యనుచు
సపచితి భయము లేదనుచు వారుండ 2933

అతడు పొంచుండి యా యర్ధరాత్రిమున
అతిమాన మైన మాయాస్త్రంబు నేయ 2934

అది మహాఘోరమై యరి పక్షమెల్ల
నదిమి వీరుండాది యైన నాయకుల 2935

అంబుధిని పైవ నా యసురాత్మజుండు
సంబరంబున నేగి జనకుని గాంచి 2936

పరిపంథి బలమెల్ల వధియింప బడియె
మరి వీరబాహుడును మరణించె ననగ 2937

తనకుమారుని మెచ్చి దైత్యుడానంద
వనధిలో దేలాడి వాని గీర్తించె 2938

ఇక్కడి కథలెల్ల నిట్లుండ గుహుడు
అక్కడగని యెల్ల నతనిదౌశ 2939
గని మాయ బాణముఁ గారించి కూల్చు
మని పంప నది కోటి యాదిత్య తేజ 2940

మెసగి రోదసిభాగ మెంతయు బర్వి
యసమ కాలాభీల మౌచు గర్జిలుచు 2941

వచ్చి మాయాస్త్రముఁ వ్రచ్చి రూపరచ
చెచ్చెరగ సుఖశక్తి జెందిమరి లేచి 2942

వీరబాహుండాది వీరులెల్లరును
తారకాంతకుని సత్పదముల కెఱగి 2943

భూతసేనలు పురమును దహించుట

అధిక రోసములతో నరుల గూల్చంగ
పథము నన్వేషించు పట్టు యోచించి 2944

వీరవాహుడు దనుజ వీరులను భూత
వీరులను దిలకించి పేర్లెత్తి చూపి 2945

మాయాస్త్రమున నట్లు మనల వంచించి
పోయిన దుష్టుడీ పురమున నుండు 2946
కాన సైన్యముతోడ కదలి మీరెల్ల
దానిని దహియించ దైత్యాధముండు 2947
వడి బయల్పడ దాకి వదలక పట్టి
మడియింతు నింక షాణ్మాతురు నాన 2948
యనపొంగి వారెల్ల రప్పుడే కదలి
ఘన పశ్చిమపు కోట కశ్రిమ్మగానచట 2949
అగు వ్యాఘ్రదత్తుడా యార్పాట మెఱిగి
పగతురందాకె నొప్పగు సేనతోడ 2950
కరశూలమున వాడు కడు విజృంభించ
హరియను భూత నాయకు డంత దాక 2951
వీరులై యొండొరుల విదళించి కొనుచు
తారు మారొచు నిద్దరు పోరపోర 2952
వ్యాఘ్రదత్తుని కైనెత్తి వైచి మెడనొక్కి
శీఘ్రించె బలిమిచే చిదిపి బోకార్చె 2953
అంతభూతబలంబు లార్చి ప్రాసాద
సంతతుల్ బడవైచి శాలలం గూల్చి 2954
మూకలం బోకార్చి ముట్టించి పురము
నాకీలి కర్పితం బంత సేయంగ 2955
దనుజాలయములెల్ల దహియింప బడగ
దనుజు లేడ్వగ కాపుదనుజులం దొకడు 2956
శూరపద్ముని తోడ చొప్పెల్ల దెలుప
మీరి యాశ్చర్యమున మేను భగ్గుమన 2957
చిందువందొచు నటచేరి సారథిని
స్యందనంబును దెమ్ము షణ్ముఖుండాది 2958
శాత్రవుల బలియిత్తు క్ష్మాస్థలి కటంచు
నాత్రించుగా పల్కు నసురునిగాంచి 2959

సుతుడౌ హిరణ్యాకాసురు డిట్లు పల్కె
మతినెంచు మాతండ్రి మంచి చెడ్డలను 2960

హిరణ్యాకాసుర శూరపద్మాసురుల సంవాదము

తెల్పుచుంటిని మహాధీమతుల తెలుగు
అల్పబుద్ధుల కౌనె యవని లాభంబు 2961

ఆసక్తైనను మితంబైననే మేలు
ఈసుకూడదు ధాత్రి నెంతవారికిని 2962

కశ్యపబ్రహ్మకా ఘనమాయ యందు
దృశ్యమైతిరి మీరు తేజముల్ సెలగ 2963

అసురలోకముకెల్ల నధిపతులౌచు
ఎసగి వారిలయందు నీశ్వరు కరుణ 2964

ఘన వీరయాగ సంఘటనల చేత
యనలాక్షు మెప్పించి యధికులైనారు 2965

దానితో బరితృప్తి దారి గాంచకయె
మానవాదులనింక మౌని సంతతుల 2966

గారించ మీకెట్లు గలుగును సుఖము
ఆరీతిగా భవత్కారా గృహముల 2967

ఇల్లాండ్రి బిడ్డలను యెడబాసి సురలు
అల్లాడు చుండిరే యదియెల్ల మనల 2968

కట్టి వేధించదే క్రౌంచఘ్నుడనగ
ఎటివాడంచు నీవెంచు చున్నావా 2969

మనచేతలకు నోడి మహిత మౌనిష్ఠ
ననిమిషాదులు శక్తి నాహూతుజేయ 2970

ఆపె మహాసేనుడై మనల గూల్చ
నీపగిది జూపట్టి నీకు తేజమున 2971

పీరప్పువుగూడ వీక నాశక్తి
ధీరాంశయే యౌను తెలియుమో తండ్రి 2972
కనుక వారల దాకి కంన నేగెల్తు
వను మాటలను మాని యమరుట విడచి 2973
ఇప్పుడైనను వాని నెంతయు జేరి
తప్పొప్పుకొని మ్రొక్కదయనేలుననగ 2974
శూరపద్ముడు దండశూకమై ననగ
ఓరి యేమంటివీ వూహించినావొ 2975
బోధించిరో యొండ్లు పౌరదారి నీకు
ఆధార మేది నీవనిన మాటలకు 2976
లోకు లెవ్వరో చాల లోభులై కూయు
కాకి కూతల నెంచగా నౌనె నీకు 2977
తారకాసురక్రౌంచ దనుజులలైన
ధారుణి నేనిల్వదగునె హీనముగ 2978
ఎట్లైన మనమట్టి హీనమౌబ్రిదుకు
కెట్లోర్వగల ముర్వి నికనుండుకన్న 2979
పోవుటేమేలు నా బుత్రిడ నోడి
దైవ నిర్ణయమంచు దలచి యిట్లనియె 2980
అయ్యరో తెలియకట్లంటి క్షమియించి
కయ్యంబునకు బంపు కరుణతో ననిన 2981
శూరుండు తలయూచి సుతుని బొమ్మనగ
నారటింపుచు నాతడప్పుడు వెడలె 2982

హిరణ్యాసురుడు యుద్ధమునకు వెడలుట

పటహ కాహళ ఢక్కా వాద్యాదులెసగ
పటుతర వాహినుల్ బలియ మాతంగ 2983

తురగ రథాళితో తూర్ణంబ యరిగి
పరగ గాంచెను భూత సైన్యవాహినుల 2984
తనసేన నాల్గుగా తనర భాగించి
అనవరోధకముగా నతడు జృంభించ 2985
అది వీరుడూహించి యతని వాహినుల
పదిలంబుగా నల్లెపాయ లొనరించి 2986
పరగు ముద్గర భిండివాల చక్రముల
మరియు తోమరముల మార్గణంబులను 2987
పోరాడ నవియెల్ల పొడిపొడిగాగ
భూరి రాక్షసులును భూతసైన్యములు 2988
కరనాసికాంగుళీ గళశిరః కర్ణ
చరణాక్షికటిదంత జంఘాది మాంస 2989
భగ్నులై రక్తప్రవాహ సంకీర్ణ
మగ్నులై యాయుద్ధ మహినెల్ల నొప్ప 990
ఆతురంబుగ దాకి యా హిరణ్యకుడు
భూత గణములనెల్ల బోకార్చుచుండ 2991
నీలుండెదిర్చి నిలు నిలు మంచు దాకి
చాల భూధరమేయ చలియించి యతడు 2992
శితశరంబులు గుప్ప జృంభించి నీలు
డతని రథంబుతో నంతబై కెత్తి 2993
దిరదిర పదిసార్లు ద్రిప్పి యుప్పరము
కరము జిమ్మ రథంబు కాశ్యపిన్గూల 2994
లేచినీలుని నేయ లెక్కింపకతడు
ఊచిగదనేయగా నొచ్చి దైత్యుడును 2995
మాయస్త్రమేయగా మహిత నీలుండు
నాయెడ ధరగూల నదిగాంచి యటకు 2996
వీరబాహుండేగి విజ్ఞాన మనెడి
ధీరాస్త్రమును నేసి ద్రెళ్ళించి దాని 2997

వీరుండు రథరథ్య వితతి నోనేయ
ధీరత్వముడిగి సుస్థిర మనోవర్తి 2998
దారిగానగ లేక దైవాజ్ఞనెంచి
పారి యర్ణవములో బడి మత్స్యమయ్యె 2999

అగ్నిముఖుడు యుద్ధమున కేతెంచుట

అదివిని శూరుం డహంకరింపుచును
బదులాడగా నోటుబడి యుండ గాంచి 3000
ఆ హిరణ్యుని తమ్ముడౌ నగ్నిముఖుడు
ఊహించి తనతండ్రి కొప్ప నిట్లనియె 3001
కష్టముల్ రావొక్కొ కాలానుసరణి
భ్రష్టవైఖరి గూరి భ్రమచెందనేల 3002
ఏ కొందరో బోవ నింతగా నీవు
చీకాకు జెందగా జెలగునే తండ్రి 3003
మన బలం బావంత మడియనే లేదు
నను బంపు మీరెల్ల నన్ను మెచ్చంగ 3004
వీరబాహుని పట్టి వేగ దెచ్చెదను
ధీరత్వమున నన్న దేవారి మెచ్చి 3005
అతని బొమ్మనగ వా డఖిల శస్త్రాస్త్ర
వితతి నొప్పుచు మహా వీరుల తోడ 3006
భేరీ మృదంగాది భీషణార్భటుల
నారడంబుననేగి అరిసేనదాకె 3007
ఈ రీతి సైన్యంబు నెంతయు దాకి
పోరాడు చుండనా స్ఫోటించి ఘాత 3008
వీరు లెల్లెడ దాకి విశిఖాళినేయ
క్రూర రాక్షసులందు కుంభ ప్రచండ 3009
సోమ కంటక మహా శూలపు జంఘ
భీమ ముఖాదు లుప్పెన క్రిమ్మ రీతి 3010

జృంభించి ఘూతాళి జీకాకొనర్చి
గంభీరముగ నార్చి గారింపు చుండ 3011
వీర పురందరుడు వీకతో దాకి
వారి రథములనెల్ల వ్రిక్కలుగ జేసి 3012
వారి నందరనేస వారిలో కుంభు
ధారుణింగూల్చ నత్తరి నగ్నిముఖుడు 3013
శరవేగమున దాకి శక్తి యడరించ
ధర మూర్ఛవ్రాలె నత్తరి దానిగాంచి 3014
వీర బాహువు రాగ వెసనగ్నిముఖుడు
ధీరత్వమున వల్కె తెలియరా వీర 3015
విని యుంటి మున్నె నీవృత్తాంతమెల్ల
క్షణములో నిన్ను కాశ్యపి గూల్చకున్న 3016
నామీసమును దీసి నాతి వేసమున
నామెను బొరిగొందు నాఖడ్గముననె 3017
యన వీరబాహు నా యగ్నిముఖు చూచి
చనిన వారెల్ల నీ చక్కి మొనగాండ్రె 3018
కుడువ బోవుచు నేల కూరాకు రుచిని
అడుగ బోయెదవుర మ్మనికింక ననగ 3019
వీర బాహువు దైత్య వీరులు ద్దండ
ఘోరులై యొండొరుల గూల్చ నెంచుచును 3020
కడవ పోతల రీతి కఱకు బాణముల
కడు వడి గుఱియ రాక్షసుడొక్క పెట్ట 3021
పవన యామ్యాదిత్య పావకాస్త్రముల
అవ గుణింపక నేయ నావీరుడదచి 3022
వక్షస్థలము నేయ వాడు ధర వ్రాలి
యాక్షణంబున లేచి యతడొక్క శక్తి 3023
ఆహూతుగాజేసి యద్దాని బనుప
నాహవంబున శక్తి యద్భుత రీతి 3024

భూత గణముల నెల్ల భూమి పాల్జేసి
ఘాత నప్పెడి రీతి గని వీరబాహు 3025
తన శక్తి నస్త్రముల్ దగ నేయ వాని
గొనక నాతనిపైకి కుప్పించ నతడు 3026
వడి నొక్క తన్నుచే వసుధపై గూల్చి
పిడికిటి కొలదిగా బేర్చి యేయంగ 3027
హడలి రక్తము గ్రక్క చాశక్తి వడిన
కడు నవ్వి రా సురల్ గగన మార్గమున 3028
అగ్నిముఖుం డేయ నా వీరబాహు
అగ్నిహోత్రుని లీల నతనిపై కుటికి 3029
పడవైచి హస్తముల బాదముల బొడవ
విడచెను బ్రాణముల్ వెస నగ్నిముఖుడు 3030

శూరపద్మాసురుని కుమాళ్లు వేయిమంది యుద్ధమునకు వచ్చుట

చారులంతట నేగి సరగున పురికి
శూరపద్మాసురుని జూచి విలపించి 3031
యగ్ని వక్త్రుండీల్గె నాహవం బందు
భగ్నమయ్యెను దైత్య బలము లన్నియును 3032
అని తెల్పగా శూరు డవనిపై గూలి
తన మనంబున దుఃఖ తప్తుడై యుండ 3033
అతని పుత్రులు వేయు రతనితో సములు
అతిరధుల్ సకల శస్త్రాస్త్ర కోవిదులు 3034
అరుదెంచి తండ్రితో ననిరిట్లు జనక
కరమిట్లు విలపించగాదు నీవంటి 3035
ఘనుడు శాత్రవు వల్ల గనునె సందియము
వినుము మేమిక నేగి వీరు సైన్యముల 3036

బోకార్చి యతనితో భూత నాయకుల
నీకు సమర్పింతు మికనన మెచ్చి 3037
యత డట్లు బొమ్మనగ నంతట వారు
మితిలేని సేనతో మించు వాద్యముల 3038
మాతంగ తురగోష్ట్రి వాహిత యానముల
ఆతపత్రాదులౌ నట్టి చిహ్నముల 3039
వాహినుల్ మితిలేని వాహి నులట్లు
ఆహవధాత్రిపై కరుదేర నెదుట 3040
క్రూరమేఘము లొప్పి కురిసె రక్తంబు
మీరి నక్కలు సారమేయ ముల్గూసె 3041
ఈవిధంబైన దామెంతయు గొనక
నావీరు లపుడేగి యార్భటిల్లంగ 3042
సైన్యముల్ దాకి భీషణ భాషణముల
విన్యస్త రోషులై వీక మార్కొనగ 3043
శూరపుత్రులు చాల చోద్యమానముగ
వీరు భూత బలాళి విశిఖాళినేయ 3044
విల్వజాలక భూత నివహముల్ భీతి
వెల్వెల బారగా వీరు నాయకులు 3045
శైల భూరుహ శిలా సార గద ఖడ్గ
జాల ఘాతములచే జంప రాక్షసుల 3046
నంత శూరుని పుత్రు లార్భటిల్లుచును
పంతగింపుల భూత పతుల నేయంగ 3047
భూతాది పతులందు భూరి మణిఘోష
పీత రుద్రాదు లుప్పెనరీతి రేగి 3048
బాణాదికములెల్ల బరగించనసుర
సేనాధిపతులపై చెలరేగి యేయ 3049
జోరు ఘోరంబైన భూతనాయకులు
వీరాస్త్రములనేయ విచ్చి రాక్షసులు 3050

మాయ గప్పుచు భూత మండలంబులను
పాయ గొట్టుగ వారి పారుటను గాంచి 3051
భూత నాయకులందు భూరి విజయుండు
భూతేప మదనెంచి పొంగి తూణీర 3052
చాప ధారుండౌచు శరముల జిమ్మి
యాపూర్వదేవతల నవనిపై గూల్చి 3053
ఘూరాత్మజులనేసి చొక్కించి వారి
ధారుణిం గూల్చగా తక్షణమెవారు 3054
జనియించి మరియేయ జనియించుచుండ
కని విస్మయంబంది కార్తికేయునకు 3055
ప్రణుతించ క్షణములో బాహులేయుండు
కనుపించి లీలగా ఘన మంత్రమొండు 3056
ఎఱిగించ దానిచే హెచ్చి విజయుండు
మఱి మాహా సేను దన మదియందు నిలిపి 3057
భైరవాస్త్రం బేయ ప్రళయకాలంపు
భైరవాకృతముగా బర్వి ఘోరముగ 3058
చిటపట ధ్వని తోడ చెలగి యాదైత్య
పటలి నాక్షణమందె భస్మం బొనర్చె 3059
విజయుని మెచ్చిరా విబుధులెల్లయను
విజయుండవే యనియె విబుధసేనాని 3060
సుమవర్ష మొన గూరె సుర వీధినుండి
ధిమిధిమి మొరయగా దివ్యవాద్యములు 3061

ధర్మకోపుడు యుద్ధమునకువచ్చుట

చారులంతటనేగి సమరచరిత్ర
నీరీతి వినిచిరి హెచ్చి విజయుండ 3062

అనియందు నీ పుత్త్రులందఱ నొకడె
అనిచె బరలోకమున కన గుండె లవియ 3063
తగిలిన దుఃఖాబ్ధి దరిగాన కుండ
వగచు తాతనుగాంచి వానిపౌత్త్రుండు 3064
ధర్మకోపుడు పల్కె తాతాయిదేమి
కర్మమయ్యెను నీకు కంగారి పైతి 3065
నీవిట్లు తపియించ నిర్జరాదులట
గావింతు రెగతాళి గాన ధైర్యమున 3066
ననుబంపు శాత్రవుల నలినులిచేసి
కని వీరబాహువు గట్టితెత్తునన 3067
తనపౌత్త్రి ననుప నాతడును దివ్యాస్త్ర
ఘనుడౌచు సేనతో దరలిపోవంగ 3068
అదిగాంచి భూతంబు లార్పుటిల్లుచును
గదిసి రాక్షససేన ఖంగాగొనర్చ 3069
ధర్మకోపుడు హెచ్చి ధర్మంబు గీటి
మర్మంబులను జించి మందరంబనగ 3070
తిరిగి భూతగణంబు దిమ్మరవోవ
ధరనేయ వీరుండు తనహస్తమెత్తి 3071
పిలిచి యీతనిగూల్తు భీతిల్లనేల
సలలితంబుగ నంచు చాపంబు గీటి 3072
ధర్మకోపుని దాకి ధైర్యమేపార
మర్మంబు లంటగా మార్గణములేయ 3073
నొచ్చియూర్చుచు వీరు నూరు బాణముల
గుచ్చ వానిని లెక్కగొనక వీరుంతు 3074
తగు శరంబులనేయ ధర్మకోపునకు
పగుల వక్షము మూర్ఛబడి వేగలేచి 3075
శాతశిలీ ముఖాస్త్రంబులనేయ
నాతండు రోషించి యతనిపై దుమికి 3076

వానిరథమును బట్టి పైకి విసరంగ
పూని యాతండొక్క ఘారిగదనేయ 3077

కరమునబట్టి యాగద నేలపై చె
మరిశూల మేయగా మడమచే ద్రొక్కి 3078

ధర్మకోపునినెత్తి ధరపీచి వీచి
మర్మముల్ బ్రద్దలై మఱిగూలనేసె 3079

భానుకోపుడు తండ్రితో యుద్ధమాపెద మనుట

హత శేషులేగి యాహవ వార్తదెలుప
క్షితిగూలి మఱివేచి చిందువందౌచు 3080

తపియించు తండ్రి నత్తఱి భానుకోపు
డుపశమింపగజేసి యొనర నిట్లనియె 3081

తండ్రి యికేమందు తగభూత పతులు
గాండ్రించుచున్నారు కాలాను సరణి 3082

నగర లుంఠనమాయె నాకారులెల్ల
పగరచే హతులైరి ప్రధనంబునందు 3083

జయము వైరుల కంచు సరగ నామదికి
భయము తోచెనుగాన బాహులేయునకు 3084

పూని మనమికనైన బోయి ప్రణమిల్లి
సేనాని దయను నార్జింత మాయనగ 3085

నాజ్య సంవేగమౌ అగ్నిచందమున
ప్రజ్వరిల్లుచు పండ్లు పటపట కొఱికి 3086

గెల్చిన నాడెల్ల గేరి యీనాడు
పల్చనైతి మటంచు ప్రణుతిసేయంగ 3087

నుమియరే ముఖమునం దువిదలు గూడ
సమయంబు దప్ప నీశ్వరుడైన సేయ 3088

గలదె యాప్తులనెల్ల కదన రంగమున
బలివెట్టి మనమెట్లు బ్రతికి యుండెదము 3089
నీవు భీతుడవైన నిలువు మీయింట
నావంతు నేజేతు నలుగురు మెచ్చ 3090
అనగ భానుండోడి యనియె జనకునకు
జనకా యిదేపోదు సమరంబొనర్ప 3091
ఈతేప వీరుడో యేనొ ప్రాణముల
భూతలంబున నుండ బోలును గాక 3092
ఇరుపురమును గూడ నిల నుండ పనుచు
మఱిమఱి రోషించి మచ్చరించంగ 3093
కనిశూరుడింక వేగమున బొమ్మనగ
తనమందిరముజేరి తగిన వేసమున 3094

భానుకోపుని మూడవసారి యుద్ధము

భానుకోపుడు చిత్రభానుడోయనగ
ఆనీతమౌ దివ్యమైన రథమెక్కి 3095
వివిధాస్త్ర శస్త్రములు వెలుగ మాతంగ
అవిరళాశ్వరథాదు లంట తనవెంట 3096
వాహినీ వివహుడై వాద్యాళి లొప్ప
ఆహవస్థలి జేరి యార్భాట మొప్ప 3097
అరిసైన్యముల దాకి యంప వర్షంబు
గురియించ ఘాతముల్ ఘోరముగదాకి 3098
తరుగిరిపాషాణతతుల బాణముల
మరి ఖడ్గగదచక్ర మహిత బ్రాసముల 3099
సాధనంబుల బోర శవముల వట్టు
గాధరాస్థలి గాగ కాకఘూకాదు 3100
లెసగగా భీభత్స మేపారుచుండ
నసుర సైన్యము లెల్ల నట్టిట్టు బర్వె 3101

భానుకోపుడు దాకి బడబాగ్నిరీతి
బూని యేయగ నొచ్చు భూతవాహినులు 3102
వీరవాహువుగాంచి విలయ కాలుడన
ధీరత్వమున నాపి ధిక్కార మొదవ 3103
ఆనాడు పారి నాపై ననేమయ్యె
ఈనాడు నాచేత నీల్గవే యనుచు 3104
వైవగా దనుజ నాయకుడు మూర్ఛిల్లి
ఆ వెంటనే లేచి యడర వీరుండు 3105
పావకాస్త్రం బేయ భానుకోపుండు
పావకాస్త్రమునసే పరిమార్ప నతడు 3106
ఆరీతి హెచ్చుగా నసురుడు మాయ
ధారియై సుడిబొదు ధరనెల్ల దిరుగ 3107
వీరుండు గుర్తించి వీక రక్తంపు
ధారలం గ్రక్కగా దైత్యునేయంగ 3108
ఆతండు పూని మాయాస్త్ర మేయంగ
భూత సైన్యములెల్ల బొబ్బలువెట్ట 3109
వీరుండు విజ్ఞాన విశిఖముల్ వైచి
క్రూరమాయాస్త్రముల్ గుధరపై నేయ 3110
అరథస్థుడై మింట నగుపించనతడు
అరదంబుతో నేగి యసురుని దాక 3111
యుద్ధముద్ధృతమైన యోధద్వయంబు
యుద్ధ పద్ధతుల దామేయు చొంపొదల 3112
అభ్రిమెల్లను దూల నంప వర్షంబు
విభ్రమం బొప్ప గావించి మించుచును 3113
పంతంబు లొప్పగా పాద ఘట్టనల
నంతకంతకు హెచ్చి యార్భటిల్లుచును 3114
తమ తొడల్ ధట్టించి తాకుచొండొరుల
సమయింతు నిన్ననుచు చంగున నెగసి 3115

సింహనాద ధ్వనుల్ చెలగ నల్పుచును
సింహంబులన దాకి జీవాశ లుడిగి 3116
పోరుచుండగ వారి భూరి వేగములు
తీరుగా మరి బర్వి దిక్కులన్ జించె 3117
పాదఘట్టనల సంబంధ మౌధూళి
రోదసిం బర్వగా రోసముల్ హెచ్చె 3118
భానుకోపుడు వేయు భల్లంబులేసి
పూని వీరురథంబును ధాత్రి నేయ 3119
వీరుడల్లే భాను విరథుని జేయ
వారు ఢీకొని రక్తపట్టులై యంత 3120
పాయుచు డాయుచు బడుచు లేచుచును
కాయములో దూట్లుగా గాయముల్ గాగ 3121
ధ్వంసమై శల్యముల్ ధరరాలుచుండ
మాంసపున్ ముద్దయై మహిగూల కూల 3122
భానుకోపుడు వీరు బరిఘతో నేయ
బూని వీరుడుబట్టి పొడువ వక్షమున 3123
పరమేష్టి దత్తమై పరగు నొకశక్తి
బరగించ నది వీరబాహుండు గాంచి 3124
యెరగి షాణ్మాతురు నేయ నొకశక్తి
తురుమాచు ధాత్రిపై తొరగుటగాంచి 3125
భానుకోపుడు గూడ బట్టి ఖడ్గమును
పూని పెనగిరి మహాద్భుతముగా వారు 3126
దేవతాసురవీరధీరు లాతీరు
గావించునట్టి యా ఖడ్గయుద్ధమున 3127
మండలాకృతులౌచు మలయు చొందౌరుల
ఖండనం బొనరించు పట్ల వీరుండు 3128
ఆతని దక్షిణ భుజం బట్టె తెగనేయ
నతఁడు రెండవహస్తమందు ఖడ్గమును 3129

పూనబోవగ బట్టి భూరినై పుణిని
వానిగూడను గొట్టి ధరణిసేయంగ 2130
పక్షిరీతి నతండు బడ ధాత్రి దొక్కి
యాక్షణంబున వీరు దట్టితో నజకె 2131
పూని గురిసెను దివ్య పుష్పవర్షంబు
లోన నాకసమందు దుందుభుల్ మెూ్రె 2132
ఆరీతిగా దైత్యునట దున్మించి మించి
వీరబాహుడు భక్తి పిలసిల్ల గుహుని 2133
పాదములపై వ్రాలి ప్రణమిల్లినంత
ఆదరింపుచు వాని నాంబికేయుండు 2134
యొడలెల్ల నిమురగా నొప్పె తేజంబు
వడి బాహులేయుడా భక్తికి మెచ్చి 2135
సంతసంబొప్పగా సాధు నీకోర్కె
లెంత ముందీర్తు నా కెఱిగింపుమనిన 2136
నీపాదముల భక్తి హెచ్చు భాగ్యంబు
ఆపాదితము సేయు మన సంతసించి 2137
యొసగి సుబ్రహ్మణ్యు డొప్పుగా వీరు
అసదృశుంగా జేసె నఖిలలోకముల 2138
ధాత్రియందెవరేని తగ దీని నెన్న
శత్రుసంహారంబు సాధ్యమై తీరు 2139
సిరి సంపదల ధాత్రి చెలగి యాగుహుని
కరుణచే శక్తిలోకంబు నందెదరు 2140
పరశురాముడు దీని పఠియించి పేర్మి
అరికోట్ల విదళించె హనుమానువర్మై 2141
అసుర కోటులనెల్ల హతము గావించె
వెసబాండవులు దీని విన్న మాత్రమున 2142
కౌరవ్యులనుగెల్చి ఘనత జేకొనిరి
వీరబాహుండట్లు విలసిల్లెనంచు 2143

పగమూట చెలంగించి ధన్యాత్ములార
అగణంతయుగ విన్న నావలి గాథ 3144

భానుకోప్రుని మరణవార్తవిని శూరపద్మాసురుడు విలాపించుట

అనుచు నప్పుడనుండి హతశేషు లేగి
వినిచిరా శూరునకు విపరీతరీతి 3145
కనకన మనిమెల్లగ్రిల ధరవ్రాలి
కనుచు దిక్కులనెల్ల కళవళింపుచును 3146
మినము రాయిగ మార మహినుండి లేచి
తనపాటు దను జుట్ట తనయుని నెంచి 3147
పిలపించె నా పొనట విధియెంతవ్రాసె
నిలనిర్జరావళుల కెగతాళిగాగ 3148
నని కుమారుని రూప మాత్మ యందొప్ప
తనమహా దుఃఖాబ్ధి దవిలి యుండంగ 3149
అతని పట్టపు దేవియౌ పద్మకోమ
లతియేడ్చుచును వచ్చె లలనలతోడ 3150
హాపుత్రికా పోతివా నాదుతండ్రి
ఏపగిది జీవింతు మెవరురా దిక్కు 3151
ఎంతపాప మొనర్చి తేను నీధాత్రి
నింతయై తీరె నాకిట్లు విధి వ్రాసె 3152
ఆశలెల్లను దీరెరా తుట్టతుదకు
వంశమారగ మాకు వంచనయుగల్గె 3153
అని పుత్రినిర్యాణ మైన శోకమున
తనువు ధూళినిదోగ ధాత్రిపై బడుచు 3154
తన శిరోజము లెల్ల ధాత్రి వ్రేలంగ
తనను హారాదుల త్తరి చూర్ణమంద 3155

ఎలుగెత్తి నాతండ్రి ఎటుబోతి వనుచు
తలను హస్తములతో తగ గొట్టుకొనుచు 3156

పలువిధంబుల నేడ్చె పడతి నెల్లెల్లొ
అలుక మానిచి పంచి యావలింపుచును 3157

తన దుఃఖ తీవ్రమంతట కోపవహ్ని
గన సహోదరుడైన ఘనసింహ వక్త్రి 3158

పిలిపించి ఎఱిగించి వృత్తాంత మెల్ల
కలచి శత్రుల గూల్చగా బోదమనిన 3159

అనె సింహ వక్త్రుడా యన్నతో నిట్లు
మును నెంచి నట్లుగా మూడెమనకిట్లు 3160

ఇంతమందియు బోయి నెంతాయె నేడు
పంతగించితి మట్లు బాహూలేయుండు 3161

డింభకుండంచు నాడిన ఫలంబబ్బె
శంభు నపత్యంబు సత్య సత్వుండు 3162

అని చెప్పగా హాలా హాల మయ్యె గాడె
చెనటి మాటలె నీకు చెవులలో జొచ్చె 3163

ఐన నేమాయె నీయాజ్ఞచే నేను
పూని నెల్లిట జన్యభూమిపై శత్రు 3164

వులగెల్తునని రాత్రిబుచ్చి యుదయమున
మిళితచందన దీప్త మేనితో గళిత 3165

కుసుమ ధామాంచిత కోవిదుండౌచు
అసదృశుండుగ నొప్పు చట్ట హాసమున 3166

సింహవక్త్రుడు యుద్ధమునకు వెడలుట

ప్రాసాదికంబు లొప్పగ నశ్వతతుల
భాసిల్లురథ మెక్కి వాహినుల్ గొలువ 3167

రథహస్తి తురగ మారణ సాధనాది
విధుల వాద్యములొప్ప విపులాతపత్రి 3168
యుతుడౌచు వెడలగా నగ్రి గృధ్రిముల
తతులు గూబలును కేతనమందు వాలి 3169
బల్లమెల్లనులక్క విపాతంబు నాగ
విలచి గోమాయువుల్ నెటి గూయకూయ 3170
ఈతీరు శకునంబు లెంతగానైన
నాత డాహవధాత్రి కరుదెంచుచుండ 3171
పరమేష్ఠిలోనైన బర్హిర్ముఖాళి
పరుగులెత్తుచు నేగి పార్వతీసుతుని 3172
కాంచి విలపించగా గద్గదికలౌచు
నెంచి యాతడు రథంబిక దెమ్మనంగ 3173
వీరబాహుడు పల్కె వినయ మేపార
ఆరాక్షసుని తాక నన్నంపు మనగ 3174
చిరునవ్వు దళుకొత్త నెలవిచ్చె గుహుడు
భరిత శస్త్రాస్త్ర సంబంధమౌ రథము 3175
నందు సన్నద్ధుడై యంబరాభరణ
చందనాదులనొప్పి సరగ గోటీర 3176
మునుదాల్చి సుమదామములనొప్పి ఛత్రి
మును చామరాది సమ్మోహితుండౌచు 3177
సర్వవాద్య విశేష సహితుడై భూత
ధూర్వహుల్ గొలువగా దోగయుగ్రిముగ 3178
ఇరువాగు సైన్యముల్ హెచ్చ తురగోష్ట్రి
యరదాది ధ్వనులెల్ల యలమసైన్యముల 3179
గర్జనల్ సెలగ నాకసమెల్ల బగుల
గర్జించి భూత సంఘములు జృంభించి 3180

తరుగిరి పాషాణ తతుల మహోగ్ర
శరగదా చక్రాది సాధనంబులను 3181

ఘోర బోరగ హెచ్చుఘాత సంఘముల
ధీరుడౌ సింహుడు దేరికించి యసుర 3182

తండంబులను దాకి తన కరంబైన
దండంబుతో నేసి ధర గూల్చుచుండ 3183

అసురు సేనాధ్యక్షుడౌ దశాస్యుండు
అసమకీలి యనంగ నాసింహు నాగి 3184

శిత శరంబుల నేయ సింహుండు గినిసి
యతని నేయగ దండ మది దైత్యు దాకి 3185

ధరగూల దైత్యుడాతని శక్తినేయ
పరిమార్చె సరచేత బట్టి సింహుండు 3186

అసురు డేయగ శూలమదిబట్టి సింహు
డసమ రుద్రుడనంగ నసురునిదాకి 3187

వక్షముఁ గ్రుమ్మగా వడినెత్తుర్ గక్కి
యాక్షణంబున నేగె నంతకుని గాంచ 3188

అసుర నాయకులంత నాసింహుచుట్టు
ముసురు కొనంగ నా మూకపై రుద్రి 3189

డెదుర వాని నెదిర్చి హెచ్చి దుర్ముఖుడు
పదులు వందలు వేలు పదివేలు లక్ష 3190

ఘన శరంబులనేయగా రుద్రుడంత
దునిమి దుర్ముఖునేయ ధూర్త బాణముల 3191

మర్మముల్ బ్రద్దలై మరి బోరనోడి
దుర్ముఖుండెడ బారె దురమంత వీడి 3192

అప్పుడు మహాకాయు డయుత శీర్షుడును
అపకర్తలౌచు సింహాననుని గూడి 3193

శరముల దొరగించ సరగ ఘాతములు
తరుగిరి పాషాణ తతుల వర్షింప 3194

అవియెల్ల జూర్ణించి యధికులై వారు
అపగణింపక నెత్తి యఖిల భూతముల 3195
జలధిలో వైచును చదల వీచును
పలుపుర ధాత్రిపై బడవైచి పట్టి 3196
పదముల నలుపుచు మఱి ముష్టి బొడిచి
అడివాములను గూల్చి హుంకరింపుచును 3197
అప్పట్లొనర్చగా నప్పుడు రుద్రుండు
పట్టి శూలం బొంతు బాహు దండమున 3198
అడరె మహాకాయుడనువాని నేయ
నడరె యారుద్రు సిహాసనుండేయ 3199
అతనిపై గిరవైచె నారుద్రు డంత
అతని దెబ్బకు మూర్ఛనొయ్యె నరదంబు 3200
పదరి సింహాననుడు బాహువుల కొలది
గడతె త్రిపైవ నాఘనరుద్రుడోడె 3201
దండి సింహాననుని దాకి ఘోరముగ
దండమున విసర నాతని దాకి పడిన 3202
వడిగ దండిని సింహవక్త్రుండు బట్టి
కడలి వైపున వేయగా లక్ష వీరు 3203
లలని మార్కొని మహా హుంకారములను
శిత శరంబుల నేయ సింహవక్త్రుందు 3204
వేగ రీతిగ లేచి ఢీకొంచు వారి
వేగ దనశక్తిమై విసరి పావముల 3205
నలిపి త్రొక్కుచు నింక నలినలి సేసి
బలివెట్ట గని వీర బాహుండు దాకి 3 06
తూపులగా బఱపి నిర్ధూమ ధామముగ
ఆ పలాసులనెల్ల నంత మొందింప 3207
రకంపు చేరులై రహి కబంధాది
యుక్త మహా భూకాదులొప్ప మోదించె 3208

నప్పుడా తనిపుత్రు లౌశతాధికులు
కుప్పించిరా గాంచి కుప్పెకోలలను 3209
వారినంతరనేసి వాక్రుచ్చుతనను
వారుధనువుల వీడు బడడంచుఖడ్గ 3210
ములనేయ వీరు దమ్ములవానినెల్ల
చిలగింజలుగ గొట్టి తీవ్రకోపమున 3211
వీరభద్రాస్త్రమును వీరుండుపైవ
వారలందరునొక్క వడిజచ్చిపడిరి 3212
అమరులు సుమవృష్టి యతనిపైగురియ
ధిమిధిమిమొరసె నా దివ్యవాద్యములు 3213
హరిముఖుండదియెల్ల నవయుచుగాంచి
కరముదుఃఖంబుచే గలుకోపమున 3214
వీరబాహునిజూసి వీకనిట్లనియె
ధీరనీవెవ్వరో దెలుపుమందనిన 3215
వీరబాహువునేను వీరశరజన్ము
చాపుడను తమ్ముడను చరణసేవకుడ 3216
ఆనాడు దూతవై యరుదెంచిమిమ్ము
పూని కలవడజేసి పోయినవాడ 3217
తలచి వచ్చితి శక్తిధరునాజ్ఞ నేడు
కలగుండు వడజేయ గలన మిమ్మెల్ల 3218
అనగ మండుచువాని హరివక్త్రుడేయ
దునిమి నవ్వుచు వేయుదూపులదరించ 3219
దనుజుడాతని చేతి ధనువు వోసేయ
గని వీరు డొందంద గ్రవ్యాదుడేయ 3220
నరగ వీరుడు దైత్యు సారధిని గూల్చ
హరిముఖుండంత కాలాగ్ని చందమున 3221
శల్లంబు వేసె నంబరమెల్లనిండ
తల్లడిల్లిరి భూత తతులెల్ల వీరు 3222

దతని నాటగ సేయ నసురుండు క్రోధ
మతియొాచు గర్జిల్లి మండితాస్త్రముల 3223
వీపనేయనతండు విలయాగ్నిరీతి
ఆరాక్షసుని నేయ అతడును వేయ 3224
నరగదైత్యుడు వీపు చాపంబు దున్మి
మరియు నొండొండుచు మధ్యకాలమున 3225
రక్తస్రవంతుగా రహినల్పె నతడు
నక్తిచే రధ్యముల జావేసి హెచ్చ 3226
సింహవక్త్రుండు యోచించి శాంబరిని
అంహాస్సుపూరితంబైన పాశమున 3227
కట్టిపూర్వాద్రిలోగల గహ్వరమున
నట్టిపైవగ జావలప్పుడే బోయి 3228
బాహులేయునకు దెల్పగ గోపమంది
ఆహవోక్తంబుగా నమరించి రథము 3229
తెప్పించి దానిపై దివిరి శస్త్రాస్త్ర
లొప్పగా గుహుడేగి యుద్ధంబొనర్ప 3230
భూతదైతేయులప్పట్ల శస్త్రాస్త్ర
ఘాతలం బాషాణ ఖడ్గఖేటముల 3231
ఘోరంబుగా బోర గుహుడు రౌద్రమున
పారగొట్టెను దైత్య బలములనెల్ల 3232
హరి ముఖుండును నేయ నతని భూతములు
తరుగిరిపాషాణ తతుల నేయంగ 3233
కనియుగ్రుడై మ్రింగ కర్ణనాసారి
ఘన రంధ్రముల వచ్చి కాల్నిలుపలేక 3234
పారువారును జిక్కుపడువారు గాగ
తారకాంతకు డేయ దైత్యుడును నేయ 3235
పంచాననాస్యుండు పరగి కోపమున
క్రౌంచఘ్ను ఘోరాంబకముల నేయంగ 3236

శరజన్ముపై దైత్య తండముల్ గవియ
మరివారలను గూల్చి మంత్రించినట్లు 3237
ఆరాక్షసుని ఫాలమందేసి యతని
ఘోరంబుగా మూర్ఛ గూర్చి బాణముల 3238
అదరిపాటుడిపి వీరాదులన్వీడువ
పదముల వ్రాలగా బాహులేయుండు 3239
కరుణించి రౌద్రమున గతినాస్త్రతతుల
నెంపి సేనలనెల్ల నేలపాల్జేసి 3240
రథము చూర్ణమొనర్చి రాక్షసునినేయ
అధిగతంబుగ నాత డంది శూలంబు 3241
నేయగా నది దున్మి పెచ్చి సేనాని
ఆ యసురుని నేయ హస్తముల్ దునిమి 3242
మరల బుట్టగ వాని మర్మంబులేసి
శిరములం గుట్టగా జేకూరె మరల 3243
ఇది వీరయాగ సాహిత్యమౌనంచు
కడిసి యాదైత్యునొక శరవాలమునసనె 3244
అష్టోత్తర సహస్రాంశ వారముల
స్పష్టంబుగా గొట్టబడె కొండలట్లు 3 45
అంత వరబలమెల్ల నడగ దైత్యుండు
పంతగించుచు నొక్క పర్వతంబేయ 3246
ఇకనిట్టి శంతతో నెంత సేపనుచు
ప్రకటితంబుగ వాని బలిసేయనెంచి 3247
బ్రహ్మాండ భాండంబు బ్రద్దలుగనార్చి
బ్రహ్మణ్యమూర్తి సుబ్రహ్మణ్యడతని 3248
శక్తి నంపగ సర్వసైన్య సందోహ
యుక్తంబుగా దైత్యు నుర్వి పాల్జేసి 3249
ఊర్ధ్వ యుప్పర వీధులుబ్బూతలూగ
బిర్బి యాసేనానిపట్ల లీనించె 3250

ఇది వినువారలు న్వినిపించువారు
అదిమి శత్రులనెల్ల నఖిలలోకముల 3251
తులతూగుటయెగాక తుదకు గోలోక
మలతిగా జేరి యందతిశయిల్లెదరు 3252
గరిమను దీని సంగతి నందిరామ
ధరణీ నాథుడుజంపె దశకంఠునాడు 3253
అనగ నాముని లేమొ యడుగ బోవంగ
తన మదింగాంచి యాతండిట్టులనియె 3254

శూరపద్మాసురుడు తమ్ముని మరణవార్త విని దుఃఖించుట

కథవినందయ్యె ఆకరణి సింహాస్యు
వధసల్పి యసన్వప్నవరు లెల్లమెచ్చ 3255
అరిగె సుబ్రహ్మణ్యుడటుపైని చారు
లరుదెంచి తెల్పగా నసురనాథుండు 3256
ధరవ్రాలి పలుసార్లు తమ్ముడా నన్ను
దురవస్థలో నుంచి తొలగి పోయితివె 3257
మనమాటలకు లోగి మనపనుల్ సేయు
యని మిషాసుల కెంత హాస్యమయ్యెనుర 3258
అని యేడ్చి యేడ్చేడ్చి యతని దుఃఖంబు
పనివడి కోపమై భగ్గు మనంగ 3259
కొలువు కూటముజేరి కూర్చుండి యాత్మ
బలగంబులను బిల్చి పలికె రోసమున 3260
తమ్ములాత్మజులను తరుగ శూరుండు
ఎమ్మెయి సల్పువాడిక యుద్ధమనుచు 3261
నతిశయిల్లు నరాతి హతమార్తునింక
యితర బ్రహ్మాండంబు లేర్పడ వెదకి 3262
నాయాజ్ఞగా దెల్పి నాకారితతుల
నా యోధన మొనర్ప నాహ్వానముగను 3263

రప్పించుడిక చార రాక్షసుల్ బోయి
తప్పెటాదులతోడ దగ కేకలిడుచు 3264
అన చారులేగి యా యబ్జజాండముల
గని యందుగల దివౌకస వైరితతుల 3265
బిలువ వచ్చిరివారు భీషణార్భటుల
నిల సహాబిల జాల మెంతయును మ్రోయ 3266
అంత వారల గాంచి యాశూరపద్ము
డెంతయో యుప్పొంగి హెచ్చువేసమున 3267

శూరపద్ముడు యుద్ధమునకు వెడలుట

పరిమళ ద్రవ్య లేపన భూరి మాల్య
మరి రత్న భూషణాంబర వేష మొప్ప 3268
పపసతాస్త్రం బాది బహు సాధనముల
అశని తుల్యాంచితంబైన టంకార 3269
యుక్తమై తేజమై యొప్పు రథమందు
దిక్తటంబులు గూడ ధిమిధిమి మ్రోయ 3270
వీర నాగో ద్భూత విరచితం బౌచు
ఆరాధితం బైన యఖిల సామగ్రి 3271
హృద్యమై వేద్యమై యొప్పు వాద్యముల
చోద్యంబుగా దైత్య శూరుడుప్పొంగ 3272
గోపుర ప్రాకార కోటికలం దాటి
దాపు జేరగ భూత తండముల్ గాంచి 3273
పరుగులెత్తుచుబోయి బాహులేయునకు
యెరిగించ పృషదశ్వ నికదెమ్ము రథము 3274
అన నట్లొనర్చగా నఖిలాయుధముల
ఘన గదాశూల చక్రముల దివ్యాస్త్ర 3275
శక్తి తోమర ప్రాసజాలముసలాది
ముక్తమై వాద్యాదు లొప్ప నాయకులు 3276

కొలువ సైన్యములతో గూడ దావెకలి
తిలకించె దనుజేంద్రు ధీరవాహినుల 3277
ఘోరాతి ఘోరమౌ ఘోషలొప్పారు
వారి యురవడి సర్వ్వాష్టలం గలిపె 3278
ఒక్కొక్క డొప్పుగా యొక్కొక్క లోక
మొక్కొక్క గడియలో నుక్కడచునట్టి 3279
అయుత శీర్షులు రెట్టిహస్త పాదులును
నియత వేగులు రక్త నిబిడ కేశులును 3280
అనల నేత్రులు మహా హుంకార యుతులు
ఘనసింహ వక్త్రాదిఘనుల పై ఘనులు 3281
ధృవ లోకమును మించు దీర్ఘ కాయులును
భువనముల్ నిండారి పొల్చుటగాంచ 3.82
కొండలై వారొప్ప గొఱ్ఱె పిల్లలుగ
నుండిరట భూతాదు లోపగా లేక 3283
వీరబాహుం డాది వీరులా ఘోర
తీరునకు భీతిల్లి తిలకించు చుండ 3284
ఆ నిశాచరు లెల్లరా గుహుంబట్ట
బూన క్రుద్ధుండౌచు పొంగిసేనాని 3285

గుహుడు రాక్షస కోట్ల నురుమాడుట

తనమూలశక్తి తత్వము ననుష్ఠించి
గుణనాద మొనరించ ఘూర్ణిల్లె జగము 3286
అంత వజ్రపు రవ్వలన బాణ ధాటి
యంతకంతకు హెచ్చగా గుహుండేయ 3287
కరశిరః పత్రిముఖాంగకములు రాలంగ
కరితురగోష్ట్ర సంఘాతములు గూల 8288
ఛత్రకేతన చిత్ర చామరాదులను
ధాత్రి గొట్టుచు బర్వి దశదిశల్ వెలిగి 3 89

భువిని నాకసమును బొంది యా పద్మ
భవుని లోకంబుగా బ్రహ్మాండ మెల్ల 3290
అంది పోవుచు నచ్చటచ్చటం గల్గు
నెందరో రాక్షసుల నేర్చి హతమార్చి 3291
శరజుని బాణముల్ సర్వమున నొప్పి
తరిగె నారాక్షసుల తలలెల్ల నరసి 3292
హరి యజాదులు గూడ హడలి చూడంగ
మరియన్య లోకాళి మనుజాశనులును 3293
మందమై దొమ్మిగా మరి గుహుం జుట్టి
సందివ్వకయె యేయ సర్వాయుధముల 3294
చిఱునవ్వు నవ్వి గార్చిచ్చునగ లేచి
మరి సమీరుని గాంచి మనరథంబింక 3295
బఱపు చిత్ర విచిత్ర పక్కితోననిన
బఱప భూమ్యాకాశ బ్రహ్మాండ గతుల 3296
పటుతరంబుగ నస్త్ర పటలమున్గప్పి
కుటిలరాక్షస మహా కోటులను గూల్చ 3297
శవముల వఱ్ఱుగా జగమెల్లనిండ
అవిరళ సారమేయాళి శివాళి 3298
తినుచుండ శరజన్ము సర్వాయుధములు
ఘన మార్గమున బర్వె కర్బురుల్ బెదర 3299
శరజన్ము రథమొప్పె చదల మార్గమున
సురలు మెచ్చగ వాయుచోదకత్వమున 3300
గాంగేయు డట్లు రాక్షస కోట్లదాక
పొంగి రక్తపుటేర్లు భూమి యందుండి 3301
పాతాళమున కంటె బహు కబంధాది
జాతులెల్లను మెచ్చ జాలగా ద్రావి 3302
దనుజ నాశనమౌచు తాపొదలినప్డు
గని యన్యజగములం గలుగు దైత్యులును 3303

పిచ్చటిల్లుచు వచ్చి భీషణార్భటుల
హెచ్చి తాకుచు నుండ నీప పుత్రుండు 3304
విసువ కుండగనేసి వివిధాయుధముల
అసురులన్ బోకార్చ నతి రయం బొప్ప 3305
మరియు దోచుచునుండ మార్గణంబులను
నరికటి సర్వ లోకాళి మార్గముల 3306
పూని యేయుచు నుండ భూతేశు తనయు
బాణ ఘాతములచే బహు రాక్షసాళి 3307
యంగంబు లగములై యంతయు నింత
పొంగ రక్తము సర్వభూములను బర్వ 3308

శూర పద్మాసురుని యుద్ధము

శూరుండు వెలుగిటి శూరత్వ మొప్ప
తేప బోవగ నిచ్చి ధీరతఁ బల్కె 3309
నాకు మరణ లేదు నాకులను గూడి
యాకరణి ననుదాక నెంచి రాక్షసుల 3310
నిర్జించినట్టి యీ నిన్ను నిర్జించి
నిర్జరాదుల గూల్తు నిముసమందనగ 3311
గాంగేయుడనె శూరుగాంచి యోదుష్ట
పొంగ బోకుము నిన్ను బోకార్తు నింక 3312
అనగ శూరుం డప్పుడధిక కోపమున
దన వింటి నెక్కించి దానవారులను 3313
భూత గణముల నేయ పొంగి వారెల్ల
శాత శిలీముఖాస్త్రంబుల న్గురియ 3314
అసురుండు వెసదున్మి యంత నేయంగ
వెసనిల్వగాలేక విరిగి పారంగ 3315
వీరబాహు ప్రముఖ వీరాదులెల్ల
శూరునేయ నతండు చొక్కించివారి 3316

పీరబాహుని నెత్తి వీచి యాశరజు
జేర ఔమ్మగ చంద్రశేఖరుని పట్టి 3317
గర్జిల్లను దాక గర్భురాధిపతి
నిర్జరాధ్యక్షుని నియుతాంబకముల 3318
నేయ లోకమునెల్ల నెంతయు నిండి
పాయక లయకాలు పాశంబు లనగ 3319
బరగ నిర్జరులెల్ల బరగుట గాంచి
హరుని పట్టియు వాని నవని పాల్సేయ 3320
పందలు వేలు సాపై లక్షలిల్లై
సందడింపుచు నేయ చడల నిండంగ 3321
మరియేయ మరియేయ మంటలొప్పారె
శరకీర్ణమైయొప్పె సర్వలోకములు 3322
ఘోరమూవుల శంభు సూనుదేయంగ
ఘోరుదేసె సమీరు జొక్కాగా నపుడు 3323
అపుడు విష్ణ్వాజ్ఞచే నగ్నిదేవుండు
నపచితంబుగ గుక్కుటాకారమూచు 3324
ధ్వజముగా నొప్పారె బాహులేయనకు
నజయుడౌనట్లుగా నద్భుతరీతి 3325
కడమేఘమట్లుగా గర్జిల్లి యపుడు
కడుకొని శూరు డాక్రందించి యేయ 3326
ఆదితేయులు భయంబందగా గుహుడు
ఆదిత్య మార్గంబు నందియేయంగ 3327
అంబరంబున వారి యరదముల్ తరణి
బింబద్వయంబుగా బేర్చ నార్చుచును 3328
చక్రంబులో నాగ చాలగిరగిరగ
విక్రమించుచు వాయువేగములతోడ 3329
పాతాళమాది సప్తస్థావరముల
ఆతీరు సత్యాదులౌ నూర్ధ్వగతుల 3330

బ్రహ్మాండముల నెల్ల బరగి గర్జిలుచు
బ్రహ్మాండముగ బోర పౌరుషము లొప్ప 3331
సర్వ జగములు గూడ సంక్షోభమందె
నుర్వియుప్పర వీధు లుబ్బాత లూగె 3332
ఈతీరు నేట్లాడ హెచ్చి శరజుండు
పాతకా నిల్వరా పారిపోకనుచు 3333
అరదంబు తుత్తుమురు నన్పుడొనరించ
ధరణిపై నొప్పుచాతండేసె గుహుని 3334
బాహంలేయుడు ద్రుంచి బహు మార్గణముల
బాహుయుగ్మంబుపై పఱుపగా నవి గుు 3335
అతని కర్కశదేహమంటి పొడియౌచు
క్షితిరాల దనుజుండు చెలరేగి యేయ 3336
అవి వాని నంటకయె యణగి పోవంగ
నవగణింపక మాయ నందియసురుండు 3337
ఎగిరిపోవగ గుహుండేగె వెన్నంటి
యగణితంబుగ దైత్యుడతలాది నిఖిల 3338
జగములన్నిటి దాటి చక్రవాళాది
యగము లన్నిట దోచ నంటి యాగుహుడు 3339
సాయకంబుల నేయ శర్వరీచరుడు
ఆయోధన మొనర్చె బ్రహ్మాండమంది 3340
అటకేగి శరజాతా యసురుని దాకి
చటులాస్త్రముల వాని సాధకమునేయ 3341
అతడు నాకంబంది యధిరథ స్మరణ
గతి జేసికొని మున్ను గ్రమ్మగా బడిన 3342
జగముల బలములం జరచరజించ
నగణితంబుగ దోచు నసుర సంఘములు 3343
బాణవర్షంబులకా బరగించ గుహుని
గానబడయక పర్వి గణముతేక్వంగ 3344

ఈసుపట్టియు నప్పు డీక్షణాగ్నులనె
నాశమున్గావించి నాకుబుబ్బంగ 3345
తనచక్రి ఖడ్గాయుధంబులఁ బనుప
అనిధాత్రి నొప్పారు యఖిల రాక్షసుల 3346
నాశనం బొనరింప నాకారి విసిగి
పాశమొక్కటి మాయ బరగించియేయ 3347
విజ్ఞానమున దాని విధము దూలించి
ప్రజ్ఞచే ధాత్రిపై బడ దైత్యునేయ 3348
అంత శూరుడు బార నతని వెన్నంటి
వింతగా నేయు చవ్విధి బోవ బోవ 3349
పరగ శూరుడు వేయుపై నెన్మిదైన
అరవింద జాండముల కరుగగా గుహుండు 3350
మరి వెంట నంటగా మనుజాశి కలగి
పరుగెత్తి తన వీర భవ్య మహేంద్ర 3351
పురమున కేగగా బోయె వెనువెంట
మరి శూరుడెదనెంచి మంతనోక్తముగ 3352
అతని మాతను దల్చ నాపెయు రాగ
అతడేడ్చి తనుగెల్చు నట్లొనర్చుమన 3353
ఏర శూరా యిట్టు లెంత జేసితివి
తారక జిత్తునుందలచి యల్పునిగ 3354
వదలడురా కృత్తివాసు తనయుండు
అదను దప్పిర వినుమైన నొక త్రొవ 3355
మందరాద్రిని నొక్క మహనీయపాత్ర
యందుండు సుధదేగ నద్దాని పటిమ 3356
నీవారు జీవించ నేర్తురుర యింక
నీవారి గూడి నీ నేర్పు జూపించు 3357
మనిచెప్పి యేగ నాయంబ వాక్యమున
దన గెల్పు నిజమంచు దనమది నెంచి 335

అతడింద్రలోకమహా నరదమున్దలచి
క్షితిధరంబును గూర్చి జెప్పి తెమ్మనగ 3359
క్షణము లోపల దేగ గలి మాత్రమునె
అసుర పుత్రాదులా నందరు లేచి 3360
గదుర ఘోరి కతండు గని పొంగి యొక్క
మదపు సింగము నెక్కి మార్కొనియె పుత్ర 3361
పౌత్రానుజుల సర్వబలములం గూడి
శాత్రవులగాంచి నిర్జర భూతతతులు 3362
ఒప్పులై హడలెత్తి పారుచుండంగ
ఆక్షణంబుననెంచి యసుర సేనాని 3363
పశుపతాస్త్రంబేయ బహుమః ద్రముఖులు
దిశలెల్ల దీపించి దివ్యాస్త్ర తతుల 3364
పాలాగ్నులనుగూడ భస్మంబొనర్ప
ఆలోనె మాయమై రందరు గూడ 3365
తూరుదొంటిగ నిల్చి సుత్రామలోక
మౌరథంబును బిల్చి యంబికాతనయు 3366
పీరగణముల నెల్ల విపరి బ్రహ్మాండ
పారణ్యముల మధ్యమందు జేయుమన 3367
శరజుండు దివ్యాస్త్ర సమితిచే నిల్పి
యయదైన నాయింద్ర యరదమున్ బిల్చి 3369
ఇక నీకు సేమార వింద్రారి పనులు
ప్రకటితంబుగనంచు బనిపియావలకు 3370
అతని నేయగ నప్పు డసురుడేయంగ
నతి ఘోరమైన నాయసుమంతు వీక 3371
వాహనంబును డిగ్గి వడి శూలమెత్తి
బాహులేయుని పైవ పడగొట్టియతడు 3372
మించిలక్షలు కోట్లు మేటి బాణముల
నించి పంచాస్యమును నేలపాల్జేయ 3373

కాక ఘూక మయూర కంకాళ హంస
కాకోదరాది సంజ్ఞలహెచ్చి రిపుల 3374
చీకాకొనర్చి మూర్ఛిల జేసి మరియు
పీక రెక్కల గొట్టి విరిచి కొందరిని 3375
తుండాగ్రమున జీల్చి తునిమి కొందరిని
ఖండించి నఖపాళి గదిసి కొందరిని 3376
చరణ ఘాతములచే జదిపి కొందరిని
నురుమాడి నురుమాడి నూర్చిడి యొనర్చ 3377
శిఖిరూపమున నొప్పి జిష్ణుదేతెంచ
శిఖివాహనుండెక్కి జృంభించి దనుజు 3378
కరవాలమున నేయ కప్పుచుండదరి
ధరరూపమును వేగ దాల్చియేతేర 3379
అబ్ధిరూపంబూచు నద్దాని మ్రింగ
స్తబ్ధుడై దనుజుండు సాగరంబైన 3380
బడబాగ్ని రూపమై భక్షించె గుహుడు
కడువడి విలయాగ్నిగా వతడురాగ 3381
జలధారయై దాని జల్లార్చె గుహుడు
విలయ మారుతముగా వెడలె శూరుండు 3382
కలచె శేషుండౌచు గౌరీసుతుండు
బలముచే శూరుండు బహు మాయలిట్లె 3383
భూత ప్రేత పిశాచ భూరి శార్దూల
మాతంగ భల్లూక మహిష రూపముల 3384
దాల్చ తత్ప్రతియౌచు తారకాంతకుడు
గూల్చుచుండగ నిట్లె గూలుచుండంగ 3385
ఈ రీతిగా వార లేడహోరాత్రు
లారటింపుచు బోరి రమిత దర్పముల 3386

గుహుని విశ్వరూప సందర్శనము

అంతపై శాంతుడై యసురు డొప్పార
వింతగా గుహుడొప్పె విశ్వరూపమున 3387
పాద మూలంబులం బరగె శైలములు
పాదాగ్రముల నపాం పతులు నఖాళి 3388
ఉడు గణంబులు గుల్ఫ మొప్ప దిక్పతులు
తడయక జంఘాళి తనరగా మునులు 3389
జానువుల్ కల్పాగ్ర సంస్థలై తోప
బూది యూరువులయ్యె బోనగ దిక్పతులు 3390
జఘన సంధుల యందు చాలె రుద్రాళి
జఘన భాగంబందు సప్తముని వసులు 3391
పక్ష పార్శ్వములందు బరగె మూర్తులును
వక్షస్థలంబున స్వరలె శాస్త్రములు 3392
దిక్కులల్ మేఘమై దివి గుహ్యముగను
అక్కజంబున నాభియయ్యె నాకంబు 3393
విజ్ఞాన మొప్పె నా విమల రూపమున
యజ్ఞోపవీతమై యలరె గుణాళి 3394
రోమంబులం దొప్పె రూఢిగా సృష్టి
ఆ మహాస్థలములె హస్తంబులయ్యె 3395
భుజములందున నాత్మ భూవిష్ణులొప్ప
నిజముగా గళమందు నిల్చె కాలంబు 3396
వదనమందున వేద వరము లుపాంగ
నుదయించె నోంకార మొప్పి మూలమున 3397
తరణి చంద్రాగ్నులత్తటి నేత్రములుగ
అరయ మంత్రములెల్ల నాతని కళగ 3398
శ్రవణముల్ దిక్కులై చాలగా సృష్టి
తివుర సంకల్పమై దివ్యతేజమున 3399

కోటిప్రభాకరుల కోటిశశిధరుల
గోటి సంతాపుల గోటితో మీటి 3400

పరమచిచ్ఛక్తి సుబ్రహ్మణ్యుడైన
సురలెల్ల నుతియించుచుండ శూరుండు 3401

కాంచి నిర్విణ్ణుడై జ్ఞాన మార్జించి
యెంచె దనమనమునం దిట్లుదెవాజ్ఞ 3402

తనతేజమున నాదు దైత్యమాయలను
పనిగొన్న యప్పుడైన బడయగానైతి 3403

హరిముఖాదులదెల్పి నపుడైన వీని
నెరుగ లేకుంటినే నెంత లుబ్ధుండ 3404

ఇతడు డింభకుడంచు నెంచితినిగాని
గతిలోకములకంచు కానలేనైతి 3405

మూడుమూర్తుల కాదిమూర్తి యితడన్న
జాడమే నెంచక జడబుద్ధినైతి 3406

ఐశ్వర్య మదమున న్నలరు నాకెట్లు
దృశ్యమౌ నా మహా దివ్యమహిమంబు 3407

నా యేలుబడి యిట్లు నటియించి నన్ను
ఈ యవస్థకు దెచ్చె యింతయేమిటికి 3408

వేయుపై నెన్మిది వేలయు లోకములు
ఆయత్తమయ్యె నీయయ్యయందిపుడు 3409

ఈ మహామహనదై యెసగు తేజంబు
నా మనంబున నేడు నాటె నిజముగను 3410

నా తపానికి మెచ్చి నను రక్షసేయ
ఈ తీరుగా నీత డెసగెను గాన 3411

ఇతనికి నతిసేయ నెంచె నామనము
గతి ఈతడే యంచు గలిగెను నాకు 3412

ఐన నీ ఫలమెల్ల నమర నాయకుల
పూని శిక్షార్థుల న్బూన చేయుటయె 3413

నీ మహాదర్శనం బెసగగా నింక
నా మహాదోసముల్ నశియించె నేడు 3414
అని యుబ్బి తలపోయు నట్టి కాలమున
తన రూపమును మార్చి తనపూర్వరూప 3415
మున నిల్వ శూరుండు మొదటి యట్లొచ్చు
అని యొనర్తు నటంచు హుంకారమంది 3416
తనమాయచేసెను మహాంధకారమును
గన జేసి ఘోరమహా కాయమేపార 3417
అదితేయుల హతంబార్చ పై కొనగ
నాదికిన్ గాంచి తన యందైన శక్తి 3418
ఆవాహనముజేసి యసురుని జంపు
మీవంచు బంపనది యినకోట్ల తేజ 3419
మనలాప్లుతంబుగా నంధకారమును
దునియించి రాక్షసుని దునుమరా గాంచి 3420
వనధియందున జేరి ఫలపుష్పయుక్త
ఘనవృక్షమయ్యె లోకమున కన్నొరగి 3421
అది మహాద్భుతముగా నఖిల లోకముల
బొంది జృంభించగా భూరిగుహశక్తి 3423
మూలముల్ దెగవ్రేయ్యు మొదటిరూపమున
శూల మొక్కటి దాల్చి శూరుదేతేర 3423
చిటపట ధ్వనితోడ చెలగియాశక్తి
పటపటాంచితముగా బ్రహ్మాండమదుర 3424
అదితులెల్లరు మెచ్చ నసురుని యురము
గదిసి పట్టున జించి కాశ్యపిపైచి 3425
ఈ వియద్గంగలో నవగాహనంబు
గావించి గుహునిలో గలసె నాక్షణమె 3426
అంత శూరునిశవం బందుండి కేకి
వింత కుక్కుటములై వెడలి యా గుహుని 3427

పాదంబులను వ్రాల బాహులేయుండు
ఆదరింపుచు వాటి నగ్ని వాసవుల 3428
కవగతం బొనరించి యఖిల లోకముల
కవగతంబుగ నప్పుడాకుక్కుటమును 3429
ధ్వజముగా నల్పి యావల మయూరమును
నిజవాహనము నల్పె నిర్జరుల్ వొగడ 3430
వీరబాహుంతాది వివిధసేవకులు
తారకజిత్తు నత్తరి వేడ్కగొల్వ 3431
ధాత విష్ణ్వాదు లందరు గాంచి మ్రొక్క
ఆతండు దయతోడ నందరిని గాంచె 3432
బాహులేయుచు బోయి షాణ్మాతురుండు
శూరుని జంపిన చొప్పెఱింగింప 3433
అతని పట్టపుదేవి యగు పద్మకోమ
లత ధాత్రిబడి నాథు లక్షింప నేగె 3434
అతని పుత్త్రిందు మున్నబ్ధిలో జొచ్చి
బ్రతికి మీనంబైన వరహిరణ్యుండు 3435
జనక ఘాతలనట్లు చనిపోపుటెఱిగి
తనవారికై దుఃఖ తప్తుడై తుదకు 3436
ధ్వజవాహనములుగా తండ్రి జీవాత్మ
భజియించుటెఱిగి యాపనికి మోదించి 3437
తనవారికెల్ల నూర్ధ్వ క్రియల్ సల్పి
చనికావ్య శిష్యుడై చాలవిజ్ఞాన 3438
మును బొంది తపియించి మోక్షమూర్జించె
తనను లోకంబెన్న దైవాజ్ఞ కతన 3439
వీరబాహుని బిల్చి విబుధ సేనాని
శూరనిర్బంధాన శోకింపుచున్న 3440
అట్టి జయంతాదులైన నిర్జరుల
కట్టులన్ విడుపుమీ కాగనాయాజ్ఞ 3441
అన నాతడప్పుడే యట్లొనర్పంగ
ఘనమైన గుహునాజ్ఞగా వారలొప్ప 3442
అప్పురము స్థిరియించి యా జన్య ధాత్రి
గపునించి తనపక్ష ఘనుల నందరను 3443

జీవింపగా జేసి శివ శివాత్మజుడు
ఆపిర మాహేంద్రి మబ్ధిలోఁ జేర్చి 3444
సురభూత జాలముల్ జుట్టి సేవించ
గరిమ జేరెను సంధి ఘన పత్తనమును 3445
ఆరాత్రి వసియుంచి యరుణోదయమున
గౌరవంబున సర్వ గణయుతుండౌచు 3446
తనమయూరము నెక్కి తగ సమ సంబు
లను గాంచుచును పోయి లక్షింపవేడ్క 3447
అపరశైలంబునం దతడుంత గోర
నప్పుడ దేవతలెల్లరా విశ్వకర్మ 3448
గన నాతడానగం బందు సుద్యాన
మణి విరాజిత దివ్య మహిమ కల్యాణ 3449
గోపుర ప్రాకార కుడ్యాంచితంబు
దీపిత ఫలపుష్ప దేశీయ వస్తు 3450
విరచితంబౌ పురము వేడ్క నిర్మింప
పరివార యుతముగా బాహులేయుండు 3451
అందు దానివసించె హాయిగొల్పంగ
బృందారకులు గోర పురుహూతు నపుడు 3462
భావమందున నెంచి వర నిజపుత్రి
దేవసేనను దెచ్చి దివ్యసేనాని 3453
కియ్యవేడగ నాత డెంతయు నొప్ప
అయ్యెడ సురశిల్పి యట దివ్యరత్న 3454
మణులచే కల్యాణ మండపం బొంటి
గనజేయగా దివ్యగణము మౌనులును 3455
మరిలోకముల నొప్పు మహనీయులెల్ల
హరి శతానందాదు లైన సురవరులు 3456
రాగ దివ్యాసనాల్ రహిమెచ్చు నంత
వేగ వచ్చిరి యుమాభీము లాపట్ల 3457
తలిదండ్రులకు మ్రొక్కి తారకాంతకుడు
నలరించె తనతండ్రి నంబను గూడ 3458

కుమార స్వామి వివాహము

దివ్య వాద్యములెల్ల ధిమిధిమి మ్రోసె
దేవదేవాదులు దీర్చి మోదించ 3459

సుర సురాదులగూడ చూచి సేవించ
సరసి సంయమిలోక మాశీర్వదించ 3460
గంభీరముగ దేవ గానముల్ హెచ్చ
రంభోర్వసులు గూడి రక్తిగా నాడ 3461
అరుణ చంద్రులు ఛత్రి మచల బట్టంగ
వరుణ దేవుడు బార్శ్వ వర్తియై కొలువ 3462
మాతరిశ్వుండు వింజామరం బేయ
పీతాంబరుడు హెచ్చుప్రేమ జూపింప 3463
పరమేష్ఠి లోనైన బ్రహ్మ లెల్లరును
వరుసగా వేదాశి పనసల జెప్ప 3464
తక్కిన దిక్పాల తతులు మోదమున
చక్కబెట్టగ పెండ్లి సామగ్రిలెల్ల 3465
వీర బాహువు భక్తి వెల్గ పూజించ
వారక నవలక్ష వరులు గీర్తించ 3466
అల సురాంగన లెల్ల నారతుల్ బట్ట
సలుప నృత్యంబు లప్సర లెల్ల లక్ష్మి 3467
వాణితోగూడి దివ్యముగ కల్యాణ
గానంబొనర్పగా గాంచి మఘవుండు 3468
అంచితంబుగ లోక మంతయు మెచ్చ
క్రౌంచఘ్ను పాదముల్ గడిగి యాతీర్థ 3469
మును తాను బొంది సమ్మోదమేపార
ఘనుల కెల్లరకిచ్చి కార్తికేయు నట 3470
గంధపుష్పాక్షతా గరు ధూపదీప
సందీప్తగా జేసి సాగిలిమ్రొక్కి 3471
మధుపర్కమిచ్చియా మహదేవ సుతుని
వధువుతో గూర్చగా వాణీశు నాజ్ఞ 3472
గళమున దివ్యమాంగల్యముం గట్టి
కలవ పుష్పమాల కంఠమందుండగ 3473
శతమన్యు పుత్రియా సభయందు దివ్య
పతిమ్రొక్కి వైచె నాకమాల గుహునకును 3474
అవిరళంబుగ నగ్ని కట ప్రిణా మించ
ధవు పత్నులకు నరుంధతిని జూపించె 3475

తలి దండ్రులకు మ్రొక్కి తన్మయు లౌచు
నలరి వారల గ్రుచ్చి యా శిస్సులిడిరి 3476
ఆశస్వ శర్వాణు లావాపమేగ
ఈను పట్టియు భక్తి యెసగగా సర్వ 3477
విధముల బూజించి పెద్దలనెల్ల
రథమెక్కి వీసు సారధ్య మేపార 3478
తనయత్త మామల స్తనియించు వేడ్క
మనమున దలపోసి మఘవునితోడ 3479
అమరావతిని జేరి యచట సౌఖ్యమున
నమరాళి సేవించ నానంద మొప్ప 3480
సురగణయంతాది సంవృతుండౌచు
పరిహాసముల నొప్పు జావలతోడ 3481
గంధర్వ గానముల్ గాంచి మెచ్చుచును
బంధురంబగు నాట్యభక్కి గన్గొనుచు 3482
ఇంద్రో పచారంబు లెన్న మోగొనుచు
ఇంద్ర బ్రహ్మానంద ఈశ్వరానంద 3883
ములహెచ్చి పత్నితో మోదమేపార
గలసి కొన్నాళ్ళుండి ఘనవాస మరుగ 3484
తలచ విష్ణుండను తన పత్నితోడ
పిలిపిల్లి సారధిగ పీరవాహుండు 3485
భక్తితో సేవించ బంధువుల తోడ
శక్తి ధరుడును వేడ్కఁగనె వాసమునకు 3486
ఇది కథా సారాంశ మెంతయు దీని
బదువు వారును భక్తి కాలుడై వినెడి 3487
వారు వ్రాసెడి వారు పఠించు వారు
వారు వారల గొల్చువారు తద్బంధు 3488
వర్గంబులును గూడ వసుధగా వేడ్క
నిర్గమింతురు శక్తి నెలవున కొప్ప 3489
అంతియేగాక నీయవని యందొప్పు
అంతకాలముగూడ నైశ్వర్యసిరుల 3490
వరలు చుండగ వారి వంశంబు నందు
కరుణించి చిచ్ఛక్తి కలిగి యొప్పారు 3491
అయ్య మీకెల్లరకు నంజలి మొనర్చి
నెయ్యంబుగా దీని నిలుపుచున్నాడ 3492

ఇది శ్రీ నంబూరివంశ పయఃపారావార [illegible]

విధేయ నృసింహయామాత్యపుత్ర [illegible]

లక్ష్మీనరసింహరాయ కవి [illegible] ప్ర ప్ర

శక్తి పురాణమందలి అంత్యాశ్వాసము

సమాప్తము

వాత్స్య శ్రీ ప్రింటర్సు, నాదెళ్ల. ఫోన్ : 68

గుహుని విశ్వరూప సందర్శనము

అంతపై శాంతుడై యగుహు డొప్పార
వింతగా గుహుడొప్పె విశ్వరూపమున 3387
పాద మూలంబులఁ బరగె శైలములు
పాదాగ్రముల నహిం పతులు నఖాళి 3388
ఉడు గణంబులు గుల్ఫ మొప్ప దిక్పతులు
తడయక జంఘాళి తనరగా మునులు 3389
జానువుల్ కల్పాగ్ర సంస్థులై తొడ
బూది యూరువులయ్యె బోసగ దిక్పతులు 3390
జఘన సంధుల యందు ఛాలె రుద్రాళి
జఘన భాగంబందు సప్తముని వరులు 3391
పక్ష పార్శ్వములందు బరగె మూర్తులును
వక్షస్థలంబున స్వరలె శాస్త్రములు 3392
దిక్కులల్ మేఢ్రమై దివి గుహ్యముగను
అక్కజంబున నాభియయ్యె నాకంబు 3393
విజ్ఞాన మొప్పె నా విమల రూపమున
యజ్ఞోపవీతమై యలరె గుణాళి 3394
రోమంబులం దొప్పె రూఢిగా సృష్టి
ఆమహాస్థలములె హస్తంబులయ్యె 3395
భుజములందున నాత్మ భూవిష్ణులొప్ప
నిజముగా గళమందు నిల్చె కాలంబు 3396
వదనమందున వేద వరము లుప్పొంగ
నుదయించె నోంకార మొప్పి మూలమున 3397

కోటిప్రభాకరుల కోటిశశిధరుల
గోటి సంతాపుల గోటితో మీటి 3400
పరమచిచ్ఛక్తి సుబ్రహ్మణ్యుడైన
సురలెల్ల నుతియించుచుండ జూచుండు 3401
కాంచి నిర్విణ్ణుడై జ్ఞాన మార్జించి
యెంచె దనమనమునం దిట్లుదైవాజ్ఞ 3402
తనతేజమున నాదు దైత్యమాయలను
పనిగొన్న యప్పుడైన బడయగానైతి 3403
హరిముఖాదులదెల్పి నప్పుడైన వీని
నెఱుగ లేకుంటినే నెంత లుబ్ధుండ 3404
ఇతడు డింభకుడంచు నెంచితినిగాని
గతిలోకములకంచు గానలేనైతి 3405
మూడుమూర్తుల కాదిమూర్తి యితడన్న
జాడయే నెంచక జడబుద్ధినైతి 3406
ఐశ్వర్య మదమున న్నలయు నాకెట్లు
దృశ్యమౌ నా మహా దివ్యమహిమంబు 3407
నా యేలుబడి యిట్లు నటియించి నన్ను
ఈ యవస్థకు దెచ్చె నింతయేమిటికి 3408
వేయుపై నెన్మిది వెలయు లోకములు
ఆయత్తమయ్యె నీయయ్యయందిపుడు 3409
ఈ మహామహానదై యెసగు తేజంబు
నా మనంబున నేడు నాటె నిజముగను 3410
నా తపానికి మెచ్చి నను రక్షసేయ
3411